

చరిత్ర

# మన చరిత్ర



ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్
www.freegurukul.org


సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజి
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస
అమ్మ శారదా దేవి
గురు వివేకానంద
గురు సాయిబాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళ స్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

Free Gurukul

"ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్" ద్వారా విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందించే సేవా కార్యక్రమంలో బాగంగా ఈ పుస్తకాన్ని భారత ప్రభుత్వపు వెబ్ సైట్( డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా) నుంచి సేకరించి అందిస్తున్నాము. ఇందుకు మేము వారికి కృతజ్ఞత తెలియచేసుకుంటున్నాము.

సాయి రామ్ వారి సేవల విస్తరణలో బాగంగా ఈ ఫౌండేషన్ స్థాపించబడినది. ఈ స్వచ్ఛంద సంస్థ ద్వారానే అన్ని సేవలు అందించబడును. ఇటువంటి పుస్తకాలు మీరు వ్రాసినట్లయితే (లేక) సేకరిస్తే మాకు తెలియచేయండి. మేము ప్రతి విద్యార్థికి ఉచితంగా అందేలా చేస్తాము, తద్వారా ఉన్నత విలువలు, నైపుణ్యాలు కలిగిన విద్యార్థులను మన దేశానికి అందించవచ్చు. మాతో కలిసి నవ భారత నిర్మాణ కార్యక్రమంలో పనిచేయుటకు, భాగస్వామ్యం అగుటకు ఆసక్తి ఉంటే సంప్రదించగలరు.

ఈ గ్రంథాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in
2) ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ వెబ్ సైట్ : www.freegurukul.org
3) సాయి రామ్ వెబ్ సైట్ : https://sites.google.com/site/sairealattitudemanagement
4) మొబైల్ ఆప్: Free Gurukul

గమనిక: భక్తి,జ్ఞాన,ధర్మ ప్రచారార్ధం ఉచితంగా eBook రూపంలో భారత ప్రభుత్వపు డిజిటల్ లైబ్రరీ సహాయంతో ఇవ్వడం జరిగింది. ఇది లాభార్జన దృష్టిలేని ఉచిత సేవ. ఈ సేవలో అంతర్జాలంలోని(ఇంటర్నెట్) లైసెన్సు / కాపీరైటు అభ్యంతరాలు లేనివి అనుకొన్న పుస్తకాలను గ్రహించటం జరిగినది. అనుకోకుండా ఏవైనా అభ్యంతరకరమైనవి ఉన్నచో మాకు తెలుప మనవి, వాటిని తొలగించగలము అని మనవి చేసుకొంటున్నాము.

Website: www.freegurukul.org    Mobile App: Free Gurukul    email: support@freegurukul.org
Facebook: www.facebook.com/freegurukul    Help Line / WhatsApp: 904 202 0123

" మన లక్ష్యం: విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య అనేది ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందరికి అందించబడాలి "

ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ – Free Gurukul Education Foundation

సర్వం పరమాత్మ పాద సమర్పణమస్తు

## భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

**http://www.new.dli.ernet.in**



# అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్న్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.

రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, ఐవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!



ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

# మన చరిత్ర

ఏటుకూరు బలరామమూర్తి, ఎం. ఎ.,

విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్
విజ్ఞాన భవన్, 4-1-435 బ్యాంక్ స్ట్రీట్
హైదరాబాద్-500 001

# నాలుగవ ముద్రణకు పీఠిక

ఈ గ్రంథం మొదటి ముద్రణ 1972 మార్చిలో వెలువడ్డది. అంతకుముందే ఈ రచన యావత్తూ విశాలాంధ్ర దినపత్రికలో వారం వారం ధారావాహికంగా ప్రచురితమైనది.

రెండవ కూర్పులో నాలుగు అధ్యాయాలు అదనంగా చేర్చాను. (4, 5, 12, 20) వెనుకటి అధ్యాయాలను కొన్నిటిని పునర్విభజన చేశాను. ఇందుకు పెక్కుమంది మిత్రుల సూచనలు తోడ్పడ్డాయి. మూడవ కూర్పులో, గుప్తరాజుల కాలంలోని ఫ్యూడల్ వ్యవస్థపై మరో అధ్యాయాన్ని (13) చేర్చి, పుస్తకాన్నంతా పరిష్కరించాను.

రాజవంశాల కథను వీలైనంత తగ్గించి సమాజ చరిత్రను వీలైనంత పెంచి, భారతదేశ చరిత్రనంతా విహంగన్యాయంగా పాఠకుని ముందుంచటం ఈ రచన లక్ష్యం. ఇందులో నేను ఎంతవరకు కృతకృత్యుడనైనది నిర్ణయించవలసింది పాఠకులు.

విజయవాడ
మార్చి, 1986

ఏటుకూరు బలరామమూర్తి

# విషయసూచిక


| | | |
|---|---|---|
| ఆదిమ మానవుడు | .... | 1 |
| హరప్పా నాగరికత — ఆర్యుల రాక | .... | 5 |
| గణసమాజం నుండి వర్ణవ్యవస్థ | .... | 19 |
| వేదకాలంనాటి ఆర్థిక వ్యవస్థ | .... | 23 |
| పాలకవర్గాలలో ఘర్షణ | .... | 26 |
| సాంఘిక కల్లోలం — తాత్విక జిజ్ఞాస | .... | 35 |
| అర్థబానిస వ్యవస్థ | .... | 58 |
| పర్షియన్, గ్రీక్ దండయాత్రలు | .... | 65 |
| చంద్రగుప్త మౌర్యుడు : అశోకచక్రవర్తి | .... | 72 |
| శక, పహ్లవ, కుషాన్ జాతులు : చేర, పాండ్య రాజ్యాలు | .... | 80 |
| శాతవాహనులు, గుప్తరాజులు | .... | 93 |
| భారతీయ సంస్కృతి విస్తరణ | .... | 101 |
| ఫ్యూడల్ వ్యవస్థ | .... | 116 |
| హర్షవర్ధనుడు : నలందా | .... | 124 |

పల్లవ, చాళుక్య, రాష్ట్రకూట సంఘర్షణలు .... 132

ఇస్లాం ఆవిర్భావం .... 139

చక్రవర్తుల నిరంకుశత్వం – మతకలహాలు .... 148

విజయనగర, బహ్మనీ రాజ్యాలు .... 157

మతాల సహజీవనం .... 173

మొగల్ పరిపాలన 178

మొగల్ రాజ్య పతనం 187

సమాజ వ్యవస్థ 196

సముద్రమార్గాన దండయాత్ర .... 204

ఫ్రెంచి, బ్రిటిష్ పోరాటాలు .... 214

కంపెనీ పరిపాలన .... 224

రాజా రామ్‌మోహనరాయ్ .... 235

కాంగ్రెసు ఆవిర్భావం .... 244

బ్రిటిష్ తంత్రం .... 253

1920–47, స్వాతంత్ర్య పోరాటం .... 262

భారత్ పురోగతి – సమస్యలు .... 270

# ఆదిమ మానవుడు

ఆర్యుల రాకతో భారతదేశ చరిత్ర ప్రారంభమైందనే మాటకు ఏనాడో కాలదోషం పట్టింది.

క్రీస్తు పూర్వం రెండువేల సంవత్సరాల ప్రాంతంలో ఆర్యుల భారతదేశ యాత్ర ప్రారంభమైంది. అంతకుముందు సంగతేమిటి?

వానర రూపం నుండి మానవాకారం రూపుగట్టి 50 వేల సంవత్సరాలకు పైబడిందని శాస్త్రజ్ఞుల అంచనా. ఈ మధ్యకాలంలో భారతదేశంలో నరసంచారమే లేదా? నాగరికతే లేదా?

ప్రాచీన శిలాయుగ అవశేషాలు ఉత్తర హిందూ దేశంలో కంటే దక్షిణ హిందూ దేశంలో ఎక్కువగా లభిస్తున్నాయి. పశ్చిమ భారతంలో కంటె, తూర్పు దక్షిణ భారతాలలో ఎక్కువగా వున్నాయి.

మదుర, తిరుచిరాపల్లి, ఆర్కాటు, చెంగల్పట్ జిల్లాలలోను, చిత్తూరు, కడప, బళ్ళారి, నెల్లూరు, కర్నూలు, గుంటూరు, కృష్ణా జిల్లాలలోను ఈ అవశేషాలున్నాయి.

తీరప్రాంత జిల్లాలలో కంటే పీఠభూమి జిల్లాలలో ఇవి హెచ్చుగా కనిపిస్తున్నాయి. గంగానది ప్రాంతంలో ఇవి అసలే కనిపించటంలేదు.

శిలా యుగంలో ప్రాచీన మానవుడు పీఠభూములలోనే సంచరించినట్లు ఇవి దాఖలాలు. ఆదిమ మానవుడు భరత ఖండానికి సంబంధించినంత వరకు దక్షిణ హిందూ దేశంలో ఆవిర్భవించి వుంటాడని, పంజాబ్ దిశగా పయనించి వుంటాడని చరిత్రకారుల ఊహ. నదీలోయల్లో వ్యవసాయ నాగరికత వికసించినట్టే, పీఠభూములలో, శిలాయుగపు ఆదిమ మానవుడు ఆవిర్భవించి వుంటాడు.

ఆస్ట్రేలియా, ఇండోనీషియా, ఆఫ్రికాలలోనూ, పంజాబ్‌లోని శివాలిక్ కొండలలోనూ ప్రాచీన మానవుని అస్థికంకాళాలు దొరికాయి.

నవీన శిలాయుగపు అవశేషాలు బళ్ళారి, మైసూరు, హైదరాబాద్ ప్రాంతాలలో దొరికాయి. సికింద్రాబాదులోని బేగంపేట విమానాశ్రయానికి ఆరుమైళ్ళ దూరంలో నవీన శిలాయుగానికి చెందిన సమాధులున్నాయి. ఆంధ్రదేశం పలు ప్రాంతాలలో రాక్షసగుళ్ళు అని పిలువబడే శిధిలాలు ఈ యుగ చిహ్నాలే.

## వివిధ జాతులు

జాతిపరంగా చూస్తే, ఆఫ్రికా ఖండంనుంచి వచ్చిన నెగ్రిటో జాతి భరత ఖండంపై కాలిడిన మొదటి ప్రజ. వీరి అవశేషాలిప్పుడు అండమాన్ దీవులలో వున్నాయి. అస్సాంలోని నాగ ప్రజలలో ఈ నెగ్రిటో జాతి చిహ్నాలు కన్పిస్తాయి.

మధ్యధరా ప్రాంతం నుండి వచ్చిన ప్రోటో ఆస్ట్రోలాయిడ్ జాతి వారు పాలెస్టయిన్ నుండి బయలుదేరి తూర్పు దిశగా పయనించి భారత దేశం చేరుకొన్నారు. వీరిలో కొంతమంది ఆస్ట్రేలియాకు తరలిపోయారు. భారతదేశంలోని ఆదిమవాసులలో ఈ జాతికి చెందినవారు చాల మంది ఉన్నారు.

పిమ్మట నల్లని దేహచ్ఛాయ కలిగిన మధ్యధరా వాసులు వచ్చారు. వీరిని చరిత్రకారులు ద్రావిడులు అంటున్నారు. వీరు మన మొదటి నాగరికత నిర్మాతలు. తమిళ, మళయాళ, ఆంధ్ర ప్రాంతాలలో వీరు కనిపిస్తారు.

ఇదే జాతికి చెందికూడా, కొంచెం పొడుగు, గౌరవర్ణం కలిగిన వారు గంగానదీ లోయలో స్థిరపడ్డారు. మరో శాఖవారు పంజాబ్, రాజస్థాన్, సింధు రాష్ట్ర ప్రజలలో కలిసిపోయారు.

అవయవాల నిర్మాణము, దేహచ్ఛాయ వీరిని గుర్తించటానికి చరిత్రకారులకు తోడ్పడే అంశాలు.

పిమ్మట ఆర్యులు ప్రవేశించారు.

ప్రథములైన నెగ్రిటోలు లిండిగింజలను పోగుచేసుకు తినేవారు.

చిందిగింజల ఉత్పత్తి వారికి తెలియదు. తర్వాత వచ్చిన ప్రొటో ఆస్ట్రి లాయిడ్స్ జాతి చేతిలో వీరిలో హెచ్చుమంది మరణించగా మిగిలినవారు ఆ మూల, ఈ మూల చేరారు. మలయా, ఇండోనీషియా, ఫిలిప్పైన్స్ దీవులలో ఈ జాతుల వారున్నారు.

ఆస్ట్రిలాయిడ్స్ భారతజాతిపై పెద్ద ప్రభావం కలిగించారు. మన ప్రాచీన భాషల మూల రూపాల సృష్టికి వీరే కారణం. కుండలు చేయటం వీరికి తెలుసు.భూమిని త్రవ్వి కందమూల ఫలాలను ఏరుకొనడం నేర్చారు. వరి నాటడం కూడా వారి కాలంలోనే ప్రారంభమైంది. పత్తిని పండించటం, వస్త్రాలను నేయటం వీరే అభివృద్ధి చేశారు.

ప్రాచీన భారత జాతులన్నీ ఆఫ్రికా ఖండం నుంచి, మధ్యధరా ప్రాంతం నుంచి బయలుదేరి ఇరాన్, ఆఫ్ఘనిస్థాన్‌ల మీదుగా భారత దేశం చేరి, ఇండోనీషియా, ఆస్ట్రేలియాల మీదుగా దక్షిణ అమెరికాకు పయనించినట్లు చరిత్రకారులు భావిస్తున్నారు. అయిదు ఖండాలను వీరు చుట్టారు. భూమధ్యరేఖకు కొద్దిగా ఉత్తరంగా ఈ ప్రస్థానం జరిగింది.

## మరో ప్రసానం

మరో ప్రస్థానం భూమధ్య రేఖనుండి ఉత్తర దిశగా ఆర్కిటిక్ ప్రాంతాలకు జరిగింది. అక్కడ వాతావరణ పరిస్థితులు అనువుగాలేక తిరిగి వీరు నైరుతి దిశగా మళ్ళారు. వీరే నార్డిక్ జాతికి చెందిన ఆర్యులు. ఇటు పర్షియా, ఆఫ్ఘనిస్థాన్, భారత దేశాలకు, అటు పోలెండు, జర్మనీ, స్వీడన్, డెన్మార్క్ దేశాలవైపు వీరు కదిలారు.

పశులు గాలి వాలుకు ఖండఖండాలు తిరిగినట్లు, మానవుడు జీవికకై యావత్ప్రపంచమూ సంచరించిన కాలమది.

పంజాబ్‌లోని మాంటుగోమారీ జిల్లాలో రావీనది తీరంలో హరప్పా వుంది. మొహంజదారో, ఇంకా దక్షిణాన సింధు రాష్ట్రంలో వుంది.

1920కి పూర్వం ఈ నగరాలను గురించి ఏమీ తెలియదు. హరప్పాను గురించి మొదట పరిశోధనచేసింది. కనింగ్‌హాం. పిమ్మట మార్షల్ మొహంజదారోను కనిపెట్టింది ఆర్.డి. బెనర్జి. తర్వాత ఎందరో పరిశోధనలను కొనసాగించారు.

ఈ రెండు ప్రాచీన నగరాలలో మాత్రమే సింధునదీ నాగరికత వ్యక్తమైనట్లు నిన్న మొన్నటిదాకా భావించారు. ఇప్పుడిక అలా అనరాదు. రాజస్థాన్‌లోని రూపర్-బికనీర్‌ల వద్ద, ఉత్తరప్రదేశ్‌లోని అల్లా బాద్ - అయోధ్యలవద్ద, అస్సాంలోని షిల్లాంగ్, గౌహతిలవద్ద, మధ్య ప్రదేశ్‌లోని నర్మదానదీ లోయలో, మహారాష్ట్రలోని పూనావద్ద, బళ్ళారి ప్రాంతంలో హరప్పా మొహంజదారో నగరాలలో లభించిన శిలాసంపదే లభించింది.

హరప్పా మొహంజదారో నాగరికత ఆర్యులు రాక పూర్వం యావద్భారతంలో వర్ధిల్లిన నాగరికత; సింధులోయకు పరిమితమైనది కాదు.

ఈ నాగరికత ఆర్యులకు ప్రాచీనమైనదని చెప్పటానికి కారణం పై అన్ని ప్రాంతాలలోను లభిస్తున్న పనిముట్లు, కట్టడాలు, లిపి, విగ్రహాలు.

రాగి, కంచుతో చేసిన ఆయుధాలు, పనిముట్లు ఇక్కడ లభిస్తున్నాయి. వీధులు, రోడ్డు ప్రక్క కాలువలు, నగరాలు ఉన్నాయి. మేడలు మిద్దెలు, మార్కెట్ స్థలాలు, పెద్ద పెద్ద సరోవరాలు కన్పిస్తున్నాయి. ధనికులు నివసించే భవనాలు, పేదలు నివసించే గదుల దొంతరలూ ఉన్నాయి. పత్తి, ఉన్ని వస్త్రాలున్నాయి. శివుడు, కాళి, లింగాకార విగ్రహాలు కన్పిస్తున్నాయి. ఎద్దు, దున్న మొదలైన జంతువులున్నాయి.

అంతకుముందు కొన్ని వందల సంవత్సరాలుగా అభివృద్ధి చెందితేనేగాని ఇంతటి నాగరికత ఏర్పడటం అసంభవం.

సర్ జాన్ మార్షల్ ఇలా అంటున్నాడు :

“ఒకటి స్పష్టంగా చెప్పవచ్చు. హరప్ప మొహంజదారో నగరాలలో కనిపించే నాగరికత యాదృచ్ఛికంగా ఏర్పడ్డదికాదు. భారతదేశంలో ఎన్నో శతాబ్దాలుగా వేరూనిన నాగరికత ఇది. పర్షియా, మెసపొటేమియా, ఈజిప్టులలో వలెనే అతి ప్రాచీనమైన నాగరికతా కేంద్రాలలో భారతదేశం ఒకటి అని స్పష్టంగా చెప్పవచ్చు. కొన్ని విషయాలలో ఈ నాగరికత మెసపొటేమియా, ఈజిప్టులకంటె ఉన్నత స్థాయిలో ఉంది.”

"పత్తి, ఉన్ని వాడకం వీరికి తెలుసు. ఆ తర్వాత మూడు వేల సంవత్సరాల వరకు పాశ్చాత్యులకు ఈ విద్య తెలియదు. ఈజి ప్టులోగాని, మెసపొటేమియాలోగాని బహిరంగ సరోవరాలు లేవు. సుసం పన్నమైన భవనాలూలేవు. ఆ దేశాలలో రాజుల సమాధులు నిర్మించ టానికి, దేవాలయాలు నిర్మించటానికి చాలా ధనాన్ని వెచ్చించారు. (పిర మిడ్లు, సూర్యదేవాలయాలు)సామాన్యుల పరిస్థితిపట్ల శ్రద్ధలేదు. హరప్ప, మొహంజదారో నగరాలలో పరిస్థితి యిందుకు విరుద్ధంగా వుంది. ప్రతి పౌరుని కనీస సౌకర్యాలపట్ల కొంత శ్రద్ధ చూపడం కనిపిస్తుంది."

బానిస, యజమాని వ్యత్యాసాలు సింధునదీలోయ నాగరికతలో ఉన్నట్లు స్పష్టం. ఈజిప్టు, మెసపొటేమియాలోను బానిస వ్యవస్థ వుంది. కాని ఈ రెంటికి కొంత వ్యత్యాసం స్ఫురిస్తుంది. విస్తారమైన దేశం, అపారమైన సహజసంపద కారణంగా ఈ వ్యత్యాసం ఏర్పడివుండవచ్చు.

# హరప్పా నాగరికత-ఆర్యుల రాక

హరప్పా, మొహంజదారో శిథిలాలలో రాగి, కంచు, తగరం పని ముట్లు దొరికాయి. ఇనుప పనిముట్లు లేవు. క్రీస్తు పూర్వం రెండువేల సంవత్సరాల ప్రాంతాలలో మధ్య ప్రాచ్యంలో ఇనుప పనిముట్లు వాడకం వుంది. ఆ దేశాలతో వ్యాపార సంబంధాల ద్వారా ఇతర ప్రాంతాలలోను ఇనుప పనిముట్లు కనిపించాయి. హరప్పా, మొహంజదారోలలో ఇనుప సామాగ్రి ఏదీ దొరకనందువలన ఈ నాగరికత క్రీ. పూ. రెండువేల సంవత్సరాలకు పూర్వపుదని చెప్పవచ్చు.

ఈ శిథిలాలలో మేక, దున్న, ఎద్దు, రైనోసిరీస్ వంటి జంతువుల కళేబరాలు, చిత్రాలు, దొరికాయి. గుర్రం కళేబరంకాని, చిత్రంకానిదొరక లేదు. మొహంజదారో శిథిలాలలో పై పొరలో మాత్రమే ఒక గుర్రపు కళేబరం దొరికింది. గుర్రాలు భారతదేశానికి ఆర్యులతో వచ్చాయి కనుక ఈ నాగరికత ఆర్యులకు పూర్వపుది అని మరో ధృవీకరణ.

ఈ శిథిలాలలో చిత్రలిపి వెలువడ్డది. దీనిని పూర్తిగా అర్థం చేసు కోవడం నేటికీ సాధ్యం కాలేదు. ఈ లిపిలో చెట్లు చేమలు, జంతువులు, మనుషుల బొమ్మలు కనిపిస్తాయి. ఎడమనుంచి కుడికి కాక, కుడినుంచి ఎడమకు వ్రాసినట్లు కూడా చరిత్రకారులు నిర్ణయించారు.

ధ్వనిని అనుకరించిన లిపి కాదిది. అప్పటికి అది ఏర్పడలేదు. సంకేతాల ప్రాతిపదికపై ఏర్పడిన లిపి. ఈజిప్టులో దొరికిన హిరోగ్లిఫ్స్‌కి చైనా ప్రాచీన చిత్రలిపికి దీనికి పోలికవుంది.

## విగ్రహ పూజ

అనేక దేవతా విగ్రహాలు లభించాయి. ఎక్కువగా ఇవి స్త్రీ విగ్ర

హాలు, దిసమొలతో ఉండేవి. పురుష జననేంద్రియమైన లింగాకాలులా చాలా కనిపించాయి. స్త్రీ జననేంద్రియాకారమైన యోని శిలలు వున్నాయి. లింగాకారంలో శివుని పూజించే ఆచారం ఆర్యులకు పూర్వపుది. ఆర్యనాగరికత ఈ ఆచారంతో తీవ్రంగా సంఘర్షించింది. ఋగ్వేదంలోని సూక్తులతో లింగపూజ చేసేవారిని తీవ్రంగా నిరసించే వాక్యాలున్నాయి. అప్రాచ్యులని, ఆటవికులని వారిని నిందించారు. వైదికానికీ, ఆదిశైవానికి అనాది నుండే ఘర్షణ మొదలయింది.

కాలక్రమేణ శివుని లింగాకారంలో పూజించటం హిందూమతంలో భాగమైంది. ఐనా 11వ శతాబ్దంలో బసవేశ్వరుడు వైదికమత నిరసన చేసిన తీరుచూస్తే ఈ ప్రాచీన స్పర్థకుగల పునాది అర్థమౌతుంది.

మొహంజదారో శిథిలాలలో ఏడు పొరలు కనిపిస్తున్నాయి. వీటిని మూడు కాలాల క్రింద విభజిస్తున్నారు. అట్టడుగు పొరకు పై పొరకు మధ్య సుమారు 600 సంవత్సరాల వ్యవధి వుండవచ్చునని అంచనా. పై పొర కాలం క్రి. పూ. 1750, అడుగుపొర క్రి. పూ. 2300 నాటిది.

ఈ శిథిలాలలో వ్యక్తమౌతున్న దృశ్యం ఎలాంటిది.

## వ్యవసాయ నాగరికత

మొహంజదారోలో శిథిలాల్లోని సరోవరం "ఆధునిక నగరాలలోని అతి విలాసవంతమయిన హోటల్‌లో వుండే ఈత కొలనుకు సరిపోయే దిగా వుంది" అని కొందరు వర్ణించారు.

వ్యవసాయం అభివృద్ధి చెంది ఆహారోత్పత్తి బాగా సాగితేనేగవా ఇంతటి నాగరికతా నిర్మాణం సాధ్యం.

బార్లీ గింజలు మాత్రమే ఉన్నట్టు వ్యక్తమౌతున్నది. మాంసాహారం విశేషంగా వాడుకలో వుంది. బొమ్మలనుబట్టి చూస్తే పంచ, ఒక భుజం నుంచి మరొకవైపుకు ఉత్తరీయాన్ని ఏటవాలుగా కప్పుకొనే పద్ధతి కనిపిస్తుంది. రోమ్ నాగరికతలోనూ ఇది కనిపిస్తుంది.

నగలున్నాయి. సౌందర్యపోషక వస్తువులున్నాయి. అవి దాచుకునే పేటికలు దొరికాయి. అద్దాలు, దువ్వెనలు కనిపిస్తాయి. కొప్పులో దువ్వెనలుంచుకున్న స్త్రీ పురుష విగ్రహాలున్నాయి.

ఇళ్ళలో కుర్చీలూ, బెంచీలు వుండేవి. గోళీకాయలు, జూదం పాచికలు తదితర ఆట వస్తువులు దొరికాయి. రకరకాల తాయెత్తులు, రుద్రాక్షలు వేల సంఖ్యలో లభించాయి.

ఎడ్లబండ్లు ప్రధానమైన రవాణా సాధన.

ఆయుధాల సంగతిచూస్తే కత్తులు, గదలు, గొడ్డళ్ళు, బరిసెలు, ఈటెలు వున్నాయి. బాణం, విల్లంబు వాదకంలో వున్నట్లు కొన్ని చిత్రాలలోవున్నా, అవి విరివిగాలేవు. ఆర్యుల రాకతో మాత్రమే ఈ ఆయుధం విస్తారంగా వాడుకలోకి వచ్చింది.

విదేశాలతో వీరికి నౌకాయాన సంబంధాలున్నవి. తెరచాప ఎత్తిన నౌకల బొమ్మలు దొరికాయి. ఈ శిధిలాలలో దొరికిన తాయెత్తులు, రుద్రాక్షలు, బొమ్మలకు- ఈజిప్టు; మెసపొటేమియా శిధిలాలలో దొరికిన వాటికి పోలికలున్నాయి.

## సాంఘిక విభజన, ఆచారాలు

ఇంతటి ఉన్నతమైన నాగరికత ఏర్పడ్డది అంటే, సామాజిక ఉత్పత్తిలో పని విభజన ఏర్పడి వుండాలి.

స్థూలంగా నాలుగు తరగతులుగా ప్రజలు జీవించినట్లు తెలుసున్నది. నేటి వర్ణ వ్యవస్థ బీజాలు ఇక్కడే కనిపిస్తాయి. పూజారి వర్గం, రాచరిక వర్గం, వర్తకులు, చేతిపనివారు అని నాలుగు శ్రేణులుగా ప్రజలు విభజితులైనారు. చేతిపనివారి శ్రేణిలో వ్యవసాయదారులూవున్నారు.చుట్టు పక్కల గ్రామాలలో పంటలు పండించి నగరాలకు చేరవేసేవారు.

ప్రాచీనమైన ఆదిశైవం నాటిమతం. ఎద్దు నెక్కిన శివుడు, మూడు ముఖాలుగల బొమ్మ ఊర్ధ్వరేతస్కుడైన రుద్రుడు కనిపిస్తారు. కాళి, దుర్గ, శక్తివంటి స్త్రీ దేవతల బొమ్మలు అసంఖ్యాకం. ఇవన్నీ ఏ చెట్లనీడనో వుండేవి. జంతుబలులు, నరబలులు తెలియజేసే చిత్రాలున్నాయి. ఒక చిత్రంలో ఒక స్త్రీని పురుషుడు సంహరిస్తున్నాడు. ఆ స్త్రీ చేతు లెత్తి ఆక్రోశిస్తూ వుంటుంది. మరొక చిత్రంలో స్త్రీ తలక్రిందులుగా వేలాడివుంటుంది. ఆమె యోనినుండి ఒక వృక్షం పైకి వస్తున్నట్లు వుంటుంది. చెట్లనుపూజిం

చరం విశేషం. నాగపూజ చిహ్నాలు ఈ శిధిలాలలో అంతగా లేవు. తూర్పు, దక్షిణ ప్రాంతాలలో హెచ్చుగా వున్నాయి.

శవాలను ఖననం చేసే ఆచారం వుండేది. మొత్తం శరీరాన్నంతా ఖననం చేయకుండా కొన్ని భాగాలను మాత్రమే కుండలలో భద్రపరచడం లేక దహనం చేసినమీదట బూడిదను పాత్రలలో భద్రపరచడం కూడా ఉన్నట్టు అనిపిస్తుంది.

ప్రాచీన శిలాయుగంలో శవాలను దహనంచేసే ఆచారం లేదు. చనిపోయిన వ్యక్తి ఆత్మ శరీరంతో సహా ఏదో లోకానికి పయనిస్తుంది. కనుక శరీరాన్ని భద్రపరచాలని వారి విశ్వాసం. ఆ తర్వాత మరొక విశ్వాసం ఏర్పడ్డది. దేహం వేరు, ఆత్మ వేరు. శవాన్ని దహనంచేస్తే, ఆత్మ మరో శరీరంలో ప్రవేశించి పునర్జన్మ యెత్తుతుంది. లేకపోతే పిశాచి రూపంలో సంచరిస్తూ వుంటుంది. కనుక దహనం అవసరం.

ఈ నాగరికతా నిర్మాతలు ఎవరు? ఆస్ట్రోలాయిడ్, మెడిటేరి యన్, అల్పినాయిడ్, మంగోలాయిడ్- అను నాలుగు తెగలవారున్నారు. వీరిలో మెడిటేరియన్ తెగవారి చిహ్నాలే అధికంగా వున్నాయి. వీరినే నేటి పరిభాషలో ద్రావిడులు అంటున్నాము.

ద్రావిడులు అనగానే దక్షిణ దేశస్థులు అనే అపప్రధ ఒకటి వచ్చింది. ఇది దురభిప్రాయం. ఆర్యులు రాకపూర్వం భారతదేశం అంతా వారి నివాసభూమే

ఇంత నాగరికత గలవారు ఆర్యులచే ఎలా ఓడిపోయారు? అసలు ఆర్యులెవరు? వారు ఎప్పుడు భారతదేశంలోకి వచ్చారు?

ఆర్యులు విదేశాల నుండి ఇక్కడకు రాలేదనీ, భారతదేశమే ఆర్యుల ప్రథమ నివాసమని వాదించే పండితులు కొందరు నేటికీ లేకపోలేదు. అదృష్టవశాత్తు వారి సంఖ్య చాలా స్వల్పం. ప్రముఖ సంస్కృత విద్వాంసులు, జాతీయ నాయకులూ అయిన బాలగంగాధర తిలక్ రచన "ఆర్యుల ఉత్తర ధ్రువనివాసం" వెలువడినమీదట వీరి సంఖ్య బాగా తగ్గిపోయింది. హరప్ప, మొహంజదారో శిధిలాలు వెలువడినమీదట వీరి వాదన మరీ అడుగునపడ్డది.

హరప్పా నాగరికతలో ఆర్య సంస్కృతి మాత్రంలేదు. తద్విరుద్ధమైన లక్షణాలే కనిపిస్తాయి.

ఋగ్వేదం, నాలుగు వేదాలలో ప్రాచీనమైనది. ఇది ఆర్యులు భారత దేశం వచ్చిన తర్వాతనే ఏర్పడ్డది. ప్రాచీనకాలపు స్మృతులు ఇందులో చాలా హెచ్చు.

## ఆర్యుల రాక

భారతదేశం రాకముందు ఆర్యులకు వ్యవసాయం తెలియదు. తెలిసినా అందులో వారు నిపుణాలుకారు. ప్రధానంగా వారు పశువుల కాపరులు. పశుగణాలను తోలుకుంటూ గుర్రాలెక్కి విల్లంబులతో శత్రువులను ఓడిస్తూ ఉత్తరదిక్కునుండి దక్షిణానికి దిగివచ్చిన తెగ. ఒక విభాగం పర్షియా వైపు సాగిపోగా, మరొక విభాగం భారతదేశం వైపుకు వచ్చింది.

మనదేశం రాకపూర్వం ఆర్యుల సామాజిక జీవితం యెలాంటిది? వర్ణవ్యవస్థ లేదు. బానిస వ్యవస్థలేదు. నగర జీవితం లేదు. శ్రమవిభజన ప్రాథమిక దశలో ఉండేది కనుక ఆదిమ కమ్యూనిస్టు వ్యవస్థలో వారు జీవించేవారని ఊహించడం కష్టంకాదు.

భారతదేశం వచ్చిన తరువాత కూడా కొంతకాలం అదే వ్యవస్థలో జీవించారు. కాని యెక్కువ కాలం సాగలేదు. తప్పనిసరయి వ్యవసాయ నాగరికతకు, నగర జీవితానికి వారు సర్దుకోవలసి వచ్చింది. ఏమంటే ఆదిమ కమ్యూనిజంకంటే వ్యవసాయ నాగరికత ఉన్నతమైనది. సంపదను పెంపుచేసి, అదనపు సరుకును పోగుచేయగల వ్యవస్థ. చేతికి నోటికి నిరంతరం దేవులాడే ఆదిమ మానవుని కాలంలో నాగరికత లేదు. సంస్కృతి లేదు. విశ్రాంతి కొందరికయినా లేదు. అట్టి విశ్రాంతి ఉంటేనే సంస్కృతి పెరగడానికి అవకాశం. వ్యవసాయ నాగరికతలోనే కొందరికయినా విశ్రాంతి లభిస్తుంది.

ఆర్యులకు పూర్వమే అట్టి వ్యవసాయ నాగరికత భారతదేశంలో ఉందిగదా, వారితో ఆర్యులు ఘర్షణ ఎందుకు పడ్డారు? బిచ్చగాండ్రు ధనికుల శరణుజొచ్చినట్లు, ఈ నాగరికతతో తామూ ఒక మూల శరణు తీసుకోకపోయినారా?

# ఘర్షణ - ఐక్యత

ఇదే చరిత్రకారుడు సమాధానం చెప్పవలసిన అంశం.

సామాజిక పరిణామం శూన్యంలో జరగలేదు. తెగల సంఘర్షణ, జాతుల రాపిడి, ఆటవికుల యుద్ధాలు ఎన్నో జరిగాయి. అభిమాన దురభిమానాలు, స్వార్థం, క్రౌర్యం, అధిక్యతా న్యూనతలుగల తెగల పరిణామం చరిత్ర.

కనుకనే హరప్ప మొహంజదారో ప్రజలతో ఆర్యులు ఘర్షణపడ్డారు. వారి నగరాలను ధ్వంసం చేశారు. కానీ వ్యవసాయ వృత్తిని స్వీకరించారు. వారి దేవుళ్ళను ద్వేషించారు. కొంత కాలానికి తమ దేవతల్లో వారికి చోటివ్వక తప్పలేదు. వారి వ్యవస్థను దూషించారు. ఉత్పత్తిని ఎలా కొనసాగించాలా అనే సమస్యను పరిష్కరించేందుకు, అదే పద్ధతిని వీరు అవలంబించవలసి వచ్చింది.

ఆర్యులు జయించారు. కాని ఆర్య సామాజిక వ్యవస్థ ఓడిపోయింది. ద్రావిడులు ఓడిపోయారు. కాని ద్రావిడ నాగరికత గెలిచింది. విరుద్ధశక్తుల పరస్పర సమ్మేళనం అనే వాస్తవం ఒకటి మానవచరిత్రలో అనాదిగా కనిపిస్తుంది. అదే-ఇది:

శ్రమ విభజనను ఆర్యులు స్వీకరించారు. వారు అదనంగా చేర్చిందల్లా ఒకటే. వీలైనంత వరకు శ్రమ విభజనను, వంశపారంపర్య సాంప్రదాయంగా మార్చటం వీలైనంతవరకే అని ఎందుకంటున్నాము? పూర్తిగా ఏనాడూ ఇది అమలుజరగలేదు గనక; పై వర్ణంవారు క్రిందివర్ణాలలో, క్రింది వర్ణాలవారు పైకి మార్పిడి చెందిన ఘటనలు చాలా వున్నాయిగనక.

మరో ప్రశ్న నాగరికతలో తమకంటే ఉన్నతులైన ద్రావిడులను ఆర్యులు ఎలా జయించగలిగారు? ఉన్నత నాగరికతలో జీవించేవారిని తక్కువ స్థాయిలో జీవించే సంచారజాతులు జయించటం సాధ్యమా?

వ్యవసాయ నాగరికత, ఆటవిక దశకంటే ఉన్నతమైనదే. కాని ఈ నాగరికతలో వైరుధ్యాలున్నాయి. హెచ్చు తగ్గులున్నాయి. బానిస యజమాని సంబంధాలున్నాయి ఈ నాగరికత రక్షణపట్ల యజమానికున్నంత శ్రద్ధ బానిసకు లేదు.

శ్రద్ధ ఉండకపోవటమే కాదు, ద్వేషం వుంది. ఇది ఆ నాగరికత బలహీనత.

ఆటవిక దశలో ఈ బలహీనత లేదు. వర్గ విభేదాలు లేవు. వ్యత్యాసాలు లేవు. కష్ట సుఖాలు అందరికీ ఒకటే కనుక పోరాటాలలో, యుద్ధాలలో ఆటవిక తెగల పోటుకు నగరవాసులు ఓడిపోవటమే జరిగింది. ఆర్యులకు గుర్రాలున్నాయి. విలువిద్య వారి ప్రత్యేకత. ఈ రెండూ ద్రావిడులకు లేవు.

## విజేత - పరాజితుడు

చైనాపై దాడిచేసిన మంగోలులు ఆటవిక జాతులు - మెసపొటేమియా నాగరికత తురుష్క మూకలచే నాశనమైంది. ఈజిప్టులోని ఫారోల నాగరికత బానిసల తిరుగుబాటువలన, ముస్లిముల దాడివల్ల రూపుమాసింది. రోమ్ నాగరికతను ధ్వంసం చేసింది జర్మనీకి చెందిన కెల్టు తెగలు.

చరిత్ర గమనం నిచ్చెన యెక్కినట్లు సాగలేదు. పాత కొత్త సామాజిక వ్యవస్థల మధ్య తీవ్ర ఘర్షణ, ఒక్కొక్కప్పుడు సర్వనాశనం జరిగిన తర్వాతనే నూతన నాగరికత నిలదొక్కుకో గలుగుతున్నది.

యుద్ధంలో గెలిచిన ఆటవిక తెగలు ఆదిమ కమ్యూనిస్టు వ్యవస్థలో జీవించలేక, తామెవరినయితే ఓడించారో వారి సామాజిక వ్యవస్థనే కొద్ది మార్పులతో స్వీకరించటం విశేషం. యుద్ధరంగంలో విజేత, ఆర్థిక రంగంలో పరాజితుడు.

ఎందుకిలా జరుగుతున్నది? చరిత్రగతే ఇంతా? ఇకముందు ఇలాగే నడవాలనా? ప్రతి నాగరికత కొంత కాలానికి శిథిలమై జవ సత్వాలు కోల్పోతుందా? నాగరికత స్థాయిలో తమకంటే తక్కువే ఐనా పశుబలంతో పై స్థాయిలో వున్న జాతుల చేతుల్లో ఓడిపోవలసిందేనా?

వర్గ విభేదాలతో కూడిన సమాజం కొనసాగినంతవరకూ ఈ పరిణామం తప్పదు. వర్గదోపిడీపై ఆధారపడిన నాగరికత అవిటికాళ్ళు, తల బరువు వ్యవస్థ ఏదో ఒక తాకిడికి అది ధ్వంసం అవుతుంది.

ఆర్యులు అను పదం కాలక్రమేణ జాతిపరంగా సమన్వయం

పొందినా, మొదట్లో అది భాషాపరంగానే ఏర్పడ్డది, జాతిపరంగా కాదు. మాక్స్ ముల్లర్ ఇలా అంటాడు:

"శాస్త్రీయంగా ఆలోచిస్తే ఆర్య అనుపదం జాతిపరంగా ఏమాత్రం వర్తించదు. అది ఒక భాషకు, కేవలం ఒక భాషకు మాత్రమే పరిమిత మైంది."

యూరప్‌లోని గ్రీక్ లాటిన్, కెల్టిన్ భాషలకు సంస్కృతానికి దగ్గర సంబంధమున్నదని మొదటిసారిగా సెలిస్సోనసెటి అను పండితుడు (1580–88)నిరూపించాడు. పెక్కుయూరపియన్ భాషలకు సంస్కృతం మాతృభాష. ఆర్యుల ఆదిమనివాసం ఏదీ అనే చర్చకు ఎంతో ఉపయోగ పడే అంశం ఇది.

ఆర్యుల ఆదిమ నివాసం భారతదేశం కాదు అని చెప్పేందుకు బల మైన కారణం ఆర్య భాషలకు, ద్రావిడ భాషలకు గల మౌలికమయిన వ్యత్యాసం. సంస్కృత భాషకు, ఇరానియన్ భాషకు మౌలికమయిన సంబంధం ఈ రెండు దేశస్తులు మొదట ఒక కూడలినుండి బయలుదేరా రని నిరూపించే అంశం.

## ఇండియా - ఇరాన్

ఆర్యుల మొదటి గ్రంథం రుగ్వేదం. ఇరానియన్‌ల మొదటి గ్రంథం ఆవేస్తా. ఈ రెంటిలో దేవతల సామ్యమూ - భాషా సామ్యమూ హెచ్చు. ఆప్ అంటే రెండు భాషలలోనూ నీరు, గిరి, వాత పితర్, భాతృ, నామన్, చయిస్, అష్టా, దశ, ద్వాదశ—మొదలైనవన్నీ సంస్కృతం లోనూ, పర్షియన్‌లోనూ సమానార్థకాలు.

హిరణ్యం – జరణ్యం, ఆయస్ - ఆయన, రజప–అర్జత, అశ్వ- అస్ప, గొ, గా-కృషి-కర్షి—

దక్షిణ రష్యాలోని తజిక్‌స్తాన్‌లో వాడుకలో వున్న భాషకు సంస్కృతానికి చాలా పోలికలున్నాయి. సంస్కృతంలో ఆప్, తజిక్‌లో అబ్ ఐంది. పితార్-పిదర్, భాతృ–బరొదర్, అంతర్-అందర్ ఐనాయి.

దేవతల సామ్యం చూద్దాం. మిత్ర ఆర్యులకు, ఇరానియన్‌లకు

దైవం. మిత్ర అంటే వైదిక భాషలో సూర్యుడు. వాయువు, అరుణుడు పదాలకు రెండు భాషల్లోనూ ఒకే అర్థం.

వైదిక పరిభాషలో సోమం, ఇరానియన్ భాషలో హౌమ ఐంది. యజ్ఞంలో హోమం చేయడం, సోమరసం త్రాగటం-ఉభయ మతాల్లోని సామాన్య కర్మ.

మధ్య ఆసియాలో ఓల్గానదీ తీరంలో తజికిస్తాన్, కజక్‌స్తాన్ ప్రాంతాలలో ఇటీవల విస్తారంగా పరిశోధనలు జరిగాయి. అనేకమైన త్రవ్వ కాలలో పురాతన అవశేషాలు బయల్పడ్డాయి. వోల్గానదీ తూర్పు ప్రాంతం నుండి కొన్ని తెగలు నైరుతి దిశగా నడిచి, కాస్పియన్, నల్ల సముద్ర తీరాలకు చేరుకున్నారు. పిమ్మట ఆగ్నేయంగా కదలి పర్షా, ఆఫ్ఘనిస్తాన్, కుర్దిస్తాన్, బెలూచిస్థాన్‌లకు వ్యాపించాయి.

ఇందులోనుండి చీలిన ఒక తెగ భారతదేశం వచ్చింది.

కొన్ని తెగలు ఉత్తరదిశగా నడిచి, పశ్చిమానికి తిరిగి ఫిన్లండ్, లాట్వియా, లిథూనియా వెళ్ళినట్లు దాఖలాలున్నాయి. లిథూనియన్ భాష యూరోపియన్ భాష లన్నింటిలోకి సంస్కృతానికి చాలా దగ్గర సంబంధ మున్న భాష.

## మధ్య ఆసియా కుదురు

దక్షిణ కజక్‌స్థాన్‌లోని ప్రాచీన సమాధులకు, వాయవ్య భారత్‌లోని స్వాత్ ప్రాంతంలోని ప్రాచీన సమాధులకు చాలా పోలికలు కనిపించాయి. ఆ ప్రజలు ప్రధానంగా పశుపోషక వృత్తికి చెందినవారు అని కూడా రుజువౌతున్నది.

ఆర్యులు భారతదేశంలో ఎప్పుడు అడుగుపెట్టారు?

హరప్పా శిథిలాలు బైటపడక పూర్వం ఒక వాదన వుండేది. క్రీ.పూ. 1500 ప్రాంతంలో ఆర్యులు భారతదేశానికి వచ్చారని, హరప్ప నాగరికత తొలిఘట్టం క్రీ.పూ. 2500, ఆఖరు ఘట్టం క్రీ.పూ. 1750 అని అంటున్నాము. ఈ మధ్య ఇవే సంవత్సరాల చరిత్ర యేమైనట్లు? ఆర్యులు రాక పూర్వమే హరప్ప నాగరికత. తానంతట కదే ధ్వంస మైందా?

ఆర్యులు సామ్రాజ్య విస్తరణ కాంక్షతో వచ్చినవారు కాదు. బ్రతుకు తెరువుకోసం వచ్చినవారే. ఐతే ద్రావిడులకు ఆర్యులకు ఘర్షణలే జరగలేదు. అంతా సమన్వయ పూర్వకంగా జరిగిందనుకోవడం పొరపాటు.

వేదాలలోని దైవాసుర సంఘర్షణ, త్రిపురాసుర సంహారం, పురాణాలలోని గాథలకు అర్థమేమిటి? వీటిలో అతిశయోక్తు లెన్ని వున్నా ఏదో ఒక ప్రాచీనమైన, దీర్ఘకాలిక ఘర్షణను ఇవి చిత్రిస్తున్నాయనే విషయంలో సందేహం లేదు.

కనుక ప్రస్తుతం లభించిన సమాచారాన్నంతా పోగుచేసి ఈ క్రింది నిర్ణయానికి రావచ్చు.

ఆర్యుల రాక క్రీ.పూ. 2000 నాటికే ప్రారంభమైంది. హరప్ప, మొహంజదారో నాగరికతను నిర్మించిన ప్రజలతో వీరు ఘర్షణ పడ్డారు. అయితే సమన్వయమూ వుంది. మొదట్లో వచ్చిన ఆర్యులు కొంత కాలానికి పంజాబ్ ప్రాంతం దాటి గంగానదీ లోయ చేరుకున్నారు. ఆ తర్వాత మరి కొన్ని తెగలు వచ్చాయి. ముందు వచ్చిన తెగలకు, వెనక వచ్చిన తెగలకు ఘర్షణలు జరిగాయి. ఇలా కొన్ని శతాబ్దాలపాటు జరిగింది.

## నాటి నదులు

ఋగ్వేదంలోని వర్ణన ననుసరించి ఈ ప్రస్థాన విశేషాలను కొంత తెలుసుకోవచ్చు.

ఋగ్వేదంలో పేర్కొన్న నదులు హెచ్చు భాగం సింధు నదీ ప్రాంతానికి చెందినవి. ఆ పిమ్మట గంగా, యమునా, సరస్వతీ, సరయూ నదుల ప్రస్తావన వుంది.

సరస్వతి నది ఎక్కడిది?

అలహాబాద్ త్రివేణి సంగమంలో సరస్వతి అంతర్వాహిని అని, గంగా, యమునలతో కలిపి, మొత్తం మూడు నదులు అని చెబుతారు. ఇదేదో గౌరవంకొద్దీ కల్పించిన గాధ తప్ప నిజంకాదు. సింధు నదినే సరస్వతి అని ఆర్యులు వర్ణించారు. ఆ ప్రాచీన స్మృతిని గంగాతీరం చేరిన ఆర్యులు వదులుకోవడం ఇష్టంలేక, అలహాబాద్‌లో సరస్వతి అంతర్వాహిని అన్నారు. అయోధ్య సమీపంలో సర్జు-అనాటి సరయూ నది. రామా

యణంలో సరయూనది ప్రస్తావన వుంది. రుగ్వేదంలోని గోమతి సింధు నదికి ఉపనది ఐన గోమల్ రుగ్వేదంలోని సుమిత్ర నేటి సట్లెజ్, ఎవన్ నేటి బియాస్, పరుష్ని ఈనాడు రావి, అశిక్న నేటి చీనాబ్, ఆనాటి వితస్త నేటి జీలం.

పంజాబ్‌లోని సట్లెజ్, బియాస్, రావి, చీనాబ్, జీలం నదులను చరిత్రకారులు ఈ విధంగా గుర్తించారు.

రావి నది ఒడ్డున ఒక పెద్ద యుద్ధం జరిగినట్లు సుదాస్ అను గణాధిపతి తన శత్రువులైన పదిమంది రాజులను నదిలో ముంచివేసినట్లు రుగ్వేదంలో ప్రస్తావన వుంది. సుదాస్ భరతవంశస్థుడు. పదిమంది రాజులు కూడా ఆర్యులే. మొదట వచ్చిన భరత రాజులకు, తర్వాత వచ్చిన దశ రాజులకు జరిగిన యుద్ధం ఇది. ఆర్యులే కాక, అనార్య తెగలుకూడా ఈ యుద్ధంలో పాల్గొన్నాయి. భరతవంశం ఆర్యవంశమైనా గంగా-యమునా ప్రాంతంలో స్థిరపడి, ఆర్యేతరులను తనలో ఇముడ్చుకున్నది. కనుక సమ్మిశ్రిత ఆర్య తెగలకు కొత్తగా వచ్చిన ఆర్య తెగలకు జరిగిన ఘర్షణ ఇది. ఇందులో సమ్మిశ్రిత తెగలే గెలిచాయి.

సుదాస్ తరఫున యక్ష నాయకుడు భేదా యుద్ధం చేశాడు.

ఈ దేశానికి భారతదేశం అనే పేరు ఇచ్చిన భారత తెగకు చెందిన వాడు సుదాస్. ఇతని పురోహితుడు మొదట విశ్వామిత్రుడు. అతని ఆధ్వర్యాన సుదాస్ కొన్ని యుద్ధాలలో జయించాడు. ఆ తర్వాత విశ్వామిత్రుని తొలగించి వశిష్టుని పురోహితునిగా నియమించాడు. వశిష్టుడు దాశరాజ్ఞ యుద్ధంలో విజయం సాధించిపెట్టాడు. సుదాస్ తండ్రి దివోదాస్.

## వశిష్ఠ విశ్వామిత్ర వైరం

తనను పదవినుండి తొలగించినందుకు కక్షతో విశ్వామిత్రుడు దశ రాజులను ఏకంచేసి, వారికి పురోహితుడై, సుదాస్‌పై దాడి చేశాడు. ఈ పది తెగలు ఇవి.

పురు, యదు, తుర్వస, అను, ద్రుహ్యు, అలీన, పక్త, భలానా శివ, విషావిన్.

కాలక్రమేణ ఈ తెగలు కొన్ని భరత తెగతో కలిసిపోయాయి. మహాభారతం నాటికి కౌరవ వంశం ఏర్పడ్డది. భరతుని వంశీకులమని వీరు చెప్పుకున్నారు. పురు వంశంలోనే కొంత కాలానికి కురుశ్రీమణ అను రాజు తలఎత్తాడు. పురు, కురు, భరత తెగల సమ్మేళనం ఈ విధంగా జరిగింది.

పురోహితుడు అంటే మంత్రాలను చదివే వ్యక్తికాదు. ముందుకు నడిపించేవాడు. మంత్రి, సేనాని, ఆంతరంగిక సచివుడు రాజుకు అన్ని విషయాలలో సలహాదారుడు. విశ్వామిత్ర వశిష్టుల ఘర్షణ ఆనాటి నుండి చాలాకాలం కొనసాగింది. సుదాస్ కాలంనాటి విశ్వామిత్రుడు దశరథుని కాలంలోనూ, హరిశ్చంద్రుని కాలంలోనూ, మహాభారత యుద్ధం తర్వాత దక్షిణాదికి తరలిన ఆంధ్ర తెగల పూర్వీకుడుగానూ ఎలా వుండగలిగాడు?

విశ్వామిత్రుడు, వశిష్టుడు, వ్యాసుడు మొదలైనవారు సంస్కృత సాహిత్యంలో వ్యక్తి మాత్రులు కారు. ఒక గోత్రానికి, సాంప్రదాయానికి మూలపురుషులు, అదొక సర్వనామం.

రాజులకు విశ్వాసపాత్రంగా వుంటూ నమ్మకమైన సేవచేసిన సాంప్రదాయం వశిష్టులది. రాజులను ధిక్కరించి పాతపద్ధతులను ఛేదించి, కొత్తమార్గం తొక్కిన పురోహితులది విశ్వామిత్ర సాంప్రదాయం.

## దస్యులు - అసురులు

దస్యుల ప్రస్తావన రుగ్వేదంలో వుంది. వీరినే దాసులు అని కూడా పిలిచారు.

వీరు పెద్ద నగరాలలో జీవించేవారు. వీరిలో వృత్తి విభజన ఉంది. నల్లగా వుంటారు. చాల సంపద వుంది. వీరిలో శంబర, ఇలిబిశ, ధుని, చుములి, కీకట, ఛేండాల, ప్రాణక వంటి తెగలున్నాయి.

వీరికి వైదిక దేవతలంటే విశ్వాసం లేదు. వైదిక కర్మలు లేవు.

ఈ వర్ణనలన్నిటిని చూసినపుడు, హరప్ప నాగరికతను నిర్మించి ఆర్యులను ప్రతిఘటించిన ద్రావిడరాజులనే రుగ్వేదంలో దస్యులని వర్ణించి నట్లు బోధపడుతుంది.

అసురులు అని మరొక మాట వుంది. ఆర్యులకంటే ముందే వచ్చి భారతదేశంలో స్థిరపడిన అస్సీరియన్ తెగవారే అసురులు. రాక్షసులు అనే పేరు రుగ్వేదంలో వినవస్తుంది. ఇది ప్రత్యేకంగా ఒక తెగకు సంబంధించిన మాట కాదు. తమ శత్రువులను దూషిస్తూ ఆర్యులు వాడిన విశేషణం !

రుగ్వేదంలోని వర్ణన లనుసరించి ఆర్యుల విస్తరణ ఇలా జరిగిందని చెప్పవచ్చు.

వాయవ్య ప్రాంతంలో గాంధార, వక్త, అలీన తెగలు, సింధు, పంజాబ్ ప్రాంతాలలో పరశు, కేకయ, యదు, తుర్వస తెగలు, గంగా యమునా ప్రాంతంలో బిరద, పురా, సృంజయతెగలు, దక్షిణ పంజాబ్‌లో మత్స్య, చేది తెగలు వ్యాపించాయి. ఈ తెగలలో కొన్ని మహాభారత గాథలో మనకు దర్శనమిస్తాయి.

# గణ సమాజం నుండి వర్ణవ్యవస్థ

ఆర్యులు మన దేశానికి రాకముందు సంచారక జాతులుగా ఉన్నారనేది నిజం. ఐతే, వారి సామాజిక వ్యవస్థలో పని విభజన ఏ మాత్రం లేదని అర్థంకాదు. ఆదిమ కమ్యూనిస్టు వ్యవస్థలో ప్రాథమికమైన పని విభజన పుట్టి పెరిగి పెద్దదై, పాత వ్యవస్థ పరిధిని చీల్చుకుని ముందుకు సాగింది. ఈ పరిణామం కొన్ని వందల సంవత్సరాల పాటు జరిగింది.

హరప్పా నాగరికతలోని పని విభజనకు ఆర్యగణాలలోని పని విభజనకు ఒక తేడా వుంది. వ్యవసాయం, నగర నిర్మాణం, స్థిరజీవితం అలవడిన ప్రజలలోని విభజన మొదటిది. సంచార జాతుల పని విభజన రెండోది. మొదటిది ఉన్నత స్థాయికి చెందినది. రెండవది ప్రాథమికమైనది.

పై రెండు రకాల పని విభజన, సమ్మిశ్రణ నుండి వర్ణ వ్యవస్థ ఏర్పడ్డది.

వేదాల రచన భారతదేశంలోనే జరిగింది. అందులో వర్ణితమైన సామాజిక వ్యవస్థ కొంత గత కాలం నాటిది. కొంత ఆనాటిది.

యజ్ఞయాగాల ప్రస్తావన వేదాలలో చాలా వుంది. ఒకనాటి సమిష్టి జీవన విధానానికి యజ్ఞం, స్మృతి అని చెప్పవచ్చు. భారతదేశం వచ్చిన ఆర్యులకు మాత్రం యజ్ఞం జీవన విధానం కాదు. మతకర్మ ఐంది. తమ ఆధిక్యతను నిరూపించుకునేందుకు ఈ మతకర్మలను వారు వాడుకున్నారు. వీటి ద్వారా ఏవో అమానుష శక్తులు సంపాదించి శత్రుసంహారం చేయవచ్చునని వారి నమ్మకం. వారి శత్రువులకు భయం.

# గణ సమాజం

గణ సమాజంలోని సభ్యులందరూ సమిష్టి జీవనం సాగించేవారు. ఉత్పత్తి పంపకం, స్త్రీ పురుష సంబంధాలు అన్నీ సామూహికమే. ఇది అతి ప్రాచీన దశ. దేహాన్ని కాపాడుకోటానికి అవసరమైన ఆహార పదార్థాలు సేకరించటమే అతి కష్టమైనటువంటి దశ. సమిష్టిగా తప్ప ఒంటరిగా మానవుడు ప్రకృతి బీభత్సాలనుండి, క్రూరమృగాల నుండి ఆత్మ రక్షణ చేసుకోవటం అసాధ్యమైన దశ. పొలం దున్ని, విత్తనం వేసి పంట కోసి కడుపు నింపుకోవటం చేతకాని దశ.

ఆర్యులకు పూర్వమే హరప్పా నాగరికతలో ఇవన్నీ తెలుసు. ఐతే ఈ వృత్తిని ఆర్యులు వెన్వెంటనే స్వీకరించలేదు. యుద్ధాల ఫలితంగా పొలాలు, పంటలు, నగరాలు ధ్వంసమైనాయి. తిరిగి వ్యవసాయం ఆది నుండి నేర్చుకోవాలి. సంపద సృష్టించాలి.

ఈ పరివర్తనా కాలంలోని ఘర్షణ ఆర్యుల రచనల్లో బాగా కనిపిస్తుంది. వేదాలలో యజ్ఞ యాగాదుల ప్రస్తావన అంతా ఇదే. తమలో తమకు ఆర్థిక వ్యత్యాసాలు ఆవిర్భవిస్తున్న వాస్తవాన్ని ఆర్యులు గుర్తించారు.

ఋగ్వేదంలో ఈ వాక్యాలు చూడండి :

"ఆకలి అనే శిక్షను దేవుడు మానవునికి ఎందుకు విధిస్తున్నాడు? పేదలు ఆకలితో మరణించాలని దేవుని ఉద్దేశమా? అయితే ధనికులకు చావు లేదా (అమరులా)? మూర్ఖుని చేతిలో ఆహారం పోగుపడితే ఏమి ప్రయోజనం. తాను తింటాడు. స్నేహితులకు సైతం ఇవ్వడు. అట్టి లోభిని సమాజం గర్హిస్తుంది."

మరోచోట "మనకు ఎన్నో పనులు ఎన్నో కోర్కెలు ఎన్నో ఆలోచనలున్నాయి. వడ్రంగి రంపపుకోత విషయం ఆలోచిస్తాడు. వైద్యుడు రోగులకొరకు ఎదురు చూస్తాడు. కమ్మరి తన పనిముట్ల దగ్గర కూర్చుని ఏదైనాపని దొరుకుతుందా అని చూస్తూ వుంటాడు. నేను సంగీతం పాడతాను. నా తండ్రి వైద్యుడు. నా తల్లి దంపుడు పని చేస్తుంది.

ఆవుల వెంబడి గోపాలుడు పరుగెత్తినట్లు ప్రతి ఒక్కరమూ దబ్బుకొరకు తాపత్రయపడుతున్నాము."

వృత్తి విభజన బాగా ఏర్పడిన నాటి పరిస్థితి ఇది.

ఈ కాలంలో వర్ణ వ్యవస్థ ఏర్పడ్డది.

మొదట్లో మూడు వర్ణాల ప్రస్తావనే కనిపిస్తుంది. నాలుగోవర్ణం లేదు. కాలక్రమేణా ఓడింపబడిన దస్యులు నాలుగోవర్ణంగా శూద్రులుగా ఏర్పడ్డారు. పై మూడు వర్ణాలు ఆర్యులని, శూద్రులు అనార్యులని అర్థమా?

ఒక దశలో, కొంత కాలం వరకు అది నిజమే. ఆర్యులు వివిధ ప్రాంతాలకు విస్తరించిన మీదట పాత, క్రొత్త వ్యవస్థల మధ్య ఘర్షణలు వర్ణసమ్మిశ్రణం చాలా జరిగింది. సుదాసుని కథనాటికే ఇది కనిపిస్తుంది. జన్మవలన కాక, గుణకర్మలవలన ప్రారంభంలో వర్ణవిభజన జరిగింది.

ఈ విభజన వంశ పారంపర్యం చేసి 'పవిత్రత'ను నిలబెట్టాలనే యత్నం నిరంతరం సాగుతూనే వుంది. క్షత్రియులకు, బ్రాహ్మణులకు దీర్ఘకాలం ఘర్షణ జరిగింది. కొత్త తెగలకు ఈ వ్యవస్థ వ్యాపించినపుడు పాలకులందరూ క్షత్రియులయినారు. వ్యాపారస్తులు వైశ్యులైనారు. విద్యా-పౌరోహిత్యం ఆశ్రయించినవారు బ్రాహ్మణులైనారు. తదితరులు శూద్రులై నారు. రెండు మూడు తరాలు గడిచేటప్పటికి, యెవరి గొప్పను వారు అతిశయంగా చెప్పుకుంటూ, క్రిందివారిపై పెత్తనం చేసే ధోరణి పెరిగింది.

రైలుపెట్టెలో ముందెక్కినవాడు మరొకరిని రానివ్వకుండా వీలైనంత ప్రయత్నిస్తాడు. తీరా ఆ వ్యక్తి తోసుకు వచ్చిన తర్వాత అతనితో రాజీపడతాడు. ఇదొక మానసిక ప్రవృత్తి. సామాజిక పరిణామంలోనూ, వర్ణవ్యవస్థ ఘనీభవించటంలోనూ ఇదే కనిపిస్తుంది.

విభజన లేని సమాజంలో విభజన ఏర్పడటం, సమానత్వం నుండి అసమానత్వం ఏర్పడటం, ఏకత్వం నుండి భిన్నత్వం ఏర్పడటం, ఆర్యుల తాత్విక అవగాహనలో కూడా పెద్ద ప్రభావాన్ని కలిగించింది.

సమిష్టి భావానికి ప్రతిబింబం బ్రహ్మ. నిత్య జీవితంలో బ్రహ్మ లేడు. అతడెప్పుడో దూరమైనాడు. వ్యక్తి మిగిలాడు. ఇదే ఆత్మ. ఆత్మ పరమాత్మల వైరుధ్యం, సమిష్టి, వ్యష్టి భావనల వైరుధ్యం.

ఆ వైరుధ్యానికి పరిష్కారమేమిటి? అసలు పరిష్కారం వుందా? ఈ జీవితంలో లేదు-మరో జీవితంలో వుందేమో. అదే మోక్షం? అందుకే జీవుని వేదన.

భౌతిక వాస్తవికత నుండి ఆధ్యాత్మిక భావం పుట్టింది. ఆర్థిక సంఘర్షణ నుండి తాత్విక జిజ్ఞాస ప్రారంభమైంది.

గణ సంఘాలలో స్వంత ఆస్తిలేదు, రాజులేదు, గణసభ్యులందరూ పరిపాలకులే. ఒక గణం యావత్తూ మరో గణంపై పెత్తనం చేసే వైరాజ్యా వ్యవస్థ అది. ఒకటి రాచరిక గణం, ఒకటి బానిస గణం. గ్రీసులోని నగరరాజ్యాలు ఇలాంటివే. ఇట్టి వైరాజ్యాలు బుద్ధునికాలంవరకూ వుండేవి. కౌటిల్యుని అర్థశాస్త్రంలో వాటి ప్రస్తావన వుంది.

# వేదకాలంనాటి ఆర్థిక వ్యవస్థ

భారతీయ గణవ్యవస్థకు కొన్ని ప్రత్యేకతలున్నవి. దేశం విస్తారమైంది. అడవులను ఛేదించి సాగుకు లాయకీ చేయటం కొన్నివేల సంవత్సరాలపాటు సాగుతూనేవుంది. ఒక జనపదానికి మరొక జనపదానికి దూరం జాస్తి. కీకారణ్యాలను దాటటం తేలికయిన పని కాదు.

ప్రతీ జనపదం, తనకు కావలసిన ఆహారధాన్యాలను అదే పండించుకొనేది. అపురూపమైన వస్తువులు మాత్రమే ఇతర ప్రాంతాలనుండి కొనుక్కోవలసి వచ్చేది. గ్రీస్‌లో ఇలాకాదు. వారికి కావలసిన ధాన్యం హెచ్చుగా ఇతర ప్రాంతాలనుంచి దిగుమతి కావలసిందే. వారు తయారుచేసే చేతి వస్తువులు ఇతర ప్రాంతాలకు ఎగుమతి కావలసిందే. గ్రీసులో బానిసత్వ వ్యవస్థ ప్రధానంగా ఎగుమతి వ్యాపారానికి ఉద్దేశితమయినదిగాను, భారత దేశంలో బానిస వ్యవస్థ ప్రధానంగా ఆహారోత్పత్తికి పరిమితమైనదిగాను చెప్పవచ్చు. వర్తకవాణిజ్యాలు బాగా వృద్ధి అయిన బౌద్ధయుగం వరకు ఈ పరిస్థితి కొనసాగింది.

భారతదేశం ప్రవేశించిన ఆర్యులు, నగర జీవితంలో ఉన్న ద్రావిడులతోను, ఆటవిక జీవితంలో ఉన్న కిరాతులతోనూ ఘర్షణ పడవలసి వచ్చింది. ఆర్యులతో పోలిస్తే ఉభయులు కృష్ణవర్ణులే. వర్గభేదం, వర్ణ భేదంగా రూపు ధరించటానికి ఇది కారణం.

ఆర్యులు వ్యవసాయం నేర్చుకున్నారు. ఐనా పశుపాలన ప్రధాన వృత్తి. రాజులు, బ్రాహ్మణులు వేల సంఖ్యలో పశుధనాన్ని కలిగి వుండే వారు. పాలు, పెరుగు కొరకు మాత్రమే కాదు. మాంసం ఆనాటి ప్రధాన ఆహారం. అందుకూ పశువులు అవసరం. మాంసాహారం బ్రాహ్మణులకు నిషిద్ధమనే మాట బౌద్ధం తర్వాత మాత్రమే ఏర్పడ్డది. భారత, రామాయణ

కాలాలలో అందరూ మాంసభక్షకులే. గోమాంసం కూడా యథేచ్ఛగా తినేవారు. గోవు పవిత్రం, గోమాంసం నిషేధం అనుమాట కూడా బౌద్ధం తర్వాత యేర్పడినదే.

అన్నం అనగా భోజనం ధాన్యమే కానక్కరలేదు. దానా, కరంభ, అపూపము అను మాటలు ఋగ్వేదంలో కనిపిస్తాయి. దానా అంటే వేయించిన ధాన్యం. ఇప్పుడు పశువులకు దాణా అంటాము. కరంభం అంటే పిండి. అపూపం అంటే రొట్టె. ఓకల (రోలు) తితట (జల్లెడ) చషాల (కుండ) మధువు (తేనె) సోమం, సురా (కల్లు రూపాలు)-ఇవన్నీ ఋగ్వేదంలో ప్రస్తావించబడ్డాయి.

నాగలి అను అర్థం ఇచ్చే లాంగూల, సీరిహల పదాలు, ఖనిత్ర (కొడవలి) పదము ఋగ్వేదంలో కనిపిస్తాయి. హిరణ్యం (బంగారు)అయస్ (రాగి) పదాలున్నాయి. అయస్ అంటే ఇనుము అను అర్థం ఆ తర్వాత వచ్చింది. పద్మ, దామ (ఇల్లు) దంపతి (కుటుంబం) పదాలున్నాయి. కుటుంబ వ్యవస్థ అనాటికే రూపొందుతున్న దనటానికి ఇవి నిదర్శనాలు. పని విభజన ననుసరించి పదాలు ఏర్పడేవి. దుహిత అంటే కూతురు-శబ్దార్థాన్ననుసరించి పాలుపితికే వ్యక్తి అని అర్థం. ఇండ్లలో పాలుపితికే బాధ్యత ఇంటి కూతురిది.

అడవి జంతువు మృగం, మచ్చిక ఐన జంతువు పశువు. దూరానికి కొలత గవ్యూతి! అంటే-పశువు నడక ప్రమాణం అన్నమాట.

ధనం అనగా సంపద. పణమనగా నాణెం. నాణాలు లోహరూపంలో వుండేవి. హిరణ్యం, సువర్ణం—పదాలు విస్తారంగా కనిపిస్తాయి. బంగారం వాడుక కవితార్కాణాలు.

అప్పునిచ్చే పద్ధతి కూడా ప్రారంభమైంది. ఋణం అంటే అప్పు. వస్తువుల అమ్మకం కొనుగోలుకు చిహ్నంగా, విక్రేత, అమ్మకందారు, క్రయాత కొనుగోలుదారు మాటలు పుట్టాయి.

పురోహిత వర్గ ప్రాబల్యం పెరిగినకొద్దీ దానశ్రుతి ఏర్పడ్డది. దాన ధర్మాలు-ఇష్టం ఉంటే చేయటం లేకపోతే మానటం కాదు, తప్పనిసరిగా చేసితీరాలి. దానశ్రుతి-వేదంలో అంతర్భాగం. దేవతల కిచ్చేది బలి, పురోహితులకిచ్చేది భాగం.

పిమ్మట గృహ్య సూత్రదశ. అప్పటికి వ్యక్తిగత కుటుంబం ఏర్పడది. గృహ్య సూత్ర నియమాలను ఏ వ్యక్తి ఐనా ఖచ్చితంగా పాటిస్తే అతడు రెండో రోజుకు దివాళాతీయక తప్పదు. దాన ధర్మాలతో పకీరు కాక తప్పదు. అలా పకీరులయిన హరిశ్చంద్రుడు, రంతిదేవుడు, అంబరీషుడు పుణ్యలోకాలు పొందినట్లు కథలను పురోహితవర్గం సృష్టించింది.

వర్ణ వ్యవస్థ ఘనీభవించక పూర్వము బానిస వ్యవస్థ విస్తారంగా ఉండేదని అనేక ఉదంతాలు చెప్పవచ్చు. దానధర్మాలలో ప్రతిచోటా వందల సంఖ్యలో దాస దాసీల ప్రస్తావన వుంది. ఇంతమందిని కేవలం గృహ కృత్యాలకే వాడుకోవటం అసంభవం. వ్యవసాయంలో .వీరిని విని యోగించేవారు. వాలిఖిల్య సూక్తంలో పృషధ్రరుషి ఇంద్రుని ఇలా ప్రార్థిస్తాడు: "నాకు నూరు గాడిదలు, నూరు గొర్రెలు, నూరు దాసులను ఇవ్వవలసింది" అని.

వర్ణ వ్యవస్థ రూపొందటానికి కొన్ని వందల సంవత్సరాలు పట్టింది.

బానిస వ్యవస్థలో దాసులు లేక దస్యులు, వర్ణ వ్యవస్థలో శూద్రులయినారు.

రుగ్వేదం పదవ మండలంలో మొదటిసారిగా నాలుగు వర్ణాల పేర్లు ఉన్నవి. ఒక్కొక్క మండల రచనకు మధ్య కొంతకాలం గడిచి వుంటుంది. పదవ మండలం రచనా కాలానికి కొన్ని వందల సంవత్సరాలు గడిచి వుంటాయి.

చాతుర్వర్ణ వ్యవస్థ ఏర్పడినా బ్రాహ్మణులు వ్యవసాయం చేస్తూనే వుండేవారు. పురోహిత వృత్తిలో జీవించేవారు కొద్దిమంది మాత్రమే. ఖాండవ దహనగాథ నాటికి కూడా ఈ పద్ధతి కొనసాగుతూ వచ్చింది. అర్జునుడు ఖాండవవనాన్ని దహించి, నాగులను పారద్రోలి, బ్రాహ్మణులకు భూములు కేటాయించాడు.

వర్ణ వ్యవస్థలో – ఆదినుండి ధనిక దరిద్ర విభేదాలు వుండనే వున్నవి. బ్రాహ్మణులలో రాజాశ్రయంలో ధనికులైనవారూ వున్నారు. భిక్షాటనతో జీవించేవారూ ఉండేవారు. అన్ని వర్ణాలలోనూ అంతే! పేదలంతా ఒకటి అనే భావం కలగకుండా విభేదాలు శాశ్వతంగా పెంచి పోషించటానికి వర్ణభేదాలు తోడ్పడ్డాయి.

# పాలకవర్గాలలో ఘర్షణ

రామాయణ గాథ క్రీ॥పూ॥ 1600 ప్రాంతాలలో జరిగివుంటుంది. అయోధ్య దాటినప్పటినుండి ఎక్కడ చూచినా అరణ్యాల ప్రస్తావనే కని పిస్తుంది. నగరాలు అప్పుడప్పుడే ఏర్పడుతున్న దశ అది. ఇంకా వెనక్కు వెళ్ళితే కార్తవీర్యార్జున, జమదగ్ని, హరిశ్చంద్ర చక్రవర్తులున్నారు.

భారత యుద్ధం రామాయణగాథ తర్వాత క్రీ.పూ. 1400 ప్రాంతంలో జరిగింది.

పురాణాలను సవిమర్శగా పరిశీలిస్తే మన ప్రాచీన చరిత్ర కొంత బోధపడుతుంది. అవేవో చరిత్ర గ్రంథాలనీ, వానిలోని ప్రతి అంశమూ చారిత్రక సత్యం అనుకుంటే ప్రమాదం.

పురాణాలలో పరస్పర విరుద్ధ వర్ణనలన్నింటిని సమన్వయీకరించి అత్యధికులైన చరిత్రకారులు నిర్ణయించిన క్రమం ఇలా వుంది.

గుజరాత్‌ను పరిపాలించే క్షత్రియులైన హైహయులకు భృగు వంశస్థులు పురోహితులు. వారికి ధనధాన్యాలు చాలా ఇచ్చారు. ఇచ్చి పుచ్చుకోవడంలో ఏదో తగాదా వచ్చింది. ఇచ్చిందంతా తిరిగి స్వాధీనం చేసుకుని హైహయులు భృగు వంశస్థులను గుజరాత్ నుండి పాల ద్రోలారు.

భృగువంశానికి చెందిన రిచికుడు కన్యాకుబ్జ ప్రాంతం చేరుకు న్నాడు. హైహయులను సాధించేందుకు, రాజ వంశస్థులతో సంబంధాలు చేసుకున్నారు. కన్యాకుబ్జాన్ని పరిపాలించే గాధి వంశస్థుడైన రాజు కుమార్తె సత్యవతిని వేయి ఆవులు పణంగా ఇచ్చి వివాహమాడాడు. రిచికుని కుమా రుడు జమదగ్ని. జమదగ్ని కుమారుడు పరశురాముడు.

జమదగ్ని రేణుక అను క్షత్రియ కన్యను వివాహమాడాడు.

జమదగ్ని వద్ద ఉన్న కామధేనువు కొరకు, హైహయ వంశస్తుడైన కార్తవీర్యార్జునుడు ఘర్షణపడ్డాడు. కామదేనువును జమదగ్ని ఇవ్వలేదు. కార్తవీర్యార్జునుడు రహస్యంగా అపహరించాడు. అందుకు ప్రతిగా పరశురాముడు కార్తవీర్యార్జునుని సంహరించాడు. ఆ పిమ్మట కార్తవీర్యార్జునుని కుమారులు జమదగ్నిని సంహరించారు. తిరిగి పరశురాముడు 21 సార్లు క్షత్రియ సంహారం చేశాడు.

కామధేనువు ప్రస్తావన రఘువంశంలోనూ ఉంది. అక్కడ వశిష్టుని ఆశ్రమంలో ఉంది.

కామదేనువు అంటే ఒక ఆవు కాదు. పశుసంపద. పశుసంపదకై రాజులకు రాజులకు మధ్య, బ్రాహ్మణ ఋషులకు రాజులకు మధ్య అనేక ఘర్షణలు జరిగాయి.

ఈ కథలలోని అతిశయోక్తి ఎలా వున్నా, ఒక తీవ్ర ఘర్షణను ఇది తెలియజేస్తున్నది. ఇది కేవలం బ్రాహ్మణ, క్షత్రియ ఘర్షణ కాదు. పరశురాముడు కొంతమంది రాజులతో స్నేహం చేసి, వారి సహాయంతో హైహయులను జయించాడు. పరశురాముని ఆధిపత్యాన్ని అంగీకరించిన క్షత్రియులున్నారు, వ్యతిరేకించిన క్షత్రియులున్నారు.

హరిశ్చంద్రుని కథ – అతని కుమారుడైన లోహితునికి బదులు, నరబలి ఇవ్వబడుతున్న శునశ్శేపుని విశ్వామిత్రుడు కాపాడిన ఉదంతం, అతన్ని దేవరాతుడనే పేరుతో దత్తకుమారుడుగా స్వీకరించిన గాథ- ఇవన్నీ రామాయణ గాధకు పూర్వం పరశురామయుగంలోనివి. శునశ్శేపుని కథ ఋగ్వేదంలో వుంది.

పురాణాలలో నాలుగు యుగాల ప్రస్తావన ఉంది. కృత, త్రేతా, ద్వాపర, కలియుగాలు. సగరరాజు కథతో కృతయుగము, రామకథతో త్రేతాయుగము, భారత కథతో ద్వాపరయుగమూ అంతమౌతాయి. నాటి నుండి నేటివరకూ కలియుగం.

ఒక్కొక్క యుగవ్యాప్తి ఎంత అనే విషయంలో పురాణాలను నమ్మలేము. పురాణాలన్నీ క్రీ॥శ॥ 200 ప్రాంతంలో కణ్వ, శుంగ

జ్ఞాపకం కొంత, చరిత్ర కొంత, అతిశయోక్తి కొంత, ఆవేశం కొంత తరాజుల కాలంలో రూపుదాల్చినవి. పాత కథల క్రోడీకరణ సందర్భంలో సమకాలీన ఘటనల ప్రభావం కొంత - కలిసి పురాణాలైనాయి. పురాణాల లెక్కను స్వీకరిస్తే భారతీయ నాగరికత లక్షల సంవత్సరాలు వెనక్కు వెళుతుంది. అది అసంభవం.

కాని యుగ విభజనలో ఒక విశేషముంది. ఇది ప్రధానంగా ధర్మ విభజన. కాల విభజన కాదు. ఒక్కొక్క యుగానికి ఒక ధర్మం ఉంది.

సగరుని పుత్రులు కపిల మహాముని గోవుని అపహరించారు. కపిలుడు శపించగా వారంతా భస్మీభూతులయ్యారు. ఆ పిమ్మట సగర వంశంలో ఉద్భవించిన భగీరథుడు తపస్సుచేసి, గంగానదిని ఆ ప్రాంతంలో ప్రవహింపచేయడంతో అతని పూర్వీకులకు పరలోకాలు లభించాయి. గంగ భాగీరథి అయింది.

ఈ కథలోని కల్పన సంగతి అలా వుంచి, మునీశ్వరుల గోవులని రాజకుమారులు అపహరించటం పదే పదే పురాణాలలో రావటానికి కారణమేమిటి?

వశిష్ఠుడు, జమదగ్ని, కపిలుడు ఇంకెందరో మునులు గోధనంతో వర్ధిల్లారు. ఆ ధనాన్ని అపహరించిన వారితో ఘర్షణలు జరిగాయి. పశు సంపదకై తెగలమధ్య యుద్ధాలు కృతయుగంలో ప్రధాన లక్షణం అని పీటి ద్వారా బోధపడుతుంది. ఆర్యులు భారతదేశం వచ్చిన మొదటి దశ కృతయుగం.

సగరుని కథతో ఇది అంతమైంది.

## యుగ విభజన

బ్రాహ్మణ, క్షత్రియ ఘర్షణలు కృతయుగ ధర్మం. క్షత్రియుల ఆధిపత్యాన్ని బ్రాహ్మణులు అంగీకరించటం, బ్రాహ్మణులను క్షత్రియులు గౌరవించటం ఉభయులూ సహకరించుకుంటూ ఆర్య నాగరికతను విస్తరించటం త్రేతాయుగ ధర్మం. రామాయణకథ అందుకు తార్కాణం.

కృతయుగంలోను ఇట్టి విస్తరణ ఉంది. అయితే అనేక అంతః కలహాల పర్యవసానంగా జరిగిన విస్తరణ అది.

భృంగ వంశస్థులు గుజరాతులో నివాసంచేశారని తెలుసుకున్నాము.. పశ్చిమ తీరాన కొంకణ, తుళువ, కేరళ రాష్ట్రాల వరకు ఆర్య నాగరికత విస్తరణ పరశురాముని ద్వారా జరిగినట్లు గాథ ఏర్పడటానికిదే కారణం.

కృతయుగాంతానికి పశ్చిమాన సింధు, తూర్పున బెంగాల్, ఉత్తరాన బీహార్, దక్షిణాన నర్మదానది వరకు ఆర్యులు విస్తరించారు. వింధ్య పర్వతాలు మొదట అధిగమించిన రుషి అగస్త్యుడు.

ఆర్య విస్తరణ అంటే అంతకుముందున్న, జనులందరినీ యుద్ధాలలో సర్వనాశనం చేశారనో లేక ఓడించారనో కాదు. వారిప్రక్కన వీరూ ఒక గుడిసె వేసుకుని ఆశ్రమం అని పేరు పెట్టుకుని, మతకర్మలు జరుపుకుంటూ వ్యవసాయం చేసుకుంటూ జీవించేవారు.

ఉభయుల మధ్య ఘర్షణలు జరిగాయి. సంబంధాలు ఏర్పడ్డాయి. ఒకరి నుండి మరొకరు, ఆచార వ్యవహారాల నుండి భోజన భాజనాలవరకు నేర్చుకోవటమూ జరిగింది. కనుక విస్తరణ అనే మాటను కేవలం ఆధునిక సైనిక పరిభాషలో అర్థం చేసుకోరాదు.

## రామాయణ గాథ

రామాయణగాథ జరిగింది క్రీ॥ పూ॥ 1600 ప్రాంతమైనా అది గ్రంథస్థమైంది మాత్రం క్రీ॥ పూ॥ 200 ప్రాంతంలో. ఆనాటి పరిస్థితులను బట్టి అనేక గాథలు కల్పితాలయ్యాయి.

బౌద్ధం భారతదేశ మంతా వ్యాపించిన కాలం అది. ఆ మతాన్ని సంస్కృతిని కాదని ఆర్య ధర్మాన్ని వర్ణవ్యవస్థను పునః స్థాపించటానికి బ్రహ్మాండమయిన ప్రయత్నం జరిగిన కాలం. పురాణాలు, రామాయణ భారతాలు, ఆ ఉద్దేశంతో వ్రాయించబడ్డాయి. షడ్దర్శనాలు రూపొంధిన కాలమూ అదే.

రామాయణంలో కల్పితగాథలు అనేకం-కొన్నిటిని గుర్తించవచ్చు.

ఉత్తర రామ చరితలో సీతను రాముడు పరిత్యజించటం కల్పన. ఎందుకీ కల్పన జరిగింది. బుద్ధుడు రాజ్యాన్ని, భార్యనీ, బిడ్డలను వదలి సన్యాసిగా యావజ్జీవితం గడిపాడు.

ఆ మహాపురుషునికి పోటీగా, మరొక మహాపురుషుని సృష్టించవలసి ఉంది.

బుద్ధుడు శాశ్వతంగా రాజ్యాన్ని పరిత్యజిస్తే రాముడు 14 ఏండ్ల రాజ్య పరిత్యాగం చేశాడు. బుద్ధుడు శాశ్వతంగా భార్యా బిడ్డలను వదిలేస్తే రాముడు జనవాక్యం పట్ల గౌరవంతో ఆఖరు రోజులలో భార్యను అడవుల పాల్జేశాడు. ఇద్దరూ ఇక్ష్వాకు వంశస్థులే. బుద్ధుని సన్యాసానికి తండ్రి శుద్ధోదనుడు ఎంత విలపించాడో రాముని రాజ్యపరిత్యాగానికి దశరథుడు అంతకంటే ఎక్కువ విలపించి చనిపోయాడు.

త్రేతాయుగం రామునితో అంతమైంది అనటంలో అర్థమేమిటి? వర్ణ వ్యవస్థ అతి కఠినంగా అమలు జరిగిన కాలం త్రేతాయుగం. బ్రాహ్మణ క్షత్రియులు ఒకరికొకరు తోడై శూద్ర తదితర వర్ణాలవారిపై ఆధిపత్యం చలాయించిన రోజులు.

కాని దక్షిణాదికి ఆర్యులు విస్తరించిన మీదట అనేక తెగలు జాతులు, ఉపజాతులు వర్ణవ్యవస్థ పరిధిలోకి వచ్చాయి. హనుమంతుడు సుగ్రీవుడు, అంగదుడు వీరంతా ఎవరు? వానర, నిషాద, రాక్షసాది అనేక తెగలు వచ్చాయి. ఈ తెగలన్నిటినీ సమాజంలో వర్ణవ్యవస్థలో, ఆర్థిక ఉత్పత్తిలో ఇముడ్చుకోవలసి వచ్చింది. కొత్తవారిని ఏదో ఒక వర్ణంలో చేర్చుకొని, వారికొక పేరు, ఒక ధర్మం, ఒక ప్రాంతం ఏర్పరచవలసి వచ్చేటప్పటికి, కేవలం ప్రాచీన పద్ధతులు యథాతథంగా అమలు జరగడం అసాధ్యం. బలం గలవాడే క్షత్రియుడు, ధనవంతునిదే పెత్తనం, నోరుగలవాడిదే రాజ్యం-అనే లౌకిక ధర్మం కొంత వ్యక్తం కాసాగింది. దాంతో త్రేతాయుగం అంతమైంది. ద్వాపరయుగం ప్రవేశించింది.

అయోధ్య రాజ్యం అంతమైంది. మహాభారత గాథ కాలం నాటి పాంచాల, పాండవ, యాదవ వంశాలు ప్రముఖ స్థానం వహించాయి.

రామాయణ గాథ ఉత్తరాదికి పరిమితమైంది. రాముడు వింధ్యను దాటలేదు. కాని రామాయణ రచయిత ఆ పనిని చేయించాడు.

## భారత యుద్ధం

కౌరవుల పక్షాన ఈ క్రింది వారు పాల్గొన్నారు. మగధ, విదేహ

అంగ, వంగ, కళింగరాజులు. వీరందరూ బీహార్, బెంగాల్, ఒరిస్సా ప్రాంతాలలో నివసించినవారు.

ప్రాగ్జ్యోతిషపురాన్ని పరిపాలించిన భగదత్తుడు (అస్సాం) కౌరవుల పక్షాన వున్నాడు. భగదత్తుడు కంసుని కుమారుడు. సింధుసౌవీరరాష్ట్రాన్ని పాలించిన జయద్రథుడు, గాంధార దేశస్తుడైన శకుని త్రిగర్త కేకయ శిబిమద్ర దేశాధిపతులు కౌరవ పక్షాన వున్నారు. పశ్చిమ ప్రాంతం, తూర్పు ప్రాంతంలో వున్న రాజులలో అధిక సంఖ్యాకులు కౌరవ పక్షాన చేరారు.

పాండవుల పక్షాన ఎవరున్నారు? పంజాబ్‌కు చెందిన పాంచాల రాజు, మత్స్యరాజైన విరాటరాజు (ఇది కూడా పంజాబ్ పరిసరాలలోనిది) కరుష, పశ్చిమ మగధ, కాశీ ప్రాంతాలు, యాదవులలో కొందరు.

యాదవులలో కృష్ణుడుపాండవపక్షం, బలరాముడుతటస్థం. యాదవ సేనలు కౌరవ పక్షం. యాదవులలోని మరొక తెగ వృష్ణి. వారిలో సాత్యకి పాండవ పక్షం, కృతవర్మ కౌరవపక్షం. మధ్యప్రదేశ్, గుజరాత్, గంగా తీరంలోని కొన్ని రాజ్యాలు మొత్తంగా పాండవపక్షం చేరాయి.

కౌరవపక్షాన 11 అక్షోహిణులు, పాండవపక్షాన 7 అక్షోహిణులే, ఐనా పాండవులు గెలిచారు. కనీసం పేరుకైనా. ఏమంటే యుద్ధానంతరం ఉభయ పక్షాలరోనూ జరిగిన జన నష్టం అపారం. గెలిచిన ధర్మరాజు ఏ కొద్దికాలం రాజ్యంచేశాడో, మనుమడైన పరీక్షిత్తుకు పట్టంకట్టి అరణ్యాలకు పోయాడు.

భారత యుద్ధానంతరం యాదవులలో అంతఃకలహం ప్రారంభమైంది. సర్వనాశనమైంది.కృష్ణుడు అంతఃకలహాన్ని నివారించలేకపోయాడు. హతశేషులను ద్వారకనుండి మధురకు అర్జునుడు తీసుకువెళ్ళుతుండగా త్రోవలో కిరాతకుల చేతిలో ఓడిపోయాడు.

కృష్ణుడు ఒక బోయవాని చేతిలో మరణించాడు. కృష్ణార్జున ప్రాబల్యం అంతరించింది. ద్వాపరయుగం ముగిసింది. కలియుగం ప్రారంభమైంది.

మన చరిత్రలో ఇంత ప్రాధాన్యం వహించిన భారత యుద్ధానికి ప్రాధాన్యమేమిటి?

# నిరంకుశ వ్యవస్థ పతనం

ఉత్తర హిందూ దేశమంతా నిరంకుశ చక్రవర్తులమయమైంది. బానిస వ్యవస్థపై ఆధారపడిన రాజ్యాలివి.

రాజగృహాన్ని పరిపాలించిన జరాసందుడు, ప్రాగ్జ్యోతిషపురాధిపతి నరకాసురుడు, మదురాధిపతి కంసుడు, విరాటరాజ శ్యాలకుడు కీచకుడు, చేది అధిపతి శిశుపాలుడు, కురురాజు దుర్యోధనుడు వీరందరూ అట్టి నిరంకుశ రాజులు. మరో వైపున పాండవులు, విరాటరాజు, ద్రుపదుడు, కృష్ణుడు తదితరులు వీరు సైతం రాజులే. కాని అంతటి నిరంకుశులు కారు. ఇతర తెగలతో, ప్రజలతో సంబంధ బాంధవ్యాలు ఏర్పరచుకున్న రాజులు.

మహాభారత యుద్ధం నిరంకుశ చక్రవర్తులకు, సామాన్య పాలకులకు జరిగిన అంతర్యుద్ధం. ఇందులో దనబలం, అంగబలం కౌరవులకే హెచ్చు. కాని ప్రజాబలం, దర్మబలం రెండోపక్షం. చివరకు ఆ పక్షమే గెలిచింది.

యాదవుల ప్రదమ నివాస స్థలం మదుర, ఉత్తరప్రదేశ్‌లోని ఆగ్రా ప్రాంతం. కంసుడు వారి రాజు. తండ్రి ఉగ్రసేనుడు. బావమరిది వసుదేవుడు.

వసుదేవుని చెరలోవుంచి, తండ్రిని ఖైదుచేసి, కంసుడు రాజ్యం చేశాడు. కృష్ణుడు వసుదేవుని కొడుకు తనకు పోటీదారని కంసుని భయం. కంసుని కృష్ణ బలరాములు సంహరించారు. ఇది విని కంసుని మామ గిరి ప్రజాధిపతి. జరాసందుడు మధురపై దండెత్తాడు. ఆ తాకిడికి తట్టుకోలేక యాదవులు కృష్ణుని నాయకత్వాన వలస వెళ్ళారు. గుజరాత్‌లోని ద్వారకలో రాజ్యం స్థాపించారు. స్థానికులతో కలిసిపోయారు. రాచరిక వ్యవస్థ బదులు గణ వ్యవస్థను అనుసరించారు. కనుకనే కృష్ణుడు యయాతి కుమారుడైన యదువంశీయుడే ఐనా, క్షత్రియులు చిన్నచూపు చూశారు. రాజ్యార్హత లేనివాడన్నారు.

మహాభారతం, శ్రీకృష్ణుని కథ మొత్తంమీద చారిత్రక సత్యమని చరిత్రకారులు అంగీకరిస్తున్నారు. అతిశయోక్తులుండవచ్చు. కాని స్థూలంగా వాస్తవమే.

పాండవులు పాండురాజు పుత్రులన్నది మాట మాత్రమే. వారు కుంతీ పుత్రులు. ఆ మాటకొస్తే ధృతరాష్ట్ర పాండురాజుల జననమూ అలాంటిదే. రాజ్యాధికారాన్ని కాపాడుకునేందుకు ఏదో విధంగా సంతాన ప్రాప్తి పొందే నియోగపద్ధతి రాజ్యాధిపతులు విస్తారంగా అవలంబించిన కాలమది.

భీష్మ, ద్రోణాదులు కౌరవ పక్షాన ఉండికూడా పాండవ పక్షపాతం చూపటమేమి ? తీరా యుద్ధంలో కౌరవుల తరపుననే పాల్గొనటమేమి ? తమ మరణ రహస్యాన్ని తామే చెప్పుకొని శత్రువులకు సహాయపడట మేమి ?

ద్రోణ, భీష్మాదులు మొత్తం వ్యవస్థ క్షేమాన్ని కాంక్షించినవారు. అందుకొరకు ఆఖరు వరకు రాజీ ప్రయత్నాలు చేశారు. అంగబలం, అర్థబలం కౌరవుల తరపున ఉన్నా ప్రజాబలం, ధర్మబలం తద్వ్యతిరేక మని గుర్తించినవారు; రాజ్యకాంక్ష; అధికార దర్పం; పదవీ వ్యామోహం పరాకాష్ఠ నందుకొన్న కౌరవపక్షం అంతఃకలహాలతో నాశనమైపోక తప్పదని ఊహించకలిగినవారు. అయినా వారు యుద్ధాన్ని నివారించలేక పోయారు.

సర్వనాశనమైతేగాని జ్ఞానోదయం కాదనే నిస్సహాయతతో వారు తప్పనిసరై యుద్ధాలలో పాల్గొన్నారు. నశించారు. చావు తప్పదని తెలిసి కూడా యుద్ధాలలో పాల్గొనే వీరులు ఎందరు లేరు ?

## వ్యక్తుల నిస్సహాయత

గణ వ్యవస్థకు, బానిసరాజులకు జరిగిన యుద్ధంగా ఈ గాథను ఎంచవచ్చునా? ఎంచలేము. కౌరవ పక్షాన పాల్గొన్న వారిలోనూ గణ వ్యవస్థ అవశేషాలకు చెందిన వారున్నారు. అంబష్ట త్రిగర్త రాజ్యాలు నిరంకుశ రాజ్యాలుకావు. అయినా వారు కౌరవ పక్షాన చేరారు. ద్రుపద, విరాటులు, గణ వ్యవస్థ అవశేషాలుకాదు. వారూ రాజులే. పాండవ పక్షాన చేరారు.

వర్ణ వ్యవస్థ; బానిస విధానం ఏ మాత్రం ప్రవేశించని; నాగ, కిరాత, నిషాదాది తెగలు ఈ యుద్ధంలో ఎటూ చేరలేదు. యుద్ధానంతరం

మాత్రమే వారి విజృంభణ జరిగింది. వారికి జనమేజయునికి జరిగిన యుద్ధమే సర్పయాగం.

పోనీ; ఈ యుద్ధం గణ సంబంధమైన ఆచార వ్యవహారాలకు బానిస వ్యవస్థకు ప్రాతిపదిక అయిన విలువలకు మధ్య జరిగిన ఘర్షణగా ఎంచవచ్చునా?

"రాజ్యం కొరకు గురువులను, పెద్దలను, అన్నలను, తమ్ములను చంపి ఈ పాపిష్టి కూడు తినేకంటే అడవులకు పోవటం మేలు" అని అర్జునుడు పడిన నిర్వేదం గణ ధర్మానికి, రాజ ధర్మానికి జరిగిన మానసిక ఘర్షణ అందామా? ఏ పరిస్థితులలోను గణ సభ్యులు ఒకరి నొకరిని హత్య చేసుకోరాదని కదా ప్రాచీన ధర్మం.

అలా కూడా అనలేము. ఏమంటే భారతదేశంలో గణాల మధ్య యుద్ధాలు భారత రామాయణ గాథలకు పూర్వమే ఎన్నో జరిగాయి. సుదాసుడు పాల్గొన్న దశరాజ్ఞ యుద్ధం మొదలు కృతయుగంలో జరిగినయుద్ధాలన్నీ ఒక గణానికి మరొకగణానికి మాత్రమే కాక ఒక గణంలోని రెండు విభాగాలకు సైతం జరిగిన యుద్ధాలు. గణ వ్యవస్థ హెచ్చు ప్రాంతంలో అంతమై రాచరిక వ్యవస్థ ఏర్పడ్డది. గణం కుటుంబాలుగా చీలిపోయింది. కుటుంబంలో ఐక్యత కాపాడటమూ లేక అధికార దాహంతో అదికూడా ధ్వంసమై విచ్ఛిన్నం కావటమూ అనేది మహాభారతం నాటి సమస్య.

రామాయణం కథ అన్నదమ్ముల అన్యోన్యతకు చిహ్నం. రాముడు తనకు తానై రాజ్యాన్ని వదిలి వచ్చాడు. ఆ త్యాగానికి లక్ష్మణుడు సమ్మతించలేదు. ఐనా రాముని పై భక్తితో తల ఒగ్గాడు. భరతుడూ అందుకు ఇష్టపడలేదు. ఐనా రాముని ఆదేశం మేరకు 14 ఏండ్లు పరిపాలించాడు. ఆ తర్వాత తిరిగి రామునికి రాజ్యం ఇచ్చాడు.

భారతంలోని పాండవులలోనూ ఇట్టి ఐక్యత ఉంది. రామాయణ గాథ సాంప్రదాయం ఆ మేరకు నిలిచింది. కాని పెద్ద తండ్రి కుమారులైన కౌరవులతో ఘర్షణ తప్పలేదు.

రాచరిక వ్యవస్థలోని అధికారదాహం నిరంకుశత్వం పరాకాష్ఠనంది అంతఃకలహాలకు, మొత్తం రాచరిక వ్యవస్థ పతనానికి త్రోవతీసిన ఘట్టం మహాభారత యుద్ధం.

ఇక్కడ నశించింది గణ ధర్మంకాదు! కుటుంబ ఐక్యత, రాచరిక నిరంకుశ అహంకారం.

# సాంఘిక కల్లోలం - తాత్త్వికజిజ్ఞాస

మహాభారత యుద్ధానంతరం ఉత్తర హిందూస్థానం అంతటా తీవ్ర సాంఘిక కల్లోలం ఏర్పడ్డది. దాదాపు అన్ని రాజ్యాలు ధ్వంసమైనాయి. అపారంగా జననష్టం అయింది. వ్యవసాయం చేసేందుకు మనుషుల కొరత; వివాహం చేసుకునేందుకు వరుల కొరత.

ధర్మరాజు అనంతరం పరీక్షిత్ రాజైనాడు. కానీ నాగవంశీయుల చేతిలో ఆతడు చనిపోయాడు. పరీక్షిత్తు కొడుకు జనమేజయుడు సర్ప యాగం చేశాడు. అనగా నాగజాతి వారిపై పదే పదే యుద్ధాలు చేసి వారిని నాశనం చేశాడు. జనమేజయుని దండయాత్రలు తక్షశిల వరకు సాగాయి.

జనమేజయుని కాలంలో భారతం మొదటిసారి గ్రంథస్థమైంది. ఇది మహాభారతం కాదు. మూల భారతం. దీనిని రచించినవాడు కృష్ణ ద్వైపాయనుడు. ఇతనికి వ్యాసుడనేది గౌరవనామం. వశిష్ట, విశ్వామిత్రుల వలె వ్యాసుని పేరు కూడా వంశనామం లేక గౌరవనామం.

కృష్ణద్వైపాయనుడు రచించిన మూల భారతాన్నే జయ అంటారు. ఆ పిమ్మట క్రీ॥పూ॥ 4వ శతాబ్దిలో సౌతి అను పౌరాణికుడు మూల గ్రంథాన్ని పెంచి మహా భారతాన్ని రూపొందించాడు.

జనమేజయుని కుమారుడు శతానీకుడు. విదేహరాజు జనకుడు. ప్రవహణ జైవాలి అను పాంచాలరాజు, శతానీకుడు సమకాలికులు. జనకుని ఆస్థానంలోనే యాజ్ఞవల్క్య, గార్గి సంవాదం జరిగింది. ప్రవహణ జైవాలి మొట్టమొదటిసారిగా బ్రహ్మవాదాన్ని ప్రతిపాదించిన ఉపనిషత్కర్త.

# కాశీ కోసల

శతానీకుని తర్వాత కౌరవవంశ ప్రతిష్ట పడిపోయింది. గంగానదివరదలతో హస్తినాపురం కొట్టుకుపోయింది. కురుదేశంలో మిడుతలదండువల్ల పంటలు సర్వనాశనమై జనం వలస వెళ్ళారని ఛాందోగ్యోపనిషత్ చెబుతున్నది. కురుదేశం నుండి ప్రజలు దక్షిణానికి కదిలి ఆలహాబాద్ సమీపంలో వత్సరాజ్యంలో స్థిరపడ్డారు. పంజాబునుండి పరసరాజుల దాడులు కూడా ఈ వలసకు కారణం కావచ్చు.

ఇదంతా క్రీ॥పూ॥ 1200 ప్రాంతంలో జరిగివుంటుంది. నాటినుండి బౌద్ధయుద్ధం వరకు అనగా క్రీ॥పూ॥ 600 వరకు ఉత్తర హిందూస్థానంలో కౌరవరాజ్య ప్రసక్తి కనపడదు. కాశీ, కోసల, మగధరాజ్యాలు పైకొచ్చాయి.

కౌశాంబి చేరుకున్న కౌరవులు, వత్సరాజ్యంలో లీనమైనారు. ఈ రాజ్యాన్ని పరిపాలించినవారిలో క్రీ॥పూ॥ 600 వరకు ప్రముఖు లెవరూ లేరు. బుద్ధుని సమకాలీనుడైన ఉదయనుడు అతని సమకాలీనుడు. అవంతి పురాధిపతి ప్రద్యోతుడు. మహాసేన బిరుదాంకితుడైన ప్రద్యోతుని కుమార్తె వాసవదత్తను ఉదయనుడు వివాహమాడటం, సంస్కృత సాహిత్యంలో ప్రముఖ కథా వస్తువు. ఉదయన కథాకోవిద గ్రామావృద్ధాన్ అని కాళిదాసు పేర్కొన్న ఉదయనుడు ఇతడే.

కోసల రాజ్యాన్ని ఇక్ష్వాకులు పరిపాలించారు. వీరి వంశక్రమాన్ని ఒక్కొక్క పురాణం ఒక్కొక్క విధంగా ఇస్తున్నది. బుద్ధుని సమకాలికుడయిన ప్రసేనజిత్తు కోసల దేశాధీశులలో ప్రముఖుడు. ఇతని ప్రస్తావన బౌద్ధయుగంలో కనిపిస్తుంది.

కోసల రాజ్యానికి, కాశీ రాజ్యానికి నిరంతరం యుద్ధాలు జరుగుతూ ఉండేవి. కాశీరాజ్యం చిన్నది. కాని ప్రశస్తి గొప్పది. బ్రహ్మదత్తు, కాశీ రాజులలో ప్రసిద్ధుడు. ఇతని కాలంలో కాశీరాజ్యం కోసల రాజ్యాన్ని జయించింది. అన్ని బౌద్ధ జాతక కథలు బ్రహ్మదత్తుడు కాశీలో రాజ్యం చేస్తుండగా అంటూ మొదలవుతాయి.

# మగధ రాజ్యం

శత్రుసంహారం చేస్తూ ఒకదశలో బ్రహ్మదత్తుడు వేలాదిప్రజలను

సంహరించబోయాడు. వారంతా బ్రహ్మదత్తుని దయాభిక్షకోరి తాము యావ జ్జీవ బానిసలుగా పనిచేస్తామని సంహరించవద్దని వేడుకోగా బ్రహ్మదత్తుడు కనికరించాడు.

మహాభారత యుద్ధానంతరం నిరంకుశ రాచరిక వ్యవస్థ బలహీన పడినా సామాజిక వ్యవస్థ మౌలికంగా మారలేదు. బానిసలను పోషించేశక్తి లేక రాజులు, ధనికులు వారిని వదిలివేసి వుండవచ్చు. లేక వారు తిరుగు బాటు చేసి పారిపోయి వుండవచ్చు. కాని వారికి తిండి ఎలా? వ్యవసాయం, వ్యాపారం ఇతర ఉపాధులు వృద్ధిచెందితే కదా? నిత్యం రాజుల మధ్య అంతఃకలహాలు, సర్వ విధ్వంసక యుద్ధాలతో సతమతమయ్యే దశలో ఉత్పత్తి శక్తులు ఎలా పెరుగుతాయి.

మగధ మరో గొప్ప రాజ్యం. ఇది జరాసంధుని రాజధాని. జరా సందునికి భీమునికి గధాయుద్ధం జరిగినచోటు అని, గిరివ్రజపురంలో నేటికీ ఒక స్థలాన్ని "జరాసంధ్ కా బైటక్" యాత్రికులు చూడగలరు. ఆనాటి గిరివ్రజకు నేటి రాజ్‌గిర్, బౌద్ధులనాటి రాజగృహం.

మహాభారత యుద్ధం తర్వాత మగధను బార్హద్రదులు పరిపాలిం చారు. ఈ వంశంలో ఆఖరిరాజు రిపుంజయుడు. బింబిసారుడు ఇతనిని సంహరించి మగధరాజైనాడు. బింబిసారుని కొడుకు అజాతశత్రువు. వీరి ద్దరు బుద్ధుని సమకాలికులు. అజాతశత్రుని తర్వాత శిశునాగ వంశం మగధను పరిపాలించారు.

కాశీ, కోసల, మగధ రాజ్యాలు మాత్రమేకాక అవంతి, విదేహ. అంగ, చంప అనే రాజ్యాలుకూడా ఈ 5, 6 వందలకాలంలో వున్నాయి.

## తెగల కదలిక

ఉత్తరాదినుండి దక్షిణానికి తెగల మహాప్రస్థానం జరిగింది. ఆంధ్ర, పుండ్ర, పుళింద, మూతిబాదీ తెగలు వింధ్య పర్వతం దక్షిణాన వున్నట్లు ఛాందోగ్యోపనిషత్తులోనూ, ఐతరేయ బ్రాహ్మణంలోనూ ప్రస్తావన వుంది. ఈ గ్రంథాల రచనా కాలం క్రీ॥పూ॥ 700 ప్రాంతం. యమునాతీరంలో నివసించిన పాణిని, ఆంధ్రగణాలలో కొన్నింటిని పేర్కొన్నాడు. క్రీ.పూ.

700 వరకు అలలు అలలుగా దక్షిణానికి తెగలు తరలుతూనే వున్నాయని బోధపడుతుంది.

ఈ మహాప్రస్థానం, సామాజిక జీవితంలో గొప్ప మార్పును ప్రవేశపెట్టింది.

వర్ణ వ్యవస్థ కుటుంబ వ్యవస్థ ధ్వంసమైపోయాయి. ఎంత నిరోధించినా ఏదో ఒక రూపంలో తెగల కలయిక సమ్మిశ్రణం అనివార్యం ఐంది. తెగల మహాప్రస్థానంలోనూ అదే జరిగింది.

పరిస్థితుల ప్రాబల్యంవల్ల, కొత్తప్రాంతాలకు విస్తరించి అక్కడి ప్రజలతో కలిసి మెలిసి జీవించక తప్పనందున ఈ వ్యవస్థ బలహీనపడ సాగింది. ఈ సంధికాలంలోనే దక్షిణాదిన ఆంధ్ర, కళింగ, మహారాష్ట్రాది జాతులకు అంకురార్పణ జరిగింది. ఈ జాతుల ప్రాదుర్భావానికి బ్రాహ్మణాధిక్యతను ప్రతిపాదించే వర్ణ వ్యవస్థ తోడ్పడదు. పైగా ఆటంకం. సమానత్వాన్ని బోధించే బౌద్ధం అవసరమైంది. ఆంధ్ర, కళింగ ప్రాంతాలలో ఆదిలోనే బౌద్ధ, జైనాలు వ్యాపించడానికి ఇదొక కారణం.

మహాభారత యుద్ధానికి, బౌద్ధానికి మధ్యకాలం ఎన్నో విధాల మన చరిత్రలో ప్రసిద్ధి చెందింది.

కృతయుగంలో ఋగ్వేదం వ్యాప్తిలో వుంది. అందులో తాత్విక జిజ్ఞాస స్వల్పం. ఇంద్ర, వరుణ, అగ్ని ఇతర దేవతల ప్రస్తావన హెచ్చు. వర్ణ వ్యవస్థ చిహ్నాలున్నా కాఠిన్యత మాత్రం లేదు.

ఆ కాఠిన్యత అధర్వణ వేద కాలంలో కనిపిస్తుంది. రామాయణ మహాభారత గాథల మధ్యయుగంలో అధర్వణ వేదం రూపొందింది.

## అధర్వణ వేదం - బ్రాహ్మణాధిక్యత

బ్రాహ్మణులు తమ పెత్తనాన్ని స్థాపించుకోటానికి చేసిన ప్రయత్నాలన్నీ ఈ వేదంలో కనిపిస్తాయి. ఋగ్వేదం తర్వాత రూపొందిన సామ వేదం గాన ప్రధానం. యజుర్వేదం కర్మ ప్రధానం.

యజుర్వేద కాలంలోనే పురోహితవర్గ ప్రాబల్యం హెచ్చింది. అధర్వణ వేదంతో ఇది పరాకాష్ట నందుకున్నది. అనార్యుల ఆరాధ్య దేవతలు,

పూజలు, ఆచారాలు అన్నీ ఆర్యత్వం పొందినకాలం. బ్రాహ్మణులు పరాన్న భుక్కులుగా తయారైన కాలం.

అధర్వణ వేదంలో బ్రహ్మజాయి (బ్రాహ్మణుని భార్య) అను మంత్రంలో ఇలా వుంది.

"ఒక స్త్రీకి బ్రాహ్మణేతరులైన పదిమంది భర్తలుండవచ్చు గాక. కాని ఆమె చేతిని ఒక బ్రాహ్మణుడు పరిగ్రహిస్తే నాటినుండి ఆమె ఆ బ్రాహ్మణునికే భార్య."

ఒక ఆవుకు ఏదైనా జబ్బు చేస్తే, ఆ ఆవు దూడలలో ఒకదానిని బ్రాహ్మణునికిస్తే ఆ జబ్బు నయమవుతుంది అని మరొక మంత్రం.

ఇంత బాహాటంగా బ్రాహ్మణాధిక్యతను ప్రతిపాదించే మతంపై తిరుగుబాటుగానే, చార్వాక, జైన, బౌద్ధాలు తలెత్తాయి.

ఋగ్వేదంలో తాత్విక జిజ్ఞాస హెచ్చుగా లేదన్నాము కాని అసలు లేదని కాదు. నాసదీయ సూక్తం చూడండి.

"అప్పుడు ఉనికిలేదు, శూన్యతలేదు. గాలిలేదు, ఆకాశమూలేదు."

* * * *

మృత్యువు లేదు. అమరత్వమూ లేదు. రాత్రి లేదు. పగలు లేదు. మొదట్లో అంతా గాఢాంధకారం. అందులోనుండి వేడి పుట్టింది. పిమ్మట వాంఛ.

* * *

ఈ సృష్టి రహస్యం ఎవరికి తెలుసు? దేవతలు కూడా తర్వాత వచ్చినవారే. వారికిమాత్రం ఏమి తెలుసు. సృష్టికి మూలపురుషుడు ఎవరు ఎవడీ జగత్తునంతా పరిపాలిస్తున్నది. అతనికి ఈ రహస్యం తెలియాలి.

బహుశా అతనికి తెలియదేమో?!

ఋగ్వేదంలో రేఖామాత్రంగా వున్న ఈ జిజ్ఞాస, ఐదు శతాబ్దాల పాటు అడుగున పడ్డది. రామాయణ, మహాభారత గాథల మధ్యకాలంలో సమాజం అభివృద్ధి దశలో వుంది. ఉత్పత్తి పెరిగింది. సంపద పెరిగింది. మునులు యజ్ఞ యాగాదులు చేసేవారు, రాజులు వారిని పోషించారు: బ్రాహ్మణుల పెత్తనం, క్షత్రియుల అధికారం నిరాఘాటంగా సాగినరోజు లవి. ఇక జిజ్ఞాసకు అవకాశం ఏది? అవసరం ఏది?

# యద్దృశ్యం తన్నశ్యం

కురుక్షేత్ర సంగ్రామంతో ఆకస్మికంగా ఒక భూకంపం వచ్చింది. పేక మేడలన్నీ కూలిపోయాయి. యద్దృశ్యం తన్నశ్యం (కనపడేదంతా నశించేదే) అనే వైరాగ్యం ఏర్పడ్డది.

హరప్ప నాగరికత కాలంలో ప్రజలు ప్రకృతి శక్తులను ఆరాధించారు. ఆర్యులు కూడా ప్రకృతి శక్తులనే ఆరాధించారు. అయితే ఒక తేడా వుంది.

హరప్ప ప్రజలు చెట్టూ, పుట్ట, రాయి, రప్ప, కొండ, . స్త్రీ, పురుషుడు లాంటి భౌతిక పదార్థాలను పూజించగా, ఆర్యులు నీరు, నిప్పు, గాలి, తేజస్సు, ఆకాశం వీటికి అధినాయకులైన దేవతలను పూజించేవారు. నగరవాసుల దేవతలకు, సంచారక తెగల దేవతలకు గల వ్యత్యాసమే ఇది.

క్రమేపి ఆలోచన సాగింది. ఇంతమంది దేవతలైతే వీరిలో పెద్ద ఎవరు? అందరూ సమానమేనా? సమాజంలో రాజులు, గణాధిపతులు ఉన్నట్లే దేవతలలోనూ గణాధిపతులూ, మూలవిరాట్టులు, ఆది పురుషులు లేరా?

సమాజంలో వుండే మనుషులు, రాజులు అందరూ నశించేవారేకదా! ఇదే విధంగా ఆభరణాలతో, భార్యలతో, సంపదలతో తులతూగే దేవతలూ నశించేవారేనా?

బహుశా ఆకారం, రూపం, వాసనగల ప్రతివస్తువు నశించవలసిందేనేమో? నిరాకారమూ, నిరంజనమూ, ఆది మధ్యాంతరహితమూ ఐన వస్తువు మాత్రమే శాశ్వతమేమో? దాని నేమందాము? పరమాత్ముడని బ్రహ్మ అని అంటే?

వ్యక్తి విషయం ఏమిటి? చనిపోయిన తర్వాత జీవితం ఆఖరేనా? లేక దేహం నశించినా మిగిలేది ఏమైనా ఉందా? అవును అదే ఆత్మ. అయితే ఆత్మకు, పరమాత్మకు సంబంధమేమిటి? వ్యక్తికి సమిష్టికి సంబంధమేమిటి?

అన్ని ఉపనిషత్తులలోనూ కనపడే ఆవేదన, ఆకాంక్ష, ఆందోళన ఇదే. ఈ క్రింది మాటలు చూడండి.

"తమసోమా జ్యోతిర్గమయ
అసతోమా సద్గమయ
మృత్యోర్మా అమృతంగమయ"

"చీకటిలోనుంచి వెలుతురులోకి, మృత్యువునుంచి శాశ్వతత్వానికి, అసత్యం నుంచి సత్యానికి నన్ను నడిపించుము."

అనేకత్వంనుంచి ఏకత్వంలోకి, ఆకారపూజనుండి నిరాకారభావన లోకి తత్వశాస్త్రం పురోగమించింది.

ఇందులో ఒక అభివృద్ధి వుంది. ప్రత్యేక అంశాలనుండి, సామాన్య అంశాన్ని విశ్లేషించడం, జ్ఞాన సముపార్జనా క్రమంలో ఒక మెట్టు. ఐతే ఈ మెట్టుతో మానవుడు, వాస్తవికతనుండి దూరమైనాడు. భావనా ప్రధానమైన నిరాకార బ్రహ్మకు భౌతిక వాస్తవికతను కల్పించే భ్రమకులోనైనాడు.

## బ్రహ్మవాదం

బ్రహ్మవాదం, ఆత్మవాదం ఆవిర్భవించిన తీరును గురించి ఈ క్రింది గాథలను చూద్దాం!

పాంచాల రాజైన ప్రవహణుడు (క్రీ. పూ. 1000) బ్రహ్మవాది. అతని ఆస్థానంలోకి ఉద్దాలకుని కుమారుడైన శ్వేతకేతు వచ్చాడు. సృష్టి కంతా మూలం ఏమిటి అని ప్రవహణుడు ప్రశ్నించగా శ్వేతకేతు నిరుత్తరుడైనాడు. తండ్రి ఉద్దాలకుని వద్దకు వచ్చి జరిగిన సంగతి చెప్పాడు. ఉద్దాలకుడు సైతం ఆ విషయంతో ఏమీ చెప్పలేక ప్రవహణుని దగ్గరకు వెళ్ళి బ్రహ్మవాదం చెప్పమన్నాడు. ప్రవహణుడు మొదట్లో చెప్పలేదు. "ఇది రాజులకే తెలుసు. బ్రాహ్మణులకు ఇంతవరకూ తెలియదు. ఐనా నీవు అడుగుతున్నావు కనుక చెపుతున్నాను విను! ఈ విశ్వం అంతా ఏక సూత్రబద్ధం. అదే బ్రహ్మ. ఇందులో వేర్వేరు విభాగాలున్నాయి. అజ్ఞానులు బ్రహ్మను గుర్తించలేక భూమిని పుట్టను పూజిస్తున్నారు యజ్ఞాలు, యాగాలు చేస్తున్నారు" అని ప్రవహణ జైవాలి సమాధానం ఇచ్చాడు.

యజ్ఞయాగాదులను నిరసించటం ఇందులోని విశేషం.

బ్రహ్మవాదాన్ని యాజ్ఞవల్క్యుడు మరికొంత అభివృద్ధి చేశాడు.

"బ్రహ్మ పదార్థ శకలము ఆత్మ. ఆత్మ ప్రతివ్యక్తిలో ఉంది.

భార్య, భర్తను ఎందుకు ప్రేమిస్తున్నది? ఉభయులలో వున్న ఆత్మ పదార్థం ఒకటి అయినందున. నీలో వున్న ఆత్మ అందరిలో వుంది. కనుకనే నీవు అందరినీ ప్రేమిస్తున్నావు, ఇది గ్రహించటమే ఆత్మవాదం" ఆత్మ వాదం, బ్రహ్మవాదం ఒకే నాణానికి రెండు రూపాలు.

గార్గి యాజ్ఞవల్క్య సంభాషణలోనూ ఈ విషయం కనిపిస్తుంది. అన్నిటికీ మూల పదార్థమేది అని గార్గి ప్రశ్నించినకొద్ది యాజ్ఞవల్క్యుడు వరుసగా నీరు, గాలి, సూర్యుడు, చంద్రుడు, నక్షత్రాలు, దేవతలు, బ్రహ్మలోకం అంటూ వాదిస్తాడు. ఎక్కడో అక్కడ ఆగాలి గదా! బ్రహ్మలోకానికి మూలం ఏమిటీ అనగానే, కోపంతో ఇక ప్రశ్నించ వద్దు. ప్రశ్నిస్తే నీ తల పగులుతుందని గద్దించాడు, శేషం కోపేన పూరయేత్ అన్నట్లు.

ఈ గద్దింపువెనుక, భావవాదపరిమితి, బలహీనత వ్యక్తమవుతాయి.

వాస్తవ ప్రపంచం నుండి వేరుపడి మూలపదార్థం అన్వేషణ కొరకు ఊహాప్రపంచంలోకి ఎంతదూరం పోయినా, ఎక్కడో ఒకచోట ఆగక తప్పదు.

మార్పు, చలనం, పుట్టుక, చావు, తుది మొదలులేని శాశ్వత బ్రహ్మ పదార్థమేదో వుంది అనే అన్వేషణ ఉపనిషత్తులన్నిటికీ సామాన్య ధర్మం. ఈ అన్వేషణ నిరర్థకమని పై కథలోనే స్ఫురణ వుంది. అయితే మూల పదార్థం ఎక్కడ వున్నట్లు.

అది ప్రపంచానికి బైటలేదు. సృష్టిలోనే వుంది. స్థితిలో లేదు. గతి లోనే వుంది. ఈ సత్యాన్ని ఆ తర్వాత 500 సంవత్సరాలకు చాటినవాడు గౌతమబుద్ధుడు.

ఆత్మ బ్రహ్మల వైరుధ్యం, వ్యక్తి సమాజాల వైరుధ్యం, స్వార్థ పరార్థాల తారతమ్యం, ఆత్మాశ్రయ, బాహ్యాత్మక ధోరణుల వ్యత్యాసం, సర్వశ్రేయస్సు, వ్యక్తి అభిరుచుల మధ్య అఘాతం, ఏకత్వ భిన్నత్వాల మధ్య అగడ్త.

ఈ అఘాతాన్ని భౌతికంగా, మానసికంగా, ఆధ్యాత్మికంగా పూడ్చడం సాధ్యమా?

ఈ అఘాతం తొలగనిదే వ్యక్తికి మోక్షం లేదు. జీవుని వేదన

తీరదు. ఈ జన్మలో కాకపోతే మరో జన్మలోనైనా ఇది తీరాలి. బహుశా కొందరు జీవన్ముక్తులు, ఈ జన్మలోనే ఈ ద్వంద్వాన్ని అధిగమించి అద్వైత సిద్ధి పొందవచ్చు.

ఈ మాటలకు భారతీయ తాత్వికచింతనలో ఇంత ప్రాధాన్యం రావటానికి కారణమేమిటి?

వేదకాలంలో వ్యక్తికి ప్రాధాన్యం లేదు. సమిష్టికే ప్రాధాన్యం.

సభ, సమితుల ద్వారా నాడు గణపరిపాలన జరిగేది. గణంలోని ముఖ్యులందరూ సభలో సభ్యులు. గణంలోని ప్రతి ఒక్కరికీ ప్రవేశార్హత కలిగింది సమితి. సమితి విశాలమైన చర్చావేదిక, పరిమితమైన కార్య నిర్వాహక సంస్థ, సభ. సభకు అధిపతి గణపతి.

గణ వ్యవస్థ విచ్ఛిన్నమై రాచరిక వ్యవస్థ, కుటుంబం, స్వంత ఆస్తి ఏర్పడడంతో పరిపాలనా వ్యవస్థ మారింది. విరాట్, సామ్రాట్, రాజన్, చక్రవర్తి ఇత్యాది పదాలేర్పడ్డాయి.

గణం చీలి కుటుంబా లేర్పడ్డాయి.

సూత్ర వాఙ్మయం ద్వారా ఈ విషయం గ్రహించవచ్చు.

## గృహ్య సూత్రాలు

శ్రౌత, శుల్వ, గృహ్య, ధర్మ సూత్రాలని నాలుగు. శ్రౌత, శుల్వ సూత్రాలు వేదకాలం నాటివి. యజ్ఞయాగాదులు, మతకర్మలు సమిష్టిగా ఎలా చేయాలో తెలియజేసే గ్రంథాలు.

గృహ్య సూత్రాలు కుటుంబ సభ్యులు పాటించవలసిన విధులను, చేయవలసిన మతకర్మలను తెలియజేసేవి. ధర్మసూత్రాలు నేటి న్యాయ శాస్త్రాల వంటివి.

గృహ్య, ధర్మ సూత్రాలు రెండూ మహాభారత యుద్ధానంతరం, బౌద్ధయుగానికి పూర్వం రూపొందాయి.

ఆత్మ, బ్రహ్మ పదార్థాలను అన్వేషించాలని మేధావులు, తాత్వికులు అరణ్యాలలో జిజ్ఞాసాపరులై చర్చ అధ్యయనం చేస్తుండగా మరొక వైపున పురోహితవర్గం బలపడి సమాజంపై పట్టు సంపాదించింది. యజ్ఞ యాగాదులు సమిష్టి మతకర్మలుగా ఆచరించే కాలం నశించింది. అప్పుడప్పుడు

భార్య, భర్తను ఎందుకు ప్రేమిస్తున్నది? ఉభయులలో వున్న ఆత్మ పదా ర్థం ఒకటి అయినందున. నీలో వున్న ఆత్మ అందరిలో వుంది. కనుకనే నీవు అందరినీ ప్రేమిస్తున్నావు, ఇది గ్రహించటమే ఆత్మవాదం" ఆత్మ వాదం, బ్రహ్మవాదం ఒకే నాణానికి రెండు రూపాలు.

గార్గి యాజ్ఞవల్క్య సంభాషణలోనూ ఈ విషయం కనిపిస్తుంది.

అన్నిటికీ మూల పదార్థమేది అని గార్గి ప్రశ్నించినకొద్దీ యాజ్ఞ వల్క్యుడు వరుసగా నీరు, గాలి, సూర్యుడు, చంద్రుడు, నక్షత్రాలు, దేవతలు, బ్రహ్మలోకం అంటూ వాదిస్తాడు. ఎక్కడో అక్కడ ఆగాలి గదా! బ్రహ్మలోకానికి మూలం ఏమిటి అనగానే, కోపంతో ఇక ప్రశ్నించ వద్దు. ప్రశ్నిస్తే నీ తల పగులుతుందని గద్దించాడు, శేషం కోపేన పూర యేత్ అన్నట్లు.

ఈ గద్దింపువెనుక, భావవాదపరిమితి, బలహీనత వ్యక్తమవుతాయి.

వాస్తవ ప్రపంచం నుండి వేరుపడి మూలపదార్థం అన్వేషణ కొరకు ఊహాప్రపంచంలోకి ఎంతదూరం పోయినా, ఎక్కడో ఒకచోట ఆగక తప్పదు.

మార్పు, చలనం, పుట్టుక, చావు, తుది మొదలులేని శాశ్వ బ్రహ్మ పదార్థమేదో వుంది అనే అన్వేషణ ఉపనిషత్తులన్నిటికీ సామాన్య ధర్మం. ఈ అన్వేషణ నిరర్థకమని పై కథలోనే స్ఫురణ వుంది. అయి మూల పదార్థం ఎక్కడ వున్నట్లు.

అది ప్రపంచానికి బైటలేదు. సృష్టిలోనే వుంది. స్థితిలో లేదు. గ లోనే వుంది. ఈ సత్యాన్ని ఆ తర్వాత 500 సంవత్సరాలకు చాటినవా గౌతమబుద్ధుడు.

ఆత్మ బ్రహ్మల వైరుధ్యం, వ్యక్తి సమాజాల వైరుధ్యం, స్వార్థ ప ర్థాల తారతమ్యం, ఆత్మాశ్రయ, బాహ్యాత్మక ధోరణుల వ్యత్యాసం, స శ్రేయస్సు, వ్యక్తి అభిరుచుల మధ్య అఘాతం, ఏకత్వ భిన్నత్వాల మ అగడ్త.

ఈ అఘాతాన్ని భౌతికంగా, మానసికంగా, ఆధ్యాత్మికం పూడ్చడం సాధ్యమా?

ఈ అఘాతం తొలగనిదే వ్యక్తికి మోక్షం లేదు. జీవుని వేద

తీరదు. ఈ జన్మలో కాకపోతే మరో జన్మలోనైనా ఇది తీరాలి. బహుశా కొందరు జీవన్ముక్తులు, ఈ జన్మలోనే ఈ ద్వంద్వాన్ని అధిగమించి అద్వైత సిద్ధి పొందవచ్చు.

ఈ మాటలకు భారతీయ తాత్వికచింతనలో ఇంత ప్రాధాన్యం రావటానికి కారణమేమిటి?

వేదకాలంలో వ్యక్తికి ప్రాధాన్యం లేదు. సమిష్టికే ప్రాధాన్యం.

సభ, సమితుల ద్వారా నాడు గణపరిపాలన జరిగేది. గణంలోని ముఖ్యులందరూ సభలో సభ్యులు. గణంలోని ప్రతి ఒక్కరికీ ప్రవేశార్హత కలిగింది సమితి. సమితి విశాలమైన చర్చావేదిక, పరిమితమైన కార్య నిర్వాహక సంస్థ, సభ. సభకు అధిపతి గణపతి.

గణ వ్యవస్థ విచ్ఛిన్నమై రాచరిక వ్యవస్థ, కుటుంబం, స్వంత ఆస్తి ఏర్పడడంతో పరిపాలనా వ్యవస్థ మారింది. విరాట్, సామ్రాట్, రాజన్, చక్రవర్తి ఇత్యాది పదాలేర్పడ్డాయి.

గణం చీలి కుటుంబా లేర్పడ్డాయి.

సూత్ర వాఙ్మయం ద్వారా ఈ విషయం గ్రహించవచ్చు.

## గృహ్య సూత్రాలు

శ్రౌత, శుల్వ, గృహ్య, ధర్మ సూత్రాలని నాలుగు. శ్రౌత, శుల్వ సూత్రాలు వేదకాలం నాటివి. యజ్ఞయాగాదులు, మతకర్మలు సమిష్టిగా ఎలా చేయాలో తెలియజేసే గ్రంథాలు.

గృహ్య సూత్రాలు కుటుంబ సభ్యులు పాటించవలసిన విధులను, చేయవలసిన మతకర్మలను తెలియజేసేవి. ధర్మసూత్రాలు నేటి న్యాయ శాస్త్రాల వంటివి.

గృహ్య, ధర్మ సూత్రాలు రెండూ మహాభారత యుద్ధానంతరం, బౌద్ధయుగానికి పూర్వం రూపొందాయి.

ఆత్మ, బ్రహ్మ పదార్థాలను అన్వేషించాలని మేధావులు, తాత్వికులు అరణ్యాలలో జిజ్ఞాసాపరులై చర్చ అధ్యయనం చేస్తుండగా మరొక వైపున పురోహితవర్గం బలపడి సమాజంపై పట్టు సంపాదించింది. యజ్ఞ యాగాదులు సమిష్టి మతకర్మలుగా ఆచరించే కాలం నశించింది. అప్పుడప్పుడు

ఈజాలు, ధనికులైన బ్రాహ్మణులు కొందరు యజ్ఞ యాగాదులు చేసినా ఇ తరుదు. అందరూ అందులో పాల్గొనలేరు.

కనుక ఏ కుటుంబానికి ఆ కుటుంబం మత కర్మలను ఎలా చేయాల నిర్దేశించే గృహ్య సూత్రాల ప్రాధాన్యం పెరిగింది. కుటుంబం, సమా జానికి పునాదిగా రూపొందించటానికి గృహ్య సూత్రాల ఆవిర్భావం ఉదా హరణ.

శిశువు పుట్టినప్పటినుంచి ఉపనయనం, విద్యాభ్యాసం, వివాహం వృద్ధాప్యం, మరణించిన మీదట అపర కర్మలవరకు ఈ గృహ్య సూత్ర ాలలో ఉన్నాయి. ఇల్లు కట్టుకోవాలన్నా, పొలంలో పంటవేయాలన్నా పని చేయాలన్నా ఏదో ఒక మంత్రం ఏదో ఒక కర్మ ఏర్పడ్డాయి.

పురోహితవర్గం బలపడ్డంతో బ్రాహ్మణుల ఆధిక్యత పెరిగింది బ్రాహ్మణుల ఆస్తిపై పన్నులేదు. వారు నేరంచేస్తే శిక్ష స్వల్పం. అ నేరం ఇతరులు చేస్తే కఠినశిక్ష. పాణిని రచించిన వ్యాకరణంలో మొ మొదటిసారిగా, శూద్రులలో నిర్వాసిత అనిర్వాసిత అను మాటలు క పిస్తున్నాయి. ఊళ్ళో జీవించేవారు, వూరి వెలుపల జీవించేవారు అను విభజన అస్పృశ్యతా పిశాచి ఏర్పడటానికి మూలం కావచ్చు.

మహాభారత యుద్ధానంతరం గొప్ప సాంఘిక కల్లోలం ఏర్పడ్డ అనేక తెగలు పొట్ట చేతపట్టుకుని దూర ప్రాంతాలకు తరలిపోయా మిగిలిపోయిన తెగలలో వర్ణవ్యవస్థ అతి కఠినరూపం ధరించింది. పోయ వారు పోగా మిగిలినవారిలో స్వార్థం పెరిగింది. సమాజం లోలో కుంచించుకుపోయింది. ఈ నియమ నిబంధనలతో ఉక్కిరిబిక్కిరై తట్టు కోలేనివారు అడవులకు వెళ్ళి తపస్సు ప్రారంభించారు. తత్వ జిజ్ఞాస మునిగిపోయారు.

## అనంత జిజ్ఞాస

జైన మహావీరుడు, గౌతమబుద్ధుడు జన్మించిననాటికి భారతే పరిస్థితి ఇలా ఉండేది.

మగధ, కోసలవంటి బలమైన రాజ్యాలొకవంక; శాక్య, లిచ్ఛ వంటి గణతంత్ర రాజ్యాలొకవంక; విదేశీ వ్యాపారం - వాణిజ్యం వి

ఠంగా చేసి, కోట్లకు పడగలెత్తి రాజులను సైతం ధనంతో కొనివేయగల వణిక్ప్రముఖు లొకవంక; ఆస్తిపాస్తులు తగ్గినా, అగ్రవర్ణ అహంకారం మాత్రం తగ్గక మతకర్మలతో కాలం వెళ్ళబుచ్చే పురోహితవర్గం ఒక వంక.

రాజులవద్ద, వర్తకులవద్ద, ధనికులైన బ్రాహ్మణులవద్ద వేలసంఖ్యలో బానిసలు, అర్ధ బానిసలు ఒకవంకా.

ఈ జీవితంతో విసిగి జిజ్ఞాసువులై అడవులుబట్టిన వేలాది సన్యాసు లొకవంక.

ఆనాడు ఏ కొండ, ఏ అడవి, ఏ చెట్టు, ఏ పుట్ట చూసినా యెవరో ఒక ముని యోగనిష్ఠలో మైమరచిన హఠయోగి. పంచాగ్ని మధ్యంలో తపస్సుచేసే సాధకుడు. శీర్షాసనంలో ఉన్న యతి, జటావల్కలధారులై కొండ గుహలలో ఏకాంతవాసం చేసే పరివ్రాజకులు, భిక్షుక, బ్రహ్మచారి, యతి, పరివ్రాజిక అతిథి, క్షపణక, అవధూత, కాపాలకాది, అనాదులు యెందరో! వీరందరికి తిండీ; యాచన; మధూకరవృత్తి.

ఈ సాంఘిక విశ్లేషణ, కల్లోలం, ఆత్మవాదం ఇంతగా భారత దేశంలో తల ఎత్తటానికి ప్రధాన కారణం.

ఆత్మవాదంలో రెండు విభాగాలున్నాయి.

మానవులందరిలోనూ ఉన్న ఆత్మ పదార్థం ఒకటే. ఇది బ్రహ్మ పదార్థానికి మారుపేరు. సాంఘిక వ్యవస్థలో ఎన్ని వ్యత్యాసాలున్నా, అవి లౌకిక వ్యవహారానికి పరిమితమైనవేతప్ప, మౌలికమయినవి కావు కనుక అందరినీ సమానంగా చూడాలి. "ఆత్మవత్ సర్వభూతాని" ఆత్మజ్ఞాన సముపార్జన విషయంలో వర్ణభేదాల ప్రస్తావన అక్కరలేదు.

ఛాందోగ్యోపనిషత్తులో ఈ కథ చూడండి.

నారదుడు అన్ని వేదాలు, శాస్త్రాలు, ఇతిహాసాలు, పురాణాలు చదివాడు. ఐనా తృప్తి కలగలేదు. జ్ఞానం లభించలేదు. ఎందువలన అని సనత్కుమారుని వద్దకు వెళ్ళి నారదుడు జ్ఞాన భిక్ష అడుగుతాడు. నీకు ఆత్మజ్ఞానం లేదు కనుక నీ చదువు అంతా వ్యర్థం అని సనత్కుమారుడు సమాధానం ఇస్తాడు.

ప్రతి వ్యక్తికి ఆత్మవుంది. అది ప్రత్యగాత్మ. విశ్వానికంతా ఆత్మ

వుంది. ఇది విశ్వాత్మ. అదే బ్రహ్మ. రెండూ ఒకటే. ఇది గ్రహించినవాడు బ్రహ్మజ్ఞాని.

ఇలాంటి బ్రహ్మజ్ఞాని నిత్యజీవితంలో ఎలా ప్రవర్తిస్తాడు?

సుఖదుఃఖాల కతీతంగా వుంటాడు. సంపదకు ఉబ్బిపోడు. లేమి వస్తే దైన్యం చెందడు. సత్వ రజ స్తమోగుణాలలో రజ స్తమోగుణాలను విసర్జిస్తాడు. లోకం మెప్పుకొరకు డాంబికంగా ఏ పనీ చెయ్యడు. అతడే ముని. అతడే స్థితప్రజ్ఞుడు.

నిత్యజీవితంలో లేని సమానత్వాన్ని ఆధ్యాత్మిక దృష్టిలో సాధించ టానికి కొన్ని నైతిక సూత్రాల ప్రాతిపదికపై జీవితాన్ని గడుపుకోవటా నికి ఈ ఆత్మవాదం తోడ్పడ్డది.

ఇది మొదటిదశ. ఛాందోగ్య, బృహదారణ్యక, ఐతరేయాది 12 ప్రధాన ఉపనిషత్తులలోనూ స్థూలంగా కనపడే ఆత్మవాదం ఇది. సత్యకామ జాబాలిని, కులగోత్రాలతో ప్రమేయం లేకుండా ఆత్మ విద్యాబోధకు అంగీక రించిన కాలం ఇది.

ఆత్మవాదానికి మరో పార్శ్వం కూడా ఉంది. ఇది పురోహితవర్గం వృద్ధిచేసింది.

జ్ఞానమార్గం ద్వారా ఆత్మ బ్రహ్మతో ఐక్యం కావటం కష్టం. కర్మ మార్గం ద్వారా బ్రహ్మను పొందాలి. అనగా గృహ్య, ధర్మ సూత్రాలలో నిర్దేశించిన మత కర్మలను కూడా తప్పకుండా అనుసరిస్తే చాలు. ఇది పూర్వ మీమాంసా ధోరణి.

జ్ఞానం కాదు కర్మ ముఖ్యం. అందులోనూ మంత్రం ముఖ్యం. మంత్రంలోనూ అర్థంకాదు. శబ్దం, ధ్వని, ఉచ్చారణ ముఖ్యం. వైదిక కర్మ కాండను గృహస్థులు యథావిధిగా కొనసాగించాలి. ఇందుకు అపారంగా ధనం కావాలి. పురోహితులు కావాలి. రాజుల నాశ్రయించాలి. రాజుల అధి కారం యథేచ్ఛగా సాగాలి. వర్ణ వ్యవస్థ కఠినంగా అమలు జరగాలి. అందరిలో వున్న ఆత్మ ఒకటేననే మాట వెనకడుగు వేసింది. నీ ఆత్మసంగతి నీవు చూసుకో - ఇతరుల సంగతి నీ కెందుకు?

'మంత్రా ధీనం జగత్సర్వం మంత్రాధీనంతు దేవతా తన్మంత్రం బ్రాహ్మణాధీనం బ్రాహ్మణో మమదేవతా' అనుమాట పుట్టినకాలం.

గణం నశించి కుటుంబం ఏర్పడ్డది. కుటుంబాల్లలో కూడా తిరిగి ఎవరికి వారే; ఎవరి ఆత్మ వారిదే; ఎవరి కర్మ ఫలితం వారు అనుభవించ వలసిందే అను వ్యక్తి ప్రధాన వాదం తలయెత్తింది.

## వ్యక్తి ప్రాధాన్యం

ఇట్టి వ్యక్తి ప్రధాన వాదంపై తిరుగుబాటుగానే బౌద్ధ, జైన, చార్వాకా లుద్భవించాయి.

వర్ణ వ్యవస్థను, మతవిశ్వాసాలను, బ్రాహ్మణ ఆధిక్యతను, ఆస్తిక తను, వైదిక ప్రామాణ్యాన్ని సమూలంగా వ్యతిరేకించినవారు చార్వాకులు. ఆత్మ ప్రాణులకు మాత్రం ఉండటమేమిటి? జీవకోటిలోని ప్రతి వస్తువుకు ఆత్మ వుంది అని అనేకాత్మవాదాన్ని బోధించినవారు జైనులు.

ఆత్మవాదం వ్యక్తిని సమాజంనుండి దూరం చేస్తున్నది. స్వార్థపరు లను చేస్తున్నది. సమాజంపట్ల బాధ్యతలను విస్మరింప చేస్తున్నది. భూత దయ, కరుణ, మానవ ప్రేమలాంటి సద్గుణాలకు దూరంచేసి, కఠినాత్ము నిగా చేస్తున్నది. ఇలాంటి ఆత్మవాదం కూడదు. నాది అనాత్మవాదం అని ప్రవచించినవాడు గౌతముడు.

ఆధ్యాత్మిక సమానత్వానికి చిహ్నంగా తలయెత్తిన ఆత్మవాదం—పోను పోను వ్యక్తి ప్రాధాన్యానికి, స్వార్థానికి చిహ్నం కావడంతో బుద్ధుడు ఈ తిరుగుబాటు చేశాడు. తాత్వికంగా కూడా ఇందులో తిరుగు బాటు వుంది.

శరీరం నశించిన తరువాత ఆత్మ ఎలా జీవిస్తుంది? శరీరం వున్న ప్పుడే ప్రాణం ఉన్నప్పుడే చైతన్యం వుంది. ఆ చైతన్యమే ఆత్మ. శరీ రంతోపాటే ఇదీ నశిస్తుంది. జరామరణ రహితమూ, శాశ్వతమూ ఐనది ఏదీలేదు. అన్నీ నశించవలసినవే. అన్నీ అశాశ్వతాలే. సర్వం క్షణికం. చక్రాలు, గుర్రాలు, పగ్గాలు అన్నీ ఉన్నప్పుడే దానిని రథం అంటాము. దేనికి అది విడిపోతే ఇక రథం అనేమాటకు అర్థమేముంది. కారణ సము దాయంవలన కార్యం ఏర్పడుతుంది. కారణాలు నశిస్తే కార్యమూ నశి స్తుంది.

ఇది బౌద్ధం వాదన.

ఐనా కొంతకాలానికి తిరిగి ఆత్మవాదం తలెత్తింది. గీత తిరిగి దానికి ప్రాణ ప్రతిష్ఠ చేసింది.

ఇంతగా భారతీయ తాత్విక చింతనలో స్థానం సంపాదించుకున్న ఆత్మవాదాన్ని ఎలా అర్థం చేసుకోవాలి.

ఆత్మవాదం, వ్యక్తి, సమాజాల మధ్యగల ద్వైతాన్ని, అద్వైతాన్ని, ఏకత్వాన్ని, భిన్నత్వాన్ని వివరించే వాదం. నిత్యజీవితంలో ఈ వైరుధ్యం పరిష్కారం కానంతవరకు ఈ వాదం నిలిచే వుంటుంది.

## గౌతమ బుద్ధుడు

క్రీ॥ పూ॥ 6వ శతాబ్దం భారతదేశ చరిత్రలోనేగాక, ప్రపంచ చరిత్రలోనే ఒక సంధియుగం. సమాజ గతిని మార్చిన తత్వవేత్తలు, సంస్కర్తలు, ప్రవక్తలు వివిధ దేశాలలో ఉద్భవించారు.

చైనాలో లోవోజూ, కన్‌ఫ్యూషియన్‌లు; గ్రీసులో పర్మనాండస్, ఎంపిడొక్లిస్‌లు; పర్షియాలో జరత్రుష్ట; భారతదేశంలో మహావీర, గౌతమ బుద్ధులు—ఈ శతాబ్దిలోనే ఉద్భవించారు.

కన్‌ఫ్యూషియన్ నీతిబోధలు చైనాలో గొప్పప్రభావాన్ని కలిగించినా, విదేశాలకు వ్యాప్తి చెందలేదు. నియమ నిబంధనలులేని తెగల జీవితాలను నీతి సూత్రాల ప్రాతిపదికపై క్రమబద్ధం చేయడానికి ఉద్దేశించబడినవి కన్‌ఫ్యూషియన్ బోధలు. తరతమ భేదాలపై ఆధారపడిన నాటి సమాజంలో వ్యక్తి సమిష్టికి లొంగివుండాలని బోధించిన నీతిసూత్రాలు.

పర్మనాండస్, ఎంపిడొక్లిస్‌లు కేవలం తత్వవేత్తలు. గ్రీక్ తాత్విక చింతనలో వారికి ప్రముఖస్థానమున్నా, సామాజిక పరివర్తనలో వారి పాత్ర లేదు.

జరతృష్ట ప్రధానంగా మతస్థాపకుడు.

భారతదేశంలో జన్మించిన బుద్ధుడు, వీరందరికంటే విలక్షణమైన వ్యక్తి. సంస్కర్తగా, తత్వవేత్తగా, మతప్రచారకునిగా సామాజిక జీవితంలో ఒక కొత్త మలుపును ప్రవేశపెట్టిన ప్రవక్తగా ప్రసిద్ధుడైనాడు.

ఆగ్నేయ, తూర్పు మధ్యాసియాలలో అంతటా బౌద్ధం వ్యాపిం

చింది. ఒక్కొక్క దేశంలో ఒక్కొక్క రూపం ధరించింది. భారత దేశంలో మతరూపంలో బౌద్ధం నశించినా సంస్కృతిలో అంతర్భాగమై పోయింది. ఇతర దేశాలలో మతరూపంలో జీవించి ఉన్నా సంస్కృతి రూపంలో నశించింది.

జైన సిద్ధాంత ప్రవక్త మహావీరుని బోధనలకు బుద్ధుని బోధనలకు పోలికలు ఉన్నా, కీలకమైన వ్యత్యాసాలు కొన్ని ఉన్నాయి. కనుకనే మహావీరుడు, ఆ మతస్థులకు ఎంత ఆరాధ్యపాత్రుడైనా, బుద్ధునివలె విశ్వ వ్యాప్తి చెందినవాడు కాదు.

సమకాలీన మహా పురుషులకంటే బుద్ధునికింత ప్రాధాన్యం రావటానికి సంధికాలంలో ఆయన జన్మించటం కారణం. నాటి భారత సమాజం ఒక మార్పుకు పరిపక్వమై వుంది. ఆ మార్పుకు బుద్ధుడు కారణభూతుడైనాడు. ఆసియాలో భారతదేశం ఆక్రమిస్తున్న ప్రత్యేకస్థానం దృష్ట్యా ఈ బోధలు ఖండఖండాంతరాలకు వ్యాపించాయి.

## గౌతముని జీవితం

ప్రస్తుతం నేపాల్‌లో భాగమైన కపిలవస్తునగరంలో, శాక్య వంశంలో, శుద్ధోదనునికి జన్మించిన పుత్రుడు గౌతముడు. శాక్యవంశం గణతంత్ర రాజ్యం. శుద్ధోదనుడు రాజుకాదు. గణాధిపతి మాత్రమే. గౌతముని తల్లి మహామాయ గర్భవతై, పుట్టింటికి పోతూ త్రోవలో లుంబినీ వనంలో బుద్ధుని కన్నది. లుంబినీ వనం ఉత్తర బీహార్‌లోవుంది. ఇపుడు పెద్ద యాత్రాస్థలంగా వృద్ధి చేస్తున్నారు.

గౌతముడు జన్మించిన 8 రోజులలోనే తల్లి మహామాయ మరణించింది. పినతల్లి, సవతితల్లి ఐన మహా ప్రజాపతి గౌతమి, గౌతముని పెంచి పెద్దవాణ్ణి చేసింది. గౌతముడు జన్మించినది క్రీ॥పూ॥ 567 సంవత్సరంలో.

చిన్నతనంలోనే గౌతమునకు ఏకాంతవాసం అలవడ్డది. ఎప్పుడూ ఏదో ఆలోచన, ఏదో జిజ్ఞాస. ఇది కనిపెట్టిన తండ్రి యుక్తవయస్సు రాగానే, యశోధరనిచ్చి వివాహం చేశాడు. తన తర్వాత గౌతముడే గణానికి పెద్ద అని ప్రకటించాడు.

గౌతముని జిజ్ఞాస తగ్గలేదు. అతని జిజ్ఞాసను ప్రకోపింప చేసిన

ఘటనలు నాలుగు! ఒకసారి మృతదేహాన్ని, మరోసారి రోగగ్రస్తుని, మరొకసారి వృద్ధుని, ఆఖరిసారిగా ఆజీవికమునిని బుద్ధుడు చూశాడు. మొదటి మూడు దృశ్యాలు గౌతముని కలవరపరిచాయి. ఆఖరి దృశ్యం మార్గం నిర్దేశించింది.

ఒక అర్ధరాత్రి లేచి, భార్యా పుత్రులను, సంపదలను వదలి కంటకమనే గుర్రాన్నెక్కి, చన్నుడనే సారథి సాయంతో ఊరిబైటకు వెళ్ళాడు. తన ఆభరణాలన్నీ తీసి చన్నుని కిచ్చివేశాడు. కంటకాశ్వాన్ని తిరిగి పంపించాడు. కేశపాశాన్నంతా ఖండించుకొని, సన్యాసిగా మారి, జ్ఞానం సంపాదించిగాని తిరిగిరాను అని చన్నునితో చెప్పి అరణ్యమార్గంలో అంతర్థానమయ్యాడు. చన్నుడు కపిలవస్తు తిరిగి వెళ్ళాడు.

ఏడేండ్లు గౌతముడు రకరకాల తపస్సు చేశాడు. కాని తృప్తిచెందలేదు. ఒక సందర్భంలో శోష వచ్చి పడిపోయిన గౌతముని సుజాత అను కాపు స్త్రీ గ్లాసు పాలు యిచ్చి బతికించింది. అది గౌతముని జీవితంలోనే కాదు, ఆలోచనలోనే ఒక మలుపు. శరీరాన్ని తపింపచేసి, ప్రయోజనం లేదు. శరీరధారణ కవసరమయిన ఆహారం స్వీకరించాలి అని గౌతముడు గుర్తించాడు. ఇదే మధ్యేమార్గం.

## మధ్యేమార్గం

గౌతముడు బుద్ధుడుగా మారి మొట్టమొదటిసారిగా ప్రవచించిన సూత్రం ప్రతీత్య సముత్పాదం, కార్యకారణ వాదం. అకారణంగా ఏదీ జన్మించదు. ప్రతిదానికీ ఒక కారణం వుండాలి. అది ఒక కార్యాన్ని సృష్టిస్తుంది. ఈ కార్యం తిరిగి కారణమై మరొక కార్యాన్ని సృష్టిస్తుంది. సృష్టి అంతా ఇలాగే నడుస్తున్నది. దీనికి ఆది లేదు అంతం లేదు. నిరంతర గమనమూ, కదలిక, మార్పు సృష్టి లక్షణం. ఇదే ధర్మం, ఈ సూత్ర సముదాయమే ధర్మచక్రం.

కాశీ సమీపంలోని రుషి పతనం (నేటి సారనాథ)లో బుద్ధుడు మొట్టమొదటిసారిగా అయిదుగురు శిష్యులకు ఈ ధర్మం బోధించాడు. ఆ ఘటన ఒక కథలాగా ఉంటుంది.

అయిదుగురు భిక్షువులు గౌతమునితోపాటు తపస్సుచేసినవారు. గౌత

ముడు సుజాత చేతి పాలుతాగి, తపస్సును వదలటంతో పతితుడైపోయినా డని నిందించి, వారు ఐదుగురు వెళ్ళిపోయినారు. వారి దగ్గరకే మొదట బుద్ధుడు వెళ్ళాడు.

బుద్ధుడు నడచి వస్తున్నాడు. వారు ఐదుగురు చూశారు. "ఇదిగో బుద్ధపతితుడు వస్తున్నాడు, రానివ్వండి, మనం కనీసం లేచి గౌరవం ఐనా చూపవద్దు" అని ముఖాలు పక్కకు తిప్పుకు కూర్చున్నారు.

బుద్ధుడు వచ్చాడు. వారు పలకరించలేదు. కూర్చోమనలేదు. ఐనా బుద్ధుడు ఊరుకోలేదు. తన ప్రసంగాన్ని సాగించాడు.

వారు వినక తప్పలేదు. విన్నమీదట ఆలోచించక తప్పలేదు.

"మీరు శాశ్వత పదార్థం కొరకై తపస్సు చేస్తున్నారు. ఆత్మ సాక్షాత్కారానికై యత్నిస్తున్నారు. మోక్షంకొరకు తపిస్తున్నారు. నేను చెబుతున్నాను వినండి. శాశ్వతమూలేదు. బ్రహ్మపదార్థమూలేదు. ఆత్మ లేదు. మోక్షమూలేదు. ఉన్నదల్లా ధర్మం. అది కార్యకారణ బంధితం. నదీ ప్రవాహం లాంటిది జగత్తు ధర్మం. ఆచరిస్తే నిర్వాణం లభిస్తుంది. అందుకు అష్టాంగ మార్గం ఉన్నది.

"ఈ ప్రపంచమంతా దుఃఖమయం. ఈ దుఃఖానికి కారణముంది. ఆ కారణానికి పరిష్కారముంది. ఆ పరిష్కారం నేను బోధించే ధర్మం." —దీనినే చత్వారి (ఆర్యసూత్రాని) నాలుగు ఆర్యసూత్రాలు అని బుద్ధులు అంటారు.

## ధర్మచక్ర ప్రవర్తన

ఈ బోధలు విని అయిదుగురు మునులు బుద్ధుని శిష్యులైనారు. అది మొదలు, బుద్ధుని నిరంతర సంచారం ప్రారంభమైంది. కాశీ, కోసల, మగధ, అయోధ్య, వైశాలి, కౌశాంబి తదితర ప్రాంతాలలో గ్రామాలలో, పట్టణాలలో ఈ ధర్మాన్ని ప్రచారంచేస్తూ 40 సంవత్సరాలు బుద్ధుడు సంచరించాడు. సామాన్యులు, మేధావులు, వర్తకులు, రాజులు-స్త్రీలు-పురుషులు తండోపతండాలుగా బుద్ధుని బోధనలు విన్నారు. కొందరు సన్యాసం స్వీకరించారు. మరికొందరు సంసారయాత్ర సాగిస్తూనే బౌద్ధం పుచ్చుకున్నారు.

నలభై ఏండ్ల సుదీర్ఘ ప్రచార ఫలితంగా తన జీవితాంతానికి బుద్ధుడు మహా సంస్కర్తగా గుర్తింపు పొందాడు. మగధ, కోసల రాజ్యాధిపతులకు బుద్ధుని వాక్యం శిరోధార్యమైంది.

80 ఏండ్ల వయస్సు వచ్చింది. ఆరోగ్యం క్షీణించింది. ఇక దేహ యాత్ర సాగించలేనని బుద్ధుడు గ్రహించాడు. ఉత్తరప్రదేశ్‌లోని కుసినార ప్రాంతంలో ఒక తోటలో విశ్రమించాడు. అంతేవాసి ఆనందునితో ఆఖరు సారిగా ఇలా అన్నాడు. "ఇక చెప్పవలసిందిలేదు. నాకు తెలిసిన ధర్మం చెప్పాను. మీ స్వబుద్ధి ద్వారా ఇతర ధర్మాలు తెలుసుకోండి. ధర్మాలు అనంతములు. సృష్టిలోని ప్రతివస్తువు నశించవలసిందే ఇక నేనూ మరణి స్తున్నాను. ఇందుకు ఎవరూ విచారించవద్దు" అని గౌతమబుద్ధుడు కన్ను మూశాడు. ఇది క్రీ॥పూ॥ 487లో.

సామాన్యుని మొదలు, మహారాజులవరకు ఆకర్షితులు కావటానికి బౌద్ధంలో విశేషం ఏమిటి? ఆకర్షణ ఎక్కడ? విరుద్ధ సాంఘిక వర్గాల ఆద రణ పొందడం బౌద్ధంలోని బలహీనతా? లేక ప్రత్యేకతా?

ఎంగెల్సు ఒకమాట అన్నాడు. గతంలో గొప్ప సాంఘిక పరిణా మాలు, నూతన మతాల ఆవిర్భావంతో జతకలిసి వచ్చాయని, క్రైస్తవ మతం, బౌద్ధం ఇందుకు ఉదాహరణలుగాకూడా ఎంగెల్సు పేర్కొన్నాడు.

బుద్ధుని శిష్యులలో రథసారధి చన్నుడు, మంగలి ఉపాలి వున్నారు. అంతకుముందే లబ్ధప్రతిష్ఠులైన తాత్వికులు శారిపుత్ర మొగ్గలాన మహా కాశ్యపవంటి వారున్నారు. అనాధపిండకుని వంటి కోట్లకు పడగలెత్తిన వైశ్యులు, బింబిసార, ప్రసేనజిత్తులవంటి చక్రవర్తులూ వున్నారు. అంబ పలివంటి పశ్చాత్తప్తురాలయిన వేశ్య,(రాజనర్తకి)వున్నది. అంగుళీమాలుని వంటి గజదొంగలు బౌద్ధం స్వీకరించి, సన్యాసులుగా మారారు.

మొదట్లో అంగీకరించకపోయినా, చివరలో స్త్రీలను కూడా భిక్షుణు లుగా బుద్ధుడు స్వీకరించాడు.

దేరగాధా, దెరిగాధా అను గ్రంథాలలో వందలు, వేలసంఖ్యలో బౌద్ధ భిక్షువుల కథలున్నాయి.

ఈ జనాకర్షణకు ఒక కారణం వుంది.

వైదిక కర్మలను, యజ్ఞయాగాదులను బుద్ధుడు ఖండించాడు. కుల

భేదాలను నిరసించాడు. సమన్వయాన్ని బోధించాడు. మూఢనమ్మకాలను, మంత్రతంత్రాలను విమర్శించాడు. హింసను, దౌర్జన్యాన్ని వదలి, అహింసను, కరుణను చేపట్టవలసిందిగా బోధించాడు.

ఆనాటి సమాజంలో ఈ బోధలు విప్లవాత్మక ఫలితాలను కలిగించాయి. బ్రాహ్మణుల ఆధిక్యత, మత కర్మల మౌఢ్యం, యజ్ఞయాగాదులతో, జీవహింసతో ప్రజలు విసుగుచెందారు.

## శాంతి సామరస్యం

నిరంతర అంతఃకలహాలతో, యుద్ధాలతో సతమత మవుతున్న ఆనాటి ప్రజలకు బుద్ధుని అహింస ఒక పరిష్కారాన్ని చూపింది.

తన బోధనల ద్వారా యుద్ధాలను, దౌర్జన్యాన్ని బుద్ధుడు ఆపగలిగాడనికాదు, యుద్ధ మారణహోమం జరిగిన తర్వాత పశ్చాత్తప్తులైన రాజులు, బుద్ధుని శరణుజొచ్చారు. ప్రజలు యుద్ధాలను ఏవగించుకున్నారు. ప్రజాభిప్రాయం క్రమంగా బలపడి 250 సంవత్సరాల తర్వాత అశోకుని మౌర్యసామ్రాజ్య స్థాపనకు బౌద్ధధర్మం ప్రాతిపదిక అయింది. భారతదేశ సమైక్యతకు, సమగ్రతకు ఆ విధంగా బౌద్ధం పునాదులు వేసింది. బానిస వ్యవస్థ స్థానే, అర్థ బానిస వ్యవస్థ రూపొందేందుకు అనుకూల వాతావరణం కలిగించింది.

బుద్ధుని సమకాలికులలో బింబిసారుడు ముఖ్యుడు. ఇతడు మగధను పాలించిన మహారాజు. రాజగృహం ఇతని రాజధాని. బీహారులోని అధిక భాగం, గంగానదికి పశ్చిమ ప్రాంతం అంతా మగధ రాజ్యంలో వుండేది. నాటి రాజ్యాలలో కల్లా మగధ పెద్దది.

బింబిసారుడు రాజగృహంలోని వేణు వనాన్ని బుద్ధునికి దానం చేశాడు. ఈ వేణు వనంలో బుద్ధుడు తన శిష్యులతో యెన్నో ఏండ్లు జీవించాడు.

బింబిసారుడు బుద్ధుని శిష్యుడు, మిత్రుడూ ఐనా, రాజ్యవిస్తరణ మానలేదు. అంగ రాజ్యాన్ని జయించాడు. కోసల రాజైన ప్రసేనజిత్తు సోదరిని వివాహం చేసుకుని, ఆ రాజ్యంతో మిత్రత్వం సంపాదించాడు.

కాశీ రాజ్యం అంతకుముందే అంతమైంది. అవంతిని పరిపాలించే ప్రద్యో తునితో కూడా సత్సంబంధాల నేర్పరుచుకున్నాడు.

ఇవన్నీ రాచరిక వ్యవస్థలో వున్నవి. గంగానదికి ఉత్తరాన, వజ్జి లిచ్ఛావీ తెగలు వైశాలీ రాజధానిగా గణతంత్ర వ్యవస్థలో జీవిస్తూవుండేవి. వారిలో రాజులు లేరు. ఐకమత్యం హెచ్చు. ప్రజాస్వామ్యం పరిమితంగా నైనా వుంది. లిచ్ఛావీ రాజ్యాన్ని జయించాలని బింబిసారుడు యత్నిం చాడు. కాని విఫలుడైనాడు. లిచ్ఛావీ రాజనర్తకి అంబపలి ద్వారా అభయ అను ఒక పుత్రుని మాత్రం పొందాడు.

బింబిసారుని కుమారుడు అజాతశత్రువు. తండ్రిని చెరలో వుంచి తాను సింహాసనం ఆక్రమించాడు. ఈ వార్త బుద్ధుని చెవినిపడ్డది. తండ్రిని చెరపట్టటం ధర్మం కాదని మందలించాడు. అజాతశత్రువు వినలేదు. "నాకు రాజ్యం కావాలి. నా తండ్రి ఎంతకూ మరణించటంలేదు. నేను ఎంత కాలం ఓపికపట్టేది" ఇది అజాతశత్రువు సమాధానం.

బుద్ధుడు ఏం చెయ్యగలడు? కనీసం నీ తండ్రిని హత్యచేయవద్దు అని కోరాడు. అందుకు అజాతశత్రువు అంగీకరించాడు.

గృధ్రకూటం అనే కొండగుహలో నుంచి బుద్ధుడు నివసించే వేణు వనం సూటిగా కనిపిస్తుంది. రోజూ ఒకసారి అయినా బుద్ధుడు అతని శిష్యులు నడయాడే వేణువనాన్ని చూసే అవకాశం తనకుండాలని కోరిన మీదట గృధ్రకూటంలో బింబిసారుడు నివసించేందుకు అజాతశత్రువు అంగీకరించాడు.

## అజాతశత్రువు

ఇది ఎక్కువకాలం సాగలేదు. అకస్మాత్తుగా బింబిసారుడు మర ణించాడు. అజాతశత్రువే హత్యచేశాడని పుకారు వ్యాపించింది. బుద్ధుడు ఖిన్నుడైనాడు. అజాతశత్రుని పిలిచి అడిగాడు. ఔను అని అజాతశత్రువు అంగీకరించాడు. ఆ తర్వాత బుద్ధుడు తిరిగి రాజగృహం రాలేదు, వేణు వనాన్ని వదిలివేశాడు.

లిచ్ఛావీలపై దండయాత్రకు అజాతశత్రువు సర్వసన్నాహాలు చేయ

సాగాడు. ఇందుకుగాను గంగానది ఒడ్డున పాటలీపుత్రాన్ని (పాట్నా) నిర్మించాడు, నదిని దాటి వైశాలిపై దాడిచేయవచ్చునని.

అజాతశత్రువుకు బుద్ధుడు కబురు పంపాడు. ఈ యుద్ధం కూడదు అన్నాడు. అజాతశత్రువు వినలేదు. బుద్ధుడు నిస్సహాయుడైనాడు. లిచ్ఛావి తెగవారు బుద్ధుని దర్శించారు. "మీరు మీ గణతంత్ర సాంప్రదాయాలను కాపాడుకుంటూ ఉన్నంతవరకు మీకే ప్రమాదముండదు" అని బుద్ధుడు లిచ్ఛావీలకు సలహా యిచ్చాడు.

లిచ్ఛావీలపై అజాతశత్రువు దండయాత్ర 16 సంవత్సరాలు సాగింది. వస్సకర అనే మంత్రి లిచ్ఛావీ రాజ్యానికి వెళ్ళి అక్కడ మారు వేషంతో 5 ఏండ్లపాటు నివసించి, లిచ్ఛావీ, వజ్జె తెగలకు విభేదాలను కల్పించాడు.

లిచ్ఛావీలపై జరిగిన యుద్ధంలో అజాతశత్రువు మహాశిలా కంటక, రథమూసుల-అను రెండురకాల కొత్త ఆయుధాలను వాడినట్లు జైనగాథలు తెలియజేస్తున్నాయి. పెద్ద పెద్ద రాళ్ళను విసిరే ఆయుధం మహాశిలా కంటకం. గుర్రాలుగాని, రథికుడుగానీ లేకుండానే యంత్ర సహాయంతో నడుస్తూ, శూలాలతో శత్రువును సంహరించే యంత్రం రథమూసల.

లిచ్ఛావీల అధిపతి చేతకుడు. 36 గణరాజ్యాల కితడు పెద్ద. ఈ రాజ్యాలన్నీ కలిసి మగధ దాడిని ఎదుర్కొన్నాయి. ఐనా ఓడిపోయారు.

భారతదేశంలో మిగిలిపోయిన గణరాజ్యం అంతరించింది. రాచరిక వ్యవస్థ విజయం పొందింది.

ఈ గణరాజ్యాల ఓటమికి ఇతర కారణాలతోపాటు, ఆ గణాల లోని బలహీనత కూడా కారణం. గణసభ్యులందరికీ ఆ వ్యవస్థలో ప్రజా స్వామ్య మున్నమాట నిజం కాని ఇతర గణాలపై వీరి పెత్తనం సాగుతూ ఉండేది. గణానికి మొత్తంగా బానిసలుండేవారు. గ్రీకునగర రాజ్యాలలోని బానిస వ్యవస్థవలె, ఈ బానిసలు పరిపాలక గణంపై అవకాశం దొరికితే తిరుగుబాటు చేయటానికి సిద్ధంగా వుండేవారు. వీరి సహాయం మగధరాజ్య విజయానికి ఒక పెద్ద కారణం.

బుద్ధుడు మరణించే సమయానికి మరిన్ని విషాద ఘటనలు అనుభ వించవలసి వచ్చింది.

ప్రసేనజిత్తు కోసలరాజు బుద్ధుని శిష్యుడు. కాని అతడ్ని ఒక సందర్భంలో శాక్య వంశస్థులు మోసం చేశారు.

శాక్య వంశస్థులు ఉన్నత వంశం క్షత్రియులని ప్రశస్తి. ఆ వంశం లోని పడుచును వివాహమాడాలని ప్రసేనజిత్తు పట్టుదల. శాక్య వంశపు రాజులకు తన కోర్కె తెలియచేశాడు.

శాక్యరాజులు ప్రసేనజిత్తును కాదనలేక, ఒక దాసికి పుట్టిన కన్య నిచ్చి వివాహం చేశారు. కొంతకాలానికి రహస్యం బైటపడ్డది. ప్రసేనజిత్తు బుద్ధుని సమీపించి శాక్యులు తనను మోసం చేశారనీ, యిక యేమి చెయ్యాలని సలహా అడిగాడు.

బుద్ధుడు చాలా ఖిన్నుడయ్యాడు. కుల దురహంకారాలతో రాజ వంశాలన్నీ నాశనమైపోయే సూచనలు పసిగట్టాడు. ఐనా ఏమి చేయగలడు. శాక్యులు చేసిన మోసానికి భార్యను, పుత్రుని బాధించరాదు. వారు నిర్దోషులు. కనుక వారిని గౌరవించవలసింది అని సలహా యిచ్చాడు.

బుద్ధునిపై గౌరవంతో ప్రసేనజిత్తు తన కక్షను దిగమ్రింగాడు. కాని అతని కుమారుడు విడూడభుడు మాత్రం ద్వేషాన్ని దిగమింగలేక పోయాడు. వయస్సు రాగానే తండ్రిని పారద్రోలి, రాజ్యాధికారాన్ని కైవసం చేసుకొన్నాడు. ప్రసేనజిత్తు రాజగృహం వచ్చి అజాతశత్రువు సహాయం కోరాలనుకున్నాడు. కాని రాజగృహం చేరకముందే మరణించాడు.

విడూడభుడు విజృంభించి శాక్యులపై దాడిచేసి స్త్రీ, పురుష, బాల బాలికలందరినీ దారుణంగా హత్యచేశాడు. శాక్యవంశం నాశనమైంది.

అప్పటికి బుద్ధునికి 76 ఏండ్లు. ఈ విషాదగాధ అంతా విన్నాడు.

తాను జన్మించిన శాక్యవంశం నాశనమైంది. తాను అభిమానించిన లిచ్ఛావీ గణతంత్ర రాజ్యం, మగధ దురాక్రమణ ఫలితంగా నశించింది. తన మిత్రులైన బింబిసార, ప్రసేనజిత్తులు విషాద పరిస్థితులలో మరణించారు.

ఒక్కసారి మాత్రం కోలీయులకు, శాక్యులకు నీటి పంపిణీ విషయమై వచ్చిన తగాదాను బుద్ధుడు నివారించగలిగాడు.

ఐనా బుద్ధుడు ఆఖరురోజులలో సైతం తన బోధనలలో ఎక్కడ నిరాశకు చోటివ్వలేదు. తన ధర్మం ప్రజలలో వ్యాపిస్తున్నందుకు హర్షించాడు. సర్వం దుఃఖం, దుఃఖం అన్న జిజ్ఞాసతో ధర్మచక్ర ప్రవర్తన కుపక్రమించిన బుద్ధుడు మరణశయ్యపై ఇలా అన్నాడు: "ఈ ప్రకృతిని చూడండి; చెట్లు చేమలు చూడండి; ఎంతో రమణీయంగా ఉన్నాయి. భారతదేశం యెంత చక్కని దేశం. నేను బోధించిన ధర్మం కలకాలం ఉండకపోవచ్చు. ఈ ప్రకృతి ఈ దేశం ఈ రమణీయకత శాశ్వతంగా వుంటాయి."

దుఃఖ మహాసాగరాన్ని మధించి వెలికితీసిన అమృతోక్తులు.

# అర్ధ బానిస వ్యవస్థ

బౌద్ధానికి పూర్వమే చార్వాకమతం తీవ్ర స్థాయిలో వ్యాపించింది. వీరు పూర్తి నాస్తికవాదులు. వేదాలను, వైదిక కర్మలను, దేవుని, ఆత్మను, వర్ణ వ్యవస్థను అంతటినీ తిరస్కరించిన భౌతికవాదులు.

మక్కలి గోషాల్, ప్రకృథ కాత్యాయన్, సంజయ వేలట్టిపుత్ర, అసితకేశ కంబళుడు, పూర్ణకాశ్యప్ మొదలైన ప్రముఖుల పేర్లు చాలా ఉన్నాయి. వీరందరూ పూర్వాశ్రమంలో బానిసలు. యజమానులపై తిరుగుబాటు చేసి లేక పారిపోయి, మత ప్రచారకులై దేశదేశాలు తిరిగిన వారు. వీరిలో అసితకేశ కంబళుడు బుద్ధుని జననం నాటికి సజీవుడు. తన సందేశాన్ని మరోరూపంలో బుద్ధుడు కొనసాగించగలడని ఆశీర్వదించిన అసితముని ఇతడే.

పూర్తి భౌతికవాదులైన చార్వాకులు తిరుగుబాటుదారులు ఐనా చార్వాకులమతం కంటే మధ్యేమార్గ బోధకుడైన బుద్ధుడు భారతీయ జీవితం పైన సాంఘిక పరిణామాలపైన పెద్ద ప్రభావాన్ని కలిగించడానికి కారణ మేమిటి? అనే ప్రశ్న ఒకటుంది.

చార్వాకులు రాచరికాన్ని వర్ణ వ్యవస్థను ఆచార వ్యవహారాలను ఎదిరించారు. అయితే అందుకు ప్రత్యామ్నాయంగా వారు సూచించిన తర్క శాస్త్రం ఏమిటి? బోధించిన సాంఘిక నియమాలు ఎట్టివి?

చార్వాకులలో ఒకరైన మక్కలి గోషాల్ అదృష్టవాది. మానవునికి స్వేచ్ఛలేదు. ఒక మహా పథకంలో, యంత్రంలో మానవుడు ఒక మర. ఏదో మహాశక్తి నిర్ణయించిన పద్ధతిలో అంతా జరుగుతుంది. మానవుని కర్మలకు, మంచి చెడ్డలకు అతను బాధ్యుడు కాదు. మంచిచేసి ప్రయోజనం లేదు, చెడుచేసి నష్టంలేదు.

ఇది నియతివాదం. Theory of Determinism.

17వ శతాబ్దంలో ఫ్రాన్స్‌లోనూ, జర్మనీలోనూ తల యెత్తిన యాంత్రిక భౌతికవాద ఛాయలను ఇందులో చూడవచ్చు.

పూర్ణ కాశ్యపుడు అరాచకవాది. ప్రకృథ కాత్యాయన్ జడ భౌతిక వాది. సంజయవేలట్టిపుత్ర సంశయవాది–ఏ విషయంలోనూ ఏదీ చెప్ప లేము. అంతా సంశయమే. ఇట్టి ప్రపంచాన్ని గురించి నిరంతర జిజ్ఞాస ఎందుకు?

వీరిలో అసితముని ఒక్కడే బౌద్ధానికి దగ్గర ఐనాడు. మిగతా ప్రచారకులు కొద్దికాలం పాటు సంచలనాన్ని కలిగించికూడా అగ్రవర్ణాల దౌర్జన్యాలకు గురై నశించారు. తాత్వికంగానూ, భౌతికంగానూ కూడా ఈ దాడి జరిగింది.

ఎందుకిలా జరిగింది?

బౌద్ధం పాలకవర్గంతో రాజీపడినందున బతికి బట్ట కట్టిందని, రాజీ లేని తిరుగుబాటుదారులైనందున చార్వాకులు ఓడిపోయారని ఒక వాదన.

భారతీయ తాత్విక చింతనకు భౌతికవాదం విరుద్ధం కనుక చార్వాక మతం బతకలేకపోయిందని మరొక వాదన.

ఈ రెండు వాదనలూ సరికావు. చార్వాకం ఒకటేకాదు, సాంఖ్య వైశేషికాది పెక్కు ధోరణులు ఎంతో కొంత భౌతిక వాదాన్ని ప్రతిపాదిం చినవే. బౌద్ధం భౌతికవాదం కాకపోయినా; నాస్తికవాదం అనగా వేదప్రామా ణ్యాన్ని నిరాకరించిన వాదం; ఆ రోజులలో దేవుడిని నిరాకరించినా ఫరవా లేదు, వేదాలను త్రోసిపుచ్చటమే మహాపాపం. ఆ మహాపాపానికి బౌద్ధం ఒడిగట్టింది, ఐనా బౌద్ధం బతికింది. 8 లేక 10 శతాబ్దాలపాటు భారతీయ చరిత్రపై గొప్ప ప్రభావం కలిగించింది. ఆ తర్వాత మత రూపంలో నశించినా, సంస్కృతి రూపంలో నిలిచేవుంది.

## ప్రధాన వైరుధ్యం

నాటి సమాజం ఒక పరిణామదశలో వుంది. ఉత్పత్తిశక్తుల పెరుగు దలకు, సంపద అభివృద్ధికి, సమాజ పురోగతికి వర్ణవ్యవస్థ, బ్రాహ్మణా

ధికృతలు ఆటంకంగా తయారైనవి. రాజుల మధ్య నిరంతరం సాగే క
హాలు దేశాన్ని ఛిన్నాభిన్నం చేయసాగాయి. బానిసలను హింసద్వారా
దౌర్జన్యాల ద్వారా అదుపులో పెట్టి వారిచే పని చేయించటం అసంభవం
కాసాగింది.

బ్రాహ్మణాధికృతను ఖండించి, సమానత్వాన్ని బోధించి అంత
కలహాలను నివారించి ప్రజలమధ్య శాంతి సామరస్యాలను, అన్యోన్యతన
సాధించి, ఉత్పత్తి శక్తుల పెరుగుదలకు తోడ్పడి,యావత్ జాతి ముందుక
సాగడానికి తోడ్పడే ఒక మతం, ఒక తత్వశాస్త్రం, ఒక సందేశం, ఒ
నాయకుడు అవసరమైనారు. ఆ అవసరాన్ని బౌద్ధం తీర్చింది.

బుద్ధుని శిష్యులు అన్ని వర్ణాలలోనూ ఉన్నారు. అన్ని వర్గా
లోనూ వున్నారు. ఉదారవాదం, కరుణ, సమానత్వం-ఆదరించే ప్ర
ఒక్కరూ బౌద్ధాన్ని ఆదరించారు. ఆదునిక పరిభాషలో చెప్పాలంటే బాని
వ్యవస్థ నుండి అర్ధ బానిస వ్యవస్థరోకి మారటమే నాటి చారిత్రక కర్తవ్యం
ప్రధాన వైరుధ్యం. ఆ కర్తవ్య నిర్వహణకు బౌద్ధం తోడ్పడ్డది.

బానిస వ్యవస్థ అంటే ఏమిటి? గ్రీస్, రోమ్ దేశాలవంటి బాని
వ్యవస్థ భారతదేశంలో ఉందా?

లేదు. చరిత్రకారులంతా అంగీకరిస్తున్న సత్యం ఇది.

## బానిస వ్యవస్థ ప్రత్యేక రూపం

హరప్ప, మొహంజదారో నాగరికత శిథిలం కావటంతో, వా
బానిస వ్యవస్థ నశించింది. శూద్రులు నాలుగోవర్ణం ఐనారు. వ్యవసాయ
తేరివృత్తులు చేపట్టారు. గ్రీస్, రోమ్ దేశాలలోని బానిసల వం
వారు లేరు. తమ వృత్తికి కట్టుబడి పనిచేయవలసిన నిబంధన మాత్ర
ఉంది. ఆ విదంగా అర్థ బానిసలనవచ్చు. ఈ నాలుగు వర్ణాలు కా
యుద్ధంలో పట్టుబడినవారు అప్పు చెల్లించలేనివారు, వ్యవసాయ నాగ
కతలో తమకు స్థానం కల్పించవలసిందిగా తమంతట తాము వచ్చిచే
వారు, లేక రాజులు ఓడించి తెచ్చినవారు - అనేక రకాలైన బానిసలుం
వారు. వారు రాజభవనాలలో, ధనికుల ఇండ్లలో చాకిరీ చేస్తుండేవారు.

వ్యవసాయంలో కూడా బానిసలుండేవారు, కాని శూద్రులు నాలుగో వర్ణంగా గుర్తింపబడిన మీదట ఈ విధమైన బానిసల సంఖ్య తగ్గింది.

ఈ బానిసలు యావజ్జీవిత బానిసలుకాదు, కట్టడి కాలం కాగానే వారికి స్వేచ్ఛ లభించేది. వారిని మనం ఆధునిక పరిభాషలో బానిసలు అంటున్నాం. కాని, ఆనాడు వాడిన మాట దాసులు లేక దాసీలు. విదురుడు దాసీ పుత్రుడు. జూదంలో ఓడిపోయిన పాండవులు దాసులు. పన్నెండేండ్లు అరణ్యవాసం, ఆ పిమ్మట అజ్ఞాతవాసం గడిపిన మీదట వారు స్వేచ్ఛ గలిగిన పౌరులైనారు.

హరిశ్చంద్రుడు, కొంతకాలంపాటు తన భార్య పుత్రులను దాసులుగా అమ్మివేశాడు. తాను సైతం దాసుడైనాడు. పురాణకాలంలోనేకాదు బౌద్ధ యుగంలోనూ ఇలాగే వుంది.

దాసులను బలవంతంగా నిలబెట్టుకోవడం అసాధ్యం. భారతదేశం సువిశాలమైనది. విస్తారమైన వ్యవసాయ ప్రాంతం. పారిపోతే పట్టుకోవడం తేలికకాదు. ఇక్కడనుండి పారిపోయి, మరొక రాజ్యంలో స్వేచ్ఛను పొందవచ్చు. కర్ణుడు సూతుడు; ఐనా దుర్యోధనుడు అతనిని అంగరాజును చేసాడు.

# చార్వాక సిద్ధాంతం

చార్వాక మత ప్రచారకులు అందరూ పారిపోయిన దాసులు లేక బానిసలు. వారి ప్రచారంలోని పారుష్యం, సాంఘిక నియమాలపట్ల నిర్లక్ష్యం ఫలితంగా ప్రజల విహ్య భావాన్ని కొనితెచ్చుకున్నారు.

పాలకవర్గ దౌర్జన్యాలకు వారు గురైనమాట నిజమే కాని వారి పతనానికి మూలకారణం వారి సిద్ధాంత బలహీనత, నిత్యజీవితంలో అరాచకత్వం.

ప్రత్యక్ష ప్రమాణం తప్ప మరి దేనినీ నమ్మరాదు అని చార్వాకుల వాదన.

సృష్టికి భావంకాదు పదార్థమే మూలం అన్నారు కనుక భౌతిక వాదులైనారు. పంచభూతాల కలయిక సృష్టికి మూలం. జడపదార్థం నుండే

చైతన్యం ఉద్భవిస్తుంది. అదే ప్రాణం. పంచభూతాలు నశించటంతో పాటు చైతన్యం కూడా నశిస్తుంది.

మానవుని మరణానంతరం, చైతన్యం ఆత్మ ఏవి మిగలవు. కనుక ఏం చేయాలి?

చార్వాకుల సమాధాన మేమిటి? ఏం చేసినా ఫరవాలేదు. దొంగ తనం, హత్య ఏది చేసినా సరే, పట్టుబడనంత వరకు ఫరవాలేదు.

బుద్ధుడూ ఆత్మను నిరాకరించడు. దేవుని త్రోసిపుచ్చాడు. అయితే నిత్య జీవితంలో అరాచకాన్ని బోధించలేదు. అష్టాంగ మార్గాన్ని బోధించాడు. వ్యక్తి సమాజంలో భాగంగా తోటివానికి బాధ కలిగించకుండా బతకటం జీవిత లక్ష్యం.

## బహుజన హితాయ

నా ఆత్మ సంగతి నేను చూసుకుంటాను. ఇతరుల విషయం నాకెందుకు? ఇది నాటి ఆత్మవాదం.

నాకు ఆత్మలేదు. దేహం వుంది. నా దేహం, నా సౌఖ్యం నేను చూసుకుంటాను. ఇతరుల సంగతి నాకెందుకు? ఇది చార్వాక వాదం.

ఈ రెండూ వేర్వేరు వాదనలతో ఒకే ధోరణికి, వ్యక్తి వాదానికి త్రోవతీశాయి.

బుద్ధుని దృష్టిలో వ్యక్తి–సమాజం అన్యోన్యాశ్రయాలు. ఇతరుల కోసం వ్యక్తి కష్టపడాలి, త్యాగం చేయాలి.

స్వార్థం తృష్ణ బదులు త్యాగం. అనాసక్తి ప్రదర్శించాలి.

"బహుజన హితాయ బహుజన సుఖాయ" సర్వజనుల సుఖం కొరకు, వ్యక్తి కృషి చేయాలి.

బౌద్ధం విస్తరించటానికి సమాజ పరిణామంపై ప్రభావం కలిగించటానికి ఈ సాంఘిక దృష్టి కారణం.

చార్వాకుల పునాది బానిసలు మాత్రమే. సంఖ్యలో వారు కొద్ది మంది. సమాజోత్పత్తిలోనూ వారి పాత్ర స్వల్పం. వారు అందరికంటే తక్కువ నికృష్టజీవితం గడిపే వారనడంలోనూ, దోపిడీకి ఎక్కువగా

గురయిన వారనటంలోనూ సందేహంలేదు. కాని సామాజిక పరిణామానికి తోవ తీసే వర్గం కాదు.

వ్యవసాయదారులైన శూద్రులు, వర్తకులైన వైశ్యులు, వీరు సమాజ పరిణామంలో నాడు కీలక పాత్ర వహించారు. వీరికి బౌద్ధం నచ్చింది. ఉదారవాదం, కరుణ ఆకర్షించాయి.

## ఉదార వాదం

ఉదారవాదం, కరుణ, అహింస అనగానే ఇవేవో నిష్క్రియాపర మైన, జీవ రహితమైన సూత్రాలనుకోవటం పొరపాటు.

ఏ వర్గం లేక ఏ తెగ ఎక్కువ దోపిడీకి గురౌతున్నది అనే సమస్యపై ఆ వర్గం లేక తెగయొక్క విప్లవ స్వభావం నిర్ణయించబడదు. ఉత్పత్తి కృషిలో ఏ వర్గానికి ఏ స్థానం ఉన్నది. సమాజ పురోగతికి ఆనాడు ఏ వర్గం తోడ్పడగలదు అనే అంశంపైననే విప్లవ స్వభావం ఆధారపడి వుంటుంది.

చార్వాకుల ఉదాహరణ మాత్రమే కాదు. ఆ తర్వాత భారత చరిత్రలో తలెత్తిన అనేక ధోరణులు నశించటాని కిదే కారణం. వీర శైవం, గాణాపత్యం, కాపాలికం, పాశుపతంవంటి అనేకానేక తిరుగుబాటు ధోరణులు ఇలాగే తలఎత్తి కొంత సంచలనం కలిగించి నశించిన సంగతి మరచిపోరాదు.

బౌద్ధం సైతం కొంతకాలానికి భారతదేశంలో నశించింది కదా? ఇతర కారణాలతోపాటు ఇందుకు ముఖ్య కారణాన్ని పేర్కొనాలి.

బానిస వ్యవస్థనుండి అర్ధ బానిస వ్యవస్థకు, అంతఃకలహాల నుండి ఏకీకృత రాచరిక వ్యవస్థకు, కఠినమయిన వర్ణ వ్యవస్థ నుండి అర్ధబానిస వ్యవస్థకు తోడ్పడిన మేరకు బౌద్ధం భారతదేశంలో వికసించింది. తన చారిత్రక పాత్రను నిర్వర్తించింది.

గుప్తరాజుల కాలంలో —అనగా క్రీ॥ శ॥ 400 తర్వాత ఈ పరిస్థితి మారింది.

# వ్యక్తివాద పునరుద్ధరణ

భారతదేశం చిన్నాభిన్నం కాసాగింది. రాజుల మధ్య అంతఃకలహాలు హెచ్చాయి. అశోకుని ఉదారవాదం నశించి గుప్తరాజుల నిరంకుశత్వం తల ఎత్తింది.

సమాజంలో విభజన వచ్చింది; ఏ కుటుంబానికి ఆ కుటుంబం-ఏ వ్యక్తికి ఆ వ్యక్తి ప్రాధాన్యం ప్రబలింది. తెగల సంచారం జాతుల కదలిక అంతరించింది. సాంఘిక దృష్టి లోపించి ఆత్మ దృష్టి హెచ్చింది.

వ్యక్తివాదం వెర్రితలలు వేసి అంతఃకలహాలకు, విశృంఖలతకు త్రోవతీసిన కాలంలో ఆత్మవాదానికి విరుగుడుగా తలెత్తిన అనాత్మవాదం సమాజం కుదుటపడి ఎవడికివాడే అనే ఆలోచనలు హెచ్చే సమయానికి నిరాదరణ పాలైంది. సమాజంలో నామరూపాలు లేకుండా నశించటమేనా వ్యక్తి పాత్ర?

ఈ ప్రశ్నలకు కొత్త సమాధానాలు వచ్చాయి.

అన్ని తాత్విక ధోరణుల వెనుక మౌలికంగా ఒక సమస్య మెదులుతున్నది.

వ్యక్తికి-సమాజానికి గల సంబంధ మేమిటి?

ఆదిమ కమ్యూనిస్టు సమాజంలో ఈ సమస్య తల ఎత్తలేదు. వ్యవసాయ నాగరికతతో సాంఘిక వ్యత్యాసాలు రావటంతో ఈ సమస్య తలెత్తింది.

ఆత్మవాద-బ్రహ్మవాదపరంగా ఈ సమస్యకు ఉపనిషత్తులు సమాధానా లిచ్చాయి. "బహుజన హితాయ బహుజన సుఖాయ" అని బౌద్ధం సమాధానం ఇచ్చింది. అద్వైత సిద్ధాంతపరంగా శంకరుడు సమాధానం ఇచ్చాడు.

తాత్విక రూపంలో ఎన్ని సమాధానాలు ఇచ్చినా సమస్య మాత్రం పరిష్కారం కాలేదు. సమాజ పరిణామంలో ఆర్థిక, సాంఘిక రంగాలలోని వ్యత్యాసాలు అంతరించేవరకూ ఉండే సమస్య యిది. ఆ తర్వాత కూడా తేలికగా తీరే సమస్య కాదు.

# పర్షియన్, గ్రీక్ దండయాత్రలు

అజాతశత్రుని మరణానంతరం మగధ రాజ్యానికి క్షీణదశ ప్రారంభ మైంది, రాజ్యలోభం ప్రబలింది, ప్రజాక్షేమ దృష్టి సడలింది.

తండ్రిని నిర్బంధించి రాజ్యమేలినాడు అజాతశత్రువు. ఇతడు క్రీ॥ పూ॥ 462లో మరణించాడు. ఆ తర్వాత వచ్చిన నలుగురు రాజులు; ప్రతి ఒక్కరూ తమ తమ తండ్రులను చంపి రాజ్యానికి వచ్చినవారే! ఇలా 56 సంవత్సరాలలో నలుగురు రాజుల పాలన అంతమైంది, అంతఃపుర కుట్రలు, హత్యలు సర్వసామాన్యమైనవి.

అజాతశత్రువు మరణానంతరం ఉదయభద్రుడు రాజైనాడు. ఇతడు రాజధాని గిరివ్రజం నుండి పాటలీపుత్రం మార్చాడు. తన తండ్రి వేసిన పునాదిపై పాటలీపుత్రాన్ని మహానగరంగా వృద్ధిచేశాడు. ఇతని తరువాత నాగదశకుడు రాజైనాడు. నాగదశకుని పురాణాలు దర్శకుడు అని వర్ణిం చాయి. ఇతడు కోశాంబిని పరిపాలించిన ఉదయుని సమకాలికుడు. భాసుడు రచించిన స్వప్నవాసవదత్తలో ఉదయనుడు లేక వత్సరాజు కథానాయకుడు.

దర్శకునితో బింబిసార వంశం అంతమైంది. అతనినుండి శిశు నాగుడు రాజ్యాధికారాన్ని కైవసం చేసుకున్నాడు. యువరాజు, మహా రాజును చంపి రాజయ్యే కుట్రలస్థానే మంత్రులు రాజులను చంపి అధికా రాన్ని హస్తగతం చేసుకునే కుట్రలు మొదలైనవి. కుట్రలు ఒకసారి ప్రారంభమైతే అంతెక్కడ?

## మహాపద్మ నందుడు

శిశునాగుడు తిరిగి రాజధాని గిరివ్రజానికి మార్చాడు. బహుశా పాటలీపుత్రంలో అతని విరోధులు హెచ్చుగా ఉండి ఉంటారు. ఇతని

కుమారుడు కాలాశోకుడు. పురాణాలు ఇతనిని కాకవర్ణుడు అని పిలిచాయి. కాలాశోకుడు తన సేనాని మహాపద్మనందునిచే హత్య చేయబడ్డాడు. దాంతో శిశునాగవంశం అంతమైంది. నందవంశం ప్రారంభమైంది.

మహాపద్మనందుడు రాజు కావటానికి ముందు ఎంతో కథ జరిగింది. బౌద్ధ, జైన, హిందూ గ్రంథాలు, షష్టియస్, గ్రీకు చరిత్రకారులు అందరూ ఏకగ్రీవంగా ఒకే విషయం చెబుతున్నారు: నందుడు అతినీచమైన కుట్రల ద్వారా రాజ్యాధికారానికి వచ్చాడని, ఈ కథలన్నిటినీ సమన్వయం చేస్తే ఇలా చెప్పవచ్చు.

కాలాశోకుని వద్ద వృత్తిరీత్యా ఇతని తండ్రి మంగలి. ఆ అవకాశాన్ని వినియోగించుకొనినందున మహారాణికి ప్రియుడైనాడు. కాలాశోకుని హత్య చేశాడు. సేనాని అయినాడు. ఈ హత్య తాను చేయలేదని, అతని పుత్రులే రాజ్యకాంక్షతో చేశారని ఆరోపించి కాలాశోకుని పదిమంది పుత్రులను చంపివేశాడు. కాలాశోకుని పట్టమహిషి, తన ప్రియురాలు అయిన స్త్రీ ద్వారా తనకు జన్మించిన పుత్రుని తన తర్వాత రాజ్యాధిపతిగా ప్రకటించాడు.

పిమ్మట తన అభ్యున్నతికి కారణమైన, తన ప్రియురాలిని విషమిచ్చి చంపివేశాడు.

అత్యంత కిరాతకుడైన ఈ నందరాజు సింహాసనాన్ని అధిష్టించిన తర్వాత అతి క్రూరంగా పరిపాలించాడు. మిగిలివున్న క్షత్రియులందరినీ సంహరించాడు. పురాణాలలో కొన్ని ఇతనిని అపర పరశురామునిగా వర్ణించాయి. మహాపద్మ అనేది ఇతని బిరుదు. ఇతనికి ధనాశ మెండు.

ప్రతి వస్తువుమీదా ఇతడు పన్ను విధించాడు. తోళ్ళు, అందమైన చెక్కడపురాళ్ళు మొదలైన వస్తువులను కూడా వదలలేదు. ఇలా సేకరించిన ధనరాశులను దాచిపెట్టేందుకు అయిదు ప్రత్యేక స్తూపాలను కట్టారని చైనా యాత్రికుడు హ్యూన్‌త్సాంగ్ వర్ణించాడు.

## 'రాక్షస' మంత్రి

ఇతనికి ఉగ్రసేనుడు అని కూడా పేరు వుంది. 20 వేల గుర్రాలు, 20 వేల పదాతిదళం, 2 వేల రథాలు, 3 వేల ఏనుగులు ఇతనికున్నట్లు

గ్రీక్ చరిత్రకారులు వర్ణించారు. ఈ మహాసైన్యంతో ఇక్ష్వాకు, పాంచాల, కాశీ, హైహయ, కళింగ, అశ్మక, మిథిల, శౌరసేన, వితీహోత్రాది రాజులందరినీ ఓడించాడు.

ఇతని వంశం ఉన్నతమైంది కాకపోయినా, అంతఃపుర కుట్రల ద్వారా అధికారంలోకి వచ్చినా, క్షత్రియ వంశస్థుల నందరినీ సంహరించినందున కాబోలు కొందరు పురాణకర్తలు ఇతనిని బహుధా ప్రశంసించారు.

బలవంతుడది రాజ్యమనేమాట రూఢిఐంది. అధికారంలోకి వచ్చిన మీదట ప్రతివాడూ అంతకుముందు ఏమైనా సుక్షత్రియుడే. బ్రాహ్మణ పురాణాలు ఇందుకు అంగీకరించారు, కీర్తించారు. అధికారంలోవున్న వారి దుర్గుణాలన్నీ సుగుణాలుగా వర్ణించే భట్రాజులు తయారైనారు. పాలక వర్గాల మనస్తత్వంలో వస్తున్న మార్పు కిదొక చిహ్నం.

రాక్షసుడనే మంత్రి ఈ మహాపద్మనందునికి లభించటం విశేషం. ఇతని సహాయమే ఈ విజయానికంతా కారణం. ఏ కుట్రలద్వారా తాను అధికారంలోకి వచ్చాడో, తిరిగి అలాంటి కుట్రలద్వారానే ఈ మహాపద్మనందుడు, ఇతని తొమ్మిదిమంది సంతానం నశించారు. వీరే నవనందులు.

నవనందులను నాశనంచేసి మగధరాజ్యాన్ని ఆక్రమించినవాడు మౌర్య చంద్రగుప్తుడు. ఇతను ముర అను దాసీపుత్రుడు. ముర మహాపద్మనందుని అనేకమంది భార్యలలో ఒకతె. చంద్రగుప్తుడు మంత్రి చాణక్యుని సహాయంతో నవనందులను ఓడించి, మౌర్య పరిపాలనను స్థాపించాడు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఇతడు జైనమతాన్ని అభిమానించాడు.

ఈ కథ అంతా విశాఖదత్తుడు రచించిన ముద్రారాక్షసం అను సంస్కృత నాటకంలో అనేకమైన మార్పులు, చేర్పులతో అభివర్ణితమైంది. మౌర్య చంద్రగుప్తుడు క్రీ॥పూ॥ 312లో రాజైనాడు.

## పర్షియన్ దండయాత్ర

మగధరాజ్యం ఈ విధంగా అంతఃపుర కుట్రలతో సతమతమౌతుండగా సింధు, పంజాబ్ రాష్ట్రాలపైన పర్షియన్ దండయాత్ర జరిగింది.

సైరస్ అను పర్షియన్ చక్రవర్తి క్రీ.పూ. 558–530 సంవత్సరాల మధ్య మొదటిసారిగా దండయాత్రలకు ఉపక్రమించాడు. కాబూల్ మాత్రమే యితనికి వశమైనట్లు కొందరు చరిత్రకారులు వ్రాయగా, సింధు నదికి పశ్చిమాన వున్న పెక్కు భారతీయ పరిపాలకులు ఇతనికి కప్పం చెల్లించినట్లు మరికొందరు వ్రాస్తున్నారు.

సైరస్ మనుమడైన దరయస్ వాయవ్య భారతంలో పెక్కు నగరాలను జయించాడు. ఇతని పరిపాలనా కాలం క్రీ॥పూ॥ 522-486.

దరయస్ సామ్రాజ్యంలోకల్లా సారవంతమైనది, ధనవంతమైనది హిందూదేశమని, రాజస్థాన్‌లోని ఇసుక ఎడారివరకు ఇతని సామ్రాజ్యం విస్తరించిందని హిరోడొటస్ అను చరిత్రకారుని కథనం.

సింధు, పంజాబు రాష్ట్రాలలో హెచ్చుభాగం పర్షియన్ పాలనలో ఉండేది. పర్షియన్ చక్రవర్తులు, గ్రీస్‌పై జరిపిన దండయాత్రల్లో హిందూ దేశానికి చెందిన సైనికులు పాల్గొన్నారు. ఈ యుద్ధంలో పర్షియన్ సైన్యాలు ఓడిపోయి గ్రీక్ సైన్యాలు గెలిచాయి. పర్షియన్ సైన్యంలోని భారతీయ సైనిక దళాలను చూచిన మీదటనే భారతదేశాన్ని జయించాలని, కనీసం అంతవరకూ తన సైన్యాన్ని నడిపించాలనే కాంక్ష గ్రీక్ చక్రవర్తి అలెగ్జాండర్‌కు కలిగింది.

పర్షియన్‌లపై గ్రీకులు క్రీ॥పూ॥ 330లో విజయం సాధించారు. సుమారు రెండు దశాబ్దాలు సింధు, పంజాబ్ రాష్ట్రాలు, పర్షియన్ పాలకుల ఆధీనంలో వున్నట్లు చెప్పవచ్చు.

ఈ కాలంలో ఉభయ దేశాలమధ్య వర్తక వాణిజ్యాలు, రాకపోకలు హెచ్చాయి. పర్షియన్ లిపితో సాన్నిహిత్యం కలిగిన ఖరోష్ఠిలిపి వాయవ్య భారతదేశంలో వ్యాప్తిచెందింది.

గంగానదీ ప్రాంతంలో, బౌద్ధ జైన చార్వాక మతాలు, పాలీభాష వ్యాప్తిచెందగా, వాయవ్య రాష్ట్రంలో తక్షశిలవంటి విద్యాకేంద్రాల్లో మహా పండితులు సంస్కృత భాషకు రూపురేఖలు దిద్దసాగారు. అందులో ఒకరు పాణిని. ఈ మహాపండితుడు రచించిన అష్టాధ్యాయి నాటినుండి నేటివరకు సంస్కృత వ్యాకరణానికి వరవడిని ఏర్పరచింది.

# గ్రీక్ దండయాత్ర

పర్షియన్ దండయాత్ర అంతరించిన పిమ్మట గ్రీకుల దండయాత్ర ప్రారంభమైంది. గ్రీక్ చక్రవర్తి అలెగ్జాండర్ పర్షియన్ సేనలను ఓడించి హిందూకుష్ పర్వతాలు దాటి, క్రీ॥పూ॥ 327 డిశంబరులో కైబరు కనుమ గుండా భారతదేశంలో అడుగు పెట్టాడు.

తక్షశిల నాడు ప్రముఖ విద్యాకేంద్రం, వ్యాపారకేంద్రమే గాక ఒక ప్రముఖ రాజ్యంకూడా. సింధు, జీలం నదులమధ్య రావల్పిండికి పది మైళ్ళ దూరంలో ఈ నగరం వుండేది. జీలంనదికి తూర్పున పౌరవుల రాజ్యం. దక్షిణ పంజాబ్‌లో మాళవ, క్షుద్రక రాజ్యాలుండేవి. వీనిలో కొన్ని వైరాజ్య గణాలు, అనగా గణతంత్ర రాజ్యాలు.

అలెగ్జాండర్ భారతదేశంలోకి అడుగు పెట్టకముందే బెలూచిస్థాన్ లోని స్వాత్, బుజౌరీ కొండ తెగలలో భీకరపోరాటం జరిగింది. ఈ తెగల వారిని అతి దారుణంగా అలెగ్జాండర్ సేనలు అణచివేశాయి; మూకుమ్మడి హత్యాకాండ జరిగింది. భారతదేశం ప్రవేశించాలన్నా, తిరిగి నిష్క్రమించాలన్నా అదే త్రోవ. ఆ త్రోవలోని శత్రువులను నిర్జించకపోతే అలెగ్జాండర్ సేనలు తిరిగి స్వదేశానికి వెళ్ళడమే అసంభవమై వుండేది. నిరంతర యుద్ధాలతో భారతదేశంలోనే సర్వనాశనమై వుండేవి.

అంభి తక్షశిలరాజు. తక్షశిలారాజ్యం అలెగ్జాండర్‌కు తేలికగానే వశమైంది. ఆ పిమ్మట అలెగ్జాండర్ సేనలు జీలంనదిని దాటడానికి సన్నాహాలు చేయసాగాయి.

జీలంనది తూర్పు ఒడ్డున (పౌరస్) పురుషోత్తముడు 30 వేల కాల్బలం, 4 వేల గుర్రాలు, 300 రథాలు, 200 ఏనుగులతో యుద్ధానికి సిద్ధంగా వున్నాడు. జీలంనది దాటడం అలెగ్జాండర్‌కు కష్టమైంది. చివరకు నదికి 16 మైళ్ళ ఎగువన ప్రవాహ మధ్యంలో ఒక చిన్న దీవి ఉన్నచోట అర్ధరాత్రివేళ, గ్రీస్ సేనలు నదిని దాటి, పురుషోత్తముని సేనలపై దాడి చేశాయి.

పోరు ఘోరంగా సాగింది. పురుషోత్తముని సేనలు అతి ధైర్యంగా పోరాడాయి. గ్రీకు సేనలు చాలా నష్టపడ్డాయి. విజయం సాధించాయి కాని

ఇది పేరుకుమాత్రమే విజయం. ఇక ముందుకు సాగే ఓపిక గ్రీక్ సేనలకు లేకపోయింది. మర్యాదగా తిరోగమించడం ఎలాగా అని ఆలోచించ సాగాయి.

కనుకనే యుద్ధంలో గెలిచికూడా అలెగ్జాండర్ పురుషోత్తమునితో రాజీ చేసుకున్నాడు. అతని రాజ్యం తిరిగి యిచ్చివేశాడు. స్వదేశానికి ప్రయాణం కట్టాడు.

ఈ ప్రయాణమే అత్యంత కష్టభూయిష్టంగా తయారైంది. గ్రీక్ సేనలు ఓడిపోయి తిరోగమిస్తున్నట్లుగానే త్రోవలోని ప్రతి రాజ్యమూ, ప్రతి తెగ భావించాయి. ప్రతిచోట దారుణమైన యుద్ధాలు జరిగాయి.

శిబి, అగ్రశ్రేణి, మాళవ, క్షురక తెగలు అడుగడుగునా ప్రతిఘటించాయి. గ్రీకు సేనలకు లొంగిపోవటం ఇష్టంలేక 20 వేలమంది స్త్రీ పురుషులు, బాలబాలికలు గల ఒక నగరం అంతా తనకు తానై అగ్నిజ్వాలలకు ఆహుతి అయినట్లు చరిత్రకారులు చెబుతున్నారు. జోహారు రూపంలో జరిగిన ఇట్టి ఆత్మత్యాగ గాథలు రాజస్థాన్ చరిత్రలోనూ, ఆ పిమ్మట అనేకం కనిపిస్తాయి.

అలెగ్జాండర్ సేనలు కొన్ని ముందుగానే ఖైబర్, బొలాన్ కనుమలగుండా నిర్గమించాయి. మరికొన్ని సేనలు సింధునదికి దిగువన కరాచీ ప్రాంతంలో నౌకలు యెక్కి అరేబియా సముద్రంద్వారా స్వదేశం వెళ్ళిపోయాయి. ఈ నౌకలను ముందు జాగ్రత్తకై అలెగ్జాండర్ రప్పించినట్లు తోస్తున్నది. హతశేషులతో భూమార్గం ద్వారా తిరోగమించి, క్రీ॥పూ॥ 323లో బాబిలోన్‌లో తన 32వ ఏట అలెగ్జాండర్ మరణించాడు.

ప్రపంచ సామ్రాజ్య స్థాపనకై కలలుగన్న అలెగ్జాండర్ గాథ ఇలా ముగిసింది.

తర్వాత మరొక పదేండ్లకు వాయవ్య భారతదేశంలో నియమితులైన గ్రీకు పరిపాలకుల అధికారమూ అంతమైంది. వాయవ్య హిందూస్థానమంతా మౌర్య చంద్రగుప్తుని హస్తగతమైంది.

గ్రీకు దండయాత్రలవల్ల కొన్ని పరోక్ష ఫలితాలు కలిగాయి. అలెగ్జాండర్‌తోపాటు గ్రీకు కళాకారులు, నాటకకర్తలు, తత్వవేత్తలు అనేకులు భారతదేశం వచ్చారు. పోతూ, అనేకమంది భారతీయ విద్యావేత్తలను అలె

గ్జాండర్ స్వదేశానికి తీసుకువెళ్ళాడు. గ్రీకు భారతీయ సంస్కృతీ స్రవంతులు కలిశాయి. అనేక విషయాలను ఇచ్చిపుచ్చుకో సాగాయి. తక్షశిలా విద్యాకేంద్రంలో చాలాకాలంవరకు గ్రీకు విద్యార్థులు, పండితులు మిగిలి పోయారు. గ్రీస్ భారతదేశాల మధ్య రాకపోకలు నాటినుండి కొనసాగుతూనే వున్నాయి.

# చంద్రగుప్త మౌర్యుడు: అశోకచక్రవర్తి

క్రీ॥ పూ॥ 322లో చంద్రగుప్తమౌర్యుడు రాజ్యాధికారానికి వచ్చాడు. నందరాజుల కాలంలో చంద్రగుప్తుడు పశ్చిమ భారతంలో ప్రముఖ అధికారిగా వుంటూ, కౌటిల్యుని సాయంతో నందవంశాన్ని నాశనం చేశాడు. చంద్రగుప్తుని ఔన్నత్యానికంతా కౌటిల్యుడే మూల కారణమనే గాథలలో అతిశయోక్తి వున్నా కౌటిల్యుని సాయం చంద్ర గుప్తునికి గొప్ప అండగా నిలిచిందనటంలో సందేహం లేదు.

చంద్రగుప్తుని పాలనలో మౌర్యుల ప్రతిభ ఉన్నతస్థాయికి చేరు కుంది. మౌర్య సామ్రాజ్యం అనటం పరిపాటయింది. నిజానికి సామ్రాజ్యం అని వాడటం సరికాదు. వివిధ రాష్ట్రాలను, ప్రాంతాలను ఏకంచేసి, ఒకే పరిపాలన క్రిందకు తెచ్చిన చంద్రగుప్తుడు, దేశ సమైక్యతకు, సాంస్కృతిక ఏకత్వానికి తోడ్పడిన విషయం ముఖ్యం. పరాయిదేశాలను చంద్ర గుప్తుడు జయించలేదు. భారతదేశంలోని అధిక భాగాన్ని తన పాలనలోకి తెచ్చుకున్నాడు. పశ్చిమాన హిందుకుష్ పర్వతాలు, నైరుతిన కతియ వార్, దక్షిణాన మైసూర్, తూర్పున బెంగాల్ ఇతని రాజ్యానికి ఎల్లలు. కళింగ మాత్రం ఇతని స్వాధీనం కాలేదు.

అలెగ్జాండర్ భారతదేశంలో నిలిపిన పరిపాలకులను చంద్రగుప్తుడు ఓడించాడు. పిమ్మట అలెగ్జాండర్ సేనాని సెల్యూకస్ భారత దండ యాత్రకు బయలుదేరాడు. కాని జయప్రదం కాలేదు. చంద్రగుప్తుని చేతిలో సెల్యూకస్ ఓడిపోయి, స్వదేశం వెళ్ళిపోయాడు. తన కుమార్తెను చంద్రగుప్తునికి భార్యగా ఇచ్చివేశాడు. మెగాస్తనీస్‌ను పాటలీపుత్రంలో రాయబారిగా నియమించాడు. మెగాస్తనీస్ రచనలు నాటి చరిత్ర పరిశోధ నకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి.

# సుస్థిర పరిపాలనా వ్యవస్థ

కేవలం సైనికబలం ద్వారానేకాక, శాంతియుత పద్ధతుల ద్వారా కూడా చంద్రగుప్తుడు రాజ్యవిస్తరణ సాగించాడు. స్థానిక పరిపాలకుల వ్యవహారాలలో జోక్యం కలిగించుకోలేదు. కక్ష తీర్చుకునే వైఖరి అవలంబించలేదు. తన రాజ్యాంగం అంతటా ఉత్తరం నుండి దక్షిణం వరకు ఒకే రకమయిన పరిపాలనా వ్యవస్థను ఏర్పరిచాడు.

ఈ వ్యవస్థలో కేంద్ర ప్రభుత్వానికి సర్వాధికారాలున్నాయి. రాష్ట్రాలను పరిపాలించే స్థానిక పరిపాలకులు, కేంద్రానికి లోబడిన అధికారులు మాత్రమే.

పరిపాలనకు కేంద్రం గ్రామం. కొన్ని గ్రామాలను కలిపి ఆదాయం వసూలుకుగాను ఒక కేంద్రంగా ఎంచేవారు. ఆ గ్రామాలకు రక్షణ ఏర్పాట్లుండేవి. రహదారుల నిర్మాణం పెద్ద ఎత్తున జరిగింది. ఆ మూలనుండి ఈ మూలకు రాజపథాలు మహారాజపథాలు ఉండేవి. తక్షశిల నుండి పాటలీపుత్రం వరకు ఉండే మహాపథం వెంట మెగాస్తనీసు స్వయంగా ప్రయాణం చేసి, సర్వ సౌకర్యాలు అనుభవించినట్లు వర్ణించాడు. రాకపోకలు క్షేమంగా జరిగే యేర్పాట్లు చేయడం ఆనాడు ఎంతో ప్రాధాన్యం గల అంశం.

వర్తక వాణిజ్యాలు పెరుగుతున్న దశ అది. బానిస వ్యవస్థ నశించి, అర్ధబానిస ప్రాతిపదికపై స్వయం సంపూర్ణ గ్రామీణ వ్యవస్థ యేర్పడుతున్న దశ. వర్తకులు శ్రేణులుగా యేర్పడేవారు, చేనేత, కమ్మరి, కుమ్మరి తదితర వృత్తిపనివారల శ్రేణుల ప్రస్తావన నాటి శాసనాలలో విస్తారంగా కనిపిస్తున్నది. శాంతిభద్రతలు సుస్థిరంగా కాపాడగలిగిన కేంద్ర ప్రభుత్వం ఒకటి యేర్పడటం, వర్తక వాణిజ్యాల అభివృద్ధికి, ఉత్పత్తి శక్తుల అభివృద్ధికి అత్యవసరం.

ఈ చారిత్రక కర్తవ్యాన్ని మౌర్య పరిపాలకులు నిర్వహించారు. వీరిలో చంద్రగుప్తుడు ఆద్యుడు.

చంద్రగుప్తుడు జైనమతస్థుడు. చాణుక్యుడు బ్రాహ్మణుడు. ఐనా గురు శిష్య సంబంధాలకేమీ లోటులేదు. బిందుసారుడు, నిగ్రంధుడైన

ఆజీవకుడు. ఆ తర్వాత వచ్చిన అశోకుడు బౌద్ధుడు ఐనా అన్ని మతాల
సమంగా ఆదరించేవాడు. దేవానాంప్రియుడు. పైగా ప్రియదర్శకుడు
ప్రజల యోగక్షేమాలను విచారించువాడు.

చంద్రగుప్తుడు 24 సంవత్సరాలు రాజ్యం చేశాడు. క్రీ॥ పూ
255లో బింధుసారుడు రాజైనాడు. పిమ్మట క్రీ॥ పూ॥ 214లో అశోకుడు
మౌర్య సింహాసనాన్ని అధిష్టించాడు.

## అర్థశాస్త్రం

నాటి పరిపాలనా వ్యవస్థను తెలియచేసేది అర్థశాస్త్రం. ఇది చాణక్య
అను మారు పేరు కలిగిన కౌటిల్యుని రచన.

చంద్రగుప్తుని కాలంలో కథియవాడ్‌లో గిర్నార్ వద్ద బ్రహ్మాం
మయిన ఆనకట్ట నిర్మాణం జరిగింది. ఆలాశయాలను నిర్మించి కాలవ
త్రవ్వి రైతులకు క్రమబద్ధంగా నీరు అందజేసి వ్యవసాయానికి తోడ్పడి
పన్నులు వసూలుచేసే పద్ధతి యేర్పడ్డది.

రహదారి మార్గాలను కాపాడటం, నదీ రవాణాను క్షేమంగా ని
ర్వహించటం కేంద్రప్రభుత్వ బాధ్యత. భూమిమీద, గనులపైన, వ్యాపా
రాలపైన పన్నులుండేవి. జూదగృహాలు, వేశ్యాగృహాలు విస్తారంగా ఉండే
వీటికి లైసెన్సులిచ్చి సుంకం వసూలు చేసేవారు. ఖచ్చితమయిన నిబంధ
లను అమలు జరిపేవారు. రాజు తన రక్షణకై గూఢచారులను నియమిం
పద్ధతిని అర్థశాస్త్రం సవివరంగా వర్ణించింది. భిక్షుకులు, సన్యాసులు, హ
సాముద్రికులు, వంటగత్తెలు, వేశ్యలు, తదితర వృత్తుల వారిని గూఢచా
లుగా వినియోగించుకునేవారు. వీరుగాక ప్రత్యేకంగా నియమితులైన గూ
చారులూ వుండేవారు.

రాజ్యంపై శత్రువులు కుట్రలు పన్నుతున్నారేమో తెలుసుకొ
ముందు చర్యలు తీసుకోవటానికి మాత్రమేకాక, చట్టాలను ఉల్లంఘిం
కుండా చూడటానికి కూడా గూఢచారి వ్యవస్థను వినియోగించుకున్నారు.

రాజు నిరంతరం పర రాజులపై యుద్ధం చేయటమో లేదా యు
నికి సన్నాహాలు చేస్తూ ఉండటమో భూస్వామ్య రాచరిక వ్యవస్థ మూ
మాత్రం. సహజీవన మనేమాట ఆనాడు లేదు. అర్థశాస్త్రంనిండా ఇందు

సంబంధించిన వివరాలే ఉన్నాయి. అర్థశాస్త్రం అనే పేరు వున్నా నిజాని కది ప్రధానంగా రాజనీతిశాస్త్రం.

ఒకటి చెప్పవచ్చు చంద్రగుప్తుని కాలంలో వ్యవసాయం, వర్తకం బాగా వృద్ధిచెందాయి. సమాజం పురోగతి దశలో వుంది. ధనికవర్గం ఏర్పడింది. నగరాలలో విలాస జీవితం వృద్ధి చెందింది. వాత్స్యాయన కామ సూత్రాలు ఈ కాలంలో ఏర్పడ్డవే. నాగరిక జీవిత విశేషాలన్నీ ఈ గ్రంథంలో సవివరంగా వర్ణితమయినాయి. వర్తకులు నౌకాయానంలో గొప్ప ప్రసిద్ధి చెందినట్లు తెలుస్తున్నది. వణిజులు, శ్రేణులు, వీరికి సంబంధించిన జీవిత వర్ణనే హెచ్చు. శాతవాహన రాజుల కాలంలో రచించబడిన కథా సరిత్సాగరంలోని కథలకు ఈ నగర జీవితమే ప్రాతిపదిక.

చంద్రగుప్తుని కుమారుడు బిందుసారుని పరిపాలనను గురించి విశేషంగా తెలియదు. బహుశా తెలుసుకోదగ్గ విశేషాలేమీ లేకపోవచ్చు. సెల్యూకస్ కుమారుడు అంటియోకస్ పాటలీపుత్రానికి తన రాయబారిని పంపాడని, ఒక ప్రముఖ గ్రీకు తత్వవేత్తను తన రాజధానికి పంపవలసిందిగా బిందుసారుడు, అంటియోకస్‌ను కోరాడని, గ్రీక్ రాజు టోలమీ ఫిలడెల్ఫస్ కూడా మగధకు ఒక రాయబారిని పంపాడని మాత్రం తెలుసు.

## అశోక ప్రియదర్శి

బిందుసారుని కుమారుడు అశోకుడు. రాజ్యానికి రాకముందే యువరాజుగా పరిపాలనానుభవాన్ని పొందివున్నాడు. అశోకుని పాలనలో కళింగ యుద్ధం ముఖ్యఘట్టం. ఇదే మొదటి యుద్ధం, ఆఖరు యుద్ధం కూడా. కళింగరాజ్య మొక్కటే అప్పటి మౌర్య పరిపాలనలోకి రాని రాజ్యం. ఒరిస్సా, ఉత్తర ఆంధ్ర ప్రాంతాలకు విస్తరించిన ఈ రాజ్యం అప్పటికే గొప్ప నౌకా రాజ్యంగా వృద్ధి చెందింది.

అశోకుడు క్రీ॥పూ॥ 273లో రాజైనాడు. ఆ తర్వాత 9 ఏండ్లకు అనగా క్రీ॥పూ॥ 264లో కళింగ యుద్ధం జరిగింది. అశోకుడు గెలిచాడు. కళింగం ఓడిపోయింది. జననష్టం అపారంగా జరిగింది.

1 లక్షమంది యుద్ధభూమిలో చనిపోయారు. 2 లేక 3 లక్షలు ఆ తిమ్మట ఏర్పడిన అనిశ్చిత పరిస్థితులలో మృతి చెందారు. 11 లక్షల

మందిని అశోకుని సేనలు ఖైదు చేశాయి. ఈ అంకెలలో అతిశయోక్తి కొంత ఉన్నా ఇది అతి దారుణ యుద్ధమని స్పష్టం.

దీంతో అశోకుని రాజ్యతృష్ణ చల్లారింది. గాఢమైన శోకం ఆవరించింది. ఎందుకీ యుద్ధాలు, ఎందుకీ హత్యలు? ఇంతకంటే మరోమార్గం లేదా? అనే జిజ్ఞాస ఏర్పడ్డది. ఉప గుప్తుని బోధలు మార్గం చూపాయి. అశోకుడు బౌద్ధం స్వీకరించాడు.

అశోకుని కాలంనాటికి యుద్ధాల అవసరం లేకుండా సుస్థిర ప్రభుత్వం మనగలిగిన సాంఘిక, ఆర్థిక, రాజకీయ పరిస్థితు లేర్పడ్డాయి. సమాజాభివృద్ధికి అట్టి పరిస్థితులు అత్యవసరమైనాయి. సమాజం ఒక ప్రశాంత విప్లవానికి ఎదురు చూస్తున్నది. దానికొక కర్త అవసరమైనాడు. అశోకుడు ఆ బాధ్యత నిర్వర్తించాడు.

## సమాజం, వ్యక్తి

సామాజిక పరిస్థితులు, వ్యక్తి ఔదార్యమూ ఒకదానికొకటి తోడ్పడ్డాయి. రాజ్యాధికారం నిర్వర్తించే వ్యక్తిలో బౌద్ధం కలిగించిన మార్పు సమాజ పరిణామానికి దోహదం చేసింది.

ఏ మా మార్పు?

అశోకుని పూర్వం స్వయం సంపూర్ణ గ్రామ వ్యవస్థ రూపొందలేదు. అందుకవసరమైన భౌతిక పరిస్థితులు మాత్రం ఏర్పడ్డాయి. అశోకుడు ఆ మార్పును పూర్తి చేశాడు.

నాలుగు వర్ణాల స్థానంలో వృత్తి ప్రాతిపదికపై కులాలు ఏర్పడ్డాయి. పని విభజన ఉన్నత స్థాయికి చేరుకునాి. ప్రతి కులంవారు ఒక శ్రేణిగా ఏర్పడేవారు. ఇందుకు ప్రాతిపదిక వృత్తి. మతం కాదు, జాతి కాదు. పారశీకులు, గ్రీకుల దండయాత్రల ఫలితంగా భారతదేశానికి చేరుకున్న లక్షలాది విదేశీయులు ఆనాటి స్వదేశీయులైనారు. వేర్వేరు వర్ణాలలో వారు సర్దుకున్నారు. హెచ్చుమంది క్షత్రియులుగానూ, వృత్తి పనివారుగానూ రూపొందారు.

మతంతో, కులంతో ప్రమేయం లేకుండా ఒక గ్రామంలో నివసిస్తూ యేదో ఒక వృత్తి చేసుకుంటూ, గ్రామ నియమాలకు కట్టుబడిన ప్రతి

వ్యక్తి ఆ గ్రామంలో పౌరుడయినాడు. బాధ్యతలూ, విధులూ, హక్కులూ అతనికి సంక్రమించాయి. మౌర్యులకు పూర్వం ఇట్టి గ్రామాలు ఏర్పడలేదు. ఒక్కొక్క మతంవారు, ఒక్కొక్క జాతివారు, ఒక్కొక్క కులంవారు ఒక్కొక్కచోట స్థిరపడేవారు. అది గ్రామ వ్యవస్థకాదు. కులపతి వ్యవస్థ.

## అర్థ సమత, దండ సమత

కులపతి వ్యవస్థ నశించి గ్రామ వ్యవస్థ ఏర్పడటానికవసరమైన చట్టాలను అశోకుడు చేశాడు. అర్థ సమత, దండ సమత అను రెండు సూత్రాలను ప్రవేశపెట్టాడు. ఆస్తినిబట్టి పన్ను, నేరాలనుబట్టి శిక్ష–ఇదీ ఆ సూత్రాలకు అర్థం. అంతకుముందు కులాన్ని బట్టి పన్ను, శిక్షవిధింప బడేవి. అగ్రవర్ణాల పెత్తనం అడుగడుగునా చెలామణి అవుతూండేది.

అశోకుడు ఈ రెండు ప్రత్యేక హక్కులను రద్దుచేశాడు. భూస్వామ్య వ్యవస్థలో బ్రాహ్మణ, క్షత్రియ నిరంకుశత్వం నుండి పేద వర్గాల కిదొక వరప్రసాదం.

రాజ్య విస్తరణ, ప్రతి రాజుకు తప్పనిసరి విధి అని నిర్వచించిన అర్థశాస్త్ర బోధలకు వ్యతిరేకంగా సహజీవన సూత్రాన్ని అశోకుడు ఆచరించాడు. తన ఇరుగుపొరుగు రాజ్యాలను గురించి అశోకుని శాసనాలలో గల మైత్రీభావ ప్రస్తావన ఏ పూర్వరాజుల గాధలలోనూ కనపడదు.

విదేశాలకు బౌద్ధ ప్రచారకులను పంపటం అశోకుని ప్రత్యేకత–సిరియా, ఈజిప్టు, మాసిడోనియా, సింహళాలకు అశోకుడు ప్రచారకులను పంపాడు. సింహళానికి వెళ్ళిన మహేంద్ర, సంఘమిత్రులు-తమ యాత్రలో కృతకృత్యులై సింహళాన్ని బౌద్ధంలోకి మార్చారు. నాటినుండి నేటివరకూ సింహళం బౌద్ధరాజ్యంగా ఉన్నది.

చరిత్ర రచనకు అశోకుడు చేసిన ఉపకారం శిలాస్తూపాలను చెక్కించటం. అంతకుముందు ఏ రాజూ ఈ పని చేయలేదు. ఆ తర్వాత ఈ విధంగా శాసనాలు వేయించిన రాజూలేడు. ఈ విషయంలో అశోకుడు తావి తరాలవారికి మార్గదర్శకుడైనాడు.

పెద్ద గుహలలో చెక్కిన 14 శాసనాలు, చిన్న తరహా గుహలలో చెక్కిన రెండు శాసనాలు, స్తంభాలమీద చెక్కిన ఏడు శాసనాలు మనకు లభిస్తున్నాయి. బుద్ధుని అస్థికలపై అశోకుడు నిర్మించిన స్థూపాలకు అంతు లేదు. శిల్ప చిత్రకళకు అపారమైన ప్రోత్సాహం లభించింది. అమరావతి స్థూపాన్ని వృద్ధిచేసింది అశోకుడు. లుంబినీవనంలో శిలాస్తంభం నాటించి; బుద్ధుని ప్రథమబోధ జరిగిన సారనాథ్‌లో శిలాస్తంభం చెక్కించింది అశోకుడు. సారనాథ్‌లోని సింహముద్ర నేడు భారత ప్రభుత్వ అధికార లాంఛనమైనది.

అశోకుని శాసనాలన్నింటిలోనూ కనిపించేది ఒకే ధర్మం; ఒకే ఆవేదన, శాంతి, కరుణ, జీవకారుణ్యం, పొరుగువానిపట్ల ప్రేమభావాలు వేర్వేరు రూపాలలో, వేర్వేరు మాటలలో ప్రతి శాసనంలోనూ కనిపిస్తాయి.

అశోకుని 13వ గుహ శాసనంలో ఇలా వుంది.

## చిత్తక్షోభ

"చనిపోయినవారుపోగా, వారి బంధుమిత్రులకు, భార్యాపుత్రులకు అపారమైన ఖేదం ఏర్పడ్డది. వ్యక్తిగతమైన క్షోభ, క్రౌర్యం, వేర్పాటులు జరిగాయి. ఇవి హింసకు యేమాత్రం తక్కువైనవి కావు. కళింగను జయించినందుకు అశోకుడు ఎంతో ఖిన్నుడౌతున్నాడు. నూరోవంతు లేక వెయ్యోవంతు మాత్రమే చనిపోయినప్పటికీ, అది యెంతో చిత్తక్షోభను కలిగిస్తుంది. దేవానాం ప్రియదర్శి ఇక ఎన్నడూ యుద్ధాలు చేయడు. హింస చేయడు. ధర్మమార్గాన్నే అనుసరిస్తాడు."

మరొక శాసనంలో ఇలా వుంది. "నేను అన్నం తింటున్నా, అంతఃపురంలో వున్నా, గుర్రంమీద స్వారీచేస్తున్నా, ఎప్పుడైనా, ఎక్కడైనా ప్రజలు నావద్దకు వచ్చి వారి బాధలు వినిపించవచ్చు! లోక సంక్షేమం కంటే ఉన్నతమైన ధర్మం మరొకటిలేదు."

"ఈ లక్ష్యసాధనకై నేను వీలైనంత కృషి చేస్తాను. అది నా విధి. నా పాపానికి ప్రాయశ్చిత్తం లభించాలంటే మరో జన్మతో స్వర్గంలోకి వెళ్ళాలంటే అదే మార్గం. నా తర్వాత నా కుమారులు, మనుమలు మున

మనుమలు చిరకాలం ఈ మార్గంలో నడవాలని నా కోర్కె. కనుకనే ఇన్ని శిలాశాసనాలు చెక్కిస్తున్నాను."

పరిపాలనా యంత్రాంగంలో అశోకుడు ఎన్నో మార్పులు చేశాడు. క్రొత్త పద్ధతులు ప్రవేశపెట్టాడు. సంచార కోర్టులను యేర్పరచాడు. వీరిని మహామాత్రులనేవారు.

"ఇకముందు నా రాజ్యంలో భేరి ఘోష వినపడరాదు. ధర్మఘోష మాత్రమే వినపడాలి-ఈ శపథాన్ని అశోకుడు నెరవేర్చుకున్నాడు."

## చివరి రోజులు

అశోకుని చివరిరోజులు సుఖప్రదంగా గడిచినట్లు తోచదు. క్రీ. పూ. 236లో అశోకుడు మరణించాడు.

అతని పుత్రులలో మహేంద్రుడు బౌద్ధభిక్షువై సింహళం వెళ్ళిపోయాడు. కునాలుడు రాజైనాడు. వృద్ధాప్యంలో అశోకుడు తిష్యరక్షితను వివాహం చేసుకున్నట్లు, ఇతని బౌద్ధాభిమానం, సంసారిక సుఖాల పట్ల వైరాగ్యం ఆమెకు ఆగ్రహం, నిరాదరణ కలిగించినట్లు అనేక కథలున్నాయి.

నిజమే కావచ్చు. ఒక రంగంలో ప్రసిద్ధుడైన వానికి ఇతర రంగాలలో యేవో మచ్చలుండరాదని ఎక్కడా లేదు. వ్యక్తి జీవితం వేరు, పౌర జీవితం వేరు. ఈ రెంటిలోనూ అత్యున్నత ప్రమాణాలు స్థాపించి ఏక సూత్రబద్ధులై జీవితం గడిపిన మహాత్ములు చరిత్రలో అరుదు. అట్టి మహాత్ముల ప్రమాణాలతో పరిశోధిస్తే చరిత్రలో ఎవరూ నిలవరు. ఇట్టి లోపాలు మానవ సహజంగా యెంచి, ఇతరత్రా, ఆ వ్యక్తులు సాధించిన విజయాలను, చరిత్రకు చేసిన సేవను గమనించటమే కావలసింది.

ఆ దృష్ట్యా అశోకుడు భారతదేశంలో ఉద్భవించిన మహాపురుషులలో నిస్సందేహంగా అగ్రశ్రేణికి చెందినవాడు.

౦ణ్వరాజులు శుంగరాజులవద్ద సామంతులు. ఉజ్జయినీ సమీపంలోని
౨దిశ వీరి కేంద్రం. నాటి రహదారి మార్గాలకు కూడలి. పాటలీపుత్రంలో
అధికారం చేజిక్కించుకునే ముందు కణ్వరాజులు కోశాంబి, మదుర, అహి
చ్ఛత్ర పట్టణాలు వశం చేసుకున్నారు.

కణ్వరాజులు నలుగురు. క్రీ॥ పూ॥ 27లో వీరిరాజ్యం అంతమైంది.
ఆ పిమ్మట మగధ ఆంధ్ర శాతవాహనుల వశమైంది. శాతవాహనులు
అంతకుముందే దక్కన్ పీఠభూమిలో, పైఠాన్ రాజధానిగా పరిపాలిస్తు
న్నారు. అశోకుని మరణానంతరం వీరు స్వతంత్ర రాజులైనారు. కణ్వ
వంశ పతనానంతరం మగధను కూడా పరిపాలించారు.

శుంగ కణ్వ వంశస్తుల పరిపాలన మధ్యభారత్, ఉత్తరప్రదేశ్,
బీహార్ ప్రాంతాలను ఎప్పుడూ దాటలేదు. యౌదేయులు, అర్జునాయనులు
పశ్చిమ భారతాన్ని పరిపాలించిన వారిలో ముఖ్యులు. వీరివి వైరాజ్య
గణాలు. రాజరిక వ్యవస్థను ఆమోదించనివి. గురుదాస్‌పూర్ జిల్లాలో ఉదు
పురులు, కులూలోయలో కులూటులు, సట్లెజ్ నదీతీరంలో కుణుదులు
పరిపాలించారు.

## బాక్ట్రియన్లు

వీరందరినీ మించి పశ్చిమ భారతంలో యవన, శక, పహ్లవ వంటి
జాతుల విస్తరణ ఈ కాలంలో విస్తారంగా జరిగింది. వీరేదో రాజ్యకాంక్షతో
వచ్చిన కొద్దిమంది వీరులుకారు. ప్రాచీనకాలంలో ఆర్యులు భారతదేశానికి
వచ్చినట్లే జీవనోపాధి కొరకో, ఉద్యోగ రీత్యానో లేక వీరుల వలెనో
వచ్చి క్రమంగా భారత సమాజంలో భాగమైనారు. వీరిలో చాలా మంది
మొదట బౌద్ధమూ, ఆ పిమ్మట హిందూ మతమూ స్వీకరించారు. మధ్య
యుగాల నాటికి రాజపుత్రులుగా రూపొందారు.

ఉత్తర ఆఫ్ఘనిస్తాన్‌లో పార్థియా, బాక్ట్రియా అను రెండు రాష్ట్రా
లున్నాయి. ఈ రెండూ గ్రీకు చక్రవర్తి అలెగ్జాండర్ రాజ్యంలో భాగాలు.
గ్రీకు సేనానులు ఇక్కడ రాజ్యం చేస్తూ ఉండేవారు. క్రీ. పూ. 250
ప్రాంతంలో ఈ రాజ్యాలు రెండూ గ్రీస్‌పై తిరుగుబాటు చేసి స్వతంత్రం

ప్రకటించుకున్నాయి. అప్పటికే బలహీనపడిన గ్రీకు చక్రవర్తులకు ఈ తిరుగుబాటును అణచటం అసాధ్యమైంది.

ఈ విధంగా తిరుగుబాటు ప్రకటించిన బాక్ట్రియా రాజు పేరు డియోడొటస్. అతని వారసులలో ఒకడు డిమిత్రియన్. అతడు బాక్ట్రియా నుండి బయలుదేరి భారతదేశంలో అడుగు పెట్టాడు. పంజాబ్ లోని సియాల్ కోటను తన రాజధానిగా చేసుకున్నాడు. ప్రఖ్యాత ఆంగ్లకవి ఛాసర్, ఇతనిని "భారతదేశపు రాజు" అని కీర్తించాడు. అజేయుడు అను అర్థంగల అనికేటస్ బిరుదు ఇతడు స్వీకరించాడు. ఇతని సేనలు గంగానది వరకు యుద్ధాలు చేసినట్లు చరిత్రకారులు చెపుతున్నారు. మౌర్యవంశం పతనానికి ఈ దండయాత్రలు కూడా ఒక కారణం. వీరిని అవకాశంగా తీసుకునే పుష్యమిత్రుడు మౌర్యవంశాన్ని నాశనం చేసి తాను రాజైనాడు. బాక్ట్రియన్‌లు సాకేత (అయోధ్య)నగరాన్ని స్వాధీనం చేసుకున్నారు. పాంచాల, మధుర రాజ్యాలు జయించారు. రాజస్థాన్‌లోని చిత్తూరు వారి స్వాధీనమైంది. పాటలీపుత్రం చేరుకున్నారు. ఈలోగా బాక్ట్రియాలో అంతః కలహాలు ఏర్పడటంతో వెనుదిరిగి పోయారు.

ఈ రాజులలో ముఖ్యుడు మినాండర్. ఇతడు మిళిందుడను పేరుతో క్రీ॥ పూ॥ 150 ప్రాంతంలో కాబూల్ నుండి మధుర వరకు పరిపాలించాడు. ఇతని రాజధాని సియాల్ కోట. అనాడు ఈ నగరాన్ని "సకల అనేవారు.

## మిళిందుడు

మిళిందుని ఆస్థానంలో నాగసేనుడను బౌద్ధభిక్షు వుండేవాడు. అతనికీ మిళింద రాజుకు జరిగిన సంభాషణ, మిళింద పన్హా పేరుతో బౌద్ధ సారస్వతంలో ప్రసిద్ధి చెందింది. నాగసేనుని బోధల ఫలితంగా, మిళిందుడు బౌద్ధం స్వీకరించాడు. చాలమంది గ్రీకులు అతనిని అనుసరించారు.

ఈ కాలంలో పాటలీపుత్రంలో బౌద్ధం అంతరించి బ్రాహ్మణాధికారం ఏర్పడ్డది. నాగసేనుడు గౌతమబుద్ధుని ప్రతీత్యసముత్పాదాన్ని ఉన్నదున్నట్లు ప్రచారంచేసిన భిక్షువు. ప్రతిదానికి కారణం వుంది. అనేక కారణాలు కలసి ఒక కార్యం ఏర్పడుతుంది. ఇదొక నూతన గుణం. ఆ కారణాలన్నీ నశిస్తే కార్యమూ నశిస్తుంది. శాశ్వత పదార్థం ఏదీలేదు. ప్రతిదీ

చలన శీలమూ, వృద్ధి క్షయాధీనమూ. ఇదే బౌద్ధధర్మం. దీనిని గ్రహించిన వాడే సుగతుడు.

గ్రీక్ తత్వవేత్త హెరాక్లిటస్ బోధల సారూప్యతను ఇందులో మినాండర్ గమనించివుంటాడు. కనుకనే అత్యాదరంతో అతడు బౌద్ధాన్ని ఆదరించాడు.

## కొత్తనీరు, పాతనీరు

క్రీ॥పూ॥ 175 ప్రాంతంలో పశ్చిమ చైనాలో హూణులు విజృంభించారు. అంతకు పూర్వం అక్కడ వున్న యూచి తెగవారిని పారద్రోలారు. యూచితెగ పశ్చిమంగా వలసవచ్చి, పర్షియా, ఆఫ్ఘనిస్తాన్ సరిహద్దుకు చేరారు. అంతకుపూర్వమే అక్కడవున్న శకతెగలను వీరు పారద్రోలారు. శకజాతివారు బాక్ట్రియా మీదుగా భారతదేశంలో అడుగు పెట్టారు, కొత్త నీరువచ్చి పాతనీరును ఆక్రమించినట్లు.

శకులు; భారతదేశానికి ఖైబర్ కనుమద్వారా కాక, బోలాన్ కనుమద్వారా వచ్చి దక్షిణ పంజాబ్ చేరారు. ఖైబర్ కనుమ గ్రీకుల ఆధీనంలో ఉండటమే ఇందుకు కారణం. మరికొందరు హిమాలయాలమీదుగా కాశ్మీర్ చేరుకున్నారు.

శకులలో ఒక తెగవారు సింధునదికి రెండువైపుల పుష్కలావర్త, తక్షశిలా నగరాల చుట్టుప్రక్కల పాలించసాగారు. వచ్చిన వెంటనే కొందరు బౌద్ధాన్ని, కొందరు శైవాన్ని స్వీకరించారు. వీరిలో మొదటిరాజు మోగ. ఆ పిమ్మట మొదటి అజీస్ అను రాజు పాలించాడు. ఈ రాజు ఉజ్జయిని జయించి గార్ధభిల వంశాన్ని నాశనం చేశాడు. ఆ పిమ్మట కొంత కాలానికి శాతవాహన రాజైన గౌతమీపుత్ర శాతకర్ణి ఉజ్జయినిని తిరిగి జయించి శాక్యులను ఓడించి గార్ధభిలులకు రాజ్యం అప్పగించాడు. శాతవాహనులు శకులను ఓడించినట్లు నిర్దిష్టమయిన చారిత్రకాధారాలు చాలా ఉన్నాయి.

పార్థియన్ రాజులను పహ్లవులని పిలుస్తున్నారు. వీరు శక వంశస్థులతో సన్నిహిత సంబంధాలు ఏర్పరుచుకున్నారు. మొదటి పార్థియన్ పాలకుని పేరు వనోనిస్. శక రాజైన రెండవ అజీస్ ఇతని మేనల్లుడు.

క్రీ.శ. 50 నాటికి కుషానులు తలెత్తారు. వీరు పర్షియాలోని ఆక్సస్ తీరంనుండి బైలుదేరినారు. వీరి మొదటి రాజు కడ్‌ఫిజి. క్రీ॥శ॥ 50లో ఇతడు సింధునదికి పశ్చిమ భాగాన చేరాడు. ఆతని నాణాలలో మహారాజు మహారాజాధిరాజ; సత్యధర్మ స్థిత మొదలైన సంస్కృత బిరుదునామాలు న్నాయి. కుషానులు మనదేశంలో అడుగు పెట్టటంతోనే భారతీయ సంస్కృతిని, భాషను చేపట్టారనటానికిది నిదర్శనం.

## కనిష్కుడు

ఇతని కుమారుడు రెండవ కడ్‌ఫిజి తక్షశిలను వశం చేసుకున్నాడు. ఇతడు శైవుడు. ఇతని నాణాలలో శివుని బొమ్మలున్నాయి.

ఆ పిమ్మట అధికారానికి వచ్చిన కనిష్కుడు కుషాన్ రాజులలో ముఖ్యుడు. ఇతని రాజధాని పెషావర్.

ఇతడు క్రీ॥శ॥ 130 ప్రాంతంలో అధికారంలోకి వచ్చి 30 సంవత్సరాలు పాలించాడు.

ఇతడు బౌద్ధానికి రెండవ అశోకుడు. ఇతని రాజ్యం తూర్పున బీహార్ నుండి పశ్చిమాన బెలూచిస్థాన్ వరకు, ఉత్తరాన కాశ్మీర్ నుండి దక్షిణాన కొంకణ్ వరకు వ్యాపించింది. చివరి రోజులలో మధ్యాసియా పైనకూడా దండెత్తి విఫలమయినట్లు కనిపిస్తున్నది.

ఇతని కాలంలో బౌద్ధం హీనయాన మహాయానాలుగా చీలిపోయింది. అశ్వఘోష, వసుబంధు వంటి బౌద్ధ తత్వవేత్తలు యితని ఆస్థానంలో ఉన్నారు. మహాయాన మతానికి అశ్వఘోషుడు నాందిపలికాడు.ఆ పిమ్మట నాగార్జునాచార్యులు తన మాధ్యమిక వాదంతో మహాయాన మతానికి మరింత వ్యాప్తి తెచ్చాడు. అశ్వఘోషుడు తత్వవేత్త మాత్రమేకాదు, మహాకవి. ఇతని బుద్ధ చరిత్ర సంస్కృత మహాకావ్యాలలో ఒకటి. మహాయానంతో బౌద్ధం తన మొదటి స్వరూపాన్ని కోల్పోయి, హిందూ మతంతో పోటీపడసాగింది. ఈ పోటీలో నెగ్గలేక క్రమేణా దేశాంతర యానం చేసింది.

ఆయుర్వేద ఆచార్యుడు చరకుడు కనిష్కుని ఆస్థానంలో వున్నాడు. కల్హణుని రాజతరంగిణి ననుసరించి, ముగ్గురు తురుష్క చక్రవర్తులు

హువిష్క, జువిష్క, కనిష్కులు కాశ్మీర్‌ను పరిపాలించారు. మూడు ముఖ్య నగరాలను నిర్మించారు. బహుశా ఇతడు రెండవ కనిష్కుడయివుంటాడు! ఏమంటే హువిష్కుడు మొదటి కనిష్కుని కుమారుడు. రెండవ కనిష్కుని తర్వాత ఆతని కుమారుడు వసుదేవుడు. ఆ పిమ్మట మూడవ కనిష్కుడు పిమ్మట రెండవ వసుదేవుడు పాలించారు. తమ పేర్లను వీరు మార్చుకుని పూర్తి భారతీయులుగా రూపొందిన విషయం విదితమౌతుంది. క్రీ॥శ॥ 210 తర్వాత కుషానుల రాజ్యం అంతమైంది.

శక పహ్లవ కుషాను రాజులిలా పరిపాలిస్తుండగా వీరిక్రింద క్షత్రపులు అను సామంతులు వివిధ ప్రాంతాలలో పరిపాలించారు. వీరిలో చాలా మంది గ్రీకులు ఉన్నారు.

ఈ క్షత్రపులలో సహాపనా ఒక ముఖ్యుడు. రుద్రదమనుడు మరొకడు. రుద్రదమనుడు క్రీ॥శ॥ 150లో జునాఘడ్‌లోని సుదర్శన సరస్సును బాగుచేయించాడు.

## దక్షిణాది కథ

హరప్ప మొహంజదారో నాగరికత శిథిలాలు దక్షిణాదికి కూడా వ్యాపించాయని అన్నాము. ఆదిమ మానవుడు సంచరించిన అతి ప్రాచీన భూఖండంలో దక్షిణదేశం ఒకటి అని తెలుసుకున్నాము. మరి ఆనాటి నుండి క్రీస్తుశకము వరకు దక్షిణదేశ చరిత్ర యెలా వుంది?

దక్షిణదేశంలోనూ చరిత్ర ఆధారాలు లేకపోలేదు. పుదుచ్చేరి వద్ద అరికమెట్టులో ఇటీవల తవ్వకాలు జరిగాయి. విదేశ వ్యాపారస్తులు సముద్ర తీరంలో నిర్మించుకున్న సరకుల గోదాములు, రోమ్ నాగరికతకు చెందిన కుండలు ఇందులో లభించాయి. గ్రీక్, రోమ్‌లతో ఈ ప్రాంతానికి విస్తార వర్తక వ్యాపార సంబంధాలుండేవి. ఆంధ్రలోని నాగార్జున కొండలోనూ, కృష్ణాజిల్లా ఘంటసాలలోనూ ఇలాంటి రోమన్ నాణాలు లభించాయి.

అశోకుని రాజ్యం మైసూరు వరకు వ్యాపించింది. తన సరిహద్దులను అశోకుడు ఒక శిలాశాసనంలో ఇలా పేర్కొన్నాడు: "చోళ, పాండ్య, కేరళ పుత్రసతీయపుత్ర రాజ్యాలు తామ్రపర్ణినది దక్షిణాన, పశ్చిమాన, రెండవ ఆంటియోకస్ రాజ్యమూ సరిహద్దులు."

చోళ, పాండ్య, చేర రాజ్యాలు స్వతంత్ర రాజ్యాలనీ, వానితో అశోకుడు స్నేహ సంబంధాలు నెలకొల్పుకున్నాడనీ ఈ ప్రస్తావనద్వారా తెలుస్తున్నది.

దక్షిణ కెనరా, కూర్గు, మలబార్, ఉత్తర తిరువాన్కూరు, దక్షిణ మైసూరు ప్రాంతాలు, చేరరాజ్యం, రామ్నాడు, మదుర, తిరునల్వేలి, దక్షిణ తిరువాన్కూరులు-పాండ్యదేశం. ఆర్కాటు నుండి తిరుచురాపల్లి వరకు తూర్పుకోస్తా అంతా చోళరాజ్యం.

తమిళ సాహిత్యంలో తిరుపతి వారి ఉత్తర సరిహద్దుగా పేర్కొన బడ్డది. తిరుపతికి మరోపేరు వేంగడం. మరో విభజన వుంది. మదుర, చుట్టుపక్కల ప్రాంతం. అనగా పాండ్యరాజ్యం అసలు తమిళదేశం. తిరుపతి వరకున్న ప్రాంతం కల్తీ అయిన తమిళదేశం.

## తమిళుల చరిత్ర

ఈజిప్టు, బాబిలోనియాలతో సింధు నాగరికతకు సంబంధమున్నట్లే, దక్షిణ భారతదేశానికి కూడా సరాసరి సముద్రయానం ద్వారా సంబంధాలుండేవి. భారతదేశంలోని ఇతర ప్రాంతాలలో ద్రావిడ నాగరికతా అవశేషాలు నశించినా తమిళదేశంలో చెక్కుచెదరక పోవటానికి కారణం, ఆర్యుల దండయాత్రలకు తమిళదేశం దూరంగా ఉండటమే.

ఉత్తర దక్షిణాల మధ్య రాకపోకలకు వింధ్య పర్వతాలు గొప్ప ఆటంకం. క్రీస్తుపూర్వమే 2 వేల నాటికి కొందరు ఆ ఆటంకాలు అధిగమించారు. అలా అధిగమించినవాడు అగస్త్యుడు అని ఒక కథ.

కాని ఈ కథను నమ్మలేము విశ్వామిత్ర సంతతి ఆంధ్రులు అన్నట్లే, అగస్త్యుడు తొలి వ్యాకరణకర్త అనటం ఆర్య సంస్కృతీ ప్రచారకుల కల్పన.

శివుడు ఢమరుకం మోగించగా ఒక వైపున వచ్చిన శబ్దం తమిళం. రెండో వైపున వచ్చింది సంస్కృతం అంటారు.

తమిళ భాష శ్రావ్యంగా ఉండకపోవటాన్ని హాస్యప్రాయంగా తెలియజేసే కథ ఇది. అగస్త్యుడు రచించిన ఆగస్త్యం లేక అకట్టియం

అనే గ్రంథం ఒకటి వుండేదని తెలుస్తున్నది. అందులో 12 వేల సూత్రా లున్నవని వినికిడి. ప్రస్తుతం మిగిలిన కొద్ది సూత్రాలలో ఒకటి.

భాష లేనిదే సాహిత్యం లేదు,
నూనె లేకుండా గింజ ఉండనట్లు;
గింజలోనుండి నూనెను తీసినట్లే
సాహిత్యం నుండి భాషను తీయాలి.

తమిళ చరిత్ర తెలుసుకునేందుకు సంగం, సాహిత్యం మరొక ఆధారం.

సంగం అంటే సంఘం. ఒక కూటమిగా ఏర్పడి, కవులు రచనలు చేసే సాంప్రదాయం ఏనాడో దక్షిణాన యేర్పడ్డది. గ్రీస్‌లోని అకాడమీ లకు సంగాలకు పోలిక ఉంది. తమిళ సాహిత్యంలో ఇలాంటి సంగాలు మూటి ప్రస్తావన వుంది.

మొదటి సంగం మదురలో జరిగింది. అది నేటి మదుర కాదు. సముద్రంలో కలిసిపోయిన ఒక నగరం. 549మంది రచయితలు అందులో ఉన్నారు. అకట్టియం, పరిపదల్ ముందుసరై మొదలైన గ్రంథాలు ఇందులో సంకలనమైనాయి. వీని పేర్లు తప్ప ఇందులో ఏ ఒక్కటీ నేడు లేదు. అకట్టియంలోని కొన్ని సూత్రాలుమాత్రం మిగిలివున్నట్లు చూశాం.

రెండవ సంగం కపోతపురంలో జరిగింది. ఈ పట్నం నేడు సముద్రంలో కలిసింది. అందులో సంకలమైనవని చెప్పబడే గ్రంథాలలో ఒకే ఒక్కటి తొల్కాప్పియం మాత్రం మిగిలింది.

ఇదొక వ్యాకరణ గ్రంథం. ఇది రచించిన కవి తొల్కాప్పియర్. వాక్యనిర్మాణం, శబ్దోత్పత్తి, ఛందస్సు మొదలైన వివిధ అంశాలూ ఇందులో వున్నాయి. యుద్ధం వంటి భౌతిక ఘటనలను, ప్రేమ, ద్వేషం వంటి మానసిక భావాలను కావ్యంలో యెలా వర్ణించాలి అనే చర్చ కూడా ఇందులో వుంది. ఈ గ్రంథానికి అనేకులు వ్యాఖ్యానాలు చేశారు.

మూడవ సంగం ఏ పట్నంలో జరిగిందీ తెలియదు కానీ ఇందులో కీలకమయిన గ్రంథాలు మాత్రం వున్నాయి.

పది గాథలు, ఎనిమిది సంపుటాలు, 18 కావ్యాలు - అని మూడు

రకాలుగా సాహిత్యం వుంది. ఈ గాథలలో ఒకటి కరికాల చోళునికి, మరొకటి నెడుంచెజియన్‌కు అంకితమిచ్చారు.

దక్షిణ దేశంలో ఈ గ్రంథాలు వెలువడిన సమయాన్నే, శాతవాహన రాజు హాలుని ఆస్థానంలో, గాథాసప్తశతి వెలువడ్డది. కొన్ని వందలమంది కవులు ఒక్కొక్కరు ఒక్కొక్క గాథచొప్పున ఆ గ్రంథాన్ని సంకలనం చేశారు. సంగం కవులు రాజాస్థానంలోగాక, తమకుతామై ఒకకూటమిగా యేర్పడి రచించగా గాథాసప్తశతి హాలుని ఆస్థానంలో సంకలనం ఐంది.

## తిరుక్కురల్

18 కావ్యాలుగా పైన పేర్కొనబడినవానిలో కురల్ అతి ప్రసిద్ధమైంది. ఇది రచించిన కవి తిరువళ్ళువార్. తమిళ సాహిత్యానికి ఇది మణిపూస. ఇదొక ధర్మశాస్త్రం. రాజనీతి, సామాజికనీతి, ప్రేమ, దాంపత్య ధర్మం మొదలయిన సమస్త విషయాలు ఇందులో ఉన్నాయి. వాటిలో కొన్ని :

"గుణవంతురాలయిన భార్య లభిస్తే అతనికి ప్రపంచంలో మరేమీ అక్కరలేదు. అది లేనిచో ప్రపంచంలో యేదివున్నా ప్రయోజనంలేదు."

"తప్పు చేసినవారిని క్షమించడం సత్పురుషుల లక్షణం. తప్పును పూర్తిగా మరచిపోవటం అంతకంటే ఉత్తమం."

"అగ్ని వలన శరీరానికి కలిగే గాయాలను మాన్పవచ్చు. దూషణ వల్ల కలిగే బాధను మాన్పటం అసాధ్యం."

కురల్‌ను తమిళవేదం అని కూడా అంటారు.

మూడవ సంగంలో రచితమైన గ్రంథాలలో శిలప్పదికారం ఒకటి. ఈ గ్రంథానికి మూలమయిన మణిమేఖలై రచించిన వ్యక్తి సత్తినార్ అను బౌద్ధకవి. ఆ కావ్యాన్ని విని శిలప్పదికారం రచించిన వ్యక్తి ఇరాంగో. మణిమేఖలై, శిలప్పదికారం కావ్యాలకు తమిళ సాహిత్యంలో గల స్థానం ఇతర సాహిత్యాలలో భారత రామాయణాలకు గల స్థానంతో సమానం.

కోవలన్ వేశ్యాలోలుడు. పతివ్రత ఐన అతని భార్య కణ్ణకి. కోవలన్ వేశ్య మాధవి. మాధవితో విలాసజీవితంలో తన ధనమంతా వెచ్చించి బికారి ఐన కోవలన్‌పై మదురరాజు దొంగతనం నేరం ఆరోపించి వధిం

చాడు. అది విన్న కణ్ణకి రౌద్రావతారం ధరించి నిరపరాధులను దండిం
రాజ్యం నశిస్తుందని శపించగా మదురరాజ్యం నాశనమయింది. ఇది శ
ప్పదికారం కథ.

కోవలన్ - మాధవిలకు జన్మించిన మణిమేఖలై చిన్నతనానే వైరాగ్యం పొందింది. యావజ్జీవం బౌద్ధ భిక్షువుగా జీవితం గడిపింది. గాథ మణిమేఖలై.

ఈ సాహిత్యం అంతా క్రీ.పూ. 500, క్రీ.శ. 500 మ ఉత్పత్తి అయినట్లు చరిత్రకారుల అంచనా. ఉత్తరాదిన బుద్ధుడు జన్మిం తన సిద్ధాంతాలు ప్రచారం చేస్తున్న సమయంలోనే, దక్షిణకొసన ఇంత సంస్కారం, సాహిత్యం వృద్ధిపొందింది.

నాటి రాజ్య వ్యవస్థ యేమి? రాజులెవరు?

మౌర్యరాజుల కాలంలో గ్రీకు రాయబారి మెగస్తనీస్ రచన మనకు ఒక ఆధారం.

ఆంధ్ర శాతవాహనరాజుల కేంద్రం దక్కన్ పీఠభూమి. ఈ రా లకు 30 కోటలు, ఒక లక్ష కాల్బలమూ, రెండువేల అశ్వికదళం, వేం ఏనుగులు ఉన్నవని వ్రాసినాడు మెగస్తనీస్. ఇతని కాలం క్రీ॥పూ॥ 30 ఇదే మెగస్తనీస్ ఒక పాండ్యరాణి ప్రశస్తిని వర్ణించాడు. ఆమె పరిపా కట్టుదిట్టంగానూ, క్రమబద్ధంగానూ వున్నదని, ఆమె రాజ్యంలో 36 గ్రామాలున్నాయని పేర్కొన్నాడు. 1 లక్షా 30 వేల కాల్బలమూ, 4 వే అశ్విక దళం, 500 ఏనుగులున్నట్లు పేర్కొన్నాడు.

## మధ్యప్రాచ్యంతో సంబంధాలు

ఇంకా వెనక్కు వెళ్ళితే క్రీ॥పూ॥ 1200 నాటికే దక్షిణ దేశాని మధ్య ప్రాచ్యానికి వర్తక వాణిజ్యం విస్తారంగా సాగుతున్నట్లు తెలుస్తుంది.

హిబ్రూ భాషలోని కొన్ని మాటలకు తమిళపదాలకు పోలిక వుంది. ఇజ్రాయిల్‌లోని కొన్ని భవనాలలో భారతదేశానికి చెందిన టేకును వాడి ఉదాహరణలున్నాయి. మధ్య ప్రాచ్యానికి దక్షిణ దేశానికి మధ్య పెద్ద యెత్తున జనాభా మార్పిడి జరిగినట్లు తెలుస్తుంది. రామాయణంలో దక్షి

దేశ ప్రస్తావనతోబాటు జావా, సుమిత్రాల ప్రస్తావన వుంది. ఉత్తర, దక్షిణ భారతాల మధ్య అడ్డంగా దండకారణ్యం వుంది.

దక్కన్ పీఠభూమిలోని వ్యవసాయ నాగరికత వికసించకముందే దక్షిణ భారతదేశంలో వ్యవసాయ నాగరికత, విదేశాలతో రాకపోకలు ఏర్పడ్డాయని చరిత్రకారులు భావించటానికి ఇవన్నీ ఆధారాలు. కావేరి నది లోయలోని సారవంతమయిన భూమి, దక్కన్‌లోవలె కీకారణ్యాలు లేకపోవటం ఇందుకు కారణం. రోమన్ రాజ్యం యే ఇతర దేశంకంటె కూడా హెచ్చుగా భారతీయ సరుకులను దిగుమతి చేసుకున్నట్లు ప్లినీ అను చరిత్రకారుడు వ్రాస్తున్నాడు.

ప్రాచీన పాండ్య రాజులలో పెరువలుడి ఒకడు. ఇతనిని పరమేశ్వరుడు అని కవులు కీర్తించారు. అతనికంటె ప్రసిద్ధుడు నెడుంచెజియన్. ఇతని పరిపాలనలో చోళ, చేర రాజులతో యుద్ధాలు జరిగాయి. వారందరినీ ఇతడు ఓడించాడు. ఇతడు వైదిక మతాన్ని అభిమానించాడు.

చేర రాజులలో ప్రముఖుడు పెరుం పెరల్ ఆదన్. ఇతడు కరికాల చోళుని చేతిలో ఓడిపోయాడు. మరొక రాజు కనిక్కాల్ ఇరురిపురై. ఇతడు కూడా చోళరాజు చేతిలో ఓడిపోయాడు. ఆ తర్వాత మరోరాజు ఇమైయవరంబల్ నెడుంజరల్. ఇతడు చోళరాజుల అవమానాలకు ప్రతీకారంగా శత్రురాజులను ఓడించాడు. యవనులపై గెలుపు సాధించాడు.

చేరరాజుల రాజధాని వంజి. ఈ నగరం పశ్చిమతీరంలోని తిరువంజి కులంగా పరిశోధకులు నిర్ణయించారు.

వీరందరికంటే ప్రసిద్ధులయినవారు చోళరాజులు. వీరి రాజధాని కంచి లేక కంజీవరం. వీరి రాజ్యం దక్షిణదేశానికి మాత్రమేకాక, దక్షిణాంధ్రకు కూడా వ్యాపించింది.

## కరికాల చోళుడు

కరికాల చోళుడు వీరిలో ప్రసిద్ధుడు.ఇతడుసింహళంపై దండయాత్ర చేశాడు. 12 వేలమంది సింహళ జాతీయులను తమిళదేశం పట్టుకువచ్చి వారిచే కావేరి ఆనకట్ట నిర్మాణం పనిచేయించాడు. త్రిలోచన పల్లవుడనే రాజుని ఓడించి అతనిచేత మట్టితట్టలు మోయించాడు. కావేరీ నదిపైన

శ్రీరంగం వద్ద ప్రాచీనమైన ఆనకట్టను నిర్మించింది కరికాల చోళుడు. ఈ మహాకార్యం వలన కావేరినదీ జలాలు తంజావూరు ప్రాంతాన్నంతా సస్య శ్యామలం చేశాయి.

తమిళ సాహిత్యంలో కరికాల చోళుని ప్రశంస ఎంతయినా వుంది. కరికాల చోళుని కాలం క్రీ॥శ॥ 200. మిగతా ప్రాచీన రాజులందరు క్రీ॥పూ॥ 300, క్రీ॥శ॥ 300 మధ్య జీవించి వుంటారని చెప్పవచ్చు.

అశోకుడు తమిళ దేశం ప్రవేశించలేదు. కాని, బౌద్ధ ప్రచారం మాత్రం తమిళదేశంలో ప్రవేశించింది.

చోళవంశం అంతమైన పిమ్మట, కంచిలో పల్లవులు పరిపాలించారు. బౌద్ధ ప్రభావం అంతరించి హిందూ మతం ప్రవేశిస్తున్న కాలం అది. చోళ రాజులు తిరిగి క్రీ॥శ॥ 9వ శతాబ్దిన తమిళ దేశంలో ప్రాభవాని వచ్చారు.

చోళ, చేర, పాండ్యరాజులు పరిపాలిస్తున్న కాలంలో, ఆంధ్రను శాతవాహనులు, కళింగను చేదిరాజులు పరిపాలించారు. చేది రాజులలో ప్రముఖుడు ఖారవేలుడు.

# శాతవాహనులు, గుప్త రాజులు

శాతవాహన రాజులు అశోకుని సామంతులు. అశోకుని మరణానంతరం స్వతంత్రులై పైఠాన్ రాజధానిగా పరిపాలించారు. పురాణాలు వారిని ఆంధ్రభృత్యులని పేర్కొన్నవి. ఆంధ్రులకు వీరు భృత్యులని లేక భృత్యులైన ఆంధ్రులని ఈ మాటకు అర్థం చెప్పవచ్చు. శాతవాహనులు కాక వేరే ఆంధ్రులు అనాడెవరూ లేరు. కనుక మొదటి అర్థం పొసగదు. శుంగ, కణ్వరాజులకు భృత్యులుగా ఉండి ఆ తర్వాత స్వతంత్రులైన రాజులని చెప్పాలి. జాతి రీత్యా వీరు ఆంధ్రులు. వంశ నామం శాతవాహన.

వీరు అశోకుని మరణానంతరమే స్వతంత్రులైనారు. పురాణాలు పాటలీపుత్ర రాజధాని ప్రాశస్త్యాన్ని వర్ణించేవి గనుక వీరిని శుంగ, కణ్వ రాజులకు కూడా భృత్యులని పేర్కొన్నాయి.

శాతవాహనుల మూల పురుషుడు శ్రీముఖుడు. ఇతని కాలం క్రీ॥పూ॥ 220. ఆఖరు రాజు యజ్ఞశ్రీ శాతకర్ణి. ఇతని కాలం క్రీ॥శ॥200.

400 సంవత్సరాల కాలం వీరు దక్కన్ పీఠభూమిలో పరిపాలించారు. మహారాష్ట్రంలోని పైఠాన్ వీరి మొదటి రాజధాని. కరీంనగర్ జిల్లా కోటిలింగాల వద్దకూడా వీరికొక రాజధాని వుంది. ఈ వంశంలో ఒకడైన కుంతల శాతకర్ణి కాలంలో గుణాఢ్యుడను ప్రాకృత కవి బృహత్కథ రచించాడు(క్రీ॥పూ॥ 38). ఆతనిని త్రోసిపుచ్చి శర్వవర్మ అను సంస్కృత పండితుడు రాజాస్థానంలో ప్రవేశించాడు. సంస్కృతానికే స్థానం కల్పించాడు, ఐనా ప్రాకృతం నశించలేదు. క్రీ॥శ॥ 20 ప్రాంతంలో పరిపాలించిన హాలుని ఆస్థానంలో గాథా సప్తశతి సంకలనమైనది. ప్రాకృత భాషలోని అత్యుత్తమ కావ్యాలలో ఇది ఒకటి.

ఏర్పడ్డారు. కార్లా గుహలన్నీ ఒకే వర్తకుని ఔదార్యంతో చెక్కబడినవి. ఈ వర్తకుడు గోవా ప్రాంతంలోని వైజయంతి పురవాసి.

పైఠాన్ నుండి భరుకచ్ఛానికి 20 రోజులు ప్రయాణం. గుజరాత్ లోని రేవుపట్నం నాటి భరుకచ్ఛము.

వినుకొండ నుండి ఒకటి, మచిలీపట్నం నుండి ఒకటి మార్గాలు హైదరాబాదుకు దక్షిణాన కలిసేవి. వినుకొండ మార్గం కృష్ణను నాగార్జున కొండవద్ద దాటేది. అక్కడ నది సన్నగా ప్రవహించటంవల్ల ఎండా కాలంలో నదీ ప్రవాహం స్వల్పంగా ఉన్నప్పుడు దాటటం తేలిక. నదికి దక్షిణాన విజయపురి, ఉత్తరాన ఏలేశ్వరం ఆనాటికే ఏర్పడ్డాయి. వినుకొండ రాజమార్గం ఈనాటి నాగార్జునసాగర్ మార్గం. మచిలీపట్నం రాజమార్గం ఈనాటి విజయవాడ, హైదరాబాద్ రోడ్డు.

ఈ మార్గం హైదరాబాదునుండి పైఠాన్, దౌలతాబాద్, అజంతాల మీదుగా పశ్చిమ కనుమలలో అతి కష్టమైన ప్రయాణం చేసి, బ్రోచ్ చేరుకొనేది. ఈ మార్గంగుండా రకరకాల వస్త్రాలు విదేశాలకు ఎగుమతి అయ్యేవని పెరిప్లస్ గ్రంథం ద్వారా తెలుస్తున్నది.

శాతవాహన రాజ్య పతనానంతరం అనేక చిన్న రాజ్యాలు ఏర్పడ్డాయి. నాగార్జునకొండవద్ద ఇక్ష్వాకులు పాలించారు. కంచిలో పల్లవులు అధికారంలోకి వచ్చారు. మధ్యప్రదేశ్‌లో వాకాటకులు రాజులైనారు. పాటలీపుత్రంలో గుప్తరాజ్య పునాదులు ఏర్పడసాగాయి.

శాతవాహనులు దక్షిణపథాన్ని పరిపాలిస్తున్నప్పుడు ఉత్తరాదిన అనేక చిన్న రాజ్యాలుండేవి.

కుషానుల పాలన పతనమైన తర్వాత తిరిగి గణతంత్ర రాజ్యాలు తలెత్తాయి. రాజస్థాన్‌లోని అల్వార్ ప్రాంతంలో అర్జునేయులు ఉండేవారు. జయపూర్ ప్రాంతంలో మాలవరాజ్యం ఏర్పడ్డది. మహాభారత కాలంలో మాళ్వరాజుల ప్రస్తావన వుంది. వీరప్పుడు పంజాబ్‌లో వుండేవారు. అలెగ్జాండర్ దండయాత్ర కాలంలోనూ అక్కడే వున్నారు. కుషానుల కాలంలో అక్కడినుండి తరలి రాజస్థాన్‌లోని జైపూర్ చేరుకున్నారు. కానీ అక్కడా వీరు శాశ్వతంగా వుండలేకపోయారు. గుప్త రాజ్యం ఏర్పడటంతో వీరి స్వాతంత్ర్యం తిరిగి హరించిపోయింది. ఆ

పిమ్మట వీరు అవంతి చేరుకున్నారు. ఉజ్జయిని ప్రాంతం వారి నివాస భూమి అయింది. కాళిదాసు మేఘ సందేశంలో ఈ ప్రాంతం మాళవదేశ ముగా స్థిరపడ్డది.

## యౌధేయులు

యౌధేయులు మరొక వైరాజ్య గణం. మహాభారతంలో యుధిష్ఠి రుని కుమారుడు యౌధేయుడు అని వుంది. బహుశా ఆ వంశస్థులే యౌధే యులు. వీరిని శస్త్రోపజీవులుగా అర్థశాస్త్రం, అష్టాధ్యాయి పేర్కొంటు న్నాయి. వీరికి రాజు లేడు. మధ్యయుగాలలో, వీరులు ఏ రాజుకైనా తమ భుజబలాన్ని విక్రయించి యుద్ధాలలో పాల్గొన్నట్లే, వీరంతా శస్త్రోప జీవులు. ఎక్కడ యుద్ధం జరిగితే అక్కడ ప్రత్యక్షమై ఏదో పక్షంలో చేరేవారు. యౌధేయులు పంజాబులోని రోటక్ ప్రాంతంలో మొదట నివ సించి పిమ్మట రాజస్థాన్‌లోని భరత్‌పూర్ చేరుకున్నారు.

వీరు కాక, అనేక ఇతర రాజ్యాలు ఏర్పడ్డాయి. వీరిలో భార శివ నాగు లొకరు. నాగజాతి అతిప్రాచీనజాతి. జనమేజయుడు వారితో యుద్ధం చేశాడు. మధ్య భారత్ అంతటా వారు వేరువేరు పేర్లతో నివసించారు. వీరిలో భావకుడను రాజు, ప్రస్తుతం గ్వాలియర్ సంస్థానం వున్న ప్రాంతంలో పద్మావతి అను పట్టణాన్ని పరిపాలించాడు. వీరు పరమ శైవులు. లింగధారులు. అశ్వమేధ యాగాలు చేసినవారు. గుప్తరాజులకు పూర్వమే శకరాజులను ఓడించడంలో ప్రముఖపాత్ర వహించినవారు. ఉత్తరప్రదేశ్‌లోని మదురలో ఒక నాగవంశం పరిపాలించింది. అంతకు ముందు వీరు బుందేల్‌ఖండ్‌లో వుండేవారు. కుషానుల దండయాత్ర ఫలితంగా తూర్పుకు తరలిన రాజులలో వీరొకరు.

శాతవాహనుల పిమ్మట దక్కన్ పీఠభూమి, దక్షిణ వింధ్య ప్రాంతాన్ని పరిపాలించినవారు వాకాటకులు.

వీరి రాజధాని నందివర్ధనపురం. ఇది నాగపూర్ జిల్లాలోవుంది.ఒక శతాబ్దంపాటు వీరు ఈ ప్రాంతాన్ని పరిపాలించారు. వాకాటకరాజులలో ముఖ్యుడు ప్రవరసేనుడు. వీరి రాజ్యం క్రీ॥శ॥ 284 ప్రాంతంలో ఏర్ప

ద్దది. కన్నడ, ఆంధ్రదేశాలు తెలంగాణా ప్రాంతం కూడా వీరి రాజ్యంలో భాగం.

## లిచ్ఛవులు

బింబిసారుని కాలంలో నివసించిన లిచ్ఛవుల ప్రస్తావన తిరిగి ఇప్పుడు కనిపిస్తుంది. నాటినుండి వీరు పాటలీపుత్ర రాజ్యానికి పేరుకు లొంగివున్నా ఆచరణలో స్వతంత్రంగానే వున్నట్లు తెలుస్తున్నది. పాటలీపుత్రం లిచ్ఛావీలను పూర్తిగా ఓడించలేకపోవటానికి ఇతర కారణాలతో పాటు ఒక సహజ కారణం కూడా వుండవచ్చు.

ఉత్తర బీహార్‌లోని కోశినది ప్రతి ఏడూ తన మార్గాన్ని మార్చుతూ వరదలతో ముంచెత్తే దామోదరకు ఉపనది. ఈ నదులకు ఉత్తరాన లిచ్ఛావీ తెగ వుంది. ఈ నది ఒక సహజ రక్షణ.

మహాభారత కాలం నుండి గుప్తరాజుల కాలం వరకు వుండుండి పైకి వచ్చే వైరాజ్య గణాల చరిత్ర కొక ప్రత్యేక ప్రాధాన్య మున్నది. దేశ చరిత్రను సామ్రాజ్యాల చరిత్రగా భావించటం ఒక పెద్ద సాంప్రదాయం. ఈ మధ్య కాలంలో ఎన్నో తెగలు, జాతులు, వైరాజ్య గణాలు, శస్త్రోపజీవులు చరిత్ర గమనాన్ని నిర్ణయించాయి.

కుషానులను, శకులను శాశ్వతంగా ఓడించిన కీర్తి గుప్తరాజులకే దక్కినా అంతకుముందే పైన పేర్కొన్న అనేకానేక తెగలు, ఈ పనిని సగం చేసి పెట్టాయి.

## గుప్త రాజ్యం

గుప్తరాజులలో మొదటి వ్యక్తి పేరు గుప్తుడు. అతని తరువాత ఘటోత్కచుడు, ఆ పిమ్మట మొదటి చంద్రగుప్తుడు. మొదటి చంద్రగుప్తుడు, లిచ్ఛావీ వంశానికి చెందిన కుమారదేవిని వివాహమాడాడు. అతని కుమారుడు సముద్రగుప్తుడు. లిచ్ఛావీ దౌహిత్రుడు ఆ విషయాన్ని గర్వంగా చెప్పుకున్నాడు.

చంద్రగుప్తుడు క్రీ॥శ॥ 320లో రాజ్యాధికారం స్వీకరించాడు.

అదే గుప్తశకానికి నాంది. అతని కుమారుడు సముద్రగుప్తుడు నిజంగానే భారత చరిత్రలో మహావిజేత.

అతని సేనానులలో ఒకడైన హరిసేనుడు అలహాబాదులో చెక్కించిన శాసనం సముద్రగుప్తుని విజయపరంపర తెలియజేస్తుంది. ఉత్తర హిందూస్థానం యావత్తు మాత్రమేగాక, దక్షిణాన కంచి వరకు ఇతని రాజ్యం విస్తరించింది. అశోకుని కంటె ఇతని రాజ్యం విస్తారమైనది. సింధు, బ్రహ్మపుత్రల నడుమభాగం అంతా ఇతని ఆధీనమైంది. హిమాలయ పర్వత ప్రాంతం అంతా యితని రాజ్యంలో చేరింది. కంచివరకు పాలించిన రాజులు ఇతని సార్వభౌమత్వాన్ని అంగీకరించారు.

బిలాస్‌పూర్, రాయపూర్ ప్రాంతాలను పాలించిన కోసలరాజు మహేంద్ర, జయపూర్ రాజు వ్యాఘ్రరాజు, పిఠాపురాన్ని పాలించిన రాజు కొల్లేరురాజు, మంటరాజు, వేంగి పాలకుడు హస్తివర్మ, నెల్లూరు జిల్లాలోని ఉగ్రసేనుడు, కంచిరాజు, విష్ణుగోపుడు వీరందరి ప్రస్తావన అలహాబాద్ శాసనంలో వుంది. సముద్రగుప్తుడు బ్రాహ్మణమతాన్ని అభిమానించినా మత సామరస్యాన్ని పాటించాడు. బౌద్ధతత్వవేత్త వసుబంధు ఇతని ఆస్థానంలోనివాడు. ఇతడు గొప్పకవి పోషకుడు, సంగీతసాహితీ ప్రియుడు. వీణను ధరించిన సముద్రగుప్తుని నాణాలున్నాయి.

సముద్రగుప్తుని తరువాత రెండవ చంద్రగుప్తుడు రాజైనాడు. శకులను శాశ్వతంగా ఓడించి ఇతను విక్రమాదిత్య బిరుదు ధరించాడు.

ఇతనికి రామగుప్తడను అన్న వుండేవాడు. అతను మొదట రాజై శత్రువులతో పోరాడలేక లొంగిపోవడానికి సిద్ధపడ్డాడు. చంద్రగుప్తుడు మాయోపాయం ద్వారా శత్రువులను సంహరించి, రాజై, అన్న భార్యఐన దత్తాదేవిని కూడా స్వీకరించినట్లు ఒక కథ వుంది.

## హూణుల ఓటమి

చంద్రగుప్తుని కుమారుడైన కుమారగుప్తుని కాలంలో హూణుల దండయాత్ర ప్రారంభమైంది. నిరంతర యుద్ధాలు జరిగాయి. కుమార

గుప్తుని కుమారుడు స్కందగుప్తుని కాలంలో హూణులు గుప్తరాజుల చేతుల్లో శాశ్వతంగా పరాజితులయి భారతదేశం వదలి వెళ్ళారు.

ఈ ఘటనకు చాలా ప్రాధాన్యం ఉన్నది. 300 సంవత్సరాలపాటు భారతదేశంపై దాడిచేసిన హూణులు శాశ్వతంగా ఓడిపోయి. భారతదేశం వదలివేశారు. అంతకుముందు చైనాపై వారు జరిపిన దాడి కూడా ఓడిపోయింది. దాంతో వారు శాశ్వతంగా ఆసియా నుండి మరలి యూరప్‌పై తమ దృష్టిని మళ్ళించారు. యూరపియన్ హూణులు రోమ్ సామ్రాజ్య విధ్వంసానికి కారకులయినారు.

గుప్తరాజుల పరిపాలన అంతా నిరంతర యుద్ధాలతో గడిచిపోయింది. ఐనా శకులను. హూణులను శాశ్వతంగా ఓడించిన కీర్తి వారిది. హూణులు పారిపోగా శకులు భారతజాతిలో కలిసిపోయారు.

స్కందగుప్తుడు క్రీ॥శ॥ 467లో మరణించాడు.

క్రీ॥శ॥ 530 ప్రాంతంలో తిరిగి హూణుల దండయాత్ర ప్రారంభమయింది. ఐతే ఇది పంజాబ్‌కు మాత్రమే పరిమితమయింది. మహారాజు తోరమాణుడూ, ఇతని కుమారుడు మిహిరకులుడు కొంతకాలం పరిపాలించారు. వీరుభయులు హూణరాజులయినా శైవమతాన్ని, పేర్లను స్వీకరించారు. మిహిరకులుడు బౌద్ధాన్ని ద్వేషించి. నాశనం చేశాడు.

మిహిరకులుని పాలన క్రీ॥శ॥ 542లో అంతమైంది. ఆ పిమ్మట గుప్త వంశ ఉపశాఖకు చెందిన ముఖారి, మైత్రిక రాజులు పాలించారు.

విదేశీ దండయాత్రలపై విజయం దృష్ట్యా, గుప్తయుగ ప్రశస్తి గుర్తించదగిందే ఐనా. అంతరంగికంగా కులవ్యవస్థ కాఠిన్యతకు, యజ్ఞయాగాదుల పునరుద్ధరణకు, బౌద్ధంపై హిందూమతం దాడికి, గుప్తయుగం ప్రాతిపదిక వేసింది. మౌర్యయుగంనాటి ఉదార లక్షణాల స్థానే నిరంకుశ సామాజిక వ్యవస్థ రూపుదాల్చింది. ఆ దృష్ట్యా గుప్తయుగాన్ని స్వర్ణయుగం అనలేము.

# భారతీయ సంస్కృతి విస్తరణ

విదేశాల నుండి భారతదేశం ప్రవేశించి స్థిరపడిన తెగలు, జాతులను గురించి ఇంతవరకు తెలుసుకున్నాం. మరి భారతీయులు విదేశాలకు వెళ్ళలేదా? అక్కడ స్థిరపడలేదా? కేవలం ఏకముఖంగానే ఈ పరిణామం జరిగిందా?

కాదు, భారతీయులు విదేశాలకుపయనించటం, అక్కడ స్థిరపడటం కూడా వుంది.

జావా, సుమిత్రాలను గురించి రామాయణంలో ప్రస్తావన ఉంది. భారతంలో సహదేవుని దిగ్విజయయాత్రలో తామ్రలిప్తి, భరుకచ్ఛం, సాగర ద్వీపాల ప్రస్తావన వుంది. తామ్రలిప్తి మిద్నపూర్ జిల్లాలోని తాంలుక్, భరుకచ్ఛం గుజరాత్‌లోని బ్రోచ్, సాగరద్వీపం అరేబియా సముద్రంలోని ఒక ద్వీపం అయి ఉండాలి.

పెద్ద సంఖ్యలో విదేశాలకు భారతీయులు మతప్రచారం కోసమో, వ్యాపారార్థమో లేక రాజ్యస్థాపన కోసమో వలస వెళ్ళటం క్రీస్తుశకం ప్రారంభం నుంచే కనిపిస్తుంది. బౌద్ధమతం ఇందు కెంతో తోడ్పడ్డది.

బౌద్ధానికి కులమత భేదాలు లేవు. దేశసరిహద్దులులేవు. ఆర్యావర్తం మాత్రమే పుణ్యభూమి అనే ఛాందసంలేదు. బహుజన హితాయ, బహుజన సుఖాయ అన్న లక్ష్యం ఉన్నది. అప్పుడప్పుడే తలయెత్తుతూ దేశదేశాలతో వాణిజ్యం చేసి లాభాలు పొందుదామని కలలు గంటున్న వర్తకశ్రేణులను ఈ లక్ష్యం ఆకట్టుకున్నది. బౌద్ధ భిక్షువులు, వర్తకులు ఒకరికొకరు పోటీపడి, ఒకరి సరసన ఒకరు విదేశయాత్రలు చేశారు. హిమాలయాలు దాటారు. సముద్రాలు అధిగమించారు. వెళ్ళినచోట స్థిరపడ్డారు. భారతీయ

సంస్కృతిని వ్యాపింపచేశారు. ఆ పిమ్మట బౌద్ధం అడుగుజాడల్లో బ్రాహ్మణ మతమూ నడిచింది.

సముద్ర మార్గంకంటే ముందుగా భూమార్గంలో ఈ యాత్ర ప్రారంభమైంది.

## మధ్యాసియా భూమార్గం

భారతదేశాన్నుండి చైనావెళ్ళిన మొదటి బౌద్ధభిక్షువు కశ్యపమాతంగుడు. ఇతడు క్రీ॥శ॥ 67లో, చైనా చక్రవర్తి మింగ్‌టీ ఆహ్వానంపై వెళ్ళి లోయాంగ్ రాష్ట్రంలో స్థిరపడ్డాడు. ఇతని యాత్ర మధ్యాసియాగుండా జరిగింది. పామీర్ పీఠభూమి దిగువ భాగంలోని ఖోటాన్ ఒక పెద్ద బౌద్ధ కేంద్రం. యాత్రాస్థలం. బౌద్ధ సాహిత్యం అక్కడ అపారంగా లభించింది.

భారతదేశంవచ్చిన మొదటి చీనాయాత్రికుడు ఫాహియాన్. క్రీ॥శ॥ 399లో బయలుదేరి గోబీ ఎడారి ద్వారా ఖోటాన్ మీదుగా భారతదేశం వచ్చారు. ఖోటాన్‌లో గోమతీ విహారంలో 3 వేల బౌద్ధభిక్షువులున్నట్లు ఇతడు పేర్కొన్నాడు.

చైనా వెళ్ళిన బౌద్ధ పండితులలో ప్రముఖుడు కుమారజీవుడు. ఇతని తండ్రి కుమారదత్తుడు. కాశ్మీర్ నుండి మధ్యాసియాలోని క్యూఛా వెళ్ళి రాజ సోదరిని వివాహమాడాడు. కుమారజీవుడు తన తొమ్మిదవ యేట తల్లితో కాశ్మీర్ వచ్చి బౌద్ధ సాహిత్యం అభ్యసించాడు. పిమ్మట క్యూఛా వెళ్ళాడు. క్రీ॥శ॥ 303 లో క్యూఛా చైనీయుల వశం కాగా, చైనీయులు ఈ బౌద్ధభిక్షువును తమ వెంట తీసుకువెళ్ళారు.

కుమారజీవుడు సుమారు 47 గ్రంథాలను చీనాభాషలో వ్రాశాడు. నాగార్జునుని జీవితాన్ని చీనా భాషలో వర్ణించాడు.

ఫాహియాన్ భారతదేశానికి బయలుదేరే ముందు కుమారజీవుని కలుసుకోగా అతనిలా సలహా యిచ్చాడట: "కేవలం మత సంబంధమైన జ్ఞానాన్ని గ్రహించేందుకు మాత్రమే నీ కాలాన్నంతా వినియోగించవద్దు. భారత ప్రజల జీవన పద్ధతులను, ఆచార వ్యవహారాలను కూడా గ్రహించు. అందులో నేర్చుకోవలసింది యెంతో వుంది."

జల మార్గంలో విదేశాలతో సంబంధమూ దాదాపు యిదే కాలంలో

ప్రారంభమైంది. ఇందుకు నాంది దక్షిణ దేశంలో జరిగింది. శిలప్పదికారం లోని గాథలు క్రీస్తుశకం ప్రారంభంలో జరిగినవి. పెరియార్ నదిపై ముచిరి అను రేవు ఉండేది. కావేరి ముఖద్వారంలోని పుహార్(కావేరి పూంపట్నం) చాలా ప్రముఖమైన నౌకా కేంద్రం.

దరిద్రుడయిన శాదువన్, ధనార్జనకై విదేశాలకు నౌకలో వెళ్ళి అనాగరకుల పాలపడి అతి కష్టంమీద స్వదేశం తిరిగి వచ్చిన కథ మణిమేఖలై కావ్యంలో ఉంది.

శాతవాహనులు. విదేశనౌకాయానాన్ని వృద్ధిచేసిన రాజులలో ప్రముఖులు. గౌతమీపుత్ర శాతకర్ణి చెక్కించిన నాణాలపై తెరచాప యెత్తిన నౌక బొమ్మలున్నాయి. గుణాఢ్యుని బృహత్కథలో దాదాపు అన్నీ సముద్రపు వ్యాపారుల గాథలే. కనుక క్రీ॥శ॥ 200లకు పూర్వమే నౌకాయానం వృద్ధి పొందని చెప్పవచ్చు.

## నౌకాయానం

చారుదత్తుడు అను యాత్రికుడు జావా, సింహళ దేశాలు వెళ్ళి విస్తారంగా ధనార్జన చేసినట్లు బృహత్కథలో వుంది. సువర్ణ ఖండం, సువర్ణ దీవుల ప్రస్తావన బౌద్ధ సాహిత్యంలో అపారంగా ఉంది.

దివ్యావదానం అను బౌద్ధ గ్రంథంలో పూర్ణుడను వణిజుని కథ వుంది. ఆరుసార్లు విదేశయానం చేసి అపారంగా ధనం ఆర్జించి కూడా, విరక్తిచెంది అనాథ పిండకునిద్వారా బుద్ధునివద్ద దీక్షస్వీకరించాడు.బర్మాకు నాటి పేరు శ్రమణాంపరాంతమి. అచ్చటి ప్రజలు అతి క్రూరులని పేరు పొనా అట్టి దేశాలలోనే అతడు విశేషంగా వ్యాపారం చేశాడు.

కథా సరిత్సాగరంలోని ఒక కథ ద్వారా నాటి సముద్ర మార్గాన్ని గుర్తించవచ్చు. తామ్రలిప్తినుండి గుహసేనుడను వర్తకుడు కటాహనగరం పడవలో వెళ్ళాడు. కటాహ-మలయాలోని కేడా.

దానసేనుడను వర్తకునితోపాటు చత్రస్వామి అను బ్రాహ్మణుడు కటాహనుండి కర్పూర ద్వీపానికి, ఆ పిమ్మట సువర్ణ ద్వీపానికి వెళ్ళినట్లు మరొక కథలో వుంది. సువర్ణద్వీపం అంటే సుమిత్రా.

మలయామీదుగా జావా, సుమిత్రాల పక్కగా, కాంబోడియాకు ఒక

జలమార్గం ఉండేది. బర్మామీదుగా భూమార్గాన మలయాకొక మార్గ మున్నట్లు ఇటీవల పరిశోధనల ద్వారా తెలుస్తున్నది.

ధాయ్ చరిత్రద్వారా ఈః క్రింది కథ తెలుస్తున్నది.

## కాంబోడియాలో

కౌండిన్యుడను బ్రాహ్మణుడు కాంబోడియా వెళ్ళాడు. ఇతడు ద్రోణుని కుమారుడైన అశ్వత్థామ నుండి ఒక మహాకార్ముకాన్ని సంపా దించాడు. కాంబోడియాలో అపుడు ఒక స్త్రీ రాజ్యం చేస్తున్నది. ఆ రాణిని కౌండిన్యుడు ఘోరయుద్ధంలో ఓడించాడు. కౌండిన్యుని మహాకార్ముకం ఆ విజయానికి కారణం. పిమ్మట కౌండిన్యుడు ఆ స్త్రీని వివాహమాడాడు.

వివాహమైన వెంటనే ఆ స్త్రీ శరీరంపై ఒక వస్త్రం కప్పాడు. ఆ పిమ్మట ఒక రాజవంశాన్ని కౌండిన్యుడు ప్రారంభించాడు. ఓడిపోయిన స్త్రీపై వస్త్రం కప్పటమేమిటి? వస్త్రధారణ ఎరుగని అనాగరిక జాతిని కౌండిన్యుడు ఓడించాడనా?

మణిమేఖలైలోని శాదువన్ కథలో యిలాంటిదే మరొక విచిత్ర ముంది. శాదువన్ విదేశాలకు వెళ్ళి నాగజాతివారి చేతిలో చిక్కుకున్నాడు. ఇతనిని చంపి తినాలని వారు అనుకున్నారు. అతడు వారి భాష మాట్లాడ టంతో ఆశ్చర్యపడి తమ రాజువద్దకు తీసుకువెళ్ళారు. ఆ రాజదంపతులు వస్త్రధారణ లేకుండా ఎలుగుబంట్లవలె ఒక గుహలో వున్నారు.

శాదువన్ వారికి ధర్మబోధ చేయగా వారు దయతలచి అతనిని తిరిగి వదిలారు.

నరమాంస భక్షక తెగలున్న బోర్నియో దీవి ప్రస్తావన ఇందులో కనిపిస్తున్నది.

చైనా గ్రంథాలలో మరొక కథ వుంది. క్రీ॥శ॥ 192 టొంకిన్ జల సంధి వద్ద హూనాగ్ ప్రాంతంలో ఒక భారతీయరాజ్యం వుండేది. శ్రీమారుడను రాజు అక్కడ పరిపాలించాడు. అదే కాలంలో బోర్నియా ద్వీపంలో అశ్వవర్మ అను రాజున్నాడు. అతని కుమారుడు మూలవర్మ బ్రాహ్మణుల ఆధిపత్యాన అనేక యజ్ఞాలు చేశాడు.

మొదటి శతాబ్దానికి పూర్వమే జావా ద్వీపంలో దేవవర్మ అనురాజు పరిపాలించేవాడు.

ఈ కథలన్నిటిలోకి కౌండిన్యుని కథ కెక్కువ వ్యాప్తి వుంది. క్రీ॥శ॥ 658 చంపా (నేటి లావోస్)లో చెక్కబడిన ఒక శాసనంలో మహా బ్రాహ్మణుడైన కౌండిన్యుడు అక్కడ రాజ్యం స్థాపించినట్లు వుంది.

జావా, సుమిత్రా, బోర్నియో, కాంబోడియాలకు 1–4 శతాబ్దాలలో భారతీయులు వలసవెళ్ళి రాజ్యాలు స్థాపించారని స్పష్టంగా చెప్పవచ్చు.

అలా వెళ్ళినవారు కాలక్రమేణా అక్కడి ప్రజలతో కలిసిపోయారు. బౌద్ధ, హిందూ గాథలు పక్క పక్కనే విస్తరించాయి. స్థానిక సంస్కృతి చేరింది. రాజ్యాలు నశించినా, ఈ సంస్కృతీ సమ్మేళనం చరిత్ర ప్రసిద్ధ మైన శిల్ప కళాఖండాల ద్వారా నేటికీ నిలిచి వుంది.

## అంకోర్ వాట్

జావాలో బోరిబుదూర్ స్తూపంపై బుద్ధుని జీవితకథ అంతా చెక్కబడివుంది. కాంబోడియాలోని అంకోర్‌వాట్ చరిత్ర ప్రసిద్ధమైన దేవాలయం. బౌద్ధ స్థూపం హిందూ దేవాలయాల లక్షణాలు, ఖ్మేర్ నాగరికతా చిహ్నమైన చెక్కడాలు ఇవన్నీ ఈ మహా శిల్పానికి అంతర్జాతీయ ఖ్యాతి సంపాదించాయి. ఈ దేవాలయం చుట్టూ కాలువలు, సరస్సులు, వంతెనలు, భవనాలు ఉన్న ఒక మహానగరం ఉండేది.

ఈ దేవాలయాన్ని నిర్మించిన రాజు పేరు జయవర్మ. ఇతని కాలం తొమ్మిదో శతాబ్దం. నాలుగు శతాబ్దాలపాటు ఈ రాజ్యం కొనసాగింది. ఈ రాజుల పేర్లు జయవర్మ, యశోవర్మ, ఇంద్రవర్మ, సూర్యవర్మలు. అంకోర్ వాట్‌లో ఒకప్పుడు 10 లక్షల జనాభా వుండేది.

ఇంతటి ప్రసిద్ధిచెందిన నగరం అకస్మాత్తుగా నశించింది. ఇందుకు కారణాలు అనేకం. దండయాత్రలు, ఆంతరంగిక కలహాలతోపాటు మెకాంగ్ నది అకస్మాత్‌గా తన ప్రవాహ గమనాన్ని మార్చి ఆ ప్రాంత మంతా ఒండ్రుమట్టితో నింపటం ఒక కారణంగా తోస్తుంది.

మలయాలో శైలేంద్ర వంశస్థులు చాలాకాలం రాజ్యం చేశారు. ఈ వంశం పేరు శ్రీ విజయవంశం. వీరి రాజ్యంలో మలయా, సింహళం,

సుమిత్రా, జావా, బోర్నియో ద్వీపాలుండేవి. ఈ రాజ్యం క్రీ॥శ॥ శతాబ్దికి ఉచ్ఛస్థాయిని చేరుకున్నది.

భారతదేశంలోని ఏ ప్రాంతంవారు ఈ దీవులకు విస్తారంగా వ వెళ్ళినట్లు?

మలయా దేశానికి మాళ్వనుండి హెచ్చుగా వలస వెళ్ళినట్లు అం వలననే మలయా అని పేరు వచ్చినట్లు చరిత్రకారులు చెపుతున్నారు. మా దేశం, రాజస్థాన్, మధ్యప్రదేశ్‌లలో విస్తరించిన ప్రాంతం. ఈ ప్రజ కూడా అక్కడ స్థిరంగా వున్నవారు కాదు. శక, పహ్లవ, యవన ద యాత్రల ఫలితంగా, పశ్చిమంనుండి మాళ్వకు తరలివచ్చినవారు. బహు అదే కారణంతో వారు మాళ్వదేశంలోనూ నిలవక విదేశాల వరకు వె వుండవచ్చు!

శైలేంద్ర వంశస్థులు కళింగ దేశంనుండి వెళ్ళారు. కళింగదే అనాదిగా నౌకాయానానికి పేరుపడిన ప్రాంతం. వంశధార నదిపై వు శాలిహుండాం నుండి వేలాది బౌద్ధులు విదేశాలకు వెళ్ళినట్లు తెలుస్తున్న

కాంబోజ రాజ్య స్థాపకుడు కౌండిన్యుడు ఏ ప్రాంతంవాడో చె లేము. కానీ అంకోర్‌వాట్ శిల్పాలకు, నాగార్జున అమరావతి శిల్పాల చాల పోలిక వున్నది. బహుశా ఆంధ్ర శిల్పకారులు కాంబోడియాలో స్థి పడి ఉండవచ్చు.

"కాంబోడియా న్యాయసూత్రాలు మనుధర్మ సూత్రాన్ని అను రించి ఉన్నాయి. కాంబోడియా లిపి దక్షిణ భారత లిపులను పో వుంటుంది. సంస్కృత పదాలు విశేషంగా వున్నాయి."

రెండవ కౌండిన్యుడను ఒక రాజు 4వ శతాబ్దంలో తిరిగి కాంబో డియా వెళ్ళాడు. మొదటి కౌండిన్యుడు క్రీ॥శ॥ రెండో శతాబ్దంలో అక్కడ రాజ్యం స్థాపించివుంటాడు.

## బౌద్ధ, బ్రాహ్మణ మత సమ్మేళనం

ఒక చైనా గ్రంథంలో ఇలా వుంది: పెద్ద సంఖ్యలో వ్యాపారస్తు ఆక్కడ వాణిజ్యం చేస్తున్నారు. ప్రాక్ పశ్చిమాలు రెండూ యిక్కడ మార్కెట్లో కలుస్తాయి. భారతదేశం నుండి వేలాది బ్రాహ్మణులు ఇక్క

 దికి వచ్చారు. ప్రజలు బ్రాహ్మణ సూత్రాలు అనుసరిస్తున్నారు. తమ పిల్లలను వారికిచ్చి వివాహాలు చేస్తున్నారు. బుద్ధుని ధర్మానికి చాలా విలువ వుంది. బౌద్ధ, బ్రాహ్మణ మతగురువుల దేవాలయాలున్నాయి.

ఇదంతా సమన్వయంచేసి ఇలా చెప్పవచ్చు: క్రీ॥శ॥ మొదటి శతాబ్దానికే భారతీయుల వలస ప్రారంభమైంది. ఇది వర్తకం ద్వారా జరిగింది. దాంతో మత ప్రచారం జోడించారు. వెళ్ళి స్థిరపడినవారు స్థానికులతో కలిసి రాజ్యాలు స్థాపించారు. భారతదేశం ఆనాటికే ఈ ప్రాంతాలన్నింటి కంటే వర్తక వాణిజ్యాలలోనూ, సంస్కృతిలోనూ ఉన్నతస్థానంలో వుండేది.

గ్రెరిపెటో అను చరిత్రకారుడు ఇలా వ్రాస్తున్నాడు.

"తూర్పు ఇరాన్‌లోని ఉన్నత పీఠభూమి, టిబెటు మరుభూములు మంగోలియా, మంచూరియాలు, ప్రాచీనమైనచైనా-జపాన్‌లు ప్రాథమికనాగరిక దశలోజీవిస్తున్న ఇండోచైనా దీవులు, మలయా ద్వీపం, ఇండోనీషియా-వీటన్నింటిలోనూ భారతదేశం తన శాశ్వతమైన ముద్రను వేసింది. ఆ దేశాల మతం మాత్రమేగాక, కళ, భాష, సంస్కారాలన్నీ భారతీయ ప్రభావాన్ని కలిగి వున్నాయి."

మౌర్యగుప్త రాజుల కాలం భారత నాగరికత ఉచ్ఛస్థాయి చేరుకున్న రోజులు. వర్తక వాణిజ్యాలు విస్తరించిన కాలం, భారతజాతి జవసత్వాలతో వికసించిన యుగం. తన స్వాతంత్ర్యాన్ని హరించటానికి వచ్చిన శక, యవన, హూణ జాతులను నిర్జించి ఓడించి, వారిని తనలో లీనం చేసుకున్నది. ఆగ్నేయాసియాలోని వివిధ దేశాలకు విస్తరించి, అక్కడి స్థానికులతో కలిసి, నూతన జాతులుగా రూపొంది భారతీయ సంస్కృతీ ప్రభావాన్ని అక్కడ నెలకొల్పింది.

ఆదాన ప్రదానాలు రెండూ సమంగా జరిగిన ఈ కాలం క్రీ॥శ॥ 550లో అంతమైంది.

జాతి చరిత్రలో ఆరోహణ అవరోహణ ఉంటాయి. భారతదేశం విషయంలోనూ యిది నిజం. అశోక పరిపాలనలో ప్రారంభమైన ఆరోహణ గుప్తరాజ్యంలో అత్యున్నత స్థాయి నందుకున్నది.

శుంగ, కణ్వరాజులు కొద్దికాలమే పరిపాలించారు. శక, యవన
పహ్లవ, హూణులతో నిరంతరం యుద్ధాలు జరుగుతూనే ఉన్నాయి. ఐనా
సాంఘిక పునాది చెదలేదు. ముందుకే సాగింది. స్వయం సంపూర్ణ గ్రామ
వ్యవస్థ ప్రాతిపదికపై ఉత్పత్తి శక్తులు పెరిగాయి. దేశ విదేశాలలో వ్యాపా
రము విస్తరించింది.

శాస్త్ర విజ్ఞానం గణనీయంగా వృద్ధిచెందడం ఈ యుగంలో ప్రత్యే
కత. అన్ని శాస్త్రాలకు మూలం గణితం. వ్యాపారాభివృద్ధికి అత్యవసరమై
బీజగణితం, రేఖాగణితం మరీ ముఖ్యం. ఇవన్నీ గుప్తరాజుల కాలంలో
వృద్ధిచెందాయి.

గణిత శాస్త్రంలో సున్నాను అంతకుముందే భారతీయులు కని
పెట్టారు. ఈ పరిశోధనకు ఏ మహనీయుని కీర్తించవలెనో తెలియదు.
భారతదేశం నుండి అరబ్ దేశాల మీదుగా ఈ విజ్ఞానం యూరప్ వెళ్ళింది.

క్రీ. శ. 476లో పాటలీపుత్రంలో ఆర్యభట్టు జీవించారు. ఇతడు
మహా ప్రసిద్ధి చెందిన ఖగోళ శాస్త్రజ్ఞుడు. భూమి తనచుట్టూ తాను తిరు
గుతూ సూర్యునిచుట్టూ పరిభ్రమిస్తుందని కనిపెట్టినవాడు. గ్రహణాల
లెక్క గట్టాడు. దశాంశ గణిత పద్ధతి ప్రవేశపెట్టాడు.

## శాస్త్రవిజ్ఞానం

మరొక శాస్త్రజ్ఞుడు వరాహమిహిరుడు. ఇతని కాలమూ అదే. అన్ని
ప్రకృతి విజ్ఞాన శాస్త్రాలను గురించి ఇతడు యెంతో కొంత పరిశోధించి
నూతన విషయాలను వెలికి తెచ్చాడు.

చరకుడు, శుశ్రుతుడు అంతకుముందే ఉన్నారు. వైద్య శాస్త్రం
గుప్తరాజుల కాలంలో బాగా వృద్ధిఐంది. రసాయన, భౌతిక, విజ్ఞాన
శాస్త్రాలు లేనిదే వైద్యశాస్త్రం లేదు.

ఈ విజ్ఞాన శాస్త్రాల ప్రభావం తత్వశాస్త్రంపై ప్రసరించింది. అణు
వులు ప్రపంచానికంతా మూలమని ప్రతిపాదించిన వైశేషికతత్వవేత్త
కణాదుడు క్రీ.శ. 200 ప్రాంతంవాడు. రసాయనశాస్త్ర పరిభాష ఈ తత్వ
శాస్త్రంలో ఎంతో కనిపిస్తుంది.

సంకోచం, వ్యాకోచం, ఉత్పీదనం, సముదాయం మొదలైన పద జాలమూ, భావాలు అటు శాస్త్రజ్ఞానంలోనూ ఇటు తాత్విక చర్చలలోనూ సమంగా కనిపిస్తాయి.

పరస్పరం విడదీయరాని సంబంధాలు కొన్ని ఉన్నాయి. వీటిని సమవాయ సంబంధం అన్నారు. (Polar opposites) ఈ భావాన్ని కాళిదాసు రఘువంశ ప్రారంభ శ్లోకంలో ఇలా చెప్పాడు:

"వాగర్థా వి వసంపృక్తౌ
వాగర్థ ప్రతిపత్తయే
జగతః పితరౌ వందే
పార్వతీ పరమేశ్వరౌ"

జగత్తుకు తల్లిదండ్రులైన పార్వతీ పరమేశ్వరులకు నమస్కరిస్తున్నాను. వారెలా ఉన్నారు. వాక్కు, అర్థంవలె అవినాభావంగా కలిసి ఉన్నారు. అలా ఉండబట్టే వాక్కుకు అర్థమంటూ ఒకటి ఏర్పడ్డది. జగత్ సృష్టి అర్థవంతమైంది.

మాళవికాగ్ని మిత్రం నాటకం వ్రాశాడు కనక, కాళిదాసు అగ్ని మిత్రుని కాలం వాడని కొందరంటారు. కాని గుప్తరాజులకాలం వాడన టమే సమంజసం. ఉజ్జయిని ఆయన కవితాకేంద్రం.

పై శ్లోకంలో ఎన్ని సిద్ధాంతాల ప్రభావముందో చూదండి.

పార్వతీ పరమేశ్వరులు జగత్ సృష్టికి కారకులనుటలో సాంఖ్యుల ప్రకృతి పురుషుల భావం ఉంది. విడదీయలేని కలయిక అనడంలో వైశేషికంలోని సమవాయ సంబంధం ఉంది. ఆరంభవాదం ఉంది. వీటన్నిటితో పాటు శైవమత ప్రాధాన్యం వుంది.

సంస్కృత సాహిత్యం నాడు అత్యున్నత శిఖరాల నందుకున్నది. కావ్యనాటక రంగాలలో కాళిదాసు ప్రతిభ సరేసరి. అష్టాదశ పురాణాలు, మహాభారతం, రామాయణం, భగవద్గీత - మొదలైన గ్రంథాలన్నీ ఈ కాలంలోనే రూపొందాయి. మరోవైపు బౌద్ధం మహాయాన రూపం ధరించింది. బౌద్ధ సాహిత్యమంతా సంస్కృతంలో ఉత్పత్తి కాసాగింది.

# బౌద్ధంలో చీలిక

బుద్ధ చరిత్ర, సౌందరనందం రచించిన అశ్వఘోషుడు క్రీ॥శ॥ 10(
వాడు. కాళిదాసుకు మూడు దశాబ్దాల ముందున్నవాడు. అశ్వఘోషు
ప్రభావం కాళిదాసు రచనలలో కనిపిస్తుంది.

లలితకళలు కూడా ఇదేకాలంలో వికసించాయి. బౌద్ధానికి పూర్వం
దేవాలయ నిర్మాణం అంటూలేదు. బౌద్ధస్తూపాలు, చైత్యాలు, శిల్పాలు
ఆవిర్భవించడంతో వాటితో పోటీపడి హిందూదేవాలయ నిర్మాణం సాగింది.
శిల్పకళకు అపారమైన ప్రాధాన్యం వచ్చింది. అజంతా, ఎల్లోరా శిల్పాలలో
యిది మనకు బాగా కనిపిస్తుంది.

ఎల్లోరాలో బ్రహ్మాండమైన బుద్ధుని విగ్రహాలున్నాయి. ఆ పక్కనే
ప్రసిద్ధి చెందిన కైలాస గుహ వుంది. శిల్ప చాతురిలో రెండూ రెండే.
అజంతాలో చిత్రకళ సహస్రరూపాల వికసించిన కాలం యిది. శాత
వాహనుల కాలంలో యిది మొదలైంది. గుప్తరాజుల కాలంలో అత్యు
న్నత స్థాయి నందుకున్నది. హర్షుని సమకాలికుడైన పులకేశి కాలంలో
అంతమైంది.

బౌద్ధంలో మహాయానశాఖ ఉద్భవించడం ఈ కాలంలో జరిగిన
ప్రముఖఘటనలలో ఒకటి. అశ్వఘోషుడు మహాయాన సిద్ధాంతానికి మూల
పురుషుడు. క్రీ॥శ॥ 200లో జీవించిన నాగార్జునుడు ఈ మతానికి శూన్య
వాదమనే తత్వశాస్త్రాన్ని జతచేసాడు.

బుద్ధుని మరణానంతరం బౌద్ధంలో పెద్ద కల్లోలం ప్రారంభమైంది.
అంతవరకూ ఏ ఒక్కటీ గ్రంథస్థం కాలేదు. ఏది ధర్మం, ఏది ఆధారం,
ఏది ప్రమాణం?

ఇందుకుగాను మహాకశ్యపుని ఆధ్వర్యాన అజాతశత్రుని కాలంలో
మొదటి బౌద్ధ సంగీతి జరిగింది.

బుద్ధుని అంతేవాసులలో ముఖ్యులైన ఆనందుడు, ఉపాలి ధర్మా
లను ఉద్ఘాటిస్తూ ఉండగా వాటన్నిటినీ గ్రంథస్థం చేసి మూడుగా విభజిం
చారు. ఇవే త్రిపిటకాలు(మూడు బుట్టలు). సూత్ర పిటకం, వినయ పిటకం,
ధమ్మ పిటకం.

క్రీ॥పూ॥ 370లో వైశాలిలో రెండో బౌద్ధ సంగీతి, క్రీ॥పూ॥ 205లో అశోకుని కాలంలో మూడో సంగీతి, క్రీ॥పూ॥ 100లో కనిష్కుని కాలంలో నాలుగో సంగీతి జరిగాయి.

ఆ పిమ్మట బౌద్ధం రెండుగా చీలింది. హీనయానం ఒకటి, మహాయానం రెండు.

హీనయానంలో బుద్ధుడు మహావ్యక్తి. ఆయన బోధల దృష్ట్యా ఎవరికివారు స్వశక్తి ద్వారా నిర్వాణం పొందాలి.

మహాయానం ఇందుకు విరుద్ధం. బుద్ధుడు అనేక జన్మల ద్వారా పాపులనుద్ధరిస్తూ వచ్చిన బోధిసత్వుడు, దైవస్వరూపం. ఆయన బోధలను ప్రజానీకానికి వీలైన పద్ధతులలో, వీలైనంత విస్తారంగా ప్రచారం చేయాలి.

తాత్వికరీత్యా కూడా విభేదాలున్నాయి. హీనయాన శాఖలో సౌత్రాంతిక, వైభాషికులున్నారు. వీరు భౌతికవాదులు మహాయాన శాఖలో యోగాచార, మాధ్యమిక వాదులున్నారు. వీరు భావవాదులు - కాలక్రమేణా బౌద్ధం 30 శాఖలుగా చీలిపోయింది.

షడ్దర్శనాలు ఈ కాలంలోనే రూపొందాయి.

## షడ్దర్శనాలు

ఇందులో మొదటిది సాంఖ్యం. ఇది చాలా అనాది. కపిలుడు మూలపురుషుడు. పురుషుడు ప్రకృతి ఇద్దరూ స్వయంసిద్ధులు, స్వతంత్రులు. ఈ రెండు శక్తుల సంయోగ వియోగాలే సృష్టికి మూలం. సృష్టికర్తలేడు. కనుకనే ఇది నిరీశ్వర సాంఖ్యం అన్నారు.

కాలక్రమేణ ఇందులో ఒక మార్పు వచ్చింది. ఒక సృష్టికర్తను అరువు తెచ్చుకున్నారు. సేశ్వరసాంఖ్యం అని పేరు పెట్టారు. క్రీ॥ శ॥ 100లో జీవించిన ఈశ్వర కృష్ణునితో ఈ ధోరణి మొదలైంది.

సాంఖ్యానికి ఉపాంగం యోగం. ఇదొక తాత్విక ధోరణి కాదు. యమ నియమము, ఆసనాదులకు ప్రాధాన్యం ఇచ్చే శిక్షణ పద్ధతి.

వైశేషికం బౌద్ధవాదానికి సన్నిహితమైన తాత్విక ధోరణి. ఇందు

రోనూ మొదట్లో ఈశ్వరుని ప్రసక్తి లేదు. ఆ తర్వాత కొంతకాలాన్కి ఆరంభవాదం రూపంలో సృష్టికర్తకు బాటవేశారు.

వైశేషికానికి ఉపాంగం తర్కం.

పూర్వమీమాంస ఐదో దర్శనం.ఇందులోనూ సృష్టికర్త ప్రశ్నలేదు. మంత్ర తంత్రాలకే హెచ్చు ప్రాధాన్యం. మంత్రాల ద్వారా వెలువడే ధ్వనికి మహత్తున్నదని తద్వారా నిశ్రేయసం లభిస్తుందని వారి నమ్మకం.

వేదాలను కంఠోపాఠం చేయడం, అర్థం తెలియకుండానే అప్ప చెప్పటం, వైదిక కర్మకాండను తుచ తప్పకుండా ఆచరించడం, అతి పట్టు దలతో అనుసరించిన శాస్త్రం ఇది. దీని మూలపురుషుడు జైమిని.

ఆరో దర్శనం ఉత్తర మీమాంస. బాదరాయణుడు ఈ సూత్రకర్త. అద్వైతానికి యీ సూత్రాలే మూలం. జ్ఞాన ప్రధానమైన తాత్విక ధోరణి ఇది. ఉపనిషత్తులలోని భావవాదాన్ని క్రోడీకరించిన సంపూర్ణ భావవాద ధోరణి.

ఈ షడ్దర్శనాలన్నీ క్రీ॥పూ॥ 200, క్రీ॥శ॥ 200 మధ్యలో రూపొం దాయి. విస్తారంగా వ్యాప్తిచెందాయి.

రామాయణ, భారత, భాగవతాలు రూపొందటం యింతకంటె ప్రసిద్ధమైన విషయం. పురాణాలకు పోటీగా బౌద్ధ జాతక కథలు, శత సహస్ర సంఖ్యలో ఈ కాలంలోనే ఆవిర్భవించాయి.

ఈ సాహిత్య సృష్టిలో ఎవరు ముందు? ఎవరు వెనుక ఁని ఒక ప్రశ్న వుంది.

చారిత్రకంగా బౌద్ధంకంటే ముందే ఉపనిషత్తు లున్నాయి. రామా యణ భారత గాథలు అదోట ఆనోట వ్యాప్తిలో ఉన్నా గ్రంథస్తం కాలేదు. పురాణాలు పుట్టనేలేదు.

## సంస్కృతి - సాహిత్యం

పర్గిటన్ చరిత్రకారుని అనుసరించి పురాణాలన్నీ కణ్వారాజైన అగ్ని మిత్రుని ఆస్థానంలో క్రీ॥శ॥ 200లో రూపొందాయి. ఆ పిమ్మట రామా

యణ భారతాలు ఏర్పడ్డాయి. అంతకుముందే బౌద్ధం విస్తారంగా వ్యాపి చెంది ఉంది.

బౌద్ధ ప్రభావాన్ని తొలగించి వైదిక మతాన్ని పునఃస్థాపించటం యీ మహా యత్నానికి మూలం. ఈ పోటీలో బౌద్ధం చాలాకాలం నిలబడ్డది. కాలక్రమేణ బౌద్ధం కూడా మహాయాన మతం ఫలితంగా భావవాద సిద్ధాంతంగా రూపొందిన మీదట బౌద్ధానికి ఉపనిషత్ భావవాదానికి వ్యత్యాసం నశింప జొచ్చింది.

క్రీ॥శ॥ 700లలో జీవించిన భర్తృహరి మహాయాన బౌద్ధం నుండి అద్వైతానికి ఇటునుండి అటు అటునుండి ఇటు ఏడుసార్లు మారాడు. చివ అద్వైతంలో నిలిచాడు.

శంకరుడు 8వ శతాబ్దివాడు. అతని గురువు గోవిందుడు. అతని గురువు గౌడపాదుడు. ఇతడు బౌద్ధం నుండి అద్వైతానికి మారిన తత్వవేత్త.

బౌద్ధ గాథకు, రామాయణ గాథకు చాలా పోలికలున్నాయి.

బుద్ధుడు 7 సంవత్సరాలు అరణ్యవాసం చేశాడు. రాముడు 14 సంవత్సరాలు అరణ్యంలో ఉన్నాడు. బుద్ధుడు భార్యను, కుమారుని, రాజ్యాన్ని వదలి సన్యసించాడు. రాముడు కూడా రాజ్యాన్ని వదిలాడు. భార్యను వదలలేదు. బహుశా అది ఒక లోపమనుకున్నారేమో! ఆ తర్వాత భార్యను కూడా వదిలించారు ఉత్తర రామచరిత్రలో.

బౌద్ధ గాథల్లో అంబపలి బుద్ధుని రాకకు సంవత్సరాల తరబడి నిరీక్షించింది. రామాయణంలో రాముని కొరకు భక్తురాలు శబరి అలాగే నిరీక్షించింది.

ప్రాచేతనుడు నారదబోధితుడై, వాల్మీకి ఐనాడు. అంగుళిమాలుడను క్రూరుడు బుద్ధుని బోధలతో బౌద్ధ సన్యాసి ఐనాడు. ఇలా ఎన్నో కథలలో అటు ఇటు చాలా పోలికలు కనిపిస్తాయి.

కేవలం కథలేకాదు, తాత్విక ధోరణులు, భావ స్రవంతి అలాగే ప్రవహించాయి.

ఈ యుగ చరిత్రను ముగించే ముందు భగవద్గీతను గురించి ప్రస్తావించాలి. ఆనాటి నుండి యీనాటి వరకూ, భారతీయ ఆలోచనా ధోర

జీని తీర్చిదిద్దే తాత్విక గ్రంథం యిది. కమనీయమైన కావ్యం కూడా.

ఇందులోని మౌలికాంశాలు ఏవి?

నిరర్థకమైన ఆచారాలు, సాంప్రదాయాలు పాటించనక్కరలేదు. జ్ఞానంతో కూడిన కర్మ చేయాలి. సిద్ధాంత పరిజ్ఞానంతో కూడిన ఆచరణ అందాము. కర్మ చేయకుండా ఎవరూ తప్పించుకొనలేరు. కర్మ అంటే ఏమి? స్వధర్మం. అనగా ప్రవృత్తికి, నైజానికి తగినపని.

## గీత : స్థితప్రజ్ఞుడు

ఈ కర్మ కూడా ఎలాచేయాలి? ఫలాపేక్ష రహితంగా చేయాలి. అనగా లక్ష్యశుద్ధి లేకుండానా? కాదు. లక్ష్యంమీదా ఫలితంమీదా మమకారం లేకుండా, ఫలితం అంతా తనకే దక్కాలి అనే స్వార్థం లేకుండా. మానవులందరూ మూడు రకాలు. తామస, రాజస, సాత్విక ప్రవృత్తులు. ఇందులో మొదటిది రెండు త్యాజ్యాలు. డాంబికం, పటాటోపం, అట్టహాస్యం, స్వార్థం—మొదటి రెండు గుణాలకు లక్షణాలు : సాత్వికుడయిన వాడు ఉత్తమ మానవుడు. స్థితప్రజ్ఞుడు. సుఖదుఃఖాలకు అతీతుడు. ఐనా కర్మ చేస్తూనే ఉంటాడు. తాను ఏం చేస్తున్నాడో, ఎందుకు చేస్తున్నాడో తెలిసి మరీ చేస్తుంటాడు; ఇదే జ్ఞానం. ఇలా జ్ఞానంతో కర్మ చేసేవాడే యోగి.

పూర్వమీమాంస ఛాందసానికి వ్యతిరేకంగా ఈ బోధ ఉద్దేశితమైనది. నిర్జీవమైన కర్మకాండ, యజ్ఞయాగాదులు, కులమత విద్వేషాల రాక్షస ప్రవృత్తి, పాశవిక ధోరణులు సమాజంలో పెచ్చరిల్లుతున్న సమయంలో వాటిని అదుపులో పెట్టి, సహజీవనం, సాత్విక ధోరణులను గీత ప్రోత్సహించింది.

భారతీయ సంస్కృతికి ఇదే సుస్థిర పునాది. కనుకనే భారతీయ సంస్కృతిలో గీతకు ఈనాటికి ప్రత్యేక స్థానముంది.

గీతలోని భావాలు, అంతకుముందే నాగార్జునాచార్య రచితమైన వజ్రచ్ఛేదికలో ఉన్నాయి. ఫలాపేక్షరహిత కర్మ, ఉత్తమ మానవుని ధర్మమూ అని.

గీతాభావాలు, దోపిడీదారులు, అగ్రకులాలవారు వాడుకోలేదా? వాడుకున్నారు. అందుకు తగిన ఆధారాలు గీతలో ఉన్నాయి.

మతమౌఢ్యానికి వ్యతిరేకంగా భక్తులు వాడుకోలేదా? వాడుకున్నారు. అందుకు తగిన ఆధారాలు ఉన్నాయి.

పరస్పర విరుద్ధ ప్రయోజనాలకు వినియోగపడటం భావవాద తత్వశాస్త్ర లక్షణము. గీత విషయంలోనే కాదు, ఇతర భావవాద ధోరణులు పెక్కింటి విషయంలో యిదే కనిపిస్తుంది.

# ఫ్యూడల్ వ్యవస్థ

మౌర్య పరిపాలనానంతరం, భారతదేశంలో కొన్ని రాజకీయ మార్పులు సంభవించాయి. క్రమంగా ఆర్థిక రంగంలోనూ మార్పులు వచ్చాయి.

కేంద్రీకృత ప్రభుత్వ పాలనా వ్యవస్థను స్థాపించి కొసదాకా ఆ పద్ధతిని నిలబెట్టాలని ప్రయత్నించినవారు మౌర్యులు. దూర ప్రాంతాల లోని ప్రభుత్వోద్యోగుల జీతాలు సైతం సరాసరి పాటలీపుత్రం నుండి పంపడం, ఉప్పు, తదితర జీవితావసర వస్తువుల ఉత్పత్తి పంపిణీ కేంద్ర బాధ్యతగా చేపట్టటం, పెద్ద సైన్యాలు భరించటం-ఇవి మౌర్యుల పాలనా వ్యవస్థ లక్షణాలు.

మౌర్యుల పతనానంతరం వచ్చిన శుంగ, కణ్వరాజులు బీహార్, ఉత్తరప్రదేశ్ ప్రాంతాలలో మాత్రమే పాలించారు. పశ్చిమ, దక్షిణ, తూర్పు ప్రాంతాలు దాదాపు స్వతంత్రమైనాయి. ఆ తర్వాత వచ్చిన గుప్తరాజులు పెద్ద సామ్రాజ్య స్థాపనచేసినా, కేంద్రీకృత పాలనా వ్యవస్థను ఏర్పరచలేదు.

ఆనాటి సామాజిక పరిస్థితులలో కేంద్రీకృత పాలన, పరిశ్రమల నిర్వహణ ఎక్కువకాలం సాధ్యంకాదు. సుదూర ప్రాంతాలకు నిత్యమూ పాలనాధికారులు తిరగజాలరు. సేనలు దండయాత్రలకు వెడలినప్పుడు మాత్రమే ఇది సాధ్యం.

గుప్తరాజులు మౌర్యులవలె పెద్ద స్థిర సైన్యాన్ని ఏర్పరచుకో లేదు. అవసరం వచ్చినప్పుడు సైన్య సహాయం చేయమని సామంతులను ఆజ్ఞాపించేవారు. సామంతులకు నెలవారీ జీతాలు యిచ్చే పద్ధతి మానివేసి ఆయా ప్రాంతాలలో వచ్చే భూమి శిస్తులో వాటా తీసుకోవలసిందిగా

అనుమతించారు. కొంత కాలానికి గ్రామాలను, గ్రామ సముదాయాలను, గ్రామ భాగాలను సామంతులకు సర్వహక్కులతో దానం చేసే పద్ధతి మొదలైంది. సామంతులకేగాక, బ్రాహ్మణులకు అగ్రహారాలివ్వటమూ మొదలైంది.

భారతదేశంలో ఫ్యూడల్ వ్యవస్థకు ఇది మొదలు.

భూమితోపాటు, దానిలో పనిచేసే అర్ధబానిసలు సైతం ఫ్యూడల్ ప్రభువు స్వంత ఆస్తిగా పరిగణించబడటం; సంవత్సరంలో సగభాగం తన భూమిలోనూ, మిగతా సగభాగం ప్రభుత్వాల భూమిలోను అర్ధబానిస పని చేయటం, యూరపులో ఫ్యూడల్ వ్యవస్థలో ఉన్న పద్ధతి.

సరిగ్గా ఇలాంటి పద్ధతే భారతదేశంలో ఉన్నదా అంటే లేదు. కాని అనేకానేక చర్యల ద్వారా, కాలక్రమేణ, గుప్తరాజుల పాలనానంతరం-భూమిపైన, సేద్యంచేసే రైతులపైకూడా వేర్వేరు నిష్పత్తులలో, అగ్రవర్ణాలకు-వర్ణాలకు పెత్తనం ఏర్పడ్డది. ఇది ఒక్కసారిగా జరగలేదు. కొన్ని శతాబ్దాల పరిణామంలో జరిగింది.

అశోక చక్రవర్తి ప్రవేశపెట్టిన సంస్కరణల ఫలితంగా గ్రామాలలో వ్యాపారస్తులు మాత్రమేకాక, దాదాపు అన్ని వృత్తులవారు శ్రేణులుగా, వ్యాపార సంస్థలుగా ఏర్పడి, స్వయం సంపూర్ణ గ్రామవ్యవస్థలో కొన్ని హక్కులు, కొంత రక్షణ అనుభవించసాగారు.

వర్ణం కంటె వృత్తి ప్రధానమయింది. ఏ వర్ణమైనా, జాతి ఐనా, మతం ఐనా వృత్తి ప్రాతిపదికపై సంఘాలు ఏర్పరచుకునే సాంప్రదాయం యేర్పడ్డది.

కాని వర్ణ వ్యవస్థ నశించలేదు. అంతకుముందు బౌద్ధారామాలకు గ్రామాలు దానం చేసినట్లే-శుంగ, కణ్వరాజులు, ఆ పిమ్మట గుప్తరాజుల కాలంలో బ్రాహ్మణాగ్రహారాలకు దానాలు ఇవ్వబడ్డాయి.

అగ్రహారీకులు మొదట్లో తామే వ్యవసాయం చేసుకునేవారు. క్రమేణా వారు వేదాధ్యయనం, శాస్త్ర చర్చలు, మతప్రచారం, బోధనలకు పరిమితం కాసాగారు. దాంతో ప్రతి అగ్రహారానికి ఆనుకుని మరోగ్రామాన్ని వెలి గ్రామంగా, అగ్రహారాని కివ్వడం మామూలైంది. ఆ గ్రామస్థులు

వ్యవసాయం చేసేవారు. పెత్తనం మాత్రం అగ్రహారీకులదే. భూమి అంతా అగ్రహారీకులదే.

ఇదే పద్ధతి పాలనా యంత్రాంగంలోనూ మొదలైంది. గుప్తరాజుల కాలంలో మంత్రి, సేనాపతి, మహా దండనాయక, సంధి, విగ్రహక ఇత్యాదులు ఉద్యోగులుండేవారు. వీరందరినీ ఉమ్మడిగా కుమారామాత్యులనే వారు. వీరందరికీ భూములను-కొన్ని సందర్భాలలో మొత్తం గ్రామాలను ఇచ్చేవారు.

గ్రామాలలో ఉమ్మడిగా సేవలు చేసేవారికి చాకిరీ యీనాములు, భటవృత్తి యీనాములు ఇచ్చే పద్ధతి కొంతకాలానికి మొదలైంది. అయితే ఇవి విస్తీర్ణంలో స్వల్పమైనవి. వృత్తిదారులే స్వయంగా సాగుచేసుకునేవారు. ప్రభుత్వోద్యోగులకు, బ్రాహ్మణులకు మొత్తం గ్రామాలే యిచ్చేవారు. వారు స్వయంగా సాగుచేయరు. క్రమంగా వారు ఫ్యూడల్ ప్రభువులుగా మారారు.

దాన విక్రయాది సర్వాధికారాలతో ఈ అగ్రహారాలు దత్తం చేయబడేవి. అనగా భూమిపై సర్వాధికారాలు. మరికొంతకాలానికి ఆ గ్రామంలో న్యాయవిచారణ హక్కులు సైతం వారికి లభించాయి. వారు కేంద్ర ప్రభుత్వానికి ఎట్టి పన్ను చెల్లించనక్కరలేదు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, సేనలు ఆ గ్రామాల జోలికి పోరాదు.

గ్రామాలలో స్వయం సంపూర్ణ వ్యవస్థ ఉంది. పంచాయతీ వుంది. పంచాయతీపై అధికారి ఫ్యూడల్ ప్రభువు లేక అగ్రహారీకులు. కేంద్ర ప్రభుత్వానికి ప్రమేయం లేదు.

ఈ మార్పు రావటానికి అనేక కారణాలున్నాయి. మౌర్య పాలనానంతరం, బీహార్ ప్రాంతంలోని లోహపు గనుల ఉత్పత్తి ప్రకృతి సంబంధమైన లేక సామాజిక కారణాల వలననో మందగించింది. విదేశీ వ్యాపారం ద్వారా సంపాదించిన బంగారు, వెండినాణాలను ఆయా శ్రేణుల అధిపతులు లేక కేంద్ర ప్రభుత్వం తమ వద్ద కుప్పపోసుకునేవారు. ఉద్యోగులకు నాణాలలో జీతమిస్తే తమకు అవసరమైనప్పుడు బంగారు, వెండి నాణాలు తగినంతగా ఉండవుకదా, కనుక భూమి శిస్తులో భాగం లేక అగ్రహారాలు యివ్వటం మొదలైంది.

మనుస్మృతిలో శూద్రులు దాసులు అని వుంది. అది బానిస వ్యవస్థ కాలంనాటి నియమం. మౌర్యుల నాటి కౌటిల్య అర్థశాస్త్రంలో రైతులు, ఆర్యులు అనగా స్వతంత్రులు అని వుంది. శూద్రులు, బానిసల స్థాయి నుండి విముక్తి చెంది, నాలుగో వర్ణంగా పైకెదిగారు.

శాస్త్రంలో నియమం ఉండటం వేరు, ఆచరణలో అది దేశమంతటా అమలు జరగటం వేరు.

ఇటు స్వతంత్ర రైతులు, ప్రభువుకు అర్థబానిసలుగా తయారైన రైతులు, వృత్తి పనివారలు ఒకే గ్రామంలో పక్కపక్కనే వుండేవారు. ధనికులైనవారు స్వతంత్రులు, పేదలు కట్టుబానిసలు.

మధ్యప్రదేశ్, పశ్చిమ భారతంలో ఈ కాలంలో లభించిన పెక్కు శాసనాలు, భూ ప్రభువులకు సివిల్, క్రిమినల్ అధికారాలున్నట్లు పేర్కొంటున్నాయి. రైతులు, వృత్తిపనివారు భూస్వాములకు విధేయులై ఉండవలె ననే ఆదేశాలున్నాయి.

గుప్తకాలం నాటికి బానిస వ్యవస్థ నశించింది. ఇంటిలో చాకిరీ చేయటానికి మాత్రం దాసులుండేవారు. యజమానులకు రకరకాల సేవలు చేయటం వీరి పని.

మూడో శతాబ్దినాటి ఒక పల్లవ శాసనం, భూమితోపాటు నలుగురు పాలికాపులను కూడా అగ్రహారీకునికి దానం చేసినట్లు పేర్కొంటున్నది. వీరిని అర్థబానిస లనటానికి ఎట్టి అభ్యంతరం ఉండరాదు. ఫాహియాన్ కూడా ఇలాంటి ఉదాహరణలు పేర్కొన్నాడు.

అగ్రహారీకులు కొన్ని సందర్భాలలో తమ భూములను ఇతరులకు తిరిగి కౌలుకిచ్చేవారు. అసలు యజమాని, కౌలుదారు, సాగుచేసే పాలికాపు అనే మూడు అంతరాలు ఏర్పడేవి.

ఎష్టి అనే పేరుతో వెట్టిచాకిరి ప్రస్తావన, మౌర్యుల కాలం నుండి ప్రతి శాసనంలోనూ, గ్రంథంలోనూ కనిపిస్తుంది. వెట్టిచేసే స్త్రీల పని మరీ దయనీయం. కామ సూత్రాలలోని స్త్రీల వర్ణన చూస్తే, అగ్రవర్ణాల కామ తృష్ణకు, పేద స్త్రీలు అనేక విధాలుగా గురికాబోతూ ఉండేవారని, అదంతా దాదాపు చట్టబద్ధమైనట్లుగా సాగేదని బోధపడగలదు.

సేనలు కదులుతున్నప్పుడు, గ్రామస్తులు వారికి ఉచితంగా సేవ చేయవలసిందే. వెట్టిచాకిరితోపాటు అనేక రకాల పన్నులు భరించవలసి వచ్చేది.

చేతివృత్తులవారి పరిస్థితి మరీ దయనీయం. చాకలి, మంగలి, కమ్మరి, కుమ్మరి-ఇత్యాదులు గ్రామానికి శాశ్వత బంధితులు. బాధలు పడలేక వారు పారిపోతే, చట్టరీత్యా వారిని తిరిగి తెచ్చి గ్రామసేవకు విని యోగించేవారు.

ఒకవైపు ఈ అర్ధ బానిస వ్యవస్థ, మరొకవైపు వర్ణాలు కులాలుగా మారే పరిణామం కొనసాగాయి. వివిధ కులాలవారు ఒకే వృత్తి చేసే పద్ధతి రూపాంతరం చెంది, ఒకే వృత్తివారు ఒకే కులంగా మారటం ప్రారంభమైంది. వృత్తి, కులం పర్యాయపదాలైనాయి. స్వకులస్తులనే అభి మానం, పరాయి కులస్తుల పట్ల చిన్నచూపు రెండూ పక్క పక్కనే పెరి గాయి. బౌద్ధం వెనకడుగు వేసి, వైదికమతం నూతన రూపంలో వృద్ధి ఐన కొద్దీ ఈ పరిణామం మరింత ముందుకు సాగింది.

వర్ణాలు కులాలుగా మారాయి. హూణులు, శకులు క్షత్రియులై నారు. తెగల పూజారులు బ్రాహ్మణులైనారు. బానిసలు శూద్రులైనారు; వ్యాపారస్తులు వైశ్యులైనారు. చేతివృత్తులవారు ఒక్కొక్కరు ఒక్కొక్క కులమైనారు; అదనంగా గ్రామాలకు చాకిరీచేసే అస్పృశ్యులు ఏర్పడ్డారు. అంతవరకూ అడవులలో తెగల జీవితంలో నివసించేవారు వ్యవసాయ కూలీలుగా అస్పృశ్యుల పేరులో అయిదో వర్ణమైనారు.

వర్ణసంకరం కాకుండా విధినిషేధాలు అనేకం ఉండేవి. ఐనా వర్ణ సంకరం జరుగుతూనే ఉండేది.

అస్పృశ్య స్త్రీతో సంబంధమున్న శూద్రుడు అస్పృశ్యుడౌతాడు. శూద్ర స్త్రీకి, బ్రాహ్మణ పురుషునికి గల సంతానానికి ఆస్తిలో వాటా వుండదు.

ఈ విధి నిషేధాలన్నీ భారతీయ ఫ్యూడల్ వ్యవస్థలో అంతర్భా గాలు.

ఈ వ్యవస్థ స్వరూపాన్ని గ్రహించటానికి మరొక ఆధారం కూడా ఉంది.

క్రీ॥శ॥ 3–9 శతాబ్దాల మధ్య అనగా గుప్తరాజుల కాలం నుండి ముస్లిం ప్రవేశం వరకు జ్యోతిష శాస్త్ర గ్రంథాలు అనేకం తలెత్తాయి. యవన జాతకం, వృద్ధ యవన జాతకం, బృహజ్జాతకం, లఘు జాతకం, బృహత్సంహిత ఇందులో ముఖ్యమైనవి.

ఫలానా తిథి వార నక్షత్రాలలో దాన ధర్మాలు చేస్తే పుణ్యం అని, పరలోక ప్రాప్తి అని తెలియజేయటం ఈ గ్రంథాల పని. పరలోక ప్రస్తావన మనకక్కరలేదు. దాన ధర్మాలు ఎలా చేసేవారు, ఎవరికి చేసేవారు అనేది సామాజిక చరిత్రకారునికి అవసరమయిన అంశం.

ధన, జన, సంపదలతో, సకుటుంబంగా గ్రామాలను బ్రాహ్మణులకు దానంచేసిన ఉదంతాలను ఈ గ్రంథాలు పేర్కొంటున్నాయి. జనం, కుటుంబంతో సహా దానం చేయటం ఏమిటి? భూమితోపాటు, సేద్యంచేసే రైతులను కూడా దానం చేయటం అనే కదా అర్థం.

సమస్త జన సమేత, సజనాన్, స్వప్రజాయుం, ప్రజాయుక్త, ఆజ్ఞా శ్రవణ, విధేయభూత–అని బహు రూపాలలో ఉన్న మాటలకు, అర్ధ బానిసలతో సహా, వెట్టి చాకిరీచేసే రైతులు, వృత్తిపనివారలతో సహా అని తప్ప మరో అర్థం చెప్పజాలము.

ఈ పద్ధతి బౌద్ధ ఆరామాలతోనూ వుంది. మహాయానం వృద్ధి పొందినమీదట, హిందూ బౌద్ధమతాల వ్యత్యాసం చాలా తగ్గింది. బుద్ధ ఘోషుని పహాసుపిన జాతకంలోను ఇలాంటి ప్రస్తావనలున్నాయి. పొలం దున్నేవారు, బట్టలు నేసేవారు, పశువులను మేపేవారు, కల్లు, సారాలు తయారుచేసేవారు, అని వివిధ వృత్తులవారిని పేరు పేరునా పేర్కొని, వీరందరితో సహా భూములను రాజులు ఆరామాలకు దానం చేసినట్లు బుద్ధఘోషుడు పేర్కొన్నాడు. నలందా విశ్వవిద్యాలయానికి ఇట్టి భూఖండాలు, గ్రామాలు అపారంగా వుండేవి. ఆ విశ్వవిద్యాలయాలలో, బౌద్ధ సూత్రాలతోపాటు, వేద శాస్త్ర పురాణాల అధ్యయనమూ సాగేది.

దాస, దాసి, ప్రేష్య, కర్మకార, భృతక అని అనేక పేర్లు కనిపిస్తాయి. దాస, దాసి అంటే బానిసలు, కర్మకార అంటే వృత్తిపనివారు,

భృతక అంటే గృహసేవకుడు. ప్రైష్య అంటే స్వేచ్ఛను కోల్పో
రైతు. ఆదునిక పరిభాషలో అర్థ బానిస లేక కట్టుబానిస.

మనుస్మృతికి వ్యాఖ్య వ్రాసిన భరూచి పై తరగతుల వారినం
బలప్రయోగం ద్వారానైనా గ్రామానికి అంటిపెట్టి వుంచాలని నిర్దేశించ
ఆ తర్వాత రెండు శతాబ్దాలకు ఉద్భవించి, వ్యాఖ్య వ్రాసిన మేధ
బలప్రయోగం అక్కరలేదు, వారి ప్రయోజనాల దృష్ట్యానే వార
తమ-తమ కులవృత్తులకు కట్టుబడి వుంటారు అని పేర్కొన్నాడు.

భరూచి 7వ శతాబ్దంవాడు. మేధాతిది 9వ శతాబ్దంవాడు.

వెట్టిచాకిరి చేసేవారిని విష్టికారులని, రుణ విముక్తి కొరకు
బానిసలైన వారిని రుణవాన్ అని పేర్కొన్నారు.

మరో ఉదాహరణ చూద్దాం. సార్థ, సార్థవాహ అనే పదాలు వా
రస్తులకు పర్యాయ పదాలు. వీటితోపాటు భోగి, మహాభోగి, భోగవతి
పదాలు విరివిగా కనిపిస్తాయి. కావ్యాలలో ఐతే ఇవి అతిశయోక్తుల
వచ్చు. దర్మశాస్త్రాలలో వీటి ప్రయోగాన్ని అలా త్రోసివేయలేము.
వారికి గల ధన, జన, భూసంపద ననుసరించి ఏర్పడిన అంతరాలను
తెలియజేస్తాయి. ఫ్యూడల్ శ్రేణి పరంపర కివి పర్యాయ పదాలు.

భారతదేశంలో క్రీ॥శ॥ 3వ శతాబ్దితో ప్రారంభమై దాదాపు బ్రి
వారి రాక వరకు ఈ ఫ్యూడల్ వ్యవస్థ ఏదో రూపంలో కొనసాగుత
వుంది.

దేశమంతా ఒకే రీతిలో ఇది ఉన్నదని కాదు. మత, సాంఘిక
కీయ కల్లోలాలు జరిగిన సందర్భాలలో, ఈ వ్యవస్థ కాఠిన్యత తగ్గేది.

బౌద్ధ ఆరామాలకు దానమివ్వబడిన గ్రామాలలో, కుల విభ
తారతమ్యం అంతగా వుండేది కాదు. కరుణ ప్రధానమైన బౌద్ధం ప్ర
కత అది. బ్రాహ్మణాగ్రహారాలూ, హిందూ రాజుల, ప్రభువుల, సా
తుల అధీనంలోని గ్రామాలలో కుల నిబంధనలు అతి కఠినంగా వుండే

వీరశైవ ఉద్యమం, జైన బ్రాహ్మణ అగ్రహార వ్యవస్థపై రైత
వ్యవసాయ కూలీల మతపరమైన తిరుగుబాటు, కన్నడ దేశంలో హెచ
గాను, ఆంధ్ర, మహారాష్ట్రలలో కొంతవరకు కుల కాఠిన్యతను తగ్గి
పై కులాలు కిందికి, కింది కులాలు పైకి మారే ఆరోహణ అవరోహ

క్రమానికి త్రోవ తీసింది. 15, 16 శతాబ్దాలలో ఉత్తరాదిన పుట్టిన భక్తి ఉద్యమాలన్నీ ఏదో మేరకు ఈ పని చేశాయి.

ముస్లింల రాకతో పశ్చిమ భారతంలో పీడిత ప్రజలు పెద్దఎత్తున ఇస్లాం స్వీకరించారు. పాలస్తీనా రాజుల పాలన తర్వాత, బెంగాల్, ఢిల్లీ తుగ్లక్ రాజుల పాలనలోకి రాగానే, అంతవరకు బౌద్ధులుగా ఉన్న లక్ష లాది ప్రజలు ఒక్కుమ్మడి మహమ్మదీయులైనారు.

9వ శతాబ్దికి పూర్వం ఇట్టి మతోద్యమాలు లేవు. పరిస్థితులకు లొంగి, ఇది మన పూర్వజన్మ కర్మ అని సరిపెట్టుకోవటం తప్ప మరో మార్గం లేదు. ఆ కాలంలోనే భగవద్గీతలోని కర్మవాదం, పూర్వ మీమాంస, అద్వైత ధోరణులు ఒకవైపున; వజ్రయాన, కాపాలిక, శాక్తే యాది తాంత్రిక ధోరణులు మరొకవైపున వ్యాపించాయి.

భారత ప్రజా జీవిత చరిత్రలో ఇది అంధకార యుగం.

# హర్షవర్ధనుడు : నలందా

గుప్తరాజ్యం క్రీ॥ శ॥ 544లో అంతమైంది. హర్షవర్ధనుని రాజ్య క్రీ॥శ॥ 606లో ప్రారంభమైంది. మధ్య అర్థశతాబ్ది గడిచింది. ఈకాలం అరాచకం తాండవించినట్లు ఇంతవరకూ చరిత్రకారులు భావించేవా తీరా సరిశీలిస్తే అలాంటిదేమీ లేదని, ఒకే రాజ్యం ఉత్తర హిందూదే స్నంతా పరిపాలించటానికి బదులు మూడు రాజ్యాలు మూడు ప్రాంతాల పరిపాలన సాగించాయని బోధపడుతుంది. ఒక రాజ్యం పతనమైనంద తప్పనిసరిగా అరాచకం రానక్కరలేదు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ, పరి లనా వ్యవస్థ, వర్తక వ్యాపారాలు సుస్థిరంగా సాగుతూ ఉంటే కొద్దిక పాటు కేంద్ర పరిపాలన అంటూ లేకపోయినా సమాజం మామూలుగ నడక కొనసాగించగలదు.

ఈ అర్థశతాబ్దిలో కొన్ని పరిణామాలు ప్రారంభమైనాయి. వా ఫలితం తత్కాలానికి కనిపించకపోయినా హర్షవర్ధనుని రాజ్య పతనా తరం క్రమంగా కనిపించసాగింది.

అరబ్బులు భారతదేశంలో గుజరాత్ తీరంలో అడుగుపెట్ట మొదటి పరిణామం. బౌద్ధ - హిందూమతాలు అవినాభావంగా పెనవేసు పోయి, శైవ, వైష్ణవ శాఖలుగా రాజ్యాలు, ప్రజలు చీలిపోవటం రెండో ణామం. ఈ అనైక్యత నాధారంగా చేసుకుని మహమ్మదీయ ఆక్రమణ వాతావరణం అనుకూలం కావడం మూడో పరిణామం.

గుప్తరాజ్య పతనానంతరం కూడా వింధ్య ప్రాంతంలో వాకా రాజులు పరిపాలన సాగిస్తూనే వున్నారు. పశ్చిమోత్తర భారతం మాత్ర హూణరాజు తోరమానుని అధీనంలోకి పోయింది. ఆపాటికే తోరమాను హిందూ రాజైనాడు. అతని కొడుకు మిహిరగులుడు అతిక్రూరుడైన ని

కుళ చక్రవర్తి. ఎంత క్రూరుడయినా ఇతని దండయాత్రలను గుప్తవంశీ యులు ఓడించగలిగారు. మాళ్వప్రాంతం మాత్రమే మిహిరగులుని నిరం కుశత్వానికి పూర్తిగా గురైన ప్రాంతం.

శక, యవన, పహ్లవ, హూణాది తెగల దండయాత్రల కన్నిటికీ పదే పదే గురైన ప్రాంతం మాళ్వ. ఇది రాజస్థాన్‌కు ఆగ్నేయంగా ప్రస్తుతం అళ్వార్ ప్రాంతంలో వుంది.

మగధ రాజ్య విస్తృతి తగ్గినా గుప్తవంశీయులు కొందరు అక్కడ రిపాలిస్తూనే వున్నారు. పాటలీపుత్రం వారి రాజధానిగానే వున్నది. రిలో ఒకడయిన బాలాదిత్యుడు, నలంద విశ్వవిద్యాలయ నిర్మాత.

## కనోజ్

పాటలీపుత్రం ఖ్యాతి తగ్గి, కనోజ్ ప్రశస్తికి వచ్చింది. ముఖారి జులు అక్కడ పరిపాలించారు. గంగానదీ లోయలో హెచ్చు ప్రాంతం రి ఆధీనంలో వుంది.

థానేశ్వరం ఒక ప్రముఖ రాజకీయ కేంద్రంగా రూపొందసాగింది. ంజాబ్‌లో కురుక్షేత్రం సమీపంలోని నగరమది.

హర్షవర్ధనుని తాత ప్రభాకవర్ధనుడు. అంతకుముందు వంశక్ర గన్ని గురించి ఏమీ తెలియదు. వీరు వైశ్యులని, భుజబలం ద్వారా అధి రం స్వీకరించి రాజ్యాధిపతులయినారని హూయాన్‌త్సాంగ్ రచనల ్వారా తెలుస్తున్నది.

ప్రభాకవర్ధనుని కుమారుడు రాజ్యవర్ధనుడు. కుమార్తె రాజశ్రీ. నోజ్ పాలించే ముఖారిరాజు గ్రహవర్మ. రాజశ్రీ భర్త.

గౌడరాజయిన శశాంకుడు, గ్రహవర్మను వధించి, రాజశ్రీని ర్బంధించాడు. ఈ అవమానానికి ప్రతీకారం చేసేందుకు, తనచెల్లెలు చెర డిపించేందుకు, రాజ్యవర్ధనుడు పెద్ద సైన్యంతో కనోజ్‌వైపు నడిచాడు. గమోపాయంద్వారా, గౌడరాజు శశాంకుడు రాజ్యవర్ధనుని వధించాడు. జశ్రీ ఏదో విధంగా నిర్బంధం నుండి తప్పించుకుని,బౌద్ధ సన్యాసినిగా గరి వింధ్య పర్వతాలకు పారిపోయింది.

ఈ విషాద పరిస్థితులలో హర్షవర్ధనుడు క్రీ.శ. 606 లో థానేశ్వ సింహాసనం అధిష్టించాడు.

బాణుడు రచించిన హర్షచరిత్ర, హూయాన్‌త్సాంగ్ రచన హర్షుడు స్వయంగా రచించిన నాగానందం, రత్నావళి, ప్రియదర్శిక నా కాలు ఆనాటి చరిత్రను తెలుసుకునేందుకు తోడ్పడే గ్రంథాలు. అన్ని గ్రంథాలలో బాణుని హర్షచరిత్ర ప్రధానమైంది.

యావద్భారతాన్ని జయించడానికి హర్షుడు సంకల్పించాడు. 5 వే ఏనుగులు, 20 వేల గుర్రాలు, 50 వేల కాల్బలంతో దండయాత్ర ప్రా భించాడు. పశ్చిమోత్తరంలోని హూణులను ఓడించాడు.

సింధురాజ్యాన్ని పాదాక్రాంతం చేసుకున్నాడు. గాంధార రాజ్య నిర్జించాడు. మాళ్వరాజ్యాన్ని ఆక్రమించాడు. లాటరాజును ఓడించాడు.

ఆ పిమ్మట కనోజ్‌పై దండయాత్ర నడిపాడు. అస్సాంలో ప్రాగ్జోతిష పురాధిపతి హంసవేగుడు ముందుగానే రాజీపడ్డాడు. గౌడరా శశాంకుని ఓడించి కనోజ్‌ని స్వాధీనం చేసుకున్నాడు. థానేశ్వర్ ను కనోజ్‌కు హర్షుడు తన రాజధానిని మార్చుకున్నాడా అని కూడా సం హించవలసి ఉంది. ఏమంటే హర్షుని ఆస్థానంలో నివసించిన చైనా యా కుడు హూయాన్‌త్సాంగ్ పదే పదే, హర్షుడు కనోజ్ పాలకుడనే చెబు వచ్చాడు. బెంగాల్ హర్షుని పాలనలోకి వచ్చినట్లు తోచదు. కనోజ్‌ను పారిపోయిన శశాంకుడు భాగీరథి నది తూర్పు ప్రాంతాన్ని చాలా కాల స్వతంత్ర రాజుగానే పరిపాలించాడు.

## రాజ్య విస్తరణ

పిమ్మట హర్షుడు దక్షిణ దిశకు మరలాడు. వింధ్య పర్వతాల దాటాడు. బాదామి రాజయిన పులకేశితో యుద్ధంలో ఓడిపోయాడు. దాం హర్షుని దండయాత్రలు ముగిశాయి. దక్షిణ ప్రాంతానికంతా పుల రాజని, ఉత్తర ప్రాంతానికి హర్షుడు చక్రవర్తి అని ఉభయులూ ఒప్పంద చేసుకున్నారు. కళింగ యుద్ధానంతరం అశోకుడు రాజ్య విస్తరణ కాం విసర్జించినట్లే పులకేశి యుద్ధం పిమ్మట, హర్షుడు సైన్యాలను నడు లేదు. పరిపాలనపై కేంద్రీకరించాడు.

అశోకుని కళింగయుద్ధం అతి ఘోరంగా జరిగినట్లే హర్షుని రాజ్య విస్తరణా జరిగింది. ఎదురుతిరిగిన రాజులనేగాక మతాధిపతులను కూడా విశ్లేషంగా ఓడించాడు. ఆ సందర్భంలో అనేక హిందూ దేవాలయాలను ధ్వంసంచేసి అందులోని ధనాన్ని స్వాధీనం చేసుకున్నాడు.

పులకేశిచే ఓటమి తర్వాతనే హర్షుని విధానం మారింది. బహుశా ఈ మార్పును ప్రస్ఫుటం చేసేందుకు కాబోలు ఐదేండ్ల కొకసారి తన వ్యక్తిగత ఆస్తిని భిక్షువులకు, బ్రాహ్మణులకు దానం చేసేవాడు.

హర్షవర్ధనుడు బౌద్ధ మతాన్ని గాఢంగా అభిమానించాడు. అందు మహాయాన బౌద్ధం హిందూ మతానికి, దీనికి తేడాలేదు. బుద్ధుని ప్రక్కనే శివునికూడా హర్షుడు పూజించాడు. బౌద్ధుడైన హ్యూయాన్ త్సాంగ్, శివభక్తుడయిన బాణుడు ఉభయులూ హర్షుని ఆస్థానంలో సమాన గౌరవం పొందారు.

హిమాలయాలనుండి వింధ్య వరకు, అస్సాంనుండి కాశ్మీర్‌వరకు హర్షుని రాజ్యం విస్తరించింది. అశోకుని అడుగుజాడలలో హర్షుడు తన పరిపాలనను సాగించాడు. రాజ్యంలో ఆ మూల నుండి ఈ మూలకు నిరంతరం సంచారంచేస్తూ వుండేవాడు. ప్రతి ఐదేండ్లకు ఒకసారి కనోజ్‌లో సర్వమత సమ్మేళనం జరిగేది.

ఈ మత సమ్మేళనంలో బోధిసత్వునిపట్ల హర్షుడు ప్రత్యేకించి అభిమానం చూపేవాడు. ఇది సహించని శైవులు కొందరు హర్షుని హత్య చేయటానికి ప్రయత్నించారు. కుట్ర బైటపడి 500 మంది శైవబ్రాహ్మణులు దేశ బహిష్కరణ పొందారు.

## సాహితీ పోషణ

హర్షుడు గొప్ప సాహితీప్రియుడు. ఇతని ఆస్థానంలో బాణుడు, మయూర, హరదత్త, జయసేన తదితర మహాకవులు, రచయితలు వుండేవారు. బాణోచ్ఛిష్టం జగత్సర్వం అను ప్రఖ్యాతి పొందిన బాణుని విశిష్ట రచన కాదంబరి. నాటికీ, నేటికీ సంస్కృత గద్యకావ్యాలలో కాదంబరికి సాటిలేదు. ఈ కావ్య వృత్తాంతమంతా కాశ్మీర్‌లో జరిగింది.

హర్షుడు స్వయంగారచించిన నాటకాలలో నాగానందం అతి ప్రసిద్ధి

చెందినది. జీమూతవాహనుని గాథ ఇది. ప్రతినిత్యమూ ఒక మహాసర్పాన్ని భుజించే జటాయువుకు తనను తాను ఆహారంగా అర్పించుకుని నాగు ప్రాణాన్ని కాపాడి, జటాయువులో హృదయ పరివర్తన తెచ్చిన జీమూత వాహనుని కథ బౌద్ధ జాతకకథలలోని వృత్తాంతం. నాగానందం రూపం హర్షుడు రచించాడు. అతని బౌద్ధాభిమానానికి ఈ నాటకం ఒక తార్కాణం.

హర్షవర్ధనుడు క్రీ॥శ॥ 647లో చనిపోయాడు. దాంతో ఆ వంశం అంతరించింది.

హర్షుని ఆస్థానంలో దీర్ఘకాలం ఉన్న చైనా యాత్రికుడు హ్యూ త్సాంగ్. ఇతడు పశ్చిమోత్తరంగుండా భారతదేశం ప్రవేశించాడు. కాశ్మీ చూసి సియాల్‌కోట, జలంధర్‌ల మీదుగా కనోజ్ చేరుకున్నాడు. హర్ష సన్మానాలు అందుకుని, ప్రయాగ, కాశీ బుద్ధగయలు దర్శించాడు. అక్క వెళ్ళి బెంగాల్ వచ్చి, ఒరిస్సామీదుగా ఆంధ్రలో పర్యటించి నాగా కొండను, శ్రీపర్వతాన్ని చూసి కంచి వెళ్ళాడు. పిమ్మట మైసూరుమీదు మహారాష్ట్ర వెళ్ళి, చాళుక్య రాజధాని వాతాపి చూశాడు. నలంద చే కున్నాడు. దీర్ఘకాలం శీలభద్రుడను బౌద్ధ పండితునివద్ద విద్యాభ్యాసం పశ్చిమోత్తర మార్గాన పామీర్ పీఠభూమి మీదుగా చైనా వెళ్ళాడు.

తనతోపాటు 150 రకాల బుద్ధుని అస్థికలు, 700 బౌద్ధ తాళ గ్రంథాలు, ఇరవై గుర్రాలమీద హ్యూన్‌త్సాంగ్ చైనా చేరవేసినట్లు తె స్తున్నది.

హర్షుని కాలం అనగానే ప్రతి ఒక్కరికీ నలంద విశ్వవిద్యాలయ గుర్తుకు వస్తుంది

అనాదిగా భారతదేశంలో చాలా విశ్వవిద్యాలయాలుండేవి. అలె దర్ దండయాత్రనాటికే తక్షశిల ప్రసిద్ధి చెందింది. ఉజ్జయిని మరొక దక్షిణాన నాగార్జునకొండ విశ్వవిద్యాలయం క్రీ॥శ॥ 200 ప్రాంతం అభివృద్ధి చెందింది. కాని అన్ని భారతీయ విశ్వవిద్యాలయాలలోకి నలం శిరోన్నతమంటే అతిశయోక్తి కాదు. అట్టి ఖ్యాతి హర్షుని కాలమ ప్రాప్తించింది.

హర్షునికంటె ఒక శతాబ్ది ముందే, గుప్తరాజులలో ఆఖరువా బాలాదిత్యుడు నలందా విశ్వవిద్యాలయముకు ప్రారంభం చేశాడు.

# అంతర్జాతీయ విద్యాకేంద్రం

"శుద్ధోధన పుత్రుడైన గౌతమ బుద్ధుని గౌరవార్థం ఒక గొప్ప దేవాలయాన్ని బాలాదిత్యుడు నిర్మించాడు. ఇది కైలాస పర్వతాన్నిమించి వుండాలని అతని ఆకాంక్ష", అని హ్యూన్‌త్సాంగ్ వ్రాస్తున్నాడు.

ఆ మహా శిఖరాన్ని శిథిలావస్థలో యీనాటికీ యాత్రికులు నలందలో చూడగలరు.

బాలాదిత్యుని పిమ్మట ఉత్తరాదిని పరిపాలించిన రాజులందరూ నలందా విశ్వవిద్యాలయాన్ని ఆదరిస్తూనే వచ్చారు. హర్షవర్ధనుడు యిట్టి దాతలలో అగ్రగణ్యుడు.

10 వేలమందికి పైగా విద్యార్థులు ఇక్కడ చదువుకునే అవకాశ ముంది. దేశదేశాలనుండి విద్యార్థులు పండితులు ఇక్కడ చేరేవారు. అదొక అంతర్జాతీయ విశ్వవిద్యాలయం. బౌద్ధ తత్వ శాస్త్రంతోపాటు, సాంఖ్య, వైశేషిక, యోగ, తర్క మీమాంసాది దర్శన శాస్త్రాలన్నిటికీ యిక్కడ ఆచార్య పీఠాలున్నవి. వ్యాకరణానికి ప్రత్యేక ప్రాధాన్యముండేది.

నలందా విశ్వవిద్యాలయ ద్వారపాలకులు సైతం మహాపండితులు. విద్యార్థులను మొదట పరీక్ష చేసేది వీరే. వీరి పరీక్షలో నెగ్గితేనే ప్రవేశం. రాత్రింబగళ్ళు నలందా విద్యాలయం వాద ప్రతివాదాలతో, చర్చలతో ప్రతిధ్వనిస్తూ వుండేది.

బౌద్ధధర్మానికి యిక్కడ సహజంగా అగ్రస్థానముండేది. కాగా వేదశాస్త్రాల అధ్యయనం కూడా జరిగేది. విశ్వవిద్యాలయ ఉపాధ్యాయు లందరూ మహాయాన బౌద్ధులే. స్థిరమత, ధర్మపాల, వసుబంధు, శీల భద్ర-వంటి మహాపండితులు వీరిలో ఉన్నారు.

క్రీ॥ శ॥ 200లో జీవించిన నాగార్జునుని రచనలు అనేకం నలందాలో సురక్షితంగా కాపాడబడి, పిమ్మట టిబెట్టు చేరుకున్నవి.

ఇక్కడ ఎనిమిది కళాశాలలుండేవి. సుమిత్రా పరిపాలకుడు, బల పుత్రదేవుడు నిర్మించిన కళాశాల ఒకటి. మూడు మహా గ్రంథాలయా లుండేవి. రత్నసాగర, రత్నోదధి, రత్నరంజక అని వాని పేర్లు. చైనా,

కొరియా, సుమిత్రా, జావా, సింహళ, మధ్యాసియాల నుండి వేలాది విద్యార్థులు ఇక్కడకు వచ్చేవారు.

హర్షవర్ధనుని మరణానంతరం ఉత్తర హిందూస్థానంలో చిన్న రాజ్యాలు తలయెత్తసాగాయి.

యశోవర్మ కొంతకాలం కనోజ్‌ను పరిపాలించాడు. క్రీ॥శ॥793లో కాశ్మీర్ లలితాపీడ ముక్తాదిత్యుని చేతిలో యశోవర్మ ఓడిపోయినాడు. యశోవర్మ ఆస్థానకవి భవభూతి. వాక్పతిరాజు అను ప్రాకృతకవి కూడా ఇతని ఆస్థానములోనివాడు.

## భవభూతి

భవభూతికి సంస్కృత సాహిత్యంలో ప్రత్యేక స్థానమున్నది.

ఇతని మాతృదేశం దక్షిణ బీరార్. అనగా ఆంధ్రప్రదేశ్ ఉత్తర భాగం. ఇతను ఆంధ్రుడని కూడా ప్రతీతి. యశోవర్మ ఆస్థానంలో చేరి, మహావీర చరిత్ర, ఉత్తర రామచరిత్ర, మాలతీ మాధవం అను మూడు నాటకాలు వ్రాశాడు. మొదటి రెండు రామాయణ గాథలు, మూడోది బౌద్ధ భిక్షువుల ప్రమేయం హెచ్చుగా ఉన్న నాటకం.

కరుణ రసాన్ని తన నాటకాలకు ఆలంబన చేసుకోవటం, భవభూతి ప్రత్యేకత. "ఏకోరసః కరుణఏవ" అని ప్రవచించినవాడు. సమకాలికులు తన రచనలను మెచ్చకపోయినా, "కాలోహ్యాయం నిరవధిః విపులాచ పృథ్వీ" అని భవిష్యత్తుపై విశ్వాసంతో రచన సాగించిన దీర్ఘదర్శి "ఉత్తరే రామచరితే భవభూతిర్వి శిష్యతి" అని పరిగణనను పొందినవాడు.

ఇతని రచనా శిల్పంపైన, సాహిత్యంపైన బౌద్ధ సంస్కృతీ మూలాధారమైన కరుణ మానవత్వాల ప్రభావం ప్రధానంగా కనిపిస్తాయి.

ముస్లిములు మొట్టమొదటగా క్రీ॥శ॥ 726లో సింధులో అడుగు పెట్టి మార్వార్ ఆక్రమించుకున్నారు. నాటినుండి గుజరాత్ రక్షణ, దేశ రక్షణకు కీలకమైంది. ముస్లిం దండయాత్రలను మొట్టమొదట ప్రతిఘటించి నిర్జించిన రాజులు ప్రతీహార వంశస్థులైనారు. ప్రతీహార అనగా ద్వారపాలకులు.

ఈ వంశానికి చెందిన నాగభట్టు ముస్లింలను పారద్రోలి, గుజరాత్‌ను, మార్వార్‌ను తిరిగి తన అధీనంలోకి తెచ్చుకున్నాడు. క్రీ॥శ॥ 788లో వత్సరాజు యీ ప్రాంతాన్ని పరిపాలించాడు. ఆ పిమ్మట రెండవ నాగభట్టు పరమ భట్టారక మహా రాజాధిరాజ, పరమేశ్వర బిరుదులు ధరించి, గుజరాత్‌ను మాత్రమేకాక మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్‌లకు విస్తరించి కనోజ్ రాజధానిగా పరిపాలించాడు. ఆదే సమయంలో బెంగాల్‌లో పాలరాజులు అధికారంలోకి వచ్చారు.

పంజాబ్, రాజపుటానా, మాల్వా, గుజరాత్, గంగానది లోయ ప్రాంతమంతా ప్రతీహారుల రాజ్యం. అస్సాం, బెంగాల్‌లు పాలరాజుల ప్రాంతం. ఉత్తర హిందూస్థానమంతా ఒకేరాజు పరిపాలన క్రింద ఉండే రోజులు. హర్షవర్ధనునితోనే అంతరించాయి.

నాగభట్టు వంశస్థుడైన మిహిరభోజుడు క్రీ॥శ॥ 835లో పరిపాలించాడు. ఆదేకాలంలో వింధ్య ప్రాంతం, దక్కన్ పీఠభూమి రాష్ట్రకూట రాజుల పాలనలో ఉండేది.

# పల్లవ, చాళుక్య, రాష్ట్రకూట సంఘర్షణలు

దక్షిణాపథంలో హెచ్చు భాగాన్ని పరిపాలించిన శాతవాహన రాజ్యం క్రీ॥శ॥ 213లో అంతమైంది.

పిమ్మట వివిధ ప్రాంతాలలో వేర్వేరు చిన్న చిన్న రాజ్యాలు తల ఎత్తాయి.

శాతవాహనుల రాజధాని ధరణికోట ప్రాంతంలో ఇక్ష్వాకు రాజులు బయలుదేరి నాగార్జునకొండ వద్ద విజయపురి రాజధానిగా 50 ఏండ్లు పరిపాలించారు. వీరి రాజ్యం కృష్ణాతీరానికి మాత్రమే పరిమితమైంది. విజయపురిలో చరిత్ర ప్రసిద్ధమైన బౌద్ధ స్తూపాలు కట్టించిన ఘనత వీరిది. ఈ వంశంలో రాజులు ముగ్గురు వాశిష్టీ పుత్ర శాంతమూలుడు, మాఠరీపుత్ర వీరపురుషదత్తుడు, బహుబలశాంతిమూలుడు. రాజులందరూ హిందువులు, రాణులందరూ బౌద్ధులు. రెండవరాజు మాఠరీపుత్ర పురుషదత్తుడు వీర బౌద్ధుడు, శైవద్వేషి.

దక్షిణాపథంపై ఈ రాజుల ప్రభావం పెద్దగా లేకపోయినా ఆంధ్రుల చరిత్రలో వీరికొక ప్రత్యేకత ఉంది. శాతవాహనుల బౌద్ధాభిమానాన్ని కొనసాగిస్తూ విజయపురి నాగార్జునకొండ ప్రాంతాలలో అపూర్వ కళాఖండాలు సృష్టిచేసింది వీరు గనుక.

ఇక్ష్వాకుల తర్వాత కృష్ణాజిల్లా కోడూరులో బృహత్పలాయన రాజులు, నర్సరావుపేట చేజెర్ల కేంద్రంగా ఆనంద గోత్రికులు పశ్చిమ గోదావరిజిల్లా వేంగి రాజధానిగా సాలంకాయనులు, నల్లగొండజిల్లా కేంద్రంగా విష్ణుకుండినులు, పిఠాపురం ప్రాంతంలో కళింగరాజులు పరిపా

లించారు. బౌద్ధాన్ని అణచివేసిన బ్రాహ్మణ మతాన్ని పునరుద్ధరించటం వీరందరి ప్రత్యేకత. విష్ణుకుండిన రాజుల కాలంలోనే విజయవాడ దుర్గ గుడి ఏర్పడినట్లు ప్రతీతి.

శాతవాహన సామంతులయిన పల్లవులు కంచిలో స్వతంత్రరాజులై నాలుగు శతాబ్దాలకు పైగా పాలించారు. కృష్ణానది దక్షిణ ప్రాంతమంతా వీరి అధీనంలోనే ఉండేది. మధురను పాలించే పాండ్యరాజులకు, వీరికి చాలాకాలం యుద్ధాలు జరిగాయి. పాండ్యులు పల్లవులకు లొంగినట్లు తోస్తున్నది.

## మిశ్రమ సంస్కృతి

పల్లవులు ఏ ప్రాంతంవారు అని కొంత మీమాంస ఉంది. సంగం రాజులవలె, వీరి శాసనాలు తమిళంలో లేవు. మొదట్లో ప్రాకృతంలోనూ, ఆ తర్వాత సంస్కృతంలోనూ ఉన్నాయి. ఇది శాతవాహన సాంప్రదాయం. శాతవాహనుల కాలంలో ఉత్తరాదినుండి వలస వచ్చి దక్షిణాది తెగలతో కలిసిపోయినవారై ఉండవచ్చు. వింధ్య ప్రాంతాన్ని పాలించిన వాకాటకులు, పల్లవులు ఉభయులూ ఒకే భారద్వాజస వంశస్థులని కె. పి. జయస్వాల్ సిద్ధాంతం.

అశోకుని శాసనాలలో దపులింద అను పేరు రూపాంతరం చెంది పలాదగా మారి తర్వాత పల్లవ ఐందని, కనుక వీరు ప్రాచీన తమిళులేనని ఒకవాదం చూడగా జయస్వాల్‌గారి సిద్ధాంతమే సమంజసంగా తోస్తున్నది.

పల్లవ వంశ స్థాపకుడు వీరకూర్చవర్మ. ఈ వంశంలో 36 గురు రాజులు పరిపాలించారు. క్రీ॥శ॥ 350-575 సం॥ల మధ్య పరిపాలించిన సింహగోపుడు సముద్రగుప్తుని దండయాత్రకు గురై ఓడిపోయిన రాజు.

క్రీ॥శ॥ 625-642 సం॥ల మధ్య వీరనరసింహవర్మ అను రాజు పరిపాలించాడు. పశ్చిమ చాళుక్య రాజధాని బాదామిపై ఇతడు దాడిచేసి హర్షవర్ధనుని దక్షిణ దండయాత్రను నిరోధించిన రెండవ పులకేశిని ఓడించాడు. దక్షిణాన కంచి ప్రముఖ కేంద్రమైనట్లే, మహారాష్ట్రలో బాదామి మరొక ప్రముఖ రాజధాని. పల్లవ చాళుక్య రాజుల మధ్య నిరంతరం యుద్ధాలు జరుగుతూనే వుండేవి.

వీరనరసింహవర్మకు మరొక పేరు మహామల్లుడు. ఇతను నిర్మించినదే మహామల్లపురం, నేటి మహాబలిపురం. ఇక్కడి శిల్పాలు జగత్ప్రసిద్ధమైనవి. ఒకే శిలనుండి దేవాలయాలను, పెద్ద విగ్రహాలను అత్యంత మనోహరంగా జీవకళ ఉట్టిపడేట్లు చెక్కిన నైపుణ్యాన్ని మహాబలిపురంలో చూడగలము.

పల్లవరాజులు గొప్ప సాహిత్య పోషకులు. స్వయంగా కవులు. నరసింహవర్మ తండ్రి మొదటి మహేంద్రవర్మ. మత్త విలాస ప్రహసనం వ్రాసి శైవ, బౌద్ధ సన్యాసుల, సన్యాసినుల అవినీతిని బహిర్గతం చేసినకవి. కిరాతార్జునీయం వ్రాసిన భారవి ఇతని ఆస్థానంలోనివాడు.దశకుమారచరిత్ర వ్రాసిన దండి క్రీ॥శ॥ 695-722ల మధ్య పరిపాలించిన పల్లవ రాజసింహుని ఆస్థానంలోనివాడు. భాసనాటకాలుగా నేడు వాడుకలో వున్న భారత రామాయణ గాథలన్నింటిలో ప్రస్తావితుడైన రాజసింహుడు ఇతనే అని ఒక వాదన వుంది. కానీ ఈ వాదన విశ్వసనీయం కాదు. భాసనాటకాలు చాలా ప్రాచీనమైనవి. క్రీ॥శ॥ 2వ శతాబ్దివాడు భాసుడు. క్రీ॥శ॥ 790లో పల్లవ వంశం అంతమైంది. పశ్చిమ చాళుక్య రాజైన రెండవ విక్రమాదిత్యుడు కంచిని ఆక్రమించి పల్లవ వంశాన్ని అంతం చేశాడు.

## మహారాష్ట్ర ప్రాంతంలో

కంచిలో పల్లవులు పాలిస్తున్న కాలంలోనే మహారాష్ట్రలోని బాదామి రాజధానిగా చాళుక్యులు పాలించసాగారు.

కన్నడ దేశస్థులైన వీరు స్వయంప్రతిభ ద్వారా రాజ్యస్థాపన చేసి, బ్రాహ్మణ మతాన్ని అభిమానించి, మూడు శతాబ్దాల కాలం మహారాష్ట్రను పరిపాలించారు. శాతవాహన రాజ్యం అంతమై చాళుక్యరాజ్యం ఏర్పడిన క్రీ॥శ॥ 555 వరకు మహారాష్ట్ర, కన్నడ ప్రాంతాలలో స్థానిక రాజులు పరిపాలించేవారు. కదంబులు, రాష్ట్రకూటులు వీరిలో ప్రముఖులు.

బాదామి చాళుక్యులు విస్తరించి మూడు ఉపశాఖలుగా చీలిపోయారు. వేంగిని పాలించిన తూర్పు చాళుక్యులు, వేములవాడ చాళుక్యులు, కళ్యాణి చాళుక్యులు.

బాదామి చాళుక్యుల మూలపురుషుడు జయసింహుడు. ఈ రాజు

లందరూ పృథ్వీవల్లభ అనే బిరుదు ధరించారు. చాళుక్య వంశస్థులందరూ వరాహలాంఛనులు, వైష్ణవ మతాభిమానులు.

జయసింహుని కుమారుడు రణరంగడు. ఆతని కుమారుడు మొదటి పులకేశి. ఇతడే చాళుక్యవంశంలో ప్రసిద్ధుడైన మొట్టమొదటి స్వతంత్ర పరిపాలకుడు. ఇతనికి సత్యాశ్రయ పులకేశి అను బిరుదు ఉంది. అశ్వమేధం, పౌండరీకం వంటి అనేక యజ్ఞాలు చేశాడు. ఇతని రాజధాని బాదామి. బీజపూర్ జిల్లాలో ఉంది. బాదామినే హతాపి అని కూడా అంటారు.

పులకేశి కుమారుడు మొదటి కృతవర్మ. ఇతడు చాళుక్య రాజ్యాన్ని మహారాష్ట్ర ఉత్తర దక్షిణ ప్రాంతాలకు విస్తరించాడు. కన్నడ ప్రాంతంపై అధిపత్యాన్ని సాధించాడు. బళ్ళారి, కర్నూలు ప్రాంతాలను పరిపాలించిన నలరాజులను ఓడించాడు. కొంకణ ప్రాంతాన్ని పాలించే మౌర్యవంశస్థులను జయించాడు. ఉత్తర కనరా జిల్లాలోని బనవాసి అని నేడు వ్యవహరించబడే వైజయంతిని గెలిచాడు. అది కదంబుల రాజధాని.

ఇతని తర్వాత ఇతని తమ్ముడు మంగళేశుడు రాజైనాడు. ఇతడు సాధించిన ఘనకార్యాలు పెద్దగాలేవు. ఇతనికి ఇతని అన్నకొడుకు రెండవ పులకేశికి పెద్ద యుద్ధం మాత్రం జరిగింది. అందులో రెండవ పులకేశి గెలిచాడు.

## రెండవ పులకేశి

రెండవ పులకేశి క్రీ॥శ॥ 610 వరకు పరిపాలించాడు. బాదామి చాళుక్య రాజులందరిలోకి ప్రసిద్ధుడు. ఇతను చెక్కించిన ఐహోల్ శాసనం గొప్ప చారిత్రక సమాచార భాండారం. సముద్రగుప్తుని అలహాబాద్ శాసనాన్ని హరిసేనుడను మంత్రి చెక్కించినట్లు, పులకేశి ఐహోల్ శాసనాన్ని రవికృతి అను జైన కవి చెక్కాడు. భారవి, కాళిదాసులతో సమాన ప్రతిభ గల కవిగా ఇతను కీర్తించుకున్నాడు. కన్నడ, మహారాష్ట్రలలోని అనేక రాజులనే గాక, గుజరాత్, మాళ్వదేశాలపై కూడా పులకేశి దండయాత్రచేసి విజయాలు సాధించాడు. బొంబాయిలోని ఎలిఫెంటా గుహను చెక్కించింది ఇతనే. ఇచ్చట త్రిమూర్తి విగ్రహం నేటికీ చెక్కుచెదరకుండా ఉంది.

ఉత్తర హిందూస్థానం అంతా జయించి దక్షిణానికి బయలుదేరిన

హర్షవర్ధనుని సేనలు, పులకేశి సేనలు నర్మదా నదీతీరంలో తలపడ్డాయి. క్రీ॥శ॥ 613లో జరిగిన ఈ యుద్ధంలో హర్షుడు ఓడిపోయాడు. ఉత్తరాది కంతా హర్షుడు రాజని, దక్షిణాదికంతా పులకేశి రాజని ఉభయులూ రాజీ పడ్డారు.

పులకేశి విదేశాలకు రాయబారులను పంపాడు. పర్షియా చక్రవర్తి నుండి పులకేశి వద్దకు రాయబారి వచ్చిన దృశ్యం అజంతా కుడ్య చిత్రా లలో ఉంది. అజంతా చిత్రాలు ఇతని కాలంలో విస్తారంగా వృద్ధిచెందాయి.

ఇతని కాలంలో హ్యూన్‌త్సాంగ్ మహారాష్ట్రను దర్శించాడు. ఇత నిలా వ్రాస్తున్నాడు :

ఈ రాజు క్షత్రియుడు. ప్రజలు ఇతనికి పూర్తి విధేయులు. చాలా ప్రజాహిత కార్యాలు చేపట్టాడు. ఇతని రాజ్యం 836 మైళ్ళ విస్తీర్ణం కలది. రాజధాని బాదామి. వైశాల్యం 5 మైళ్ళు. భూమి సారవంతమైనది. ఉష్ణోగ్రత హెచ్చు. పౌరులు కష్టపడి జీవించేవారు. ఆజానుబాహులు, విశ్వాసపాత్రులు. వీరు యుద్ధంలోకి వెళ్ళేటప్పుడు కల్లు త్రాగుతారు. వీరి ఏనుగులకుకూడా బాగా కల్లు ఇస్తారు. ఆ మత్తులో వీరి ఏనుగులు శత్రువు లను సర్వనాశనం చేస్తాయి."

ఏనుగు బలగంతోనే పులకేశి హర్షవర్ధనుని జయించినట్లు చరిత్ర కారులు చెబుతున్నారు.

రెండవ పులకేశి, పల్లవ నరసింహవర్మ చేతిలో ఓడిపోయాడు. ఐనా బాదామిలో చాళుక్యవంశం మరొక శతాబ్దం క్రీ॥శ॥ 751 వరకు కొనసాగింది.

ఈ కాలంలో పల్లవులకు, చాళుక్యులకు నిరంతర యుద్ధాలు జరుగు తూనే వుండేవి.

## నిరంతర యుద్ధాలు

రెండవ పులకేశి కుమారుడు మొదటి విక్రమాదిత్యుడు. పల్లవరాజు లను ఓడించినట్లు గద్వాల శాసనం ద్వారా తెలుస్తున్నది. అతని కుమారుడు వినయాదిత్యుడు. ఈ యుద్ధంలో ఎంతో సాయంచేసి, త్రైరాజ్య పల్లవపతి, త్రైరాజ్య కంచిపతి అని బిరుదులు పొందాడు.

పల్లవుల శాసనాలు చూస్తే, చాళుక్యరాజులను పల్లవులే జయించినట్లు కనిపిస్తుంది.

నిరంతర యుద్ధాలు జరిగి ఒకసారి పల్లవులు, మరొకసారి చాళుక్యులా గెలుస్తూ వుండేవారని చెప్పవచ్చు.

వినయాదిత్యుని తర్వాత రెండవ విక్రమాదిత్యుడు, తర్వాత రెండవ కీర్తివర్మ పరిపాలించారు. క్రీ॥శ॥ 757లో కీర్తివర్మ రాజ్యం అంతమైంది. అంతవరకు చాళుక్యుల సామంతులుగా వున్న రాష్ట్రకూటులు దక్కన్ పీఠభూమికి సార్వభౌములైనారు.

క్రీ॥శ॥ 742లో దంతిదుర్గ అను రాష్ట్రకూట రాజు ఎల్లోరాను ఆక్రమించుకున్నాడు! శ్రీశైలాన్ని జయించాడు. కంచివరకు దాడి చేశాడు.

దంతిదుర్గ తర్వాత కృష్ణరాజు, రాష్ట్రకూటుల రాజైనాడు. ఎల్లోరా గుహలలోని కైలాస దేవాలయం ఇతడే నిర్మించాడు. ఇతని తర్వాత రెండవ గోవిందుడు అధికారంలోకి వచ్చాడు. కొంతకాలానికి ఇతనిని పదవీచ్యుతుని చేసి, ఇతని తమ్ముడు ధ్రువరాజు అధికారం కైవసం చేసుకున్నాడు.

ధ్రువుని తర్వాత మూడవ గోవిందుడు, ఆ పిమ్మట అమోఘవర్షుడు అధికారంలోకి వచ్చారు. ఇతనికి నృపతుంగుడను బిరుదు వుంది. 66 సంవత్సరాలు పాలించాడు. వేంగి చాళుక్యులపై నిరంతరం యుద్ధాలు చేశాడు.

క్రీ॥శ॥ 850లో, వేంగి పాలకుడైన గుణగ విజయాదిత్యునితో పెద్ద పోరు జరిగింది. గుణగ విజయాదిత్యుడు ఘోరంగా పోరాడి ఓడిపోయాడు.

అమోఘవర్షుని తర్వాత రాష్ట్రకూట రాజ్యం అంతమైంది.

పల్లవ, చాళుక్య రాష్ట్రకూట రాజుల యుద్ధాలతో 3 శతాబ్దాలు దక్కన్ పీఠభూమి ఘూర్ణిల్లింది. పోయినవిపోగా మహాబలిపురం, అజంతా, ఎల్లోరా వంటి అపూర్వ కళాఖండాలు మాత్రం నిలిచాయి.

# భక్తి ధోరణి

ఈ కాలంలో దక్షిణ దేశంలో శైవ, వైష్ణవ భక్తిధోరణులు ప్రబలాయి. జైన, బౌద్ధమతాలు నశించాయి.

ఈ భక్తిలో ఒక విశేషం వుంది. మానవుని అత్యల్పునిగా, దైవమును సర్వోన్నతునిగా దాసానుదాస భావం బోధించటం ఇందులో ప్రత్యేకత.

నిరంకుశ చక్రవర్తుల పాలనలో నలిగిపోతున్న సామాన్యుల దైన్య జీవితానికి ఇది ప్రతిబింబం కాబోలు.

దేవుని పేరుతో నిరంకుశ చక్రవర్తులను ప్రతిఘటించే ఉత్సాహాన్ని కూడా కొందరు పొందారు.

శైవభక్తులను నయనార్లనీ, వైష్ణవభక్తులను ఆళ్వారులని అంటారు.

మాణిక్య వాచకార్, అప్పార్, సంబందార్, సుందరమూర్తి, నందనార్‌లు శైవభక్తులు. నమ్మాళ్వార్, పెరియాళ్వార్, ఆండాళ్, కులశేఖరాళ్వార్‌లు వైష్ణవభక్తులు.

వీరిలో ఆండాళ్ సుప్రసిద్ధురాలు. కృష్ణదేవరాయలు రచించిన విష్ణుచిత్తీయంలో ఆమె ప్రధాన పాత్ర. గోదాదేవి పేరుతో, శ్రీరంగనాథుని తన భర్తగా యెంచి ఆ తన్మయత్వంలో ఈమె పాడిన పాశురాలు, తమిళ భక్తి సాహిత్యంలో అతి ప్రసిద్ధి చెందినవి.

# ఇస్లాం ఆవిర్భావం

అంతః కలహాలతో భారతదేశం సతమతమవుతున్న కాలంలో పశ్చిమాసియాలో ఒక నూతనశక్తి, నూతన మతం తలెత్తింది. అదే ఇస్లాం. భారతదేశంపై మహమ్మద్ గజనీ దండయాత్రలు ప్రారంభమైన క్రీ॥శ॥ 1000కి మూడు శతాబ్దాలకుముందే అరేబియాలో ఇస్లాం తల ఎత్తింది.

మహమ్మద్ ప్రవక్త క్రీ॥శ॥ 622లో మక్కా నుండి మదీనాకు వలస వెళ్ళాడు. ఇది ఇస్లాం మతంలో హిజ్రత్, ఒక ప్రధాన ఘట్టం.

మహమ్మద్‌కు పూర్వం అరబ్‌లు విగ్రహారాధకులు. అనేక శాఖోప శాఖలుగా చీలివున్నారు. మక్కాలోని కాబా అను నల్లశిలను ఆరాధించే వారు.

40వ ఏట మహమ్మద్‌కు జ్ఞానోదయమైంది. అబ్రహాం, ఏసు క్రీస్తుల కోవలో తాను ఆఖరుప్రవక్త. ఇక ప్రవక్తలు రారు. అల్లా దేవుడు, తాను ప్రవక్త. ప్రపంచ ప్రజలందరూ తన బోధనలను విని తరించాలి. ఇస్లాంలో కుల, శాఖా విభేదాలులేవు. మానవులందరూ సమానులు. ఇస్లాం అనగా శాంతి.

యజ్ఞ యాగాదులు, కర్మకాండ, దేవాలయాలు, పూజలు పునస్కా రాలు మొదలయినవేవీ లేని తేలిక మతం ఇస్లాం.

ఈ మత వ్యాప్తికి ఇదొక ముఖ్య కారణం. అన్యమతస్థులను ఎట్టి సంకోచం లేకుండా తనలో కలుపుకుని సమానహోదా, గౌరవం ఇవ్వడం వీరి ప్రత్యేకత.

అరేబియా నుండి బయలుదేరిన ఇస్లాం ప్రచారకులు నూతన దేశాల ఆక్రమణకు బయలుదేరారు.

## ఉత్తర ఆఫ్రికాలో వ్యాప్తి

మొదట వీరు పశ్చిమంగా కదిలారు. బాగ్దాద్, డెమాస్క
మీదుగా కైరో చేరుకుని ఉత్తరాఫ్రికా అంతా వ్యాపించారు. మొరాకొ న
జిబ్రాల్టర్ జలసంధిదాటి స్పెయిన్ ప్రవేశించారు. పిరనీస్ పర్వతాలు
ఫ్రాన్సులో అడుగుపెట్టారు. క్రీ॥శ॥ 732లో ఫ్రాన్సు చక్రవర్తి చా
చేతిలో ఓడి, తమ విస్తరణను ముగింపు చేశారు. ఉత్తరాఫ్రికా అ
సూడాన్-ఈజిప్టు, లిబియా, ట్యునీషియా, అల్జీరియా, మొరాకొ-ఆ
నాటినుండి నేటివరకు అరబ్ రాజ్యాలే. వేరు వేరు మాండలిక బేధా
అంతా అరబ్ భాషే మాట్లాడుతారు.

వీరి దాడికి గురైన దేశాల ప్రజలలో హెచ్చుమంది తెగల ధ
జీవించేవారు. తత్సంబంధమైన మతాచారాలు పాటించేవారు. పై శ్రే
లోని వారు గ్రీకు, రోమన్, క్రైస్తవ పీఠాధిపతులకు అనుచరులు.

ఇస్లాం ఆఫ్రికన్ తెగలను ఆకర్షించింది. వారిలో కొంత ఐక్య
సాధించింది ఇస్లాం మతంలోకి వారిని మార్చింది. వారి సాయంతో
శ్రేణుల్లోని క్రైస్తవ పీఠాధిపతులను ఓడించింది. రాజ్యాధికారం స్వాధీ
చేసుకొంది. ఆఫ్రికాలో ఇస్లాం వ్యాప్తి జరిగిన తీరు ఇది.

మొదట డెమాస్కస్, ఆ పిమ్మట బాగ్దాద్ ఇస్లాంకు కేంద్రాల
ఉండేవి. ఓమ్మేయాన్ ఖలీఫాలు డెమాస్కస్ పాలించారు. ఆ పిమ
అబ్బాసీయా ఖలీఫాలు బాగ్దాద్‌ను పాలించారు. సాంస్కృతికంగా బాగ్
పెద్ద కేంద్రం. వివిధ దేశాలనుండి తత్వ వైజ్ఞానిక శాస్త్రాలకు సంబం
చిన నూతన సమాచారాన్నంతా ఇస్లాం మతస్థులు స్వీకరించేవారు. బైబి
నిబంధనలలో లేని ఏ కొత్త అంశాన్ని వినకూడదు—కనకూడదు
చాంచసాన్ని రోమన్, గ్రీక్ చర్చీలు ప్రదర్శించిన కాలమది. విజ్ఞాన
రణకు ఆనాడు ఇస్లాం చిహ్నం. బాగ్దాద్ ఇస్లాంకు కేంద్రంగా వున్న
వరకూ ఇలా సాగింది.

## ఆసియాలో విస్తరణ

క్రమంగా బాగ్దాద్ ప్రాముఖ్యం నశించింది. ఇరాన్, ఆఫ్ఘనిస్తా
లకు ఇస్లాం వ్యాపించింది. సముద్రమార్గాన సింధు చేరుకున్నది. క్రీ॥

712లో మొట్టమొదటి ముస్లిం రాజ్యం సింధులో ఏర్పడ్డది. నాటినుండి గజనీ దండయాత్రవరకు అది అలాగే వుంది. విస్తరించనూలేదు. నశిం చనూలేదు.

సింధునుండి అరబ్ వర్తకులు, శాస్త్రజ్ఞులు భారతీయ సరుకులతో పాటు విజ్ఞానాన్ని; తత్వశాస్త్రాన్ని బాగ్దాద్ చేరవేశారు. భారతీయ వైద్యులు పెక్కుమంది క్రీ॥శ॥ 900లో బాగ్దాద్‌లో హరూన్ అల్ రషీద్ ఆస్థానంలో వుండేవారు. అరేబియన్ నైట్స్ కథలు ఈ రాజు ఆస్థానం నుండే ఉద్భవించాయి.

అరేబియాలో ఉద్భవించిన ఇస్లాం క్రమంగా రూపాంతరం చెందింది. అరేబియా ఎడారి, టైగ్రెస్, యూఫ్రటీస్ నదీతీరాల వ్యవసాయ నాగరికతతో సుఖజీవనానికి సౌందర్యానికి అలవాటుపడిన జాతి పర్షియా. ఇస్లాం పర్షియాకు వ్యాపించటంతో అంతకుముందున్న జొరాష్ట్రియన్ మతం అంతరించింది. వారి దాడిని తట్టుకోలేక కొన్ని వందలమంది పర్షియనులు పడవలపై బయలుదేరి భారతదేశం చేరుకొని ఇక్కడ స్థిరపడ్డారు. వారే నేటి పార్శీలు.

క్రీ॥శ॥ 900 నాటికి బాగ్దాద్‌లో అబ్బాసీ ఖలీఫాల ప్రాబల్యం అంతరించింది. పేరుకు ఖలీఫా ఔన్నత్యాన్ని ఆమోదించినా అరబ్ ప్రపంచం ఎక్కడికక్కడ స్వతంత్రం కాసాగింది. ఆఫ్ఘనిస్తాన్‌లో గజనీ పట్నంలో ఒక టర్కిష్ వంశం తలయెత్తింది. వీరు అరబ్‌లు కాదు. మధ్యాసియా నుండి ఆఫ్ఘనిస్తాన్ వచ్చిన టర్కులు. మతం మాత్రం ఇస్లాం. ఈ వంశస్థుడే మహమ్మద్ గజనీ క్రీ॥శ॥ 1000 నుండి 12సార్లు భారతదేశంపై దండయాత్రలు జరిపిన సేనాని.

క్రీ॥శ॥ 712లోనే సింధులో అడుగుపెట్టిన అరబ్‌లు అక్కడకు మాత్రమే ఎందుకు పరిమితమైనారు? ముందుకు యెందుకు సాగలేకపోయినారు? ఆఫ్రికా అంతటా వ్యాపించి, స్పెయిన్ ప్రవేశించి పిరనీస్ కొండలు దాటిన అరబ్ విస్తరణ థార్ ఎడారిని అతిక్రమించ లేకపోయిందా?

ఇందుకు అనేక కారణాలున్నాయి. ఆఫ్రికాలో నాటి మతం, సామాజిక వ్యవస్థ పటుత్వ రహితమైంది. అరబ్ దండయాత్రలకు తేలికగా లొంగిపోయింది. క్రైస్తవమతం, ఉత్తర ఆఫ్రికా ప్రజానీకాన్నంతా ఏనాడూ ఏకంచేయలేదు. ప్రాచీనమైన ఆటవిక మతతత్వ ధోరణులలో

వారు ఉన్నారు. సమానత్వాన్ని బోధించిన ఇస్లాం వారినొక జాతిగా రూపు దిద్దింది. ప్రజానీకం ఇస్లాం స్వీకరించింది. తెగల–దశలలోవున్న అప్రికా ప్రజలను ఆకర్షించినంత తేలికగా, అప్పటికే వ్యవసాయ నాగరికతతో ఎంతో అభివృద్ధిని సాధించిన భారతదేశ ప్రజలను ఇస్లాం ఆకర్షించలేదు.

అందుకు మరొక మూడు దశాబ్దాలు వ్యవధి కావలని వచ్చింది. 12 సార్లు గజనీ మహమ్మదు దండయాత్రలు జరిపి, సర్వవిధ్వంసకాండ జరిపితేగాని పంజాబ్, సింధు రాష్ట్రాలు ముస్లింలకు వశంకాలేదు.

## రాజవంశాల పెనుగులాట

సిందులో ముస్లింలు అడుగు పెట్టిన సమయానికి భారతదేశంలో మూడు రాజవంశాలు అధికారానికై పెనుగులాడుతూ వచ్చాయి. గుజరాత్ కేంద్రంగా ప్రతీహారులు, దక్కన్ పీఠభూమి కేంద్రంగా రాష్ట్రకూటులు, బెంగాల్ కేంద్రంగా పాలరాజులు.

ముస్లింల దండయాత్రలను మొదట నిరోధించింది, ఘూర్జర ప్రతీహార రాజులు. ఆంతటితో వారు సంతృప్తి చెందారు. సింధునది తీరంలో ఒక చిన్న రాజ్యంలో ఉన్న ముస్లిమ్‌లు మనల నేమి చేయగలరు అనే ధీమాతో నిర్లక్ష్యం చేశారు. ఉత్తర హిందూస్థానమంతా తమకు లొంగి ఆక్రమించుకోవటము ఎలాగా అని తాపత్రయపడ్డారు. అప్పటికే గొప్ప రాజధానిగా, సంస్కృతీ వర్ధక కేంద్రంగా రూపొందిన కనోజ్‌ను స్వాధీన పరుచుకొని యావద్భారతానికి చక్రవర్తులము అనిపించుకోవాలనేది వారి ఆకాంక్ష. రాష్ట్రకూట రాజుల లక్ష్యమూ అదే.పాలరాజుల ధ్యేయమూ అదే. ఈ అంతఃకలహాలలో వీరెవ్వరూ ముస్లిమ్ దండయాత్ర ప్రమాదాన్ని గుర్తించలేదు. మరోమూడు దశాబ్దాల తర్వాత ఉత్తర హిందూస్థానమంతా జయించగల మహాశక్తి సింధు, పంజాబు, ఆఫ్ఘనిస్తాన్ సరిహద్దులలో తల ఎత్తుతున్నదని గ్రహించలేదు. పైపెచ్చు, ప్రతీహారులు సింధులో ముస్లిమ్‌లను జయించి ఓడించారు. గనుక వారి శత్రువులు తమ మిత్రులనే అంచనా ప్రకారం రాష్ట్రకూటులు, ముస్లిమ్‌లకు సకల సౌకర్యాలు కల్పించారు. పశ్చిమ తీరంలో సూరత్, బొంబాయి ప్రాంతాల్లో రాష్ట్రకూటరాజుల అనుమతితో అరబ్ వ్యాపార కేంద్రాలు వికసించాయి.

ఆఫ్ఘనిస్తాన్‌లోని గజనీ పట్టణంలో మహ్మద్ క్రీ॥శ॥ 998లో రాజ్యాధికారం స్వీకరించాడు. ఇతనిది యామినీ వంశం. పర్షియన్ చక్రవర్తులు వీరి పూర్వీకులు. బాగ్దాద్‌లో అబ్బాసయ్యిద్ ఖలీఫాలు రాజ్యం చేస్తుండగా ఈ వంశస్తులు వారి చేతులలో ఓడిపోయి, మధ్యాసియాలో టర్కిస్తాన్‌కు పారిపోయారు. ఖలీఫాల పతనం తర్వాత తిరిగి ఆఫ్ఘనిస్థాన్ చేరుకున్నారు. గజనీ పట్టణంలో స్వతంత్ర రాజ్యం స్థాపించారు. వీరు ఇస్లాం మతస్తులే–కాని అరబ్బులు కాదు. ఇస్లామ్ మతంలోని సర్వమానవ సమానత్వం అడుగునపడ్డది. కత్తితోనైనా మతప్రచారం, సామ్రాజ్య విస్తరణ అనే నినాదాన్ని చేపట్టారు. తురుష్కుల దండయాత్రతో ఇస్లాంమత స్వరూపమే మారిపోయింది. అరబ్‌లకు గల జ్ఞాన తృష్ణ వీరికి లేదు. ఖురాన్ వీరికి వేదం. అందులో లేనిదేదీ లేనట్లే, ఉన్నదిమాత్రం ఉన్నట్లు.

## గజనీ దండయాత్రలు

తన రాజ్యాధికారం ఉన్నంతకాలం ప్రతి సంవత్సరం ఒకసారి భారతదేశంపై దండయాత్ర చేస్తానని గజనీ ప్రతిజ్ఞచేశాడు. ఇతను 1030 వరకు పాలించాడు. ప్రతి ఏడూ కాకపోయినా ఈ 30 సంవత్సరాలలో మొత్తం 12 సార్లు భారతదేశంపై దండయాత్రలు చేశాడు.

పెషావర్ భారతదేశానికి ముఖద్వారం. ఆ ప్రాంతములో షాహి రాజవంశస్థులు పాలించేవారు. వీరిని ఓడించేందుకు గజనీ మూడుసార్లు దండయాత్రలు చేశాడు. ప్రతియుద్ధంలోనూ అతడే గెలిచాడు.

ఆ తర్వాత గజనీ దండయాత్రలన్నీ సునాయాసంగా జరిగాయి. ఢిల్లీకి సమీపంలో థానేశ్వర్‌పై దాడికిరాగా ఢిల్లీరాజు తనకు తానే రాజీ పడ్డాడు.

కనోజ్‌పై దండెత్తి ఉత్తరప్రదేశ్‌లోని సహరాన్‌పూర్, కాన్పూర్ వరకు వచ్చి మధురలోని దేవాలయాలలోని ఆస్తిని దోచుకున్నాడు. ప్రతిఘటన లేదు. కనోజ్‌ను పాలించిన ప్రతీహారరాజు రాజ్యపాలుడు. గంగానదిని దాటి పారిపోయినాడు.

గజనీ తిరిగి వెళ్ళిపోయేవరకు ఊరుకుని ఛత్రపూర్ ప్రాంతాన్ని

పరిపాలిస్తున్న చందేలారాజు, విద్యాధరుడు రాజ్యపాలునిపై దాడిచేసి అతనిని వధించాడు.

ఇది విన్న గజనీ మహమ్మద్, విద్యాధరరాజుపై దండయాత్ర చేశాడు. విద్యాధరరాజు యుద్ధం చేయకుండానే పారిపోయాడు. హిందూ రాజుల అంతఃకలహాల తీవ్రత అంతగా వుంది. ఈ దండయాత్రతో ఉత్తర ప్రదేశ్, మధ్యప్రదేశ్‌లోని పెక్కు నగరాలు గ్వాలియర్ కోటతోసహా గజనీ దోపిడీకి గురైనాయి.

1024లో గుజరాతులోని సోమనాథ దేవాలయంపై గజనీ దాడి చేశాడు. దేవాలయాన్ని సమీపించేవరకు అతడిని ప్రతిఘటించినవారే లేరు. ఏ దేవాలయాన్నైనా గజనీ ధ్వంసం చేయగలడుగాని, స్వయంభూలింగ మున్న సోమనాథ దేవాలయాన్ని ఏమీ చేయలేడనే మూఢనమ్మకంతో హిందూరాజులు నిర్లక్ష్యం చేశారు.

ఈ దేవాలయంలో అపారమైన ధనరాసులుండేవి. వెండి, బంగారు నిల్వలున్నాయి. దేవాలయం అనేకంటే అదొక కోట అనటం సరైనది. తీరా దేవాలయంపై గజనీ ముట్టడించేసరికి ఆశ్చర్యచకితులైన హిందూ సేనలు దాదాపు నిరాయుధులై ప్రతిఘటించారు. 50 వేల మంది హిందువులు నశించారు. దేవాలయం నేలమట్టమైంది. స్వయంభూలింగం ధ్వంస మైంది. వెండి, బంగారాలు గజనీ చేరుకున్నాయి.

గజనీ మహమ్మద్ దండయాత్రలో ఇదే ముఖ్యమైంది. తిరుగుప్రయాణంలో గజనీ చాలా ఇబ్బందులకు గురయ్యాడు. రాజపుటానాలోని జాట్ జాతులు ప్రతిఘటించాయి. ఎడారిలో ప్రయాణం చేసి, అతి కష్టంమీద గజనీ రాజధాని చేరుకున్నాడు.

ఆఖరుసారిగా గజనీ జాట్‌లపై ముల్తాన్ వద్ద దండయాత్ర చేసి వారిని ఓడించాడు. క్రీ॥శ॥ 1030లో గజనీ మహమ్మద్ మరణించాడు.

ఈ యుద్ధాలలో కొన్ని సామాన్య లక్షణాలున్నాయి.

## ఓటమి కారణం

మొదట్లో షాహీ వంశస్థులు మాత్రమే గజనీని గట్టిగా ప్రతిఘటించారు. ఓడిపోయారు.

ఆ పిమ్మట ఢిల్లీ, కనోజ్, చండేల్ రాజులు యుద్ధాలు చేయకుండానే లొంగిపోయారు.

తమదాకా వచ్చిందాకా కని పెట్టుకు కూర్చోవటం తప్ప అందరు రాజులూ కలిసి ఏనాడూ ఒక్కసారైనా యుద్ధం చేయలేదు. అసలా ప్రయత్నమే చేయలేదు.

ప్రతిసారీ గజనీ ధనరాసులతో స్వదేశానికి వెళ్ళిపోయినాడు. భారత దేశంలో ఒక సామ్రాజ్యాన్ని స్థాపించే ఉద్దేశంకంటే దోపిడీ ద్వారా ధన రాసులను పోగుచేయటమే అతని ఉద్దేశం.

కాశ్మీర్ లోయపైకి గజనీ దండయాత్ర చేసినా, ఆ పైకి వెళ్ళలేక వెనుదిరిగాడు. పెషావర్ ప్రాంతంలోని షాహీ పాలకులు కాశ్మీర్ వెళ్ళి తలదాచుకుని అక్కడ స్వతంత్ర రాజ్యం స్థాపించారు.

గజనీ దండయాత్రల తర్వాత 160 సంవత్సరాల వరకు ఢిల్లీపైకి ముస్లిం దండయాత్రలులేవు. 1192లో మహమ్మద్ గోరీ, గజనీపట్నంలో అధికారం స్వీకరించి ఢిల్లీపైకి దాడిచేసి, పృథ్వీరాజును ఓడించి అక్కడ రాజ్యాధికారం స్వీకరించాడు. దాంతో భారతదేశంలో ముస్లిం రాజ్యాధికారం మొదలైంది.

గుప్తరాజుల కాలంలో హూణుల దండయాత్రలను జయప్రదంగా నిరోధించిన హిందూరాజులు గజనీ మహమ్మద్‌ను ఒక్కసారి కూడా ఓడించలేక పోవటానికి కారణమేమిటి?

హరప్ప, మొహంజదారో నాగరికత ఆర్యుల దండయాత్రలలో నాశనమైనట్లుగా హిందూరాజ్యాలు 1000, 1200 మధ్య ముస్లిం దండయాత్రలతో నాశనమయ్యాయి. ఆర్యులు భారతదేశంవచ్చి, ఇక్కడి ప్రజలలో కలిసిపోయినారు. ముస్లింలు ఇక్కడ స్థిరపడినా, కలిసిపోలేదు. మతాంతీకరణతో ఒక ప్రత్యేక విభాగంగా మిగిలిపోయారు.

ఆర్యుల కాలంనాటికి, అనగా క్రీ.పూ. 3 వేలనాడు అక్కడక్కడ నగర జీవితం వున్నా, దేశం మొత్తంమీద ఉత్పత్తిశక్తులు చాలా ప్రాథమిక దశలో ఉన్నాయి. కొత్తగా వచ్చిన ఆర్యులు దేశ ప్రజలతో విడదీయరానంతగా విలీనం కాగలిగారు.

ముస్లింల దండయాత్రనాటికి బలీయమైన రాజకీయ,మత, సాంఘిక, ఆర్థిక వ్యవస్థ యావద్భారతంలోనూ ఏర్పడి స్థిరపడ్డది. ఆర్థికంగా ఇంత అభివృద్ధి చెందకపోయినా, సైనికంగా పైచేయి సంపాదించిన ముస్లిం పాలకులు హిందూ రాజులను ఓడించగలిగారు. హిందూమతంలోని కుల విభేదాలు తీవ్రస్థాయికి చేరుకున్నాయి. బ్రాహ్మణాధిక్యత, క్షత్రియ నిరంకుశత్వం, ఫ్యూడల్ ప్రభువుల దౌర్జన్యాల ఫలితంగా, దేశసమైక్యత పూర్తిగా ధ్వంసమైంది. క్రింది వర్గాలకు, వర్ణాలకు చెందిన హిందువులు పెద్దసంఖ్యలో ఇస్లాం మతాన్ని స్వీకరించారు.

## క్షీణ సంస్కృతి

కులమత విభేదాలను నిరసించిన బౌద్ధం ఒకనాడు యావద్భారతంలోనూ వ్యాపించినట్లు కుల విభేదాలు లేని ఇస్లాం ఈనాడు వ్యాపించింది. బౌద్ధం మన దేశంలోనే పుట్టింది. కత్తితో ఆ మత వ్యాప్తి జరగలేదు. కనుక నాడు ప్రశాంతంగా జరిగిన మార్పు ఇస్లాం కాలంలో తద్విరుద్ధంగా తీవ్ర ఘర్షణలతో, రక్తపాతంతో, విధ్వంసకాండలతో జరిగింది.

ముస్లిం దండయాత్ర కాలానికి బౌద్ధం తన స్వరూపాన్ని పూర్తిగా కోల్పోయింది.

హీనయాన, మహాయానాలు అంతరించి, వజ్రయానం ఆ స్థానంలోకి వచ్చింది. అవలోకిత బోధిసత్వుడు, తార ఈ ఉభయులను బౌద్ధులు పూజించసాగారు. సకల విధములయిన అవినీతికర చర్యలు బౌద్ధంలో చోటుచేసుకున్నాయి.

బహుజన హితాయ అని మొదట్లో ప్రారంభమైన బౌద్ధం బాహ్య ప్రపంచాన్ని విస్మరించింది. అంతర్ దృష్టి పేరుతో అవలోకిత బోధిసత్వుడు ఏర్పడ్డాడు. ఆ ప్రక్కనే తార.

హిందూమతంలోనూ ఈ అవలక్షణాలు వ్యాపించాయి. శైవంలో శక్తి ప్రధాన స్థానం వహించింది. శాక్తేయ, కాపాలిక, గణాపత్యాది హేయమైన శాఖలు బయలుదేరాయి. వజ్రయాన, బౌద్ధానికి ఇవన్నీ పర్యాయ రూపాలు.

శక్తి ఆరాధన పేరుతో, స్త్రీ గుహ్య అవయవాన్ని సర్వశక్తులకు, సర్వసుఖాలకు, నిర్వాణానికి మూలమని పూజించి ఆరాధించి, అనుభవించే ధోరణి ప్రబలింది.

ఇంతకంటే పతనావస్థ ఇంకేం కావాలి.

## విలాస జీవితం

సాహిత్యంలోనూ, లలిత కళలలోనూ, ఇతర అన్ని శాఖలలోనూ ఇదే కనిపిస్తుంది.

బెంగాల్‌ను పాలించిన సేనరాజులలో లక్ష్మణసేనుడొకడు. అతని ఆస్థానంలోనివారు జయదేవుడు, ధోయీకవి. జయదేవుని గీతగోవిందం, బెంగాలీ, ఒరిస్సా ప్రాంతాలలో మొదట,ఆ తర్వాత యావద్భారతంలోనూ గొప్ప ప్రభావాన్ని కలిగించింది.

ఈ గ్రంథం రాధాకృష్ణుల శృంగారాన్ని రమ్యంగా వర్ణించిందని సంతోషించవచ్చు. కాని-ఆ తన్మయత్వంలో, జాతి సంస్కృతి, చేవ, పటుత్వం ధ్వంసమైపోయాయని విచారించక తప్పదు.

ఛత్రపూర్ సమీపంలో చండేలారాజుల ఆధ్వర్యంలో, ఖజురహో దేవాలయ శిల్పాలు వెలిశాయి. వాత్స్యాయన కామసూత్రాలకు రూపకల్పన ఇచ్చే చిత్రాలుగల ఈ దేవాలయాలు అడవులలో మారుమూల ఉండబట్టి ముస్లిం దండయాత్రలను తట్టుకొని నిలిచి ఉన్నాయి.

కవిత్వంలో సృజనాత్మక ధోరణి అంతరించింది. కాళిదాసు, భవభూతులు గతించారు. అలంకార శాస్త్రం విస్తారంగా తల ఎత్తింది. ఉద్భట వామన, ఆనందవర్ధన, అభినవగుప్త రాజశేఖర, మమ్మట తదితర అలంకారికులందరూ ఈ కాలంవారే.

కావ్యానికి ఏది ముఖ్యం? రీతి, రసం, వక్రోక్తి, ధ్వని, ఔచిత్యం—అంటూ అనంతమైన చర్చలు ఈ గ్రంథాలలో కనిపిస్తాయి. అన్నిటికీ ఆలంబనం శృంగారమే.

# చక్రవర్తుల నిరంకుశత్వం : మతకలహాలు

భారతదేశంపై మహమ్మద్ గోరీ దండయాత్రలు 1175లో ప్రారంభమయినాయి. పిమ్మట ఢిల్లీలో పెక్కు ముస్లిం రాజ్యాలేర్పడ్డాయి. 1526 పానిపట్టు యుద్ధంలో మహమ్మద్ లోడీని బాబర్ జయించటంతో మొగల్ యుగం ప్రారంభమయింది. ఈ మధ్య కాలాన్నంత ముస్లిం యుగం అని పేర్కొనటం చరిత్రకారుల పద్ధతి.

ఈ విభజన పాక్షికంగా మాత్రమే సత్యం. ఢిల్లీని ఎవరు పరిపాలిస్తే వారు భారతదేశాన్నంతా గుప్పెటలో పెట్టుకోగలరన్న సాంప్రదాయం ఒకటి ఏర్పడ్డది. ఉత్తర హిందూస్థానానికంతా ఢిల్లీ రాజకీయ సైనిక కేంద్రంగా రూపొందింది. ఆ దృష్ట్యా ఢిల్లీ పాలకులకు భారత చరిత్రలో ప్రత్యేక ప్రాధాన్యమున్నది. అంతకు మినహా పై విభజన వాస్తవానికి అనుగుణం కాదు. ఢిల్లీని పరిపాలించిన సుల్తాను లెవ్వరూ యావద్భారత దేశాన్ని పరిపాలించలేదు.

మరొక దోషమున్నది. ముస్లింల రాకతో భారత చరిత్ర అంతా హిందూ ముస్లిం విభేదాల ప్రాతిపదికపై రూపొందిందనే భ్రమ కలిగించటమే ఈ దోషం. ఇదీ సరికాదు. హిందూ రాజులందరూ కూడగట్టుకొని ముస్లింలను ఏనాడూ ఎదిరించింది లేదు. ముస్లిం రాజుల మధ్య సైతం ఘర్షణలు, రక్తపాతాలు, అంతఃకలహాలు అనేకం జరిగాయి.

మహమ్మద్ గోరీ మొదలుకొని మొగలుల కాలం వరకు ఢిల్లీని పాలించిన సుల్తానులు, కొందరు మినహా తమ నెదిరించినవారి నెవరినైనా సరే హిందువులా, ముస్లింలా అను విచక్షణ లేకుండా వేల సంఖ్యలో

కత్తి కెరచేశారు. మధ్య యుగాల నిరంకుశత్వం ఆనాడు విలయతాండవం చేసింది. హిందూ ముస్లిం రాజులు అనే వ్యత్యాసం లేకుండా, ఆర్థిక వ్యవస్థ ఫ్యూడల్ పద్ధతిలోనే కొనసాగింది.

దక్షిణాదిన చాళుక్య, చోళ, రాష్ట్రకూట రాజ్యాలు అంతరించి, యాదవ, కాకతీయ, పాండ్య తదితర రాజ్యాలు తలఎత్తి స్థిరపడడం ఈ దశలో మరొక విశేషం.

1030లో మహమ్మద్ గజనీ మరణించాడు. పంజాబ్ రాష్ట్రం ఒక్కటే అతని ఆధీనంలో మిగిలివుంది. మిగతా భారతదేశం అంతా అనేక మంది చిన్న చిన్న రాజుల ఆధీనంలో వుండేది. ఢిల్లీలో తోమరులు, కనోజ్‌లో గర్వార్లు, అజ్మీర్‌లో చౌహానులు, బీహార్, బెంగాల్ రాష్ట్రాలలో పాల, సేన రాజులు.

## గజనీ నగర విధ్వంసం

గజనీ రాజ్యాధిపత్యం కొరకు సుల్తానుల మధ్య తీవ్ర పోరాటం జరిగింది. గజనీ వంశస్తుడైన బహరాం, గోర్ సుల్తానులపై అమానుష మైన దాడులు జరిపాడు. ఇందుకు ప్రతీకారంగా క్రీ. శ. 1150లో గోరీ వంశస్థుడైన అల్లావుద్దీన్ హుసేన్ గజనీ పట్టణాన్ని 7 రోజులు, రాత్రిం బవళ్ళు దోపిడీ చేశాడు. మసీదులు మినహా నగరం అంతా ధ్వంసమైంది. జననష్టం సంగతి చెప్పనక్కరలేదు. ఉభయులూ ఇస్లాం మతస్తులే.

1187లో గోరీ వంశస్థుడైన షహబుద్దీన్, పంజాబ్‌ను జయించి, ఖుస్రూ మాలిక్‌ను నిర్బంధించి, ఆ పిమ్మట జైలులోనే హత్య చేయించాడు.

ఈ రెండు దారుణ హత్యాకాండల తర్వాత గజనీవంశం సర్వనాశనమైంది; గోరీ వంశం ఆధిపత్యం సంపాదించింది. షహబుద్దీన్ గోరీ, భారతదేశంపై తమ దృష్టి సారించాడు. ఇతనినే చరిత్రకారులు మహమ్మద్ గోరీ అని అంటున్నారు.

1191లో థానేశ్వర్‌కు 14 మైళ్ళ దూరంలో వున్న తలవరివద్ద యుద్ధం జరిగింది. చౌహాన్ వంశస్థుడైన పృథ్వీరాజు నాయకత్వాన హిందూ రాజులు పెక్కుమంది ఐక్యమై ఎదిరించారు. గోరీకి విజయం లభించలేదు.

1192లో అదేచోట గోరీ అదే రాజులతో తిరిగి యుద్ధం చేసి అందరినీ ఓడించాడు. పృథ్వీరాజును ఖైదీగా పట్టుకొని హత్య చేశాడు. అజ్మీర్ నగరమంతా లూటీ అయింది. వేలాది హిందువులను వధించటమో లేక బానిసలుగా అమ్మటమో జరిగింది.

అప్పటినుండి మొగలు పాలన వరకు జరిగిన ప్రతియుద్ధంలోనూ ఇదే సామాన్య లక్షణం. ఓడిపోయినవారిని వేల సంఖ్యలో వధించటం బానిసలుగా చేయటం, లేక మతాంతీకరణ చేయటం, తరచు ఈ మూడు జరిగేవి. ఇది మధ్యయుగాల లక్షణం, ఇస్లాం ప్రత్యేకత కాదు.

గోరీ మహమ్మదు, 1194లో ఢిల్లీ బెనారస్‌లను 1196లో గ్వాలియర్‌ను, 1203లో చండేల్ రాజధాని కలాంజర్ కోటను జయించాడు.

పంజాబ్‌లో కోకార్లు అను తెగవారు తిరుగుబాటు చేయగా అతి క్రూరంగా ఆ తిరుగుబాటును అణచివేశాడు: "నెత్తురు నదిగా ప్రవహించింది" అని చరిత్రకారులు వ్రాస్తున్నారు. 1206లో ఒక విరోధి మహమ్మదును హత్య చేశాడు. ముస్లిం సుల్తానులందరూ ఇదే విధమైన మరణం పొందారు. కత్తితో జీవించేవాడు కత్తితోనే మరణిస్తాడు అనే నానుడి సార్థకమయిన రోజులవి.

గోరీ మరణానంతరం అతని ప్రముఖ సేనాని కుతుబుద్దీన్ ఐబక్ ఢిల్లీకి పాలకుడై రాజ్యం చేశాడు. ఇతడు గోరీ వద్ద బానిస. తన పరాక్రమంతో సేనాని ఐనా, బానిస అనే మాట వదలలేదు. ఢిల్లీని పరిపాలించిన మొదటి సుల్తాను ఇతడు.

## రక్త ప్రవాహాలు

బీహార్, బెంగాల్, సింధు రాష్ట్రాలన్నిటికీ తన సేనానులను పరిపాలకులుగా నియమించాడు. వారందరూ బానిసరాజులే. బంధుత్వాల ద్వారా వీరంతా ఏకమై పరిపాలించారు. ఢిల్లీలోని కుతుబ్‌మినార్‌ను కట్టించింది కుతుబుద్దీన్. కుతుబుద్దీన్ కట్టించినందున మాత్రమేకాక, కుతుబుద్దీన్ ఉషి అని ముస్లిం మతగురువు సమాధిపై నిర్మితమయినందువలన కూడా ఆ పేరు సార్థకమయింది.

కుతుబుద్దీన్ సేనాని మహమ్మదు బఖ్తియార్, బెంగాల్, బీహార్ల లోని పాలరాజుల నోడించి బౌద్ధస్తూపాలను, విద్యాలయాలను ధ్వంసం చేశాడు. నలందా విశ్వవిద్యాలయం అంతమయింది. వేల సంఖ్యలో బౌద్ధులు మరణించారు. బౌద్ధం భారతదేశం నుండి పూర్తిగా అంతరించింది నవ ద్వీపంపై బఖ్తియార్ కేవలం 18 అశ్వికులతో దాడి చేశాడు. ముస్లిములు వస్తున్నారనే మాట వినగానే గాబరాపడిన లక్ష్మణసేన రాజు కనీస ప్రతిఘటనకూడా లేకుండా, రాజధాని వదలి పారిపోయాడు. గీతగోవింద రచయిత జయదేవుని ఆదరించింది ఈ లక్ష్మణసేనుడే.

ముస్లింల దండయాత్ర ఫలితంగా హిందూరాజుల మనోస్థయిర్యం పూర్తిగా దెబ్బతిన్నదనేందుకు ఇది ఉదాహరణ.

1190 వరకు ఢిల్లీలో బానిస రాజుల పాలన సాగింది. వీరందరూ టర్కిస్థాన్‌నుండి వచ్చినవారు. ఈ వంశంలో సుల్తాన్ రజియా అను ఒక రాణి, గియాసుద్దీన్ బాల్బన్ అను క్రూరుడు పరిపాలించారు. వీరి పాలన అంతా దండయాత్రలలోనే గడిచింది. బెంగాల్, సింధు రాష్ట్రాలపై తరచు వీరు దండయాత్రలు చేశారు.

## చెంగిజ్‌ఖాన్

ఇదే సమయంలో మధ్యాసియాలో చెంగిజ్‌ఖాన్ అను ఒక మహా సేనాని ఆవిర్భవించాడు. మంగోలు జాతికి చెందిన ఇతడు బలీయమయిన సైన్యంతో, మధ్యాసియామీదుగా యూరప్ పైకి దాడి వెడలాడు. అడుగు పెట్టిన ప్రతిచోటా, స్మశానం చేసి కాని కదలకపోవటం ఇతని ప్రత్యేకత. మంగోలియా, ఉత్తర చైనా, తుర్కిస్తాన్‌లను ఆక్రమించాడు. బొకారో, సమర్ఖండ్, కేరాటు, బిలక్ మొదలయిన మహా నగరాలన్నీ ఇతని చేతిలో ధ్వంసమయినాయి. రష్యాలోని కీవ్ నగరం వరకు ఇతని దండయాత్ర సాగింది. అదృష్టవశాత్తు బాగ్దాద్ ఇతని కంటపడలేదు. ఇతని వారసుడు హులగు మాత్రం బాగ్దాద్‌ను వదలలేదు. అరబ్, పర్షియన్ సంస్కృతికి కేంద్రమయిన ఆ నగరమంతా ధ్వంసమయింది.

చెంగిజ్‌ఖాన్ పెషావర్ దాకా వచ్చాడు. ఢిల్లీ, టిబెట్టులమీదుగా

వెళ్ళకున్నట్లు అప్పుడు ఢిల్లీని పరిపాలిస్తున్న అల్టామష్‌కు కబురు పెట్టాడు అల్లామష్ అంగీకరించలేదు. ఐనా చెంగిజ్‌ఖాన్ తలచుకుంటే అడ్డగిం శక్తి ఎవరికీలేదు. ఏదో కారణంవలన చెంగిజ్‌ఖాన్ తన మనస్సు మార్చు కుని, పెషావర్‌నుండి తిరిగి వచ్చిన దోవనే వెళ్ళిపోయాడు. అది కేవలం చారిత్రక అదృష్టం.

చెంగిజ్‌ఖాన్ ముస్లింకాదు. షామాయిజం మతస్తుడు. ఆకాశాన్ని పూజించటం వీరి పద్ధతి. అదొక ప్రాచీన ఆటవిక మతం. భారతదేశం నుండి టిబెట్ మీదుగా మంగోలియా చేరిన బౌద్ధం ప్రభావం చెంగిజ్‌ఖాన్‌పై పడలేదు. హింసను, యుద్ధాలను నిరసించటం బౌద్ధం సామాన్యలక్షణం. చెంగిజ్‌ఖాన్ ఆఖరురోజులలో బౌద్ధం మంగోలియాలో వ్యాపించింది. బౌద్ధం ప్రభావంతో మరో రెండు మూడు శతాబ్దాలకుగాని మంగోలుజాతి తన క్రూరత్వాన్ని వదులుకోలేదు. పశుత్వం నుండి మానవత్వానికి ఆట విక తెగలు ప్రయాణం చేయడం యెన్నో శతాబ్దాలకుగాని పూర్తికాలేదు.

చెంగిజ్‌ఖాన్ వంశస్తుడైన తైమూర్ 1398 లో భారతదేశంపై దండెత్తి ఢిల్లీవరకు వచ్చాడు. ఫిరోజాబాద్ వద్ద జరిగిన యుద్ధంలో 1 లక్ష మంది శత్రు ఖైదీలను వధించాడు. వీరిలో హెచ్చుమంది ముస్లిములు. ఆనాడు ఢిల్లీని పాలిస్తున్న తుగ్లక్ వంశస్తులలో ఆఖరువాడైన మహమ్మదు పెద్దగా ప్రతిఘటన కూడా చేయలేదు.

తైమూర్ కుంటివాడు. తైమూర్‌లంగ్ అని తామర్లేన్ అని కూడా చరిత్రకారులు యితనిని వ్యవహరిస్తున్నారు. తైమూర్ ఢిల్లీలో యెక్కువ కాలం ఉండలేదు. తైమూర్ వంశస్థుడయిన బాబర్ 1576లో ఢిల్లీని ఆక్ర మించి మొగల్ సామ్రాజ్య మూలపురుషుడయినాడు.

1290లో బానిసరాజుల వంశం అంతమైంది. ఖిల్జీవంశం ప్రారంభ మయింది. వీరిలో ముఖ్యుడు అల్లాఉద్దీన్ ఖిల్జీ. అల్లాఉద్దీన్ రాజస్థాన్‌లోని చిత్తూరుపై దాడివెడలాడు. దక్షిణాదికి సేనలను పంపి దేవగిరి, ఓరుగల్లు లను జయించాడు. దేవగిరిలో యాదవులు, ఓరుగల్లులో కాకతీయ ప్రతాప రుద్రుడు అప్పుడు పరిపాలిస్తూ వుండేవారు.

# అపార జననష్టం

ఆ పిమ్మట పంజాబ్ గవర్నర్ గియాసుద్దీన్, తుగ్లక్ పేరుతో, ఢిల్లీ రాజైనాడు. ఇతని కొడుకు మహమ్మదు బిన్ తుగ్లక్. పిచ్చి తుగ్లక్ అని పిలువబడే ఇతడు పిచ్చివాడుకాడు. క్రూరుడు. తనకెంత తోస్తే అంతే-ఎదురులేదు.

ఢిల్లీనుండి దౌలతాబాదుకు, తిరిగి ఢిల్లీకి రాజధాని తరలించాడు. ఈ వృధా ప్రయాసలో లక్షలాది ప్రజలు మరణించారు. నిరంకుశ చక్రవర్తుల యుగమది. ఇదేమని అడిగేవారులేరు-కాదనేవారు లేరు. పౌరుల మానప్రాణాలు రాజులకు తృణప్రాయం.

ఇతడు చేసిన మరొక సాహసం చైనాపై దండెత్తవలెనని ఒక లక్ష సైన్యాన్ని హిమాలయాలకు పంపటం. ఈ సేనలకు సరియైన సౌకర్యాలు లేవు. టిబెట్టుకూడా చేరకముందే వీరిలో 30వేలమంది మరణించారు. మిగిలినవారు చెల్లాచెదరయినారు. తిరిగి వచ్చినవారిని తుగ్లక్ వధించాడు. నిరంతరం యుద్ధాల పేరుతో జననష్టాన్ని కలిగించటం నాటి రాజులకొక వేడుక.

ఫ్యూడల్ రాచరిక వ్యవస్థలోనే ఇదొక మౌలిక అంశం. యుద్ధం, జననష్టం, రక్తతర్పణం చేయనిదే రాజుకాలేడు.

ఆ పిమ్మట మరీ అనామకులయిన కొందరు ఢిల్లీ సుల్తాను పదవిని ఆక్రమించారు.

తుగ్లక్ రాజుల ఆఖరు రోజులలో తైమూర్ దండయాత్ర జరిగింది. పోతూ పోతూ, తైమూర్ కిజర్‌ఖాన్ అను సేనానిని ఢిల్లీరో వదలిపోయాడు. అతని తర్వాత, లోడీ వంశస్తుడయిన సుల్తాన్ బహదూర్ 1456 నుండి 1489 వరకు ఢిల్లీని పరిపాలించాడు.

1506లో బ్రహ్మాండమయిన భూకంపం వచ్చింది. ఢిల్లీ నగరం సగం ధ్వంసమయింది. ఢిల్లీ సుల్తానులు ఆగ్రాను రెండవ రాజధానిగా చేసుకోసాగారు.

లోడి వంశస్తులలో ఆఖరువాడు ఇబ్రహింలోడి. ఇతని కాలంలోనే బాబర్ ఢిల్లీపై దండెత్తాడు. మొదటి పానిపట్టు యుద్ధంలో 1576లో ఇబ్రహింలోడి ఓడిపోయాడు. మొగలాయీల పరిపాలన ప్రారంభమైంది.

# దక్షిణ దేశంలో

ఉత్తరాదిన పై మార్పులు జరిగిన నాలుగు శతాబ్దాలలోనూ ద
క్షిణాన చాలా మార్పులు జరిగాయి.

వాతాపి చాళుక్యుల రాజ్యం బలహీనమయింది. ఆదే వంశస్థులయి
తూర్పు చాళుక్యులు, వేంగీ (ఏలూరు), ఆ తర్వాత రాజమహేంద్రవ
రాజధానిగా ఆంధ్రదేశాన్ని పరిపాలించారు. వీరు కంచిని పాలించిన ప
రాజులకు సన్నిహితులు, బంధువులుకూడా. వీరికి రాష్ట్రకూటులకు చా
యుద్ధాలు జరిగాయి. వేంగీ చాళుక్యరాజయిన రాజరాజనరేంద్రుని ఆ
నంలో ఆంధ్ర మహాభారతాన్ని నన్నయ ప్రారంభించాడు. ఈ కాలం
చెప్పుకోదగ్గ అంశం ఇది (క్రీ॥శ॥ 1022). క్రీ॥శ॥ 1113లో తమి
దేశంలో కంబ రామాయణం వెలిసింది.

## చోళ రాజులు

క్రీ॥శ॥ 850లో కంచి పల్లవుల సామంతుడయిన విజయాలయరా
బలపరాక్రమాలతో పాండ్యులను ఓడించి, తంజావూరు రాజధాని
పాలించసాగాడు. ఆతని కుమారుడు ఆదిత్యుడు.పల్లవరాజైన అపరాజిత
ఓడించి స్వతంత్రుడయినాడు. పల్లవరాజ్యం అంతరించింది. చోళయుగ
మొదలయిన ఇతని కాలం క్రీ॥శ॥ 898.

క్రమంగా చోళరాజ్యం దక్షిణాది అంతా విస్తరించింది. అపరా
తుని మనుమడు మొదటి రాజరాజు కాలంలో చోళరాజ్యం సింహళాని
వ్యాపించింది. జావాద్వీపం వరకు వీరు వెళ్ళారు. చోళులు గొప్ప నౌ
యుద్ధ నిపుణులు. వ్యాపారాన్ని ప్రోత్సహించినవారు.

రాజరాజు కాలంలోనే వీరు వేంగీ చాళుక్యులతో బంధుత్వా
మొదలు పెట్టారు.

రాజరాజు తన కుమార్తెను రాజమహేంద్రవరాన్ని పాలించిన విమ
లాదిత్యునికిచ్చి వివాహం చేశాడు. విమాలాదిత్యుని కుమారుడే భారతావత
రణకు కారకుడయిన రాజరాజనరేంద్రుడు. చోళ చాళుక్య మైత్రి ఉ

ంగా కొనసాగి, రాజరాజనరేంద్రుని కుమారుడయిన కుళోత్తుంగుడు
ళరాజా కావడంతో పరాకాష్ట చెందింది.

వేంగీ చాళుక్యులు, చోళులకు సామంతులయినారు. బంధువులూ
నారు. తమిళదేశంనుండి అపారమయిన సాంస్కృతిక సంపద ఈ
లంలోనే ఆంధ్రదేశానికి ప్రవహించింది. అలాగే పెక్కు తెలుగు కుటుం
లు తరలివెళ్ళాయి.

వేంగీ చాళుక్యుల అనంతరం వరంగల్‌లో కాకతీయుల రాజ్యం
ప్రారంభమయింది. వీరిలో ప్రముఖుడయిన గణపతిదేవుడు కంచి వరకు
జ్యాన్ని విస్తరించి, చోళ రాజ్యాన్ని జయించాడు. చోళరాజ్యంపై
కతీయుల అధిపత్యం హెచ్చుకాలం సాగలేదు. పాండ్యరాజులు కంచిని
స్వాధీనపరుచుకొని కాకతీయులను పారద్రోలారు.

కాకతీయ వంశం అంతమై ఓరుగల్లు ముస్లింల వశమైన పిమ్మట
మునునూరి నాయకులు, రెడ్డిరాజులు, విజయనగరరాజులు ముస్లిం దండ
యాత్రలు దక్షిణానికి రాకుండా అపుచేయగలిగారు. పాండ్యరాజులు 3
శతాబ్దాలపాటు దక్షిణదేశాన్ని నిశ్చింతగా పాలించారు.

ఈ రాజకీయ పరిణామాలతోబాటు ముఖ్యమయిన మతసంస్కృతీ
పరిణామాలు దక్షిణదేశంలో ప్రారంభమై యావద్భారతమూ వ్యాపించాయి.

# త్రిమతాచార్యులు

క్రీ॥శ॥ 788లో శంకరాచార్యులు మలబార్‌లో జన్మించారు. 32
ండ్ల స్వల్పకాలంలోనే భారతదేశమంతటా సంచారం చేసి, ప్రస్థాన
త్రయానికి భాష్యాలు వ్రాసి, అద్వైత మతాన్ని పునఃస్థాపించారు.

కాపాలిక, కాలాముఖ, గాణాధిపత్య నీచ ఆరాధనా పద్ధతులను
మహాయానం లాంటి బౌద్ధశాఖలను ఓడించినమేరకు, శంకరుడు సంస్క
ర్త బాధ్యత నిర్వర్తించాడు.

ఆయన ప్రధాన సిద్ధాంతమయిన అద్వైతమతం ప్రజలలో, ఐహిక
విషయంపట్ల వైముఖ్యాన్ని కలిగించింది. ప్రజల నుండి దూరమై స్వయం
కల్పిత ఊహా ప్రపంచంలో జీవించే మేధావి వర్గాన్ని సృష్టించింది.

ప్రబలంగావున్న పూర్వమీమాంసా కర్మకాండను నిరసించి యజ్ఞ

యాగాదులు, మూఢవిశ్వాసాలు, ఆచారాల ప్రాబల్యాన్ని తగ్గించ
అద్వైతం తోడ్పడినమాట నిజం. హిందూమతంలోని వేర్వేరు దేవ
సమన్వయం చేకూర్చడంతోపాటు, సాత్విక ప్రధానమైన ఆలోచనా
త్తిని అద్వైతం ప్రవేశపెట్టింది కూడా. ఏమైనా ఇది మేధావి వర్గానికి
మితమైనది.

అద్వైతం కంటే భిన్నంగా క్రీ॥శ॥ 1018లో రామాను
విశిష్టాద్వైతాన్ని మధ్వాచార్యులు (13 వ శతాబ్ది) ద్వైతాన్ని ప్ర
చేశారు.

ప్రపంచం వాస్తవమని గుర్తించటం, జ్ఞానమార్గంకంటే భక్తిమ
ప్రధానమనటం వీరి ప్రత్యేకత.

మాధ్వశాఖ జడాత్మక ధోరణికి పరాకాష్ట. ముస్లిం, క్రైస్తవ
చనల ప్రాబల్యం, ద్వైతసిద్ధాంతంపై కనిపిస్తాయి. జీవుడు, దేవుడు ఏన
ఒకరు కాలేరు అని ఖండితంగాచెప్పటంలో క్రైస్తవ సిద్ధాంత ప్రభావం
పోలేదు. మధ్వాచార్యునికి అతని శిష్యు లారోపించిన అనేక విచిత్రాలు
క్రీస్తుకు సంబంధించిన కథలను పోలి వున్నాయి.

రామానుజుడు వైష్ణవ శాఖను విశిష్టాద్వైతాన్ని ప్రచారం చేయట
ఎంతో ప్రతిఘటనను ఎదుర్కొనవలసి వచ్చింది. ప్రాణరక్షణకై
రాజ్యంనుంచి పారిపోయి మైసూరులో తలదాచుకుని, కులోత్తుంగ చో
మరణానంతరం మాత్రమే కంచికి రాగలిగాడు.

పై మూడు శాఖలు ఒక ఎత్తు, కన్నడ దేశంలో తలెత్తిన వీర
మతం ఒక ఎత్తు.

క్రీ॥శ॥ 1160 ప్రాంతంలో కన్నడంలో జీవించిన బసవయ్య
మత స్థాపకుడు. కులభేదాలను ఖండించటం, వేదాలను త్రోసిపుచ్చ
శివభక్తికి ప్రాధాన్యమివ్వటం ఈ మతంలో విశేషం. అన్యమత సహ
ఇందులో మచ్చుకయినాలేదు. పరమత ద్వేషం హెచ్చు. కన్నడ, ఆ
దేశాలలో, కాకతీయయుగంలో జైనులకు, వీరశైవులకు జరిగిన కలహ
యుద్ధాలు, రక్తపాతాలు అపారం. జైనమతాన్ని దారుణంగా నిర్మూల
డంలో కాకతీయ చక్రవర్తులు వీరశైవాన్ని వినియోగించుకున్నా
పల్నాటి యుద్ధానికి వీరశైవ, వైష్ణవ కలహాలొక కారణం.

# విజయనగర, బహ్మనీ రాజ్యాలు

కాకతీయ రాజ్య పతనానంతరం, దక్షిణదేశమంతా మహమ్మదీయ
దండయాత్రకు లొంగిపోయే ప్రమాద మేర్పడ్డది. మాలిక్ కాఫరు సైన్యాలు
దక్షిణదేశం ప్రవేశించి మధురను స్వాధీనపరుచుకొన్నాయి.

ఈ మహమ్మదీయ దండయాత్రను ప్రతిఘటించి దక్షిణ హిందూ
దేశాన్నంతటినీ ఒక త్రాటిన నడిపించినవారు హంపీ – విజయనగర
రాజులు.

హరిహర, బుక్కరాయల సామ్రాజ్య స్థాపన ప్రయత్నం జయప్రద
మైంది.

ఈ ఉద్దేశాని కనుగుణంగా ఆంధ్ర, కన్నడ సరిహద్దులలో తుంగ
భద్రా నదీతీరంలో సహజ రక్షణ కుపయోగపడే కొండల నడుమ విద్యా
నగర పట్టణాన్ని హరిహరరాయలు నిర్మించాడు. ఈ సామ్రాజ్య స్థాపనకు
విద్యారణ్యుడను ఒక పండితుని నైతిక ప్రోత్సాహం చాలా వుంది.

విజయనగర సామ్రాజ్య చరిత్రను మూడు దశలుగా విభజింప
వచ్చును :

1) 1336-1480 వరకు ప్రథమ దశ–ఈ దశలో విజయనగర
రాజ్యం కన్నడ, తమిళ ప్రాంతాలను, రాయలసీమను ఆక్రమించు
కున్నది.

2) 1480-1550 ఈ దశలో తెలంగాణా మినహా ఆంధ్రదేశ
మంతా కృష్ణరాయల పరిపాలన క్రింద వున్నది.

3) 1550-1650 - ఇది పతనావస్థ. 1565లో తళ్ళికోట
యుద్ధంలో ఓడిపోయిన మీదట క్రమంగా రాజ్యం శిథిలమై, 1650 కి
పూర్తిగా అంతరించింది.

# సామ్రాజ్య స్థాపన (1336-1448)

విజయనగర సామ్రాజ్య స్థాపకులు, ఆంధ్రులా, కన్నడులా ? సమస్య వుంది. హిందూ రాజుల నైక్యపరచి, మహమ్మదీయులను ప్ర టించడం సామ్రాజ్య స్థాపనలో ప్రధానాశయం. తెలుగు, కన్నడ విభే కాక హిందూ, ముస్లిం మత విభేదాలు నాడు ప్రముఖపాత్ర వహించా హరిహర బుక్కరాయ లిద్దరూ కాకతీయ ప్రతాపరుద్రుని బంధు తెలుగువారు అతనివద్ద సైనికాధికారులుగా వున్నారు. ఓరుగల్లు ప నంతరం ఆనెగొంది (హంపీ) వెళ్ళి అక్కడ కన్నడ రాజైన జంబు రుని కొలువులో చేరారు. మహమ్మద్ బీన్ తుగ్లక్‌చే ఖయిదు చేయ తిరిగి విడిపించబడి రాజ్యస్థాపనకు పూనుకున్నారు. ఈ వంశం తెల వంశం అయినప్పటికీ, కన్నడ దేశంలో స్థిరపడి, 150 సంవత్స ప్రధానంగా కన్నడ దేశాన్నే వీరు పరిపాలించారు. కన్నడ భా ప్రధానంగాను, తెలుగును కొంతవరకు వీరు పోషించారు.

విజయనగర సామ్రాజ్యం 1336లో స్థాపించబడ్డది. రాజ్యస్థ కుడు హరిహరరాయలు.

తర్వాత ఇతని తమ్ముడు బుక్కరాయలు రాజ్యపాలన చేశా ఇతని కాలంలో మదుర రాజ్యం కూడా విజయనగరంలో కలిసిపోయి మదురను జయించినవాడు బుక్కరాయల కుమారుడు కుమార కంపన

బుక్కరాయలు పశ్చిమ సముద్రతీరమందలి గోవా రేవు పట్ట స్వాధీనం చేసుకున్నాడు. పోర్చుగీస్ వ్యాపారస్థులు గోవా రేవు ద్వా విస్తార వ్యాపారం చేస్తూ వుండేవారు. నాటినుండి గోవా రేవు పట్ట విజయనగర రాజుల క్రిందనే ఉన్నది.

బుక్కరాయలకాలంలో విద్యారణ్యుని సోదరుడు సాయణాచార్యు రాజ గురువుగా వుండేవారు. వేదాలకు సాయణుడు భాష్యం వ్రాశాడు. భాష్యాలన్నిటిలోకి సాయణ భాష్యం ప్రసిద్ధమైనది.

ఇతని తర్వాత సంగమ వంశస్థులయిన నలుగురు రాజులు పాలించారు. వీరిలో రెండవ దేవరాయలు (1423-1446) ముఖ్యు ఇతని కాలంలో రాయలసీమ అంతా విజయనగర రాజుల స్వాధీనమైం

తెలంగాణాలోని రాచకొండ పద్మనాయకులు, రాజమహేంద్రవ

రెడ్డిరాజులు విజయనగరం ఆధిపత్యాన్ని అంగీకరించారు. రెండవ దేవ రాయలు తెలుగు భాషను ప్రోత్సహించాడు. శ్రీనాథుడు ఇతని ఆస్థానంలో స్వర్ణాభిషేకాన్ని, కవిసార్వభౌమ బిరుదాన్ని సంపాదించాడు. తెలుగు రాయడని ఈ రాజును శ్రీనాథుడు కీర్తించాడు.

సింహళం, మలియా, జావా మొదలయిన దూర ప్రాంతాల నుండి ఇతని ఆస్థానానికి కానుకలు వచ్చేవి.

ఇతని తర్వాత మల్లికార్జునరాయలు, విరూపాక్షరాయలు పరిపాలించారు. విరూపాక్షరాయలు విషయ లంపటుడు, అసమర్థుడైనందువల్ల సేనాని సాళువ నరసింహరాజు రాజ్యాధికారాన్ని స్వీకరించాడు.

# సామ్రాజ్య విస్తరణ (1480-1550)

సాళువ నరసింహరాజు తెలుగుసేనాని. ఇతని కేంద్ర స్థానం చంద్రగిరి. తరతరాలుగా విజయనగర రాజులవద్ద ఈ వంశస్థులు సేనా నాయకులుగా వున్నారు. వారితో బంధుత్వాలు నెరపాడు. అసమర్థుడైన విరూపాక్షరాయని పరిపాలన వల్ల కల్లోలితమయిన సామ్రాజ్యాన్ని నరసరాజు సంరక్షించాడు. ఇతడు 1494 వరకు పరిపాలించాడు.

ఇతని తర్వాత పది సంవత్సరాలపాటు ఇతని కుమారులు రాజ్యం చేశారు. అల్పవయస్కులగు వారిద్దరూ చనిపోవటమో లేక చంపబడటమో జరిగింది. తర్వాత ఇతని సేనానాయకుడు తుళువ నరస నాయకుడు రాజయినాడు. రాజ్యకాంక్షతో సేనానులు, రాజులను పదవీచ్యుతులనుచేసే సాంప్రదాయం విజయనగరం రాజ్యంలో ప్రారంభమయింది. తుళువ వంశం కూడా సాళువ వంశం వలెనే తెలుగు వంశం. తుళువ నరస నాయకుని తర్వాత ఆతని కొడుకు నరసింహరాయలు పరిపాలించాడు. వీర నరసింహరాయలు 1509లో మరణించగా సవతి తమ్ముడు కృష్ణదేవ రాయలు రాజ్యం ఆధిష్టించాడు.

## కృష్ణదేవరాయలు

వీర నరసింహరాయల మరణానంతరం మంత్రి తిమ్మరుసు సహాయంతో కృష్ణదేవరాయలు పరిపాలించసాగాడు. ఇతడు 1509 నుండి

# సామ్రాజ్య స్థాపన (1336-1448)

విజయనగర సామ్రాజ్య స్థాపకులు, ఆంధ్రులా, కన్నడులా సమస్య వుంది. హిందూ రాజుల నైక్యపరచి, మహమ్మదీయులను ప్రతి ఘటించడం సామ్రాజ్య స్థాపనలో ప్రధానాశయం. తెలుగు, కన్నడ విభే కాక హిందూ, ముస్లిం మత విభేదాలు నాడు ప్రముఖపాత్ర వహించా హరిహర బుక్కరాయ లిద్దరూ కాకతీయ ప్రతాపరుద్రుని బంధువు తెలుగువారు అతనివద్ద సైనికాధికారులుగా వున్నారు. ఓరుగల్లు ప నంతరం ఆనెగొంది (హంపి) వెళ్ళి అక్కడ కన్నడ రాజైన జంబుకే దుని కొలువులో చేరారు. మహమ్మద్ బీన్ తుగ్లక్ చే ఖయిదు చేయ తిరిగి విడిపించబడి రాజ్యస్థాపనకు పూనుకున్నారు. ఈ వంశం తెల వంశం అయినప్పటికీ, కన్నడ దేశంలో స్థిరపడి, 150 సంవత్సర ప్రధానంగా కన్నడ దేశాన్నే వీరు పరిపాలించారు. కన్నడ భా ప్రధానంగాను, తెలుగును కొంతవరకు వీరు పోషించారు.

విజయనగర సామ్రాజ్యం 1336లో స్థాపించబడ్డది. రాజ్యస్థా కుడు హరిహరరాయలు.

తర్వాత ఇతని తమ్ముడు బుక్కరాయలు రాజ్యపాలన చేశా ఇతని కాలంలో మదుర రాజ్యం కూడా విజయనగరంలో కలిసిపోయిం మదురను జయించినవాడు బుక్కరాయల కుమారుడు కుమార కంపన

బుక్కరాయలు పశ్చిమ సముద్రతీరమందలి గోవా రేవు పట్ట స్వాధీనం చేసుకున్నాడు. పోర్చుగీస్ వ్యాపారస్థులు గోవా రేవు ద్వా విస్తార వ్యాపారం చేస్తూ వుండేవారు. నాటినుండి గోవా రేవు పట్ట విజయనగర రాజుల క్రిందనే ఉన్నది.

బుక్కరాయలకాలంలో విద్యారణ్యుని సోదరుడు సాయణాచార్యు రాజ గురువుగా వుండేవారు. వేదాలకు సాయణుడు భాష్యం వ్రాశాడు. వే భాష్యాలన్నిటిలోకి సాయణ భాష్యం ప్రసిద్ధమైనది.

ఇతని తర్వాత సంగమ వంశస్థులయిన నలుగురు రాజులు పరి పాలించారు. వీరిలో రెండవ దేవరాయలు (1423-1446) ముఖ్యు ఇతని కాలంలో రాయలసీమ అంతా విజయనగర రాజుల స్వాధీనమైం

తెలంగాణాలోని రాచకొండ పద్మనాయకులు, రాజమహేంద్రవర

రెడ్డిరాజులు విజయనగరం ఆధిపత్యాన్ని అంగీకరించారు. రెండవ దేవ రాయలు తెలుగు భాషను ప్రోత్సహించాడు. శ్రీనాధుడు ఇతని ఆస్థానంలో స్వర్ణాభిషేకాన్ని, కవిసార్వభౌమ బిరుదాన్ని సంపాదించాడు. తెలుగు రాయడని ఈ రాజును శ్రీనాధుడు కీర్తించాడు.

సింహళం, మలయా, జావా మొదలయిన దూర ప్రాంతాల నుండి ఈయన ఆస్థానానికి కానుకలు వచ్చేవి.

ఇతని తర్వాత మల్లికార్జునరాయలు, విరూపాక్షరాయలు పరిపాలించారు. విరూపాక్షరాయలు విషయ లంపటుడు, అసమర్థుడైనందువల్ల సేనాని సాళువ నరసింహరాజు రాజ్యాధికారాన్ని స్వీకరించాడు.

# సామ్రాజ్య విస్తరణ (1480-1550)

సాళువ నరసింహరాజు తెలుగు సేనాని. ఇతని కేంద్ర స్థానం చంద్రగిరి. తరతరాలుగా విజయనగర రాజులవద్ద ఈ వంశస్థులు సేనా నాయకులుగా వున్నారు. వారితో బంధుత్వాలు నెరపాడు. అసమర్థుడైన విరూపాక్షరాయని పరిపాలన వల్ల కల్లోలితమయిన సామ్రాజ్యాన్ని నరసరాజు సంరక్షించాడు. ఇతడు 1494 వరకు పరిపాలించాడు.

ఇతని తర్వాత పది సంవత్సరాలపాటు ఇతని కుమారులు రాజ్యం చేశారు. అల్పవయస్కులగు వారిద్దరూ చనిపోవటమో లేక చంపబడడమో జరిగింది. తర్వాత ఇతని సేనానాయకుడు తుళువ నరస నాయకుడు రాజయినాడు. రాజ్యకాంక్షతో సేనానులు, రాజులను పదవీచ్యుతులనుచేసే సాంప్రదాయం విజయనగరం రాజ్యంలో ప్రారంభమయింది. తుళువ వంశం కూడా సాళువ వంశం వలెనే తెలుగు వంశం. తుళువ నరస నాయకుని తర్వాత అతని కొడుకు నరసింహరాయలు పరిపాలించాడు. వీర నరసింహరాయలు 1509లో మరణించగా సవతి తమ్ముడు కృష్ణదేవ రాయలు రాజ్యం అధిష్టించాడు.

## కృష్ణదేవరాయలు

వీర నరసింహరాయల మరణానంతరం మంత్రి తిమ్మరుసు సహాయంతో కృష్ణదేవరాయలు పరిపాలించసాగాడు. ఈతడు 1509 నుండి

1530 వరకు పరిపాలించాడు. కృష్ణదేవరాయలు అత్యంత ప్రతిభాశాలి, సేనాని, బహుభాషా కోవిదుడు, రాజ్యతంత్రజ్ఞుడు. సామ్రాజ్య విస్తరణ చూస్తూనే సుస్థిర పరిపాలన కవసరమయిన అనేక సంస్కరణలను ప్రవేశపెట్టాడు. తెలుగు, కన్నడ భాషలను రెంటినీ ఆదరించాడు. తెలుగు భాషపట్ల అభిమానం చూపాడు.

కృష్ణదేవరాయలు మొదట దక్షిణ దిగ్విజయం ప్రారంభించి ఉమ్మత్తూరు, శివసముద్రం దుర్గాలను సాధించాడు. ఈ రెండూ కావేరీ తీరాన ఉన్నవి. శ్రీరంగపట్నం కూడా స్వాధీనపరుచుకున్నాడు. తన దక్షిణాపథ రాజ్యానికంతా శ్రీరంగపట్నం కేంద్రంగా చేసి కెంపగౌడ్, పరప్ప గౌడ్ అనువారిని సామంతులుగా నియమించాడు. కెంపగౌడ్ బెంగుళూరు నగర నిర్మాత. ఇదే సమయంలో తంజావూరు, మదుర, జింజి ప్రాంతాలను కూడా కృష్ణదేవరాయలు ఆక్రమించుకున్నాడు.

తంజావూరు, మదురలకు తెలుగు సేనానులు పరిపాలకులయినారు. విజయనగర రాజ్యం పటిష్టంగా వున్నంత వరకూ ఈ రెండు రాజ్యాలు సామంత రాజ్యాలుగా వుండేవి. అటు తర్వాత ఇవి స్వతంత్ర రాజ్యాలయినవి. తంజావూరు రాజ్యానికి చెవ్వప్ప నాయకుడు 1535లో నియమితుడైనాడు. మదురకు పరిపాలకుడుగా విశ్వనాధనాయకుని కృష్ణదేవరాయలే నియమించాడు.

దక్షిణ దిగ్విజయం తరువాత కృష్ణదేవరాయలు ఉత్తర దిగ్విజయం ప్రారంభించాడు. ఉదయగిరి, కొండవీడు, కొండపల్లి, బెల్లంకొండ, నాగార్జునకొండ, అద్దంకి మొదలయిన దుర్గాలన్నిటినీ గణపతుల వద్దనుండి జయించాడు.

రాయల మూడవ దండయాత్ర రాయచూరు దుర్గంపైన. ఇంత వరకు కృష్ణదేవరాయలు ముఖాముఖీ మహమ్మదీయులతో తలపడలేదు. తన సామ్రాజ్యాన్ని ఇతర దిశలలో విస్తరించుకోవటంలో మాత్రమే నిమగ్నుడైనాడు. 1520లో రాయచూరు దుర్గాన్ని ముట్టడించి,ముస్లిం సేనలను ఓడించి ఆ దుర్గాన్ని స్వాధీనం చేసుకున్నాడు.

కృష్ణదేవరాయలు దక్షిణ హిందూ దేశాన్నంతటినీ జయించి, ఏకచ్ఛత్రాధిపత్యం చేస్తూ ఉండగా, దక్కనులోని బహమనీ రాజ్యం శిథి

పూర్, అహ్మద్‌నగర్, బీదర్. బీరార్, గోల్కొండ అని ఐదు విభాగాలైంది. శత్రురాజ్యంలో వచ్చిన యీ అంతఃకలహాలు కృష్ణరాయల సామ్రాజ్య విస్తరణకు అనుకూల పరిస్థితులను కల్పించాయి.

కృష్ణదేవరాయలు మరణానంతరం, అతని తమ్ముడు అచ్యుతరాయలు పరిపాలించాడు. అచ్యుతరాయలు మరణంతో సింహాసనానికై పెనుగులాట ప్రారంభమయింది. అచ్యుతరాయల కుమారుడు బాలుడైన వేంకటపతిరాయుడు సింహాసనం అధిష్టించాడు.

రాజ్యాధికారం కొరకు మంత్రులు, సేనానులు రెండు పక్షాలైనారు. వేంకటపతిరాయని మేనమామ సకలం తిమ్మయ్య ఒక పక్షానికి, కృష్ణరాయల అల్లుడు ఆర్వీటి రామరాయలు మరొక పక్షానికి నాయకత్వం వహించారు. బాలుడైన వేంకటపతిరాయలు మరణించిన మీదట సకలం తిమ్మయ్య రాజు కావలెనని ప్రయత్నించాడు. అళియ రామరాయలని ప్రసిద్ధిచెందిన ఆర్వీటి రామరాయలు యీ ప్రయత్నాన్ని ప్రతిఘటించి, అచ్యుతరాయల తమ్ముని కుమారుడైన సదాశివరాయలను బాలుని సింహాసనంపై ఉంచి, తానే నిజమయిన పరిపాలకుడై 23 సంవత్సరాలు రాజ్యమేలాడు. సకలం తిమ్మయ్య ఆత్మహత్య కావించుకున్నాడు. ఆర్వీటి వంశ పరిపాలన ప్రారంభమైంది.

రామరాయలు, అంతవరకూ విజయనగరరాజులు అవలంబించిన విధానానికి స్వస్తిచెప్పి, హిందూమత దురభిమానాన్ని ప్రోత్సహించాడు. ముస్లిం నవాబుల మధ్య అంతఃకలహాలను రగుల్కొల్పి డక్కను పీఠభూమి నంతనూ ఆక్రమించ యత్నించాడు. రామరాయల జీవితమంతా యుద్ధాలతోనే గడిచింది.

సామ్రాజ్య విస్తరణకు కృష్ణదేవరాయలు సైతం అనేక దండయాత్రలు జరిపినవాడే. కాని యుద్ధాలు ముగిసిన మీదట ఓడిపోయిన వారిని గౌరవంగా చూసి వారితో బంధుత్వాలు ఏర్పరచుకొని, వారి స్నేహాన్ని సంపాదించాడు. అళియ రామరాయలు అందుకు వ్యతిరేకంగా, ఓడిపోయిన వారిని అవమానించి, కక్ష, ద్వేషం పెంచి మిత్రులను సైతం శత్రువులను చేసుకున్నాడు.

రామరాయలు తన 23 ఏండ్ల పరిపాలనలో నాలుగుసార్లు అహమ్మద్ నగరు, బీజపూర్ రాజ్యాలపై దాడిచేసి ఓడించాడు. రామరాయల

ధాటికి తాళలేక, బీజపూరు నవాబైన ఆలీఆదిల్‌షా, రామరాయలతో సంధి చేసుకొని విజయనగరం వచ్చి రామరాయలు తనకు తండ్రి అని, తాను ఆతనికి దత్తపుత్రుడనని వినయ విధేయతలతో వర్తించసాగాడు.

ఒక నవాబు తన కంతటి గౌరవం ఇవ్వటంతో ఆళియ రామరాయలు మరింత గర్వోన్నతుడైనాడు. ఆదిల్‌షా కొరకు రెండుసార్లు అహమ్మద్‌నగర్‌పై దండెత్తి ముస్లిం ప్రజలను బాధలుపెట్టి, వారి మత గ్రంథాలను ధ్వంసంచేసి, మతద్వేష పిశాచాన్ని రగుల్కొల్పాడు.

దాంతో ఆదిల్‌షా సైతం రామరాయలకు ఎదురుతిరిగాడు. దక్కను నవాబులందరూ ఏకమయి, 1565లో జరిగిన తళ్ళికోట యుద్ధంలో రామరాయలను ఓడించారు. ఆతనిని వధించి ఆతని శిరస్సును బల్లానికి గుచ్చి విజయనాదం చేశారు. విజయనగర సేనలు చెల్లాచెదరయినవి.

విజయనగర యుగంలో జరిగిన అసంఖ్యాకమయిన యుద్ధాలు హిందూ ముస్లిం ప్రాతిపదికపై జరిగినవికావు. శత్రువుయొక్క శత్రువు మిత్రుడు అను రాజనీతి ఈ యుద్ధాల కన్నిటికీ మూలం. ముస్లిం రాజ్యాలు తమలో తాము కలహించుకొని, విజయనగర రాజుల సహాయం పొందేవి. హిందూరాజులు తమలో తాము కలహించుకొని మహమ్మదీయ నవాబుల సహాయం స్వీకరించేవారు. రెడ్డి రాజులకు పద్మవెలమలకు స్పర్ధ. గజపతులకు, నరపతులకు పోటీ. బీజపూర్, అహమ్మద్‌నగర్ నవాబుల మధ్య ఈసు. తళ్లికోటవంటి యుద్ధాలలో మాత్రమే హిందూ, ముస్లిం సామ్రాజ్య సేనలకు ముఖాముఖి ఘర్షణ జరిగింది.

కృష్ణదేవరాయల సైనికబలాన్ని గురించి పేస్ ఇలా వ్రాస్తున్నాడు: "ఈ రాజువద్ద పది లక్షల సైనికులు సంవత్సరం పొడుగున వుంటారు. ఇదంతా స్థిరసైన్యము. వీరిలో 35వేల మంది గుర్రపు రౌతులున్నారు. ఏ క్షణంలోనైనా ఈ సైన్యం యుద్ధానికి సిద్ధంగా వుంటుంది. ఇంత పెద్ద సైన్యాన్ని పోషించడానికి రాజుకు డబ్బెక్కడనుండి వస్తుంది? ఈ సైన్యమంతా వివిధ సామంత నాయకుల పోషణ క్రింద వుండేది. ఈ సామంతులకు వేర్వేరు ప్రాంతాలపై అధికారం వుంటుంది.

"ఆ ప్రాంతంలో పన్నులు వసూలు చేసుకోవటం మొదలయిన

బాధ్యత అంతా ఆ సామంతులదే. ప్రతి సామంతరాజు ఎంతెంత సైన్యాన్ని పోషించాల్సిందీ కృష్ణదేవరాయలే నిర్ణయిస్తాడు.

"సైన్యాన్ని పోషించుటతోపాటు ఈ సామంతులు ప్రతిసంవత్సరం రాజుకు కప్పం చెలిస్తూ వుంటారు-రాజుగారికి సంతానం కలిగినప్పుడు, రాజుగారి జన్మదినోత్సవం నాడు వీరు బహుమానాలిస్తూ వుంటారు"అని.

ఇదే విషయమయి న్యూనిజ్ ఇలా వ్రాస్తున్నాడు: "విజయనగర రాజులు ఎంత సైన్యం కావాలంటే అంత సైన్యాన్ని సమీకరించగలరు. అచ్యుతరాయునికు పదాతిదళమే 6 లక్షలకు పైగా వుంది. 24వేల గుర్రా లున్నవి. వీటి పోషణ బాధ్యత అంతా సామంతులదే. ఈ సామంతులు కౌలుదార్లవంటివారు. ఒక సామంతుడున్నాడు. అతను తన ప్రాంతంలో 120 లక్షల నాణెములు వసూలు చేస్తాడు. ఇందులోనుంచి 66 లక్షల నాణెములు కప్పం చెల్లిస్తాడు. మిగతా ధనంతో సైన్యాన్ని పోషిస్తాడు. సామాన్య రైతులు చాలా బాధపడుతున్నారు. ఈ సామంతులు ప్రజలను అతి నిరంకుశంగా పరిపాలనచేస్తూ వుంటారు."

కృష్ణదేవరాయలకు పూర్వం ఇంతటి పెద్ద సైన్యాన్ని పోషించిన రాజులు లేరు. కాకతీయులకుగల స్థిర సైన్యం కొద్దిపాటి మాత్రమే. యుద్ధం వచ్చినప్పుడు గ్రామాలనుండి సైనికులను సమీకరించేవారు. విస్తార మయిన స్థిర సైన్యాన్ని పోషించే పద్ధతి మహమ్మదీయులు ప్రవేశపెట్టారు. కృష్ణదేవరాయలు కూడా అదే పద్ధతి అవలంబించాడు.

విజయనగర రాజులందరూ వర్తక వాణిజ్యాల అభివృద్ధికి, వ్యవ సాయాభివృద్ధికి విస్తారంగా కృషిచేశారు.

పేస్ ఇలా వ్రాస్తున్నాడు :

"విజయనగరంచుట్టూ 72మైళ్ళ పొడవుగల కొండలవరస వుంచే. ఈ ఆవరణలోపల పండ్లతోటలు, సారవంతమయిన భూములు విస్తారంగా ఉన్నాయి. జలసమృద్ధిగల చెరువులు అనేకం వున్నవి. వర్తకులు-నివసించే వీధులలో కెంపులు, వజ్రాలు, నీలాలు, పచ్చలు, ముత్యాలు కుప్పలు కుప్పలుగా వున్నాయి. నేనొక కొండ యెక్కి పట్టణమంతా చూశాను. రోము నగరమంత పెద్దదిగాను, సుందరమైనదిగాను నాకు విజయనగరం కనిపించింది."

ఇదే విషయమై అబ్దుల్ రజాక్ అను ముస్లిం చరిత్రకారుడు ఇలా వ్రాస్తున్నాడు: "సప్త ప్రాకారములచే చుట్టబడిన ఏడు దుర్గాలు ఈ నగరంలో వున్నాయి. మొదటి దుర్గము మొదలు మూడవ దుర్గము వరకు పొలాలు, ఉద్యానవనాలు వున్నాయి. మూడవ దుర్గం నుండి ఏడవ దుర్గం వరకు ఇండ్లు, వాకిళ్ళు, బజారులు ప్రజలతో కిటకిటలాడుతున్నవి."

రాజనీతి విషయమై కృష్ణదేవరాయలకు గల అభిప్రాయాలను ఆయన వ్రాసిన ఆముక్తమాల్యదనుండి గ్రహించవచ్చును. "దేశంమధ్యలో అరణ్యా లుండరాదు. దొంగలు, దారి దోపిడీగాండ్రు దానిని స్థావరం చేసుకొంటారు. కాని సరిహద్దులలో అరణ్యా లుండటం మంచిది. అరణ్యంలో అడవిజాతులవారితో స్నేహసంబంధాలు నెలకొల్పుకొనుట ద్వారా రాజ్యానికి వారు కాపలాదారులుగా వుంటారు. ఆ పరిసర భూములు నిర్ధనులైన శూరులకు ఉచితంగా సాగుకు యివ్వవలెను. అడవిజాతులవారు, ఈ శూరులు ఒకరిప్రక్కన ఒకరు వుండటంవల్ల ఒకరిమీద మరొకరు కాపుగా వుంటారు. ఇద్దరిమధ్య అంతఃకలహాలు వచ్చినా మంచిదే. ఆ అవకాశాన్ని వినియోగించుకొని రాజు పెత్తనాన్ని స్థాపించుకోవచ్చు. శత్రురాజులు సామంత ప్రభువులను సామ, దాన, భేద, దండోపాయాల ద్వారా లోబరచుకొని పర రాజ్యాలను ఆక్రమించవలెను. రాజు శత్రువులను జయింపవచ్చును. దుర్గములను కట్టుకొనవచ్చును. కాని శత్రు స్త్రీలను పుట్టింటి ఆడపడుచులవలె గౌరవించవలెను. వారి యెడల అనాదరముగాని, వాక్పారుష్యముగాని పనికిరాదు—".

క్రీ॥శ॥ 1470లో దక్షిణ హిందూదేశం పర్యటించిన అల్నాన్జో నికిటిన్ అను రష్యన్ వ్యాపారస్తుడు ఆనాటి యుద్ధాలను యిలా వర్ణించాడు :

"బలమైన యీ హిందూ మహారాజుల దుర్గంపై మాలిక్ ఖాన్ ముట్టడి చేశాడు. రాత్రింబగళ్ళు యుద్ధం జరిగింది. మహమ్మదీయుల సైన్యం 20 రోజులు వరుసగా అన్నము, నీళ్ళు ముట్టకుండా పోరాడినవి. భారీ ఫిరంగులను ముట్టడిసేనలు ప్రయోగించినవి. చిట్టచివరకు దుర్గం కోల్పడ్డది. 5 వేలమంది మహమ్మదీయ సైనికులు ఈ ముట్టడిలో మరణించారు. నగరంలోకి ప్రవేశించినమీదట నవాబు 20 వేలమంది హిందువులను,

స్త్రీలను, పురుషులను తలలు నరికి చంపించాడు. మరొక 20 వేలమందిని యుద్ధ ఖైదీలుగా చేసి బానిసలుగా అమ్మివేశాడు. ఇంతచేస్తే దుర్గంలోని కోశాగారంలో ధనమేమీ దొరకలేదు. నగరాన్ని ముస్లిం సేనలు ఖాళీ చేసినవి."

విజయనగర రాజ్య స్థాపన 1336లో, బహమనీ రాజ్యస్థాపన 1347లో రెండూ ఢిల్లీ సుల్తానుల నిరంకుశ సామ్రాజ్య వ్యవస్థపై తిరుగుబాట్లు, రెంటి లక్ష్యం స్వతంత్ర రాజ్య సంస్థాపన.

హరిహర రాయలకు అదనంగా హిందూమత సంరక్షణోద్దేశం ఉన్న మాట నిజం. బహమనీ రాజ్యస్థాపనకు మరొక కారణం వుంది. ఢిల్లీ సుల్తాన్ మహమ్మద్ బిన్ తుగ్లక్ ఆదేశం మేరకు అతని సేనానులలో ఒకడయిన అజీజ్ దక్కన్ అమీర్లందరినీ తన సమక్షానికి పిలిపించి వారిలో 80 మందిని అక్కడికక్కడే సభాస్థలిలో వధించాడు. ఈ క్రూరత్వంతో భయోత్పాతం కలిగిన హతశేషులు పారిపోయి తలదాచుకొని, ఏమయినాసరే దక్కనులో స్వతంత్ర రాజ్యం స్థాపించవలసిందేననే నిర్ణయానికి వచ్చారు. వారిలో ముఖ్యులు బహమనీ రాజ్య స్థాపకుడయిన అల్లాఉద్దీన్ హసన్ బహమనీషా.

బహమనీ సుల్తానులు 1347–1538 వరకు అనగా రెండు శతాబ్దాలు యావత్తూ దక్కన్ పీఠభూమిని పాలించారు. ఒక దశలో వీరి రాజ్యం తూర్పున రాజమండ్రి, పశ్చిమాన గోదావరి, ఉత్తరాన ఖాందేష్, దక్షిణాన కృష్ణానదివరకు వ్యాపించింది.

1463–1482 మధ్య బహమనీ రాజ్యానికి మంత్రిగా వున్న మహమ్మదు గవాన్ కృష్ణరాయల మంత్రి తిమ్మరుసుతో సమానుడు. ప్రభు భక్తిపరాయణుడు. దక్కనీలకు, అఫాకీలకు మాత్రమేకాక, హిందువులకు, ముస్లింలకు కూడా సఖ్యత చేకూర్చాడు. బహమనీ రాజధాని బీదర్‌లో ఒక కళాశాల స్థాపించాడు. పరిపాలనా సంస్కరణలు యెన్నో చేశాడు. నిరంకుశోద్యోగులను అదుపులో పెట్టాడు. రష్యన్ యాత్రికుడు నికిటిన్ ఈ కాలంలోనే దక్కను సందర్శించి బహమనీ రాజ్య ప్రశంస చేశాడు. తిమ్మరుసు వలెనే గవాన్ నిరాధారమైన ఆరోపణలకు గురి అయ్యాడు. తాను విశ్వాసపాత్రంగా కొలిచిన సుల్తాన్‌చే, 1481లో 73వ

ఏట కొండపల్లికోటలో వధించబడ్డాడు. తిమ్మరుసుకు అంధత్వం ప్రాప్తిం చింది. గవాన్ ప్రాణాలే బలిపెట్టాడు.

1535–1724 కాలంలో బహమనీ రాజ్యం ఐదు భాగాలయింది. అహ్మదనగర్‌లో నిజాంషాహిలు, బీజాపూర్‌లో అదిల్‌షాహిలు, గోల్ కొండలో కుతుబ్‌షాహిలు, బీదర్‌లో బరీద్‌షాహిలు, బీరార్‌లో ఇమాద్ షాహిలు పరిపాలించారు. బీరార్, బీదర్‌లు అతిచిన్న రాజ్యాలు, మిగతా మూడు పెద్దవి.

ఈ రాజ్యాలమధ్య 2 శతాబ్దాలు జరిగిన అంతర్యుద్ధాలు, కుట్రలు, హత్యలు, దురాక్రమణలు అన్నీ కేవలం రాజ్యకాంక్షతో జరిగినవి. ఎల్లప్పుడూ యెక్కడో ఒకచోట యేదో ఒక సుల్తాన్ మరొక సుల్తాన్‌తో యుద్ధం చేస్తూనే వున్నాడు.

విజయనగరం, బీజాపూర్ రాజులు, కృష్ణా-తుంగభద్రా నదీలోయ ప్రాంతమైన రాయచూర్, ముద్గల్ ప్రాంతాలకై నిరంతరం ఘర్షణ పడేవారు. బీజపూర్, అహమ్మదనగర్ సుల్తాన్‌లు ప్రధాన పారిశ్రామిక కేంద్రమయిన షోలాపూర్ కొరకు ఘర్షణ పడేవారు. ఇక్కడ హిందూ ముస్లిం సమస్య లేదు. సారవంతమయిన భూముల కొరకు, పారిశ్రామిక కేంద్రాలు కొరకు పోటీ మాత్రమే.

బహమనీ సుల్తానులు, వారి వారసులయిన అయిదుగురు సుల్తానులలో హెచ్చుమంది షియాలు, పర్షియా, టర్కీలనుండి దక్కన్‌కు సముద్ర మార్గాన వచ్చిచేరిన షియా ధోరణి ప్రభావానికి గురిఐనవారు. ఇలా వచ్చి స్థిరపడిన వారిని అపాకీలు, హబాషిలు అనేవారు. వీరికి మత సహనం హెచ్చు.

వీటికి పోటీగా దక్కనీలు ఉండేవారు. అల్లాఉద్దీన్ ఖిల్జీ తుగ్లక్ దండయాత్రలతో, ఉత్తరాది నుండి దక్షిణాదికి వచ్చిన వీరు సున్నీలు, ఆఫ్ఘన్ తెగకు చెందినవారు. మత క్రౌర్యం హెచ్చు. ఈ రెండు వర్గాల ఘర్షణ దక్కను సుల్తాన్‌ల చరిత్రపై గొప్ప ప్రభావం కలిగివుంది.

4 శతాబ్దాలకు పైగా సుల్తాన్‌ల పరిపాలన సాగినా, దక్కన్‌లో పెద్ద యెత్తున మతమార్పిడిలేదు. ఏ సుల్తాను ప్రత్యేకించి అందుకు ప్రయత్నించిన ఉదాహరణలేదు. ముస్లింల సంఖ్య ఏనాడూ నూటికి 20 శాతానికి

మించలేదు. రాజధానీ నగరాలలో మాత్రం పెత్తనం పూర్తిగా షియా చేతుల్లో వుండేది. అంతఃపుర కుట్రలతోనే వారికి సరిపోయింది.

హిందువులలో మహారాష్ట్రులు హెచ్చు. వీరిలో నాథ్‌పంధీ మహాను భావ ఉద్యమాలు, కన్నడ, ఆంధ్ర ప్రజలలో వీరశైవ, జైన ధోరణులు ప్రబలంగా వుండేవి. వీటన్నిటి ప్రభావంతో కట్టు బొట్టు ఆహారం అల వాట్లు మొదలయినవాటిలో దక్కన్‌లో మిశ్రమ సంస్కృతీ బీజాలు ఏర్పడ్డాయి.

గోల్కొండను పాలించిన కుతుబ్‌షాహీలలో ఇబ్రహీం కుతుబ్ షాహి (1550-1580) ముఖ్యుడు. రాజ్యానికి రాకపూర్వం సుమారు 7 సంవత్సరాలు విజయనగరంలో రామరాజు ఆశ్రయంలో వున్నాడు. కనుకనే తెలుగు భాషపై అభిమానం పెంచుకున్నాడు. మల్కిభరాం పేరుతో తెలుగు సాహిత్యంలో సుప్రసిద్ధుడైన సుల్తాన్ ఇతడు. పెక్కు తెలుగు కావ్యాలకు కృతిపతి.

కుతుబ్‌షాహీలలో ఆఖరు రాజు అబ్దుల్ హసన్ కుతుబ్‌షాహి (1672–1687) తానీషాగా సుప్రసిద్ధుడు. అక్కన్న మాదన్నలు ఇతని వద్ద మంత్రులు. కంచర్ల గోపన్న (రామదాసు) ఈ కాలపువాడే.

తానీషాను ఎంతో విశ్వాసపాత్రంగా సేవించిన అక్కన్న, మాద న్నలు చిట్టచివరకు హైద్రాబాదు వీధులలో మతోన్మాదులచే హత్యగావించ బడ్డారు. గోపన్న ఖైదు చేయబడ్డాడు. తానీషా ఆస్థానంలో అప్పటికే మతోన్మాద శక్తులు పైచేయి సంపాదిస్తున్నవనేందుకు యీ ఘటనలు తార్కాణం. మొగల్ పాదుషా ఔరంగజేబు ఏజంట్ల పరోక్ష హస్తం యీ ఘటనల చాటున ఉన్నది. అక్కన్న, మాదన్నలను మంత్రి పదవుల నుండి తొలగించాలనేది తానీషాకు ఔరంగజేబు విధించిన షరతులలో ఒకటి (1686). ఈ షరతులతో ఔరంగజేబు లేఖ గోల్కొండకు చేరీ చేరకముందే అక్కన్న, మాదన్నలు హత్యగావించబడ్డారు.

పిమ్మట ఒక్కసంవత్సరంలోనే గోల్కొండ రాజ్యం ఔరంగజేబు వశమైంది. తానీషా ఎంతో ధైర్యంతో దుర్గ రక్షణ చేశాడు. చివరికిలొంగి పోయి ఖైదులో 1700 లో చనిపోయాడు. హైద్రాబాద్ పూర్వనామం బాగ్‌నగరం. తోటల నగరం. భాగ్యనగరం కాదు. షాజహాన్ ముంతాజ్

బేగమ్‌తో కలిసి దక్కన్‌లో ఉండగా జహంగీర్ చనిపోయాడు. ఢిల్లీకి పోవటానికి మధ్యప్రదేశ్‌లో అడ్డంగా తన మరొక సోదరుని సైన్యం వుంది. అప్పుడు షాజహాన్, మహమ్మద్ కులీకుతుబ్‌షా అనుమతితో గోల్కొండ రాజ్యంగుండా క్రిందికి దిగి మచిలీపట్నం వచ్చి సముద్ర మార్గాన ఒరిస్సా, బెంగాల్‌ల మీదుగా ఆగ్రా చేరుకున్నాడు. షాజహాన్, ముంతాజ్ బేగమ్‌లు మచిలీపట్నంలో అడుగుపెట్టినరోజు 12-10-1623.

మన దేశచరిత్రలో కొన్ని అంధకార యుగాలున్నాయి. దక్కన్ పీఠభూమి చరిత్ర అలాంటి వాటిల్లో ఒకటి.

ఈ అజ్ఞానానికి ప్రధాన కారణం భాషా సమస్య. బహమనీ సుల్తానులు వారి వారసులయిన ఐదు ముస్లిం రాజ్యాలు పర్షియన్, అరబిక్, దక్కన్, ఉర్దూ భాషలను అభిమానించారు. ఇందులో పర్షియన్ రాజభాష. ఈ రచనలలో చాలభాగం ఈనాటికీ అప్రచురితమై తాళపత్ర గ్రంథాల రూపంలో వుంది. ప్రచురితమైనవానిలో కూడా ఆంగ్లంలోకి అనువదింపబడినవి స్వల్పం.

ఈ గ్రంథాలలో నిర్దిష్టమైన చరిత్ర గ్రంథాలు అతిస్వల్పం. హెచ్చు భాగం మార్మిక కవిత్వం, సూఫీమతం, రాజప్రశంసలకు సంబంధించినవి.

భూమిపై రైతులకు, భూస్వాములకు పూర్తి హక్కులుండేవి. ఇవి వంశపారంపర్యంగా వస్తూ ఉండేవి. భూమిని అమ్మటానికి స్వేచ్ఛ వున్నప్పటికీ, అదే గ్రామస్థునికి, అందునా ఆ కుటుంబ సభ్యునికి లేక భౌగోళిక సామీప్యం గల రైతులకు అమ్మాలనే కట్టడి వుండేది.

కొన్ని కుటుంబాల సముదాయాన్ని జాత అనేవారు. మిరాసీదారులు హెచ్చుమంది. వంశపారంపర్యం అనుభవించే హక్కు మిరాసీ భూమిపై జాతి అంతటికీ సమిష్టి హక్కు వుండేది. సాగుమాత్రం ఏ కుటుంబానికి ఆ కుటుంబం చేసుకొనేది. గ్రామ పరిపాలన పాటిల్, కుల్కర్ణిల చేతులలో వుండేది. ఈనాటి మునసబులు, కరణాలకు వీరు సమానులు.

కొన్ని గ్రామాల సముదాయంపై అధికారి దేశ్‌ముఖ్. ఇతని సహాయకారి దేశపాండే. దేశ్‌ముఖ్‌కు మరొక పేరు దేశాయి. ఆ పై అధికారి సర్ దేశ్‌ముఖ్ లేక సర్దేశాయి.

ఆ పైన జమీందార్, జమీందారీ పద్ధతి బహమనీల కాలంలోనే ప్రారంభమయింది.

పన్నులు బహు విధాలు. భూమి పన్ను ప్రధానం. ఆరోవంతు ఆదాయాన్ని పన్నుగా వసూలు చేయటం సర్వసాధారణం.

భూచట్టాలు, పన్నుల విధానం, శిక్షాస్మృతి, హిందువులకు, ముస్లింలకు సమానమే. న్యాయ నిర్వహణలోనే వ్యత్యాసం. ఎవరి ధర్మసూత్రాలననుసరించి వాటికి న్యాయ నిర్ణయం జరుగుతూండేది.

మితాక్షర న్యాయానికి మూలపురుషుడయిన విజ్ఞానేశ్వరుడు క్రీ॥శ॥ 1125 లో చాళుక్య విక్రమాదిత్యుని ఆస్థానంలోనివాడు. ఇతను వ్రాసిన గ్రంథం మితాక్షర యాజ్ఞవల్క్య స్మృతికిది వ్యాఖ్యానం. బెంగాల్‌లో తప్ప, మిగతా భారతదేశం అంతటా మితాక్షర న్యాయమే అమలులోవుంది. దక్కన్ రాజుల పరిపాలనలో ఈ న్యాయం పూర్తిగా అమలు జరిగింది.

మహారాష్ట్రీలు, విజయనగర రాజులు, బహమనీ సుల్తానులు అందరూ తర తమ భేదాలతో ఈ న్యాయాన్నే అమలుజరిపారు. రాజు ధర్మానికి మూలం. మంత్రుల సలహాలను, న్యాయాధిపతుల సూచనలను అతను వినకపోవచ్చు. వినవచ్చు. ఉదారుడయితే వింటాడు, నిరంకుశుడైతే వినడు.

శిక్షాస్మృతి అతి కఠినంగా వుండేది. దొంగతనం, వ్యభిచారం, రాజద్రోహం అతి తీవ్ర నేరాలు. మరణశిక్ష, అంగవైకల్య శిక్షలు సర్వసాధారణం. బ్రాహ్మణుల విషయంలో మరణశిక్షలేదు. అంగవైకల్య శిక్షలూ చాలా అరుదు.

రాజదండం, దైవదండం, జాతిదండం అని శిక్షాస్మృతి మూడు విధాలు. మొదటిది రాజు, రెండవది మతాధిపతులు, మూడవది కులపెద్దలు విధిస్తారు. రాజదండం అనుభవించినవాడు సైతం మిగతా రెండు దండనలు అనుభవించ వలసినదే.

ముస్లిం చట్టం ఇదే విధంగా వుండేది. నవాబు ధర్మానికిమూలం, ఖురాన్ ననుసరించి అతడు పరిపాలించాలి. పరిపాలించకపోయినా చేయగలిగింది లేదు. ఆయన దయ.

తుగ్లక్ సామ్రాజ్యంపై తిరుగుబాటు ఫలితంగా బహమనీ రాజ్య ఏర్పడ్డది. హిందూ ప్రభువులు కూడా ఇందుకు తోడ్పడ్డారు. కనుక బ: మనీ రాజు స్థానిక ప్రభువుల మాటకు, సలహాకు విలువ ఇవ్వక తప్పే కాదు. మరొక వర్గం కూడా వుండేది. వీరు సూఫీలు. తుగ్లక్ దండయా కంటే ముందే ఈ మత ప్రచారకులు దక్కన్ ప్రవేశించారు. వీ మార్మిక ముస్లిం మతం. వ్యక్తిగత జీవితంలో వీరు సాధువులు. గౌర నీయులు. కాని రాజకీయాలలో వీరి పాత్ర హెచ్చు, ప్రజలలో వీరికి గ పలుకుబడి అందుకు కారణం. సూఫీలు, బహమనీ సుల్తానులను గద్దె వుంచడంలోనూ, దించడంలోనూ ప్రముఖ పాత్ర వహించారు. రాజకీ కుట్రలకు వీరి తోడ్పాటు ఎప్పుడూ వుండేది. అస్థిరతకు ఇదొక కారణ

హిందూ, ముస్లిం మతాలు రెంటిలోనూ రాజు దైవాంశసంభూతుడ అతను సమాధానం చెప్పుకోవలసింది దేవునికి మాత్రమే. నిరంకుశత్వా కిదే మూలం.

మహమ్మద్‌షా బహమనీ 20 వేల బందిపోటులను ఆరు నెల కాలంలో వధించినట్లు తెలుస్తున్నది. వీరిలో అత్యధికులు తిండిలేక, బం పోటు వృత్తి చేపట్టారు.

ద్వంద్వయుద్ధం ద్వారా న్యాయ నిర్ణయంచేసే పద్ధతి కూ ఉండేది. ఇందుకు న్యాయాధికారిదాకా వెళ్ళే పనికూడా లేదు. బీదర గుల్బర్గా నగర వీధులలో ఏదో ఒకమూల యిద్దరు వ్యక్తులమధ్య ద్వంద యుద్ధాలు, ఎవరో ఒకరు చనిపోవటం, అంతటితో న్యాయ నిర్ణయమైన భావించటం పరిపాటి. కోడిపందాలను చూసినట్లు పౌరులు ఈ ద్వంద యుద్ధాలు చూసేవారు. ఇందులో హిందూ, ముస్లిం విచక్షణలేదు భూస్వామ్య యుగ శౌర్యం, అమానుషత్వం అందరికీ ఒకటే.

గ్రామాధికార పదవిమాత్రమేకాక క్రింది స్థాయి నుండి పైస్థాయి వరకు రెవెన్యూశాఖ బ్రాహ్మణుల అధీనంలో ఉండేది. దేశ్‌ముఖ్‌ల అందరూ వారే.

పొరుగువాడి కోసం నీ స్వార్థాన్ని కొంత వదులుకోవాలి, అనే సూఫీ ఉద్యమ సూత్రం. మతసామరస్యం ముఖ్యం. హిందువులు, ముస్లింల సోదరభావంతో నివసిస్తూ దక్కన్ పీఠభూమి. ఉమ్మడి సంస్కృతి

క్షీద్రం కావటానికి సూఫీ ఉద్యమం ఒక కారణం. తాత్వికంగా వారు హిందువులలోని అచల వేదాంతుల వంటివారు. మార్మికతా, అస్పష్టత హెచ్చు. వారి బోధలు ఎవరికీ అర్థంకావు. బహుశా వారికి కూడా అర్థం వుండవు. సామాన్య ప్రజలు వీరిని మూఢభక్తితో చూసేవారు. విద్యాధికు లయిన ముస్లింలలో సూఫీమతం వ్యాపించక పోవటానికి ఇదొక కారణం. విద్యాధికులంతా ఖురాన్ పండితులయిన ముల్లాల పెత్తనంలో ఉండేవారు

సూఫీ ప్రచారకులలో కొందరికి రాజకీయాలలో కాలు పెట్టటం ఇష్టంలేదు. షేక్ బుర్హాన్ అట్టివారిలో ఒకడు. ఇతడు ఔరంగజేబు సమ కాలికుడు. దారాషుకోకు వ్యతిరేకంగా తాను సాగిస్తున్న పోరాటంలో షేక్ బుర్హాన్ తోడ్పాటు పొందాలని ఔరంగజేబు ఎంతో ప్రయత్నించాడు. అనేకసార్లు మారువేషాలతో బుర్హాన్ ప్రార్థనా సమావేశాలకు వెళ్ళాడు. దారా, కాఫిర్‌లతో కలిసిపోయినాడు. "మా తండ్రిని నిర్బంధించాడు. అతని దౌష్ట్యాన్ని నిర్మూలించేందుకు నాకు తోడ్పడవలసింది" అని ఔరంగజేబు బుర్హాన్‌ను కోరాడట. "మేము పేదవారము మామాటకు విలువే ముంది? మీరు రాజులు. ప్రజలకు క్షేమం చేయండి. మేము ప్రార్థిస్తాము" అని బుర్హాన్ అన్నాడు. ఔరంగజేబు దుర్బుద్ధికిది పరోక్షంగా తోడ్పడ్డది. దారాషుకోను చంపి, ఔరంగజేబు పాదుషా ఐ, తన తండ్రిని నిర్బం ధంలో ఉంచిన సంగతి మనకు తెలుసు.

దక్కన్ నవాబుల కాలంలోని సాహిత్యం హెచ్చు భాగం పర్షియన్, అరబిక్ భాషలలో వుండేది. మార్మిక మత కవిత్వం లేక ప్రేమకవిత్వం, మరాఠీ, కన్నడ, తెలుగు సాహిత్యం కూడా ఈ కాలంలో విస్తరించింది. సంస్కృత గ్రంథ రచన కూడా కొనసాగింది.

తెలుగులో శతక వాఙ్మయం, కన్నడంలో వచనం, మారాఠీలో అభంగాలు రూపొందటం, కర్ణాటకంలో వీరశైవ ఉద్యమం, మహారాష్ట్రలో మహానుభావ ఉద్యమం ఈనాటివే. ముస్లిం మతం తాకిడిని తట్టుకుని హిందూ మతం, సమాజం జీవించటానికి యత్నిస్తున్న సమయమది. ఈ ఉద్యమాలు కులవ్యవస్థపై తిరుగుబాటుచేసి భక్తిప్రధానమయిన ధోరణులను ప్రోత్సహించాయి. ఈ మతధోరణులకు అనుగుణంగానే ఆనాటి సాహిత్య సృష్టి సాగింది.

గ్రంథస్థం కాకుండా ఆనోట ఆ నోట ప్రచారమయిన స్త్రీ సాహిత్యం కూడా ఈ రోజులలోనే పెరిగింది. బాలనాగమ్మకథ, కాంభోజరాజు కథ, పాముపాట, లక్ష్మణ దేవర నవ్వులాంటి గేయ సాహిత్యం పెద్దది.

ఈ కాలంలో శిల్పకళకు గోల్కొండ, బీజపూర్, అహమ్మద్‌నగర్ తదితర పట్టణాలలోని మసీదులు, కోటలు, భవనాలు, యిత్యాదులే నిదర్శనం. ఇందులో కొన్ని మొగల్ దండయాత్రలలో ధ్వంసమయినాయి. ఐనా చాలా మిగిలేవున్నాయి. తాజ్‌మహల్‌కు నమూనాగా ఔరంగాబాదులో ఔరంగజేబ్ కుమారునిచే నిర్మితమయిన బీబీ కామక్‌బారా ఇందులో ముఖ్యమయినది. విజయనగర రాజుల శిల్ప సంపదను గురించి ప్రత్యేకించి చెప్పనక్కర్లేదు. హంపీ విజయనగర శిథిలాలే అందుకు సాక్ష్యం.

విజయనగర రాజులను "హిందూ రాజ్య రమా దురంధరు" లని కీర్తిస్తున్నాము. కాని కృష్ణరాయల సేనలోను, తళ్ళికోట యుద్ధంలో రామరాయల సేనలోను, వేల సంఖ్యలో పఠాన్ సైనికులు పాల్గొన్న సంగతి గుర్తించాలి. అక్బర్‌కు వ్యతిరేకంగా యుద్ధం చేసిన రాణా ప్రతాప్ సేనలో 50 వేల పఠానులున్నారు. అక్బరు తరఫున 1 లక్షమంది రాజపుత్రులు మాన్‌సింగ్ నాయకత్వాన పాల్గొన్నారు. డబ్బుకోసం ప్రాణాలు బలిపెట్టి అటూ ఇటూ ప్రాణాలు కోల్పోయిన ఈ లక్షలాది సైనికులకు మతంతో ప్రమేయం లేదు. వాటిని మతయుద్ధాలని ఎలా అనగలం?

అనరాదు ! ఐనా అంటున్నాం. ఎందువలన? అక్బర్, ఔరంగజేబులను ప్రశంసిస్తూ వ్రాసిన చరిత్రకారులు అలా వ్రాశారు గనుక శివాజీ, రాణాప్రతాప్, కృష్ణరాయలను ప్రశంసిస్తూ వ్రాసిన విద్వాంసులు కవులు అలా కీర్తించారు గనుక; ఆ రాజులు కూడా తమను తాము అలా భావించుకున్నారు గనుక.

చరిత్రకు మతపరమైన వక్రీకరణ జరిగిన తీరు అది.

# మతాల సహజీవనం

ఇస్లాం భారతదేశంలో స్థిరపడ్డది. హిందూమతం పక్కనే సహజీవనం చేయసాగింది.

కుల విభేదాలులేని ఏకేశ్వరోపాసన బోధించే మతం యిస్లాం. అనేక కులాలతో అనేక దేవతలతో సతమత మౌతున్నది హిందూమతం. ఇస్లాం తాకిడికి తట్టుకోవడం సహజంగానే కష్టమైంది. మతాంతీకరణ పెద్ద సంఖ్యలో జరిగింది. అంతా దౌర్జన్యంతో, రక్తపాతంతో, అధికార ప్రాబల్యంతోనే జరిగిందనుకోవటం పొరపాటు. అగ్ర వర్ణాల పెత్తందారీతనాన్ని సహించలేని పీడిత వర్గాలు తమకు తామే ఇస్లాం స్వీకరించారు. నేత వృత్తులవారు హెచ్చు సంఖ్యలో ఈ మార్పుకు గురయ్యారు.

మిగిలిన హిందూ సంఘంలో దురాచారాలు మరింత ఎక్కువయినాయి.

బాల్య వివాహాలు, మౌర్య, గుప్త, హర్షవర్ధనుల కాలంలో ఎక్కడా కనబడవు. 10వ శతాబ్దం తరువాతనే ఇవి ప్రారంభమైనాయి. పర్దా పద్ధతి వ్యాపించింది. చిన్నప్పుడే వివాహం చేసి, పర్దాలో నిర్బంధిస్తే తప్ప స్త్రీలను కాపాడుకోవడం అసాధ్యమనే భావన కలిగింది.

వివిధ కులాల మధ్య అంతర్వివాహాలు ఏనాడూ విస్తారంగా జరగలేదు. ఎక్కడైనా జరిగినా పట్టించుకున్నవాళ్ళు లేరు.

ఇస్లాం రాకతో, ఈ నియమాలు కఠినమయినాయి. అంతకుముందే వున్న అస్పృశ్యతతోపాటు, అంతర్వివాహాలు పూర్తిగా నిషేధించబడ్డాయి. దేవదాసీల పద్ధతి ఈ కాలంలోనే ఏర్పడి పెద్దగా వ్యాపించింది. దేవాలయాలకు బాగా ఆస్తులుండేవి. ఆటపాటలకుగాను దేవదాసీలను ప్రోత్సహించసాగారు. నిరంతర యుద్ధాల ఫలితంగా పురుషుల సంఖ్య తగ్గిపోయింది.

పేదరికం బాధపడలేక పిల్లలను ఎలాగైనా వదిలించుకుందామనే కుటు
బాల సంఖ్య పెరిగింది. వారంతా దేవదాసీలయ్యేవారు.

సోమనాధ దేవాలయంలో పదివేలమంది దేవదాసీ లుండేవారు. ఈ పద్ధతిని పూజారులు వ్యతిరేకించారు. దేవదాసీ లుంచేనేతప్ప, దేవాలయ లకు ఆదాయం రాదని పట్టుబట్టారు ధర్మకర్తలైన రాజులు. ధర్మకర్త మాటే నెగ్గింది.

దేవదాసీల పద్ధతి ఉత్తరాన కంటే దక్షిణాన హెచ్చుగా వ్యాపించింది.

కుల విభేదాలు, మూఢాచారాలవల్ల హిందూమతం, ముస్లింల మత తీకరణకు మరింత గురికాసాగింది. ఈ రెండు మతాలమధ్య సామరస్య సాధ్యంకాదా? రెంటిలోని మంచిని జతచేయలేమా? కనీసం కుల విభేద కాఠిన్యం నుండైనా హిందూ సమాజానికి విముక్తి లభించదా?

ఈ ప్రశ్నలకు సమాధానంగా భక్తి ధోరణులు ఉద్భవించాయి. ధోరణులు దక్షిణాదికంటె ఉత్తరాదిన ఎక్కువగా ప్రబలినాయి.

నయనార్, ఆళ్వార్ల భక్తి ధోరణులు మొదట ఉద్భవించి దక్షిణ దేశంలోనే. కాని వాటి ప్రాబల్యం తగ్గి శంకర, రామానుజ, మధ్వాచార్యుల వాదోపవాదాలతో దక్షిణ దేశం ఘూర్ణిల్ల సాగింది. ముస్లిం దండయాత్ర దుష్ఫలితాలను దక్షిణ దేశం అంతగా అనుభవించలేదు. ఆ హెచ్చుగా అనుభవించిన ఉత్తర హిందూస్థానంలోనే భక్తి ధోరణులు త ఎత్తినవి.

ఈ ధోరణులలో రెండు అంశాలున్నాయి.

భౌతిక ప్రపంచంలో బానిసత్వం ఎలాగూ తప్పదు. దానికితోడు తగాదాలు, ఘర్షణలు, రక్తపాతాలు కూడా ఎందుకు? ఆధ్యాత్మికంగా అందరూ ఒకటే అని గుర్తించి ప్రవర్తించడం మంచిది కాదా?

అందులో కొంత పలాయనవాదం లేకపోలేదు. కాని ఆత్మవిశ్వాసాన్ని కలిగించే చైతన్యమూ వుంది. ప్రత్యక్షంగా తమపై పెత్తనం సాగించే నిరంకుశ చక్రవర్తిని ఎదిరించాలంటే, విమర్శించాలంటే శ

క్షీసం ఆ నిరంకుశత్వాన్ని తట్టుకొని నిలబడాలంటే, అంతకంటె గొప్ప వాధయిన యే దేవుడినో ఆలంబనం చేసుకుంటేనేగాని సాధ్యంకాదు.

## రామానందుడు

రామానందుడు ఈ ధోరణికి మూలపురుషుడు. ఇతడు 1450 ప్రాంతంవాడు. వైష్ణవ మతానుయాయి. బెనారస్ వాస్తవ్యుడు. రామాను జుడు విశిష్టాద్వైతంతో ప్రారంభించిన భక్తి ధోరణికి త్రోవతీశాడు. సహ పంక్తి భోజనాలను ప్రోత్సహించాడు. ఇతని శిష్యులలో రసపుత్రవీరుడు పీపా, చేతిపనిచేసే కబీరు, మంగలిసేనా, రైతు ధన్నా, కమ్మరి రవిదాస్ మొదలయినవారున్నారు. జాతి, మత, కుల విభేదాలు లేక వివిధ వృత్తుల నుండి శిష్యులను ఎంచుకోవటం బుద్ధుని తరువాత తిరిగి రామానందుని లోనే కనిపిస్తున్నది.

సంస్కృతంలో గాక ప్రజల భాషలో బోధలు చేయడం మరో ప్రత్యేకత. రాధాకృష్ణుని ఆరాధనకు బదులు, సీతారాముల ఆరాధనను ప్రవేశపెట్టటం విశేషం. అవినీతికరంగా తయారైన శృంగారం స్థానంలో మాతృభక్తిని రామానందుడు ప్రవేశపెట్టాడు. విగ్రహారాధనను నిరసించి ఏకేశ్వరోపాసనను ప్రోత్సహించాడు.

రామానందుడు రచించిన గ్రంథాలేవీ లేవు. గురుగ్రంథ సాహెబ్ లోని ఉల్లేఖన ననుసరించి ఒక గీతంలో రామానందుడు ఇలా అన్నాడు:

"చందన తాంబూలాలతో దేవుని ఆరాధిద్దామని దేవాలయానికి బోదలచాను. ఇంతలో గురువు, నాలోనే ఉన్న బ్రహ్మను గురించి చెప్పాడు. దేవాలయంలో వున్నది రాయి, నీరు మాత్రమే. నీవు వేదాలలో లేవు, ప్రతి వ్యక్తి ఆత్మలోనూ వున్నావు. ఇది తెలుసుకోలేక మాయలో పడి ఇంతకాలం తిరిగాను. ఇప్పుడు గురుబోధవలన జ్ఞానోదయం ఐంది."

## కబీరు

రామానందుని శిష్యులలో ముఖ్యుడు కబీరు. ఇతడు (1489-1517) సంవత్సరాల మధ్య జీవించాడు. ఇతడొకనాడు గంగానది స్నాన ఘట్టంలో మెట్లపై పడి నిద్రపోతున్నాడు. ఉదయమే నదిలో స్నానంచేసి

వస్తున్న రామానందుడు చీకట్లో చూడక ఇతనిని తొక్కాడు. "రాం, రాం" అని రామానందుని నోట వెలువడిన మాటలనే తారకమంత్రంగా ఎంచి కబీర్ ఆజన్మాంతం రాం, రహీం ఏకత్వాన్ని ప్రచారం చేశాడు. ఇతడు సన్యాసికాదు, గృహస్తు. భార్య, ఇద్దరు పిల్లలున్నారు. నేత వృత్తి ద్వారా జీవించేవాడు. ప్రతిరోజూ తన చేతితో గుడ్డలను నేసి, వాటిని మార్కెట్లో అమ్మి, ఆ డబ్బుతో జీవించేవాడు. ప్రతి వ్యక్తి కాయకష్టం చేసి జీవించాలని బోధించటమేగాక ఆదరించినవాడు.

వైదిక మతాలన్నిటినీ యితడు త్రోసిపుచ్చాడు. కుల విభేదాలను ఖండించాడు. భజనలద్వారా ప్రచారం చేశాడు. హిందూ, ముస్లిం ఐక్యత కబీర్ జీవిత లక్ష్యం.

నాటి ఢిల్లీ పరిపాలకుడు సికందర్ లోడీ ఇస్లాం మతాన్ని కబీర్ న్యూనత పరుస్తున్నాడనీ, అతనిని హత్యచేయడానికి చాలా ప్రయత్నాలు చేయించాడు. కాని ఫలించలేదు.

తన కీర్తన లన్నిటినీ ఇతడు గ్రంథస్తం చేశాడు. ఇవన్నీ కబీర్ బీజక (విత్తనాలు) అనే సంపుటిలో వున్నాయి. ఇతని బోధలలో కొన్ని

"నీటిలో పదే పదే స్నానం చేయటం ద్వారా మోక్షం లభించేటట్లయితే కప్పకు అందరికంటె ముందు మోక్షం రావాలి, అది నిత్యం నీళ్ళలో మునుగుతూనే ఉంటుంది గనక."

"దిగంబరులుగా తిరగడమే మోక్షసాధనకు మార్గంఐతే, అడవిలో తిరిగే లేళ్ళకు, జింకలకు మోక్షం రావాలి."

"జీవితం బుద్బుదప్రాయం. కాలం వృధాచేయకు. అతిశయమూ, డంబమూ దూరంగా ఉంచండి. హిందువులు, ముస్లింలు ఎందుకు తగాదా పడాలి. పేర్లు వేరైనా, దేవుడు ఒక్కడే."

కబీర్ శిష్యులు ఆతని మరణానంతరం రెండు శాఖలైనారు. ముస్లిం శిష్యులు మఘార్‌వద్ద సమాధి నిర్మించి ఆరాధించసాగారు. హిందూ శిష్యులు సూరత్ గోపాల్ అను బోధకుని క్రింద ప్రచారం చేయసాగారు.

# నా న క్

సిక్కు మత స్థాపకుడైన నానక్‌పై కబీరు బోధల ప్రభావం చాలా వుంది; ఇతడు క్రీ. శ. 1469లో లాహోర్ సమీపంలోని నన్కానా గ్రామంలో జన్మించాడు. చిన్నప్పటినుండి జీవితంపట్ల నిర్లక్ష్య వైఖరి నిప్రదర్శించేవాడు. తండ్రి ఒత్తిడిపై పర్షియన్ అభ్యసించాడు. పాండిత్యం సంపాదించాడు; తండ్రి ఆశించినట్లు ప్రభుత్వ ఉద్యోగం మాత్రం చేయలేదు.

ఒకరోజున అకస్మాత్తుగా అడవులలోకి వెళ్ళి మూడురోజుల తర్వాత తిరిగి వచ్చాడు. "హిందువు లేడు, ముసల్మాను లేడు." చిత్తశుద్ధి, భక్తి, నీతి-నిజాయితీ ఇవే అన్ని మతాలకు మూలం. ఆ బోధలతో నానక్ భారత దేశమంతా తిరిగాడు. సింహళం వెళ్ళాడు. సిక్కు మతానికి మూలపురుషుడైనాడు.

ఇతని బోధినలు ఆది గ్రంథంలో ఉన్నాయి. ఇది సిక్కుల మత గ్రంథం.

దేవుని ముంగిట్లో వేలాది మహమ్మదు ప్రవక్తలు, బ్రహ్మలు, శివులు, రాములు పడిగాపులు కాస్తూవుంటారు. దేవుని పేరు సత్యం. అతనిని మాత్రమే ప్రేమించాలి, పూజించాలి. తన గురువు కబీర్ అని నానక్ స్పష్టంగా చెప్పుకున్నాడు. అతని బోధలలో ఒకటి :

"సమాధులు, స్మశానాల వెంబడి తిరగడం అనవసరం. చెవులకు పోగులు, బోడిగుండు, నదీస్నానాలు అక్కరలేదు. అందరు మనుష్యులు సమానులేనని భావించటమే నిజమైన మతం."

సిక్కుల మతం పంజాబులో యేర్పడి, నాటి నుంచి నేటివరకు గొప్ప ప్రభావాన్ని కలిగించింది.

మహారాష్ట్రలో తుకారం, నామదేవ్, జ్ఞానేశ్వర్ తదితరులయిన భక్తులు కూడా ఇదే కాలంలో భక్తి ధోరణులను వ్యాప్తిచేశారు.

# మొగల్ పరిపాలన

చెంగిజ్‌ఖాన్, తైమూరుల వారసులయిన వీరి మతానికంటే, రాజ్య స్థాపనకు ఎక్కువ ప్రాధాన్యం యిచ్చారు. చెంగిజ్‌ఖాన్ ఆస్థానంలో చైనా తత్వవేత్త లుండేవారు. చెంగిజ్‌ఖాన్ అతి క్రూరుడైనా, ఆ క్రూరత్వానికి మత ప్రాతిపదికలేదు.

బాబర్ 1500 లో సమర్కండ్‌లో పరిపాలన ప్రారంభించాడు. ఉజ్‌బెక్ తెగవారి దాడికి తట్టుకోలేక రాజ్యభ్రష్టుడయినాడు. 1508 లో కాబూల్ జయించాడు. 1505లో గజనీ ఆక్రమించాడు. భారతదేశంపై ఎప్పుడు దాడి చేయటమా అని కని పెట్టుకు కూచున్న బాబర్‌కు 1524లో అవకాశం వచ్చింది.

ఢిల్లీని పాలిస్తున్న సుల్తాన్ లోడీకి వ్యతిరేకంగా, పంజాబ్ పాలకు డయిన దౌలత్‌ఖాన్ బాబర్ సహాయాన్ని కోరాడు. పంజాబుపై దాడిచేసి బాబర్ లాహోర్‌ను, దేవళాపురాన్ని జయించాడు. ఇది తాత్కాలిక విజయం మాత్రమే.

## మొదటి పానిపట్టు యుద్ధం

1526లో పానిపట్‌లో బాబర్ సైన్యాలకు, ఇబ్రహీంలోడీ సైన్యాలకు యుద్ధం జరిగింది. ఇబ్రహీంలోడీకి 1 లక్ష కాల్బలం వుంది. బాబర్ కున్న సేనలు 12 వేలు మాత్రమే. అయితే భారీ ఫిరంగులు బాబర్ సైన్యంలో ఉన్నవి. మొదటిసారిగా ఫిరంగులను భారతభూమిపై వాడింది బాబర్. ఫిరంగులముందు ఇబ్రహీంలోడీ పదాతిదళం, గజసైన్యం, అశ్విక దళం పలాయనం పొందక తప్పలేదు.

ఈ యుద్ధాన్ని గురించి బాబర్ తన స్మృతులలో యిలా రాసుకున్నాడు: "ఒక్కపూటలో ఆ మహాసైన్యం అంతా భస్మీభూతం ఐంది. దేవుడి దయవలన నేను విజయం సాధించాను." ఢిల్లీ సింహాసనంపై మొగల్ పరిపాలన ప్రారంభమయింది.

నాలుగేండ్లు మాత్రమే పరిపాలించి 1530లో బాబర్ మరణించాడు. బాబర్ నిరంతర యుద్ధాలు చేస్తూనే ఉన్నాడు. మేవార్ అధినేత సంగరాణతో జరిగిన యుద్ధం ప్రధానమైంది. బియానాలో జరిగిన ఈ యుద్ధంలో రాజపుత్రులందరూ సంగరాణా నాయకత్వాన సమీకృతులైనారు. ఐనా యుద్ధంలో బాబర్ గెలిచాడు. గుజరాత్ వరకు సైన్యాలు నడిపించడానికి బాబర్‌కు అడ్డు తొలిగిపోయింది.

ఇంతచేసినా బాబర్ రాజ్యం పంజాబ్, ఢిల్లీ, ఉత్తరప్రదేశ్‌లకు మాత్రమే పరిమితమైంది. గ్వాలియర్‌కు దక్షిణభాగం అంతా హిందూ రాజుల పాలన క్రిందే ఉన్నది. రాజస్థాన్, బీహార్, బెంగాల్ రాష్ట్రాలు పేరుకు బాబర్ ఆధిపత్యాన్ని అంగీకరించినా, అది నామమాత్రమే.

మొగల్ చక్రవర్తులందరూ, ఓడిపోయినా సామంతులకే తిరిగి రాజ్యాధికారం ఇచ్చేవారు. ఢిల్లీ సార్వభౌమత్వాన్ని స్థానిక పరిపాలకులు అంగీకరించటమే వారికి కావలసింది. అంతరంగిక పాలనలో జోక్యం చేసుకోలేదు. హిందూ ముస్లిం రాజులపట్ల సమవైఖరి ప్రదర్శించారు.

బాబర్‌పై పర్షియన్ సంస్కృతి ప్రభావం హెచ్చు. సంగీతం, సాహిత్యం, లలితకళలు అంటే శ్రద్ధ. తన జీవిత చరిత్ర స్మృతులను రచించాడు.

## హుమాయూన్

పిమ్మట బాబర్ కుమారుడు హుమాయూన్ చక్రవర్తి అయ్యాడు. బాబర్ మరణాన్ని గురించి ఒక గాథ చెబుతారు.

హుమాయూన్ అతని పెద్దకుమారుడు. దీర్ఘ వ్యాధిగ్రస్థుడైనాడు. అతడు మరణిస్తే మొగల్ వంశం అంతఃకలహాలకు గురౌతుందేమో? తానింత కష్టపడి సంపాదించిన సామ్రాజ్యం తనతోటే అంతం కావటమా?

హుమాయూన్ మంచం చుట్టూ ప్రదక్షిణ చేస్తూ వ్యాధి తనకు

సంక్రమించి, హుమాయూన్ ఆరోగ్యవంతుడు కావలెనని బాబర్ ప్రార్థన చేశాడు. హుమాయూన్ కోలుకోవటమూ, బాబర్ క్రమంగా కృశించి మరణించటమూ జరిగాయి. సామ్రాజ్య వారసత్వ కొనసాగింపుకై రాజుల తహ తహను తెలియజేసే యాదృచ్ఛిక ఘటన యిది.

హుమాయూన్ బలహీనుడైన రాజు. కాబూల్ అతని తమ్ముడు పాలనలో వుంది. అతడు స్వతంత్రం ప్రకటించుకున్నాడు. బెంగాల్, బీహార్ సుల్తానులు సర్వస్వతంత్రులు అయ్యారు. కలింజార్‌ను పరిపాలించే హిందూ రాజుతో హుమాయూన్ 1530లో యుద్ధం చేశాడు. నామ మాత్రపు గెలుపు మాత్రమే సాధించి కాలింజార్ పరిపాలనాధికారం ఆ రాజుకే అప్పగించాడు.

ఈ రకమయిన ఏర్పాటు ఎక్కువకాలం సాగలేదు. బెంగాల్, బీహార్ పరిపాలించే ఆఫ్ఘన్ నవాబులు ఢిల్లీ రాజ్యాన్ని ఆక్రమించాలని యత్నించ సాగారు. వీరికి షేర్‌ఖాన్ నాయకుడు. ఇతడే షేర్‌షాగా ప్రసిద్ధుడు.

1540లో షేర్‌షా హుమాయూన్‌ను ఓడించి పారద్రోలాడు. హుమాయూన్ 15 సంవత్సరాలపాటు కాబూల్‌లో కాందిశీక జీవితం గడిపాడు.

## షేర్‌షా పాలన

15 ఏండ్లపాటు ఢిల్లీని పరిపాలించి అనేకమైన ప్రజాహిత మార్పులను ప్రవేశపెట్టిన పరిపాలకుడు షేర్‌షా. అతని అడుగుజాడలను, ఆ తర్వాత అక్బర్ అనుసరించాడు.

రెవిన్యూ పరిపాలనను క్రమబద్ధం చేయటానికి షేర్‌షా పూనుకున్నాడు. రాజ్యాన్నంతా సూబాలుగా విభజించి, సుబేదారులకు కేంద్రప్రభుత్వమే సరాసరి నెలసరి వేతనాలిచ్చే పద్ధతి ప్రవేశపెట్టాడు. అంతవరకు సుబేదారులు ప్రజలపై ఇష్టంవచ్చినంత పన్నులు విధించి స్వంతఖర్చుల క్రింద వీలయినంత ఎక్కువ మొత్తాన్ని వాడుకుంటూ ఉండేవారు. ప్రజా కంటకులుగా ప్రవర్తించేవారు. పదేపదే కేంద్రాన్ని ధిక్కరించేవారు. షేర్‌షా ప్రవేశపెట్టిన మార్పుతో, ప్రజలపై పన్నుల భారమూ తగ్గింది.

సుబేదారుల అధికారాలు తగ్గాయి. మారుమూల ప్రాంతాలపైన సైతం కేంద్ర ప్రభుత్వ అధికారం కొనసాగటం సాధ్యమయింది.

భూములను మొదటిసారిగా సర్వేచేయించి ఎకరాకు ఇంత పన్ను అని నిర్ణయించినవాడు షేర్‌షా. రోడ్లను, రోడ్లవెంట చెట్లను, సత్రాలను ఏర్పరచి, రహదారి సౌకర్యాలు కల్పించాడు.

చట్టం యెదుట అందరూ సమానులేనని, రాజు బంధువైనా సరే నేరస్తుడయితే చట్టం ప్రకారం శిక్షింపబడ వలసిందేనని కఠిన శాసనంచేసి అమలు పరిచింది షేర్‌షా.

ఈ సంస్కరణలన్నీ క్రీ॥పూ॥ 250లో అశోకుడు ప్రవేశపెట్టిన లాంటివే. గుప్తరాజుల తర్వాత ఈ వ్యవస్థ బలహీనపడ్డది. క్రీ॥ శ॥ వేయిలో ముస్లిం దండయాత్రలు ప్రారంభమైన తర్వాత ఈ యంత్రాంగ మంతా మూలపడ్డది. ప్రజలు సైనికాధిపతుల దయాదాక్షిణ్యాలపైన ఆధార పడి జీవించే దుస్థితి ఏర్పడ్డది. ఈ దుస్థితి తొలగించి, ప్రజలకు కనీస భద్రత కలిగించిన పాలకుడు షేర్‌షా.

1545లో ఒక ప్రమాదంలో షేర్‌షా మరణించాడు. ఆ పిమ్మట పదేండ్లపాటు ముగ్గురు రాజులు పరిపాలించారు. హత్యలు, రాజ్యాధికారంకై పెనుగులాటలు ప్రారంభమైనాయి.

పరిస్థితిని గమనించి 1545లో హుమాయూన్ ఢిల్లీ సింహాసనం ఆక్రమించాడు. ఆ పిమ్మట కొద్దినెలలకే మరణించాడు. అతని కుమారుడు అక్బర్ చక్రవర్తి ఐనాడు.

## మహారాజ్య నిర్మాత అక్బర్

అక్బర్ పరిపాలన భారత చరిత్రలో ఒక సువర్ణ ఘట్టం. పోలిక చెప్పవలసివస్తే అశోకునితోనే అక్బర్‌ను పోల్చవలె.

అక్బర్‌కు క్రమబద్ధమయిన విద్యలేదు. రాజ్యం కోల్పోయి కాంది శీకుడుగా ఉన్న హుమాయూన్‌కు అక్బర్ ఉమర్ కోటలో జన్మించాడు. తన తాత బాబర్ స్థాపించిన సామ్రాజ్యాన్ని తిరిగి సంపాదించి విస్తృత పరచి, సుస్థిరం చేయటం ఎలా అనే ఏకైక లక్ష్యం అక్బర్ జీవితంలో అడుగడుగునా కనిపిస్తుంది.

బాబర్‌వలె అక్బర్‌కూడా పానిపట్టు యుద్ధంలోగాని ఢిల్లీ రాజ్యాన్ని పొందలేదు. ఈ యుద్ధం 1556లో జరిగింది. 13 ఏండ్ల అక్బర్‌కు, బైరాంఖాన్ అనే నమ్మకస్థుడయిన సంరక్షకుడున్నాడు. పానిపట్టు యుద్ధంలో అక్బర్ విజయానికి బైరాంఖాన్ ముఖ్యకారకుడు.

పానిపట్టు యుద్ధ విజయంతో ఆగ్రా, ఢిల్లీ కోటలు అక్బర్ వశమైనాయి. పిమ్మట అజ్మీర్, గ్వాలియర్లను జయించాడు. అక్బర్ అనటం కంటే ఈ విజయాలన్నిటికీ బైరాంఖాన్ కారకుడనటమే సమంజసం.

1560లో అక్బర్ యుక్తవయస్కుడయినాడు. బైరాంఖాన్ పెత్తనాన్ని తగ్గించి, సర్వాధికారం తానే స్వీకరించదలిచాడు. ఇందుకు అక్బర్ అవలంబించిన పద్ధతిలోనే అతని ఔదార్యం కనిపిస్తున్నది.

"ఇంతకాలం మీరు రాజ్య సంరక్షకులుగా ఉన్నందుకు కృతజ్ఞడను. మీరు పెద్దవారయినారు. మీకొక పరగణాను గుజరాత్‌లో ఇస్తున్నాను. ఆ ఐవేజు అనుభవిస్తూ మీరు మక్కా వెళ్ళి సుఖంగా జీవించండి" అని లేఖ వ్రాశాడు.

ఇది విజ్ఞప్తిగా కనిపించినా అంతర్లీనంగా ఆజ్ఞ వుండనే వుంది. బైరాంఖాన్ ఈ ఆదేశాన్ని ధిక్కరించి, అక్బర్ సేనలతో యుద్ధం చేసి ఓడిపోయాడు. ఓడిపోయిన బైరాంఖాన్‌ను అక్బర్ క్షమించాడు. అక్బర్ జీవితంలో పదేపదే ఈ క్షమాగుణం కనిపిస్తూనే వుంది. శత్రువులను మిత్రులుగా మార్చే ఈ విధానం వలన అక్బర్ రాజ్య విస్తరణ జయప్రదంగా ముందుకు సాగింది.

1560 నుండి 80 వరకు ఇరవై ఏండ్లపాటు అక్బర్ నిరంతర యుద్ధాలతో విస్తరణ సాగించాడు.

రాజపుతానాలోని చిత్తూరు దుర్గంపై దాడితో ఈ యుద్ధాలు మొదలయినవి. చిత్తూరు దుర్గం పతనం, రాణా పరారి, జనానా జోహార్‌తో యుద్ధం ముగిసింది. పిమ్మట గుజరాత్, సూరత్‌లు వశమయినాయి. 1575లో పాట్నాను, 1576లో బెంగాల్‌ను స్వాధీనం చేసుకున్నాడు.

ఈ యుద్ధాల ఫలితంగా వింధ్యకు ఉత్తరాన గల భారతదేశం యావత్తూ అక్బర్ సార్వభౌమత్వాన్ని ఆమోదించాయి.

# పీఠాధిపతులతో ఘర్షణ

ముస్లిం పీఠాధిపతులతో అక్బరుకు ఘర్షణ ప్రారంభమయింది. చిన్నప్పటినుండి అక్బరుకు సూఫీ ధోరణిపై అభిమానం. ఇస్లాం మతంలో భక్తి ప్రధానమయినది సూఫీధోరణి. మత ఛాందసానికి పేరుపడ్డది సున్నీ మతం. పీఠాధిపతులంతా సున్నీలు.

పీఠాధిపతుల అధికారాలను పరిమితం చేస్తూ చట్టాలు చేసే అధికారం చక్రవర్తికి ఉన్నదా లేదా అనే సమస్య తలెత్తింది. తనకా అధికారం ఉన్నదని అక్బరు, లేదని పీఠాధిపతులు ఘర్షణ పడ్డారు. అక్బరు ఆస్థాన విద్వాంసుడు మహాపండితుడు అబుల్ ఫజల్ చక్రవర్తి అధికారాన్ని సమర్థించాడు. పీఠాధిపతులు ఓడిపోయారు.

పీఠాధిపతుల ప్రాబల్యాన్ని అణచేందుకు అక్బరు కొన్ని వుత్తర్వులు చేశాడు.

ప్రతి శుక్రవారం ముల్లాలు ముస్లింలను అందరినీ ప్రార్థనలకు రావలసిందని బహిరంగంగా మసీదులనుండి పిలుపుయిచ్చే పద్ధతిని ఆపివేశాడు. రాజు ఒక్కడే ప్రజలకు ఆజ్ఞలివ్వటానికి అర్హుడు. ఐచ్ఛికంగా; ప్రార్థనలు చేసుకోవలసిందేగాని, ఆజ్ఞాపించటానికి ముల్లాలెవరు?

రంజాన్ రోజున బహిరంగ సాముదాయక ఉపవాసాలు చేసే పద్ధతిని నిషేధించాడు.

మతం వ్యక్తిగత విషయం. సమాజం జీవితాన్ని ఒక పద్ధతిలో నడిపించే అధికారం మతానికి లేదు. అలా చేయటమంటే ప్రభుత్వాధికారాన్ని కించపరచటమే! అక్బరు అందుకు ఏ మాత్రం సమ్మతించలేదు.

1579లో ముస్లిం కాజీలచే రాజే సర్వాధికారి అని ఆమోదించే బహిరంగ ప్రకటనపై సంతకం చేయించాడు.

ఆ పత్రంలో ఇలా వుంది :

"ఏవైనా మత సమస్య లేర్పడితే ఆ సమస్యలపై దేవుని ప్రతినిధి ఐన పాదుషా ఇచ్చే తీర్పే శిరోధార్యం. మతకర్తల నిర్ణయానికి, పాదుషా నిర్ణయానికి వ్యత్యాసం వస్తే పాదుషా నిర్ణయమే చెల్లుతుంది....కేవలం ఖురాన్‌లో ఉన్నదనేకంటే ప్రజాక్షేమం దృష్ట్యా పాదుషా ఇచ్చే వుత్తర్వు

అనే అందరూ పాటించాలి; లేనిచో అతని ఆస్తిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవచ్చు. మత బహిష్కరణ చేయవచ్చు. వచ్చే జన్మలో అట్టి వ్యక్తి నరకం తప్పదు."

చివరి రోజులలో ముస్లిం ముల్లాలు అక్బర్‌పై కత్తికట్టారు. అక్బర్ ముఖ్య సలహాదారు, అబుల్ ఫజల్‌ను సలీంచే వధింపచేసి కక్ష సాధించారు.

ఇదేకాలంలో యూరపులోనూ ఈ విధమైన ఘర్షణ సాగింది. రోమ్ కేంద్రంగా చేసుకున్న కాథలిక్ పీఠం క్రైస్తవ రాజ్యాలన్నీ తన పెత్తనం క్రింద వుండాలని శాసించగా, బ్రిటిష్ రాజు 8వ హెన్రీ తిరుగుబాటు చేశాడు. జర్మనీలో మార్టిన్ లూథర్ ప్రొటెస్టెంటు మతాన్ని ప్రారంభించాడు. ఫ్రెంచి చక్రవర్తులు పేరుకు కాథలిక్ మతస్థులే ఐనా రోమ్ ఆధిపత్యాన్ని ఆమోదించలేదు.

అట్టి ఘర్షణ బీజప్రాయంగా అక్బర్ కాలంలోనూ ప్రారంభమైంది. యూరపులో జరిగిన తీవ్రఘర్షణ, తిరుగుబాటు జరగలేదు. అక్బర్‌తో ప్రారంభమైన లౌకికతత్వం జహంగీర్, షాజహానుల కాలం వరకు కొనసాగి ఔరంగజేబుతో అంతమయింది. స్వల్పకాలిక లక్షణమే ఐనా, మొగల్ చరిత్రలో ఈ ధోరణికి ప్రాధాన్యం వుంది.

అక్బర్ పాలనపై ముస్లిం నవాబులు ఎక్కువ తిరుగుబాట్లు చేయటానికిదే కారణం. బెంగాల్ నవాబులు 1580లో తిరుగుబాటు చేశారు, అక్బర్‌ను తొలగించి, అతని సవతి తమ్ముడయిన మహమ్మదు హాకీంను చక్రవర్తిని చేయాలని వారి సంకల్పం. హిందూరావులు అక్బర్‌కు దృఢంగా తోడ్పడటంతో ఈ కుట్ర విఫలమైంది.

## మత సామరస్యం : సంస్కరణలు

రాజపుత్ర స్త్రీలను మొగల్ చక్రవర్తులు వివాహమాడటం హుమాయూన్‌తో ప్రారంభమయింది. ఆ సంప్రదాయాన్ని కొనసాగించి అంబర్ రాకుమారిని అక్బర్ వివాహమాడాడు.

ఆఫ్ఘన్ నవాబుల కాలంలో ఉన్నతోద్యోగాలన్నీ ముస్లింలకే ఇవ్వ

బడేవి. చిన్న పదవులతో హిందువులు తృప్తిపడవలసి వచ్చేది. అక్బర్ ఈ పద్ధతినిమార్చి అత్యున్నత పదవులలో హిందువులను నియమించాడు.

అక్బర్ బంధువైన రాజామాన్‌సింగ్ అత్యున్నత సైనికాధికారిగా నియమితుడైనాడు. మధ్యతరగతి కుటుంబీకుడు, హిందువు అయిన రాజా తోడర్‌మల్ రెవిన్యూ మంత్రిగా అక్బర్ జీవితాంతం ఉన్నాడు. ఇతనే అనేకమయిన సంస్కరణలను ప్రవేశపెట్టాడు. అక్బర్ నర్మసచివుడు బీర్బల్ హిందూ పండితుడు.

అఫ్ఘన్ నవాబులు విధించిన యాత్రికుల పన్నును, తలపన్ను అన బడే జిజియాను అక్బర్ రద్దుచేశాడు. హిందువులందరూ స్వేచ్ఛగా తమ తమ పీఠాలను దర్శించుకోవటానికి వీలు ఏర్పడ్డది. ఈ పన్నులవల్ల ఖజా నాకు కొన్ని కోట్ల రూపాయలు లోటువచ్చింది. అయినా అక్బర్ ఒక నిర్దిష్ట విధానంగా, మత సామరస్యాన్ని పాటించదలచి యీ చర్యలు చేపట్టాడు.

ఫలితంగా, ఒక్క ఉదయపూర్ మహారాణా తప్ప మిగతా రాజ పుత్ర వీరులందరూ అక్బర్‌తో స్నేహం పాటించారు. సార్వభౌమత్వాన్ని ఆమోదించారు.

అక్బర్ ఆస్థానంలో ముస్లిం పండితులతోపాటు, హిందూ జైన పండితులు నిరంతరం మత చర్చలు చేసేవారు. తన వ్యక్తిగత జీవితంలో ముస్లిం సంప్రదాయాలనే అక్బర్ పాటించినప్పటికీ, అన్ని మతాల సారాన్ని గ్రహించసాగాడు. చివరిరోజులలో, సర్వమత సారాంశమైన క్రొత్త మతాన్ని ప్రారంభించాలని గొప్ప ప్రయత్నం చేశాడు. కాని ఆ ప్రయత్నం నెరవేరలేదు.

విజయసూరి అను జైన గురువుకు, జగద్గురు అను బిరుదు యిచ్చి అక్బర్ గొప్ప సత్కారం చేశాడు.

ఈ చర్యలవల్ల మొగల్ రాజ్యం ముస్లిం మత రాజ్యంగా కాక, మతా తీత రాజ్య ప్రాతిపదికను ఏర్పరచుకొన్నది. హిందువులు మొగల్ రాజ్యాన్ని పరాయి రాజ్యంగా కాక భారతీయ రాజ్యంగా ఎంచసాగారు. సలీం తిరుగుబాటు చేసినపుడు, ఆ తిరుగుబాటును అణచటానికి అక్బర్ పంపిన సేనాని జయపూర్ మహారాజా.

మహ్మద్ గజనీ దండయాత్రలతో ప్రారంభించి 5 శతాబ్దాలు మత యుద్ధాలతో, రక్తప్రవాహాలతో చివికిన భారతదేశం, అక్బర్ పరిపాలనతో తిరిగి సుఖశాంతులతో, మత సామరస్యంతో పునరుజ్జీవనం పొందసాగింది.

ఉత్తర హిందూస్థానమంతా జయించిన అక్బర్, దక్కన్ పీఠభూమినికూడా జయించ తలపెట్టాడు. 1555, 60, 61 సంవత్సరాలలో వరుసగా అహమ్మద్‌నగర్, బీదర్, బీజపూర్‌లపై దాడిచేశాడు. ఇందులో అక్బర్ సైన్యాలు నామమాత్ర విజయం పొందాయి.

అక్బర్ రాజనీతిలో మూడు సూత్రాలున్నాయి. జాతీయ ప్రభుత్వ స్థాపన. హిందువులతో సామరస్యము. భారతదేశాన్నంతా ఒకే అధికారం క్రిందికి తెచ్చుట.

ఇందులో మొదటి రెండు లక్ష్యాలను అక్బర్ సాధించాడు. జహంగీరు, షాజహాను ఆ రెంటిని కాపాడారు. ఔరంగజేబు మాత్రం ఆ విధానాలను వదిలివేసి, సైనిక బలంతో దేశాన్నంతా ఐక్యం చేయాలని యత్నించి మొగల్ రాజ్య పతనానికి కారకుడయ్యాడు.

1608లో అక్బరు మరణించాడు.

# మొగల్ రాజ్య పతనం

అక్బర్ మరణంతో మొగల్ పరిపాలనలో ఒక కొత్త శకం ప్రారంభమైంది. రాజ్యాధికారంకొరకు అన్నదమ్ములు, తండ్రి కొడుకులు ఒకరి కుత్తుక లొకరు కోసుకోవటం మొదలైంది. బాబర్, హుమాయూన్, అక్బర్లు-రాజ్య నిర్మాతలు—తాము పరాయి దేశస్థులైనా, స్వదేశస్తుల మన్నన పొంది సుస్థిర సామ్రాజ్యాన్ని ఏర్పరచాలనే లక్ష్యం కలవారు. వారి ప్రవర్తన అందు కనుగుణంగానే వుంది.

జహంగీరు, షాజహాన్‌లు ఉన్న సామ్రాజ్యాన్ని ఎలా అనుభవించటమా అనే తాపత్రయం మాత్రం కలిగిన రాజులు. ఆ పిమ్మట వచ్చిన ఔరంగజేబు మొదటికే మోసంచేసి, అక్బర్ నిర్మించిన మత సామరస్యపు పునాదులన్నిటినీ ధ్వంసం చేసినవాడు.

1606లో జహంగీరు రాజైనాడు. ఇతని అసలుపేరు సలీం. లోక సామ్రాట్టు అను అర్థంగల జహంగీరు బిరుదు ధరించాడు. సలీం రాజ్యానికి రావటం అక్బర్‌కు ఇష్టంలేదు. తన కత్యంత ప్రీతిపాత్రుడయిన అబుల్ ఫజల్‌ను తాను జీవించి వుండగానే హత్యచేయించినవాడు సలీం. తనను ధిక్కరించి అలహాబాదులో స్వతంత్రరాజ్యం స్థాపించి ప్రత్యేకంగా నాణాలు వేయించాడు. సలీంకు బదులుగా మనుమడైన ఖుస్రూకు పాదుషా పదవి ఇవ్వవలెనని అక్బరు అభిమతం. కాని అది సాధ్యంకాదని ఆఖరు క్షణంలో అక్బరు గుర్తించాడు. బలవంతుడయిన సలీం ఎదుట ఖుస్రూ నిలబడలేడని అంతేవాసులు అక్బరుకు సలహా యిచ్చారు. మరి యిద్దరు కుమారులు దనియేల్, మురాద్‌లు-అంతకుముందే మరణించారు. ఈ స్థితిలో గత్యంతరం లేక సలీంను తన వారసుడిగా ప్రకటించి 1605లో అక్బర్ మరణించాడు.

భర్త ద్వారా జన్మించిన కూతురును, షరియార్ వివాహమాడాడు నూర్జహాన్ మేనకోడలు షాజహాను భార్య.

ఇద్దరిలోనూ షరియార్‌ను చక్రవర్తిని చేయాలని నూర్జహాన్ ప్రయత్నించింది. ఈ ప్రయత్నం విఫలమయింది. నూర్జహాన్ అన్న షాజహాన్ మామ ఐన ఆసఫ్‌ఖాన్ ఆమెను వ్యతిరేకించినాడు. తనకు ప్రతిద్వంద్వులనుకున్న బంధువులందరిని ఒక వందమందిని షాజహాన్ రహస్యంగా వధించాడు. షరియార్‌ను చంపించాడు.

జహంగీర్ కంటే షాజహాన్ యుద్ధరంగంలో మేటి. ఏడేండ్లపాటు దక్కన్‌లో యుద్ధాలు చేసి బీజపూరు, గోల్కొండలను ఓడించకపోయినా తన ఆధిపత్యాన్ని నామమాత్రంగానైనా అంగీకరించేటట్లు చేశాడు. ఖాందహార్‌ను షాజహాన్ ధనమిచ్చి కొనుక్కోగలిగాడు. మధ్యాసియాలో బల్క్ బదల్‌షాన్‌లను జయించాడు.

షాజహాన్ కాలంలో గుజరాత్‌లో గొప్ప కరువు వచ్చింది. మనుషులు ఒకరినొకరు చంపితినే దుస్థితి ఏర్పడ్డది. సూరత్, బరహన్‌పూర్ మధ్య "చనిపోయిన శవాలను కాళ్ళు పట్టుకులాగి, రోడ్డు ప్రక్కకు చేరేవారు. మైళ్ళకొలది ప్రాంతం శవాలతో కుళ్ళి కంపుకొట్టింది. షాజహాన్ దర్బార్‌లో మాత్రం ధాన్యరాసులు పోగుపడివుండేవి. జహంగీర్ కాలంలో ఢిల్లీలో,పంజాబ్‌లో ప్లేగు వ్యాధితో ఇంతటి జననష్టమూ జరిగింది. జహంగీర్ వలెకాక, షాజహాన్ చివరిరోజులలో కరువు బాధితులకు తనవద్దనున్న ధాన్యాన్ని పంచిపెట్టినట్లు చరిత్రకారులు చెబుతున్నారు.

షాజహాన్, మొగల్ చక్రవర్తులందరిలోకి ధనవంతుడు. ఒక జర్మన్ ప్రయాణీకుడు ఇలా వ్రాస్తున్నాడు. "50 కోట్ల క్రౌన్లు, 300 కోట్ల రూపాయలు, గుట్టలుగుట్టలుగా వెండి, బంగారం షాజహాన్ కోశాగారంలో వున్నవి" అని.

ఇంత ధనం ఉండబట్టే ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన తాజ్‌మహల్‌ను ఆగ్రాలో యమున ఒడ్డున నిర్మించాడు. 22 ఏండ్లపాటు ఈ నిర్మాణం సాగింది. పర్షియన్ శిల్ప చిత్రకళా నిపుణులు వేల సంఖ్యలో పాల్గొన్నారు. షాజహాన్ ఇతర పరిపాలనాంశాలు ఎలా ఉన్నా తాజ్‌మహల్ నిర్మాణంతో ప్రపంచ ఖ్యాతి నార్జించాడు. మొగల్ చక్రవర్తులందరూ గొప్ప నిర్మాతలే

అక్బర్ ఫతేపూర్ సిక్రీ నిర్మించాడు. జహంగీర్ లాహోర్‌లోని గొప్ప కట్టడాలు, శ్రీనగర్ ఉద్యానవనాలు నిర్మించాడు. షాజహాన్ తాజ్ మహల్‌తోపాటు ఢిల్లీలోని ఎర్రకోటను కూడా నిర్మించాడు.

షాజహాన్‌కు మొత్తం 18 మంది సంతానం. వారిలో 14 మంది ముంతాజ్ బేగం ద్వారా. కనుకనే ఆమెపట్ల షాజహాన్‌కు ప్రత్యేక అభిమానం. షాజహాన్ కుమారులునలుగురు. దారాషుకో, షుజా, ఔరంగజేబ్, మురాద్‌బక్షి.

షాజహాన్‌కు వృద్ధాప్యం వచ్చిందని తెలియగానే రాజ్యాధికారానికై నలుగురు అన్నదమ్ముల మధ్య తీవ్ర యుద్ధాలు ప్రారంభమయినాయి.

దారాషుకోకు అధికారం ఇవ్వాలని షాజహాన్ ఉద్దేశ్యం. అతనిని ఆగ్రాకు గవర్నరుగా నియమించి, మిగతా ముగ్గురిని దూరప్రాంతాలకు గవర్నర్లుగా పంపించేశాడు. కాని ఆ పథకం నెరవేరలేదు.

బెంగాల్‌ను పాలించిన షుజాకు, దారాషుకోకు జరిగిన యుద్ధంలో షుజా ఓడిపోయాడు. ఆ పిమ్మట మురాదు, ఔరంగజేబులు ఒకటై దారాషుకోపై దాడిచేశారు. అందులో దారాషుకో ఓడిపోయి ఖైదీ ఐనాడు.

## భ్రాతృ హత్యలు

ఇక మిగిలింది ఇద్దరు. వీరిలో ఔరంగజేబుకు ముస్లిం పీఠాధిపతుల అండవుంది. అతని చెల్లెలు రోషనారా అభిమానం ఉంది. ఆమె కోటలో ఉండి ఔరంగజేబుకు సాయపడుతూ వుండేది.

కోటలోని తన నమ్మకస్తుల సాయంతో ఔరంగజేబు షాజహాన్‌ను నిర్బంధించాడు. మదుపానంచే మురాదును చంపించాడు. షుజా దీర్ఘకాలం యుద్ధాలుచేసి, బర్మాకు పారిపోతూ అస్సాం కొండలలో మరణించాడు. దారాషుకోను ఔరంగజేబు ఖైదు చేశాడు.

దారాషుకో అక్బరు వలె మతసామరస్య ధోరణి కలవాడు. సూఫీ తత్వవేత్త. ఇతనిని ఇస్లాం ద్రోహి అని ప్రకటించి ఢిల్లీ నగర వీధులలో ఊరేగించి, బహిరంగంగా చాందినీ చౌక్‌వద్ద ఔరంగజేబు వధించాడు. వధ్యశాలకు గాడిదపై పోతూ దారాషుకో, తన కుమారుని కంటిమ తత్వో

పదేశం చేశాడని, మరణ సమయంలో కూడా తత్వశాస్త్ర సూక్తులుపఠిస్తూ మరణించాడని చరిత్రకారులు చెపుతారు.

భ్రాతృ హంతకుడయిన ఔరంగజేబు ఖైదులో తండ్రి షాజహాన్ 1666 వరకు జీవచ్ఛవంవలె రోజులు గడిపాడు. ఆగ్రాలోని కోటలో ఒక గదిలో కూర్చుని, ఒక అద్దంద్వారా, తాను నిర్మించిన తాజ్‌మహల్ భవన సౌందర్యాన్ని చూస్తూ విశ్వాసపాత్రమైన కుమార్తె జహనారా సేవలతో కాలం గడిపి 74వ యేట మరణించాడు.

మొగల్ చక్రవర్తు లందరిలోకి దీర్ఘకాలం జీవించినవాడు, పరిపాలించినవాడు ఔరంగజేబు. ఇతడు 88 సంవత్సరాలు జీవించాడు. 49 సంవత్సరాలు పరిపాలించాడు. వ్యక్తిగత జీవితంలో ఎంతో నియమనిష్ఠలు కలవాడు. మద్యాన్ని ఎన్నడూ సేవించలేదని, మతకర్మలన్నింటినీ తూచ తప్పక అనుసరించేవాడని అంటారు. కాని అతి క్రూరుడు. మతాన్ని నిస్సంకోచంగా తన నిరంకుశత్వ స్థాపనకు వాడుకున్నాడు.

## నిరంకుశ చక్రవర్తి

ఔరంగజేబు ప్రధానంగా నిరంకుశ చక్రవర్తి, అనుమానస్తుడు. హిందూ, ముస్లిం విచక్షణ లేకుండా ఎదురు తిరిగిన ప్రతి ఒక్కరినీ అణచివేయటం అతని లక్షణం.

బెంగాల్ నవాబులపై దాడికి ఔరంగజేబు సర్వసైన్యాలతో వెళుతూ వారణాసివద్ద ఆగాడు. బెంగాల్ నవాబులు, ముస్లింలు వారిపై యుద్ధం సామ్రాజ్య విస్తరణకు చిహ్నం. ఔరంగజేబు సేనలో చాలామంది హిందూ సేనానులు, రాజులు ఉన్నారు. వారణాసివద్ద ఒకరోజు ఆగి, కాశీ విశ్వనాథుని దర్శించుకుని ముందుకు సాగాలని హిందూ సేనానులు కోరగా ఔరంగజేబు అంగీకరించాడు.

విశ్వనాథ దేవాలయం దర్శించుకుని అందరూ వచ్చారు. కాని ఒక సేనాని భార్య రాలేదు. అన్వేషించగా వినాయకుని విగ్రహం అడుగున ఉన్న భూగర్భ గృహంలో పూజారిచే మానభంగానికి గురయి ఆమె పడి వుంది. దాంతో ఔరంగజేబు ఆ దేవాలయాన్ని నేలమట్టం చేయించి మసీదు

కట్టించాడు. కాశీ విశ్వనాథుడికి పక్కన మరో దేవాలయం ఆ తర్వాత కట్టుకున్నారు.

దక్కను పాలకులంతా ముస్లింలు. వారిపై ఔరంగజేబు దాడి చేశాడు. గోల్కొండ నవాబు తానీషా మసీదులో ధనరాసులు దాచాడని తెలుసుకొని మసీదును ధ్వంసం చేయించాడు. ఇందులో ధనాశ కనిపిస్తుంది. అందుకు మసీదు సైతం అడ్డురాలేదు.

అనేక హిందూ దేవాలయాలకు దానధర్మాలు చేసినట్లు కూడా ఉదాహరణ లున్నాయి.

షియా, సున్నీ తగాదాలలో షియాలను అణచివేశాడు. ఆ పిమ్మట హిందూ రాజులను నమ్మకూడదు అనే ధోరణికి వచ్చాడు. అక్బరు అనుసరించిన మతసామరస్య ధోరణిని ధ్వంసం చేశాడు.

గోల్కొండపై దాడిచేసే సమయంలో, తానీషావద్ద అక్కన్న, మాదన్నలు మంత్రులుగా ఉండేవారు. వారిద్దరినీ తొలగించాలని ఔరంగజేబు షరతు. వారు హిందువులని కాదు; శివాజీకి, తానీషాకు స్నేహం చేసి మొగల్‌లకు వ్యతిరేకంగా దక్కన్‌లో పెద్ద సంఘటనకు వారు కృషి చేయటం అందుకు కారణం.

తానీషా అందుకు అంగీకరించలేదు. ఈ లోగానే కొందరు మతోన్మాదులు, గోల్కొండ వీధులలో అక్కన్న, మాదన్నలను హత్య చేశారు. ఔరంగజేబు దండయాత్రకు ఇది వీలు కలిగించింది. ఐనా తానీషా చివరిదాకా పోరాడి, ఖైదీ అయినాడేగాని లొంగిపోలేదు. 1687లో ఈ దాడి జరిగింది. తానీషా పక్షంలోని ఒక సేనాని ద్రోహం చేసి రహస్య మార్గాన్ని ఔరంగజేబుకు తెలియచేయటంతో గోల్కొండ పతనమైంది.

అంతక్రితం సంవత్సరమే బీజపూర్ రాజ్యం అస్తమించింది.

వీటన్నిటికి మించిన మరొక మహాశక్తి మహారాష్ట్రలో ఆవిర్భవించింది. శివాజీ వీరి నాయకుడు.

## శివాజి ప్రతిఘటన

మహారాష్ట్ర కొండల ప్రాంతం. ప్రజలు సాహసులు. ఇట్టి ప్రజలు మొగల్ నిరంకుశత్వానికి వ్యతిరేకంగా సహజంగానే కత్తికట్టారు. శివాజీ వీరి నాయకుడు.

షాజీ అను ఒక మహారాష్ట్ర సేనాని కుమారుడు శివాజీ. తల్లి జిజియాబాయి. బాల్యంనుండి వీరరసగాథలతో శివాజీని పెంచింది. దేశాన్ని మహమ్మదీయ పరిపాలననుండి విముక్తిచేయాలని శివాజీ దీక్ష వహించాడు.

1609లో తన 19వ యేట శివాజీ దండయాత్రలు ప్రారంభించాడు. పూనా సమీపంలోని పర్వత దుర్గాలను ఆక్రమించసాగాడు. బీజపూర్ నవాబుతో మొదట శివాజీకి ఘర్షణ ప్రారంభమైంది. అఫ్జల్‌ఖాన్ అను సేనానిని ఓడించటంతో బీజపూరు సేనలకు పరాభవం ఐంది.

వారు శివాజీతో రాజీపడక తప్పలేదు.

పిమ్మట మొగలు రాజ్యంపై శివాజీ దండయాత్రలు సాగించాడు. శివాజీపైకి సయిస్తఖాన్ ఆగా అను సేనానిని ఔరంగజేబు పంపాడు. కాని శివాజీచే అతడు ఓడించబడ్డాడు.

1665లో రాజా జైసింగ్, పెద్ద సేనతో వచ్చి ఔరంగజేబుతో రాజీపడవలసిందిగా శివాజీకి నచ్చచెప్పాడు. శివాజీ ఆగ్రా వెళ్ళాడు. అనుమానించిన విధంగానే, శివాజీని ఔరంగజేబు ఖైదుచేశాడు. అతికష్టంమీద ఖైదునుండి తప్పించుకుని స్వదేశంవచ్చి తిరిగి శివాజీ తన దండయాత్రలు సాగించాడు.

1674లో శివాజీ; ప్రతాపఘర్‌కోటలో ఛత్రపతిశివాజీ మహారాజుగా మహారాష్ట్ర రాజ్యస్థాపన చేశాడు. నర్మద దక్షిణ భాగం అంతా శివాజీ పాలనలోకి వచ్చింది· నాలుగోవంతు భూమి శిస్తును చౌత్ పేరుతో వసూలు చేశాడు.

ప్రజాహిత పాలనకు శివాజీ పేరుగాంచాడు. శత్రువులను, స్త్రీలను, పిల్లలను, మతగురువులను గౌరవించాలని సేనలకు ఆదేశాలిచ్చాడు. ఔరంగజేబు నిరంకుశత్వాన్ని ప్రతిఘటించాడేగాని ముస్లిం మత విద్వేషాన్ని అనుసరించలేదు. రాష్ట్రాన్నంతా జిల్లాలు, తాలూకాలు, గ్రామాలుగా విభజించాడు.

సైనికరంగంలో శివాజీ గొప్ప మార్పులు ప్రవేశపెట్టాడు. గెరిల్లా పోరాట పద్ధతులను అనుసరించాడు. వేల సంఖ్యలో వేశ్యలను సేనలతో పాటు పంపే పద్ధతికి స్వస్తి చెప్పాడు. కఠినమైన క్రమశిక్షణను అమలు పరిచాడు.

# ఔరంగజేబు చివరి రోజులు

శివాజీ 53వ ఏటనే 1680లో మరణించాడు. మహారాష్ట్ర విజృంభణ కిది పెద్ద విఘాతం.

శివాజీ కొడుకు శంభాజీ ఔరంగజేబు చేతిలో చిక్కి మరణించాడు. అతని మరణానంతరం కొడుకు షాహు మహారాష్ట్ర రాజ్యస్థాపకుడైనాడు.

తన విధానాలద్వారా సిక్కులు, రాజపుత్రులు, మహారాష్ట్రులు అందరూ ఔరంగజేబుకు విరోధులైనారు. దక్కన్‌లో నిరంతర యుద్ధాలతో మొగల్ కోశాగారం 10 శాతం ఖర్చయింది. గోల్కొండ, బీజపూర్‌లను జయించి, శంభాజీని చెరపట్టినప్పటికిని, ఔరంగజేబు తన చివరిక్షణాలలో హతాశుడై మరణించాడు. కొద్ది రోజులలోనే అంతఃకలహాలతో మొగల్ సామ్రాజ్యం విచ్ఛిన్నంకాక తప్పదని ఔరంగజేబు గుర్తించాడు. 1707లో తన 88వ ఏట దక్కన్‌లో మరణించేముందు ఔరంగజేబు తన కుమారులకు క్రింది ఉత్తరం వ్రాశాడు.

"నా ఆఖరు ఘడియలు సమీపించాయి. చాలా పాపాలు చేశాను. అందరినీ దేవునికి అప్పచెప్పి నేను సెలవు తీసుకుంటున్నాను. రాజ్యం కొరకు నా కుమారులు తమలో తాము పోరాడరాదని నా కోర్కె. నా జీవితం అంతా వృధా ఐంది. నామీద ద్వేషంతో నా తర్వాత ముసల్మానులను విరోధులు ఎట్టి హింసలపాల్జేస్తారో అని భయపడుతున్నాను. ఇక దేవుడొక్కడే మిమ్మలను రక్షించాలి."

ఔరంగజేబు భయపడ్డట్లే అతని నలుగురు కొడుకులు రాజ్యం కోసం యుద్ధాలు చేశారు. అందులో ముగ్గురు మరణించి, మొగల్ ఆజ్జం అనునతడు, మొగల్ బహదూర్‌షా పేరుతో ఢిల్లీ సింహాసనం ఎక్కాడు.

మొగల్ సామ్రాజ్యం పతనం కాసాగింది. సిక్కులు స్వతంత్రులయినారు. మహారాష్ట్రులు రాజ్యస్థాపన చేశారు. దక్కన్ విడిపోయింది. రాజపుత్రులు వేరైనారు. ఢిల్లీ పరిసర ప్రాంతాలు మాత్రమే బహదూర్‌షాకు మిగిలాయి.

దక్కన్‌లోని దౌలతాబాద్ సమీపంలో ఖుల్దాబాద్‌లో ఔరంగజేబు సమాధి వుంది.

# సమాజ వ్యవస్థ

౨౦౦ సంవత్సరాలపాటు ఉత్తర హిందూస్థానమంతా. మొగల్ పరిపాలనలో సుస్థిరతను అనుభవించింది. పాదుషాలు నిరంతరం యుద్ధాలలో మునిగి ఉండవచ్చు. సైన్యాలు నిరంతరమూ ఆ మూలనుండి ఈ మూలకు పరుగెత్తుతూ ఉండవచ్చు. ఐనా క్రమబద్ధమయిన పరిపాలన అంటూ ఒకటి ఏర్పడ్డది. గ్రామీణ జీవితంలో వీలయినంత తక్కువగా జోక్యం కల్పించుకోవటం మొగల్ చక్రవర్తుల విశిష్టత.

విదేశీయులమయిన తాము స్వదేశీయులచే గుర్తింపు పొందితే తప్ప సామ్రాజ్యానికి స్థిరతలేదని మొగల్ చక్రవర్తులందరూ గుర్తించారు. వారి రాజకీయ విధానానికంతా అదే కీలకం.

తమ సర్వం సహాధికారాన్ని అంగీకరిస్తేచాలు ఎవరితోనైనా సఖ్యతకు వారు సిద్ధం. అది నిరాకరిస్తే ఎవరితోనైనా పోరుకు వారు వెనుకాడలేదు.

రాజదర్బారుల్లోనూ, కేంద్ర పరిపాలనలోనూ, పర్షియన్ టర్కిష్ పద్ధతులు అనేకం ప్రవేశపెట్టారు. గ్రామీణ పరిపాలనలో మాత్రం ప్రాచీన పద్ధతులనే కొనసాగనిచ్చారు.

దేశమంతా అనేక సూబాలుగా విభజించబడ్డది. సూబా నేటి రాష్ట్రానికి సమానం. రాష్ట్ర గవర్నర్‌ను సుబేదారు అనేవారు. రెవిన్యూ వసూలు చేసే అధికారి దివాన్. ఇద్దరిదీ సమాన హోదా. ఒకరిపై ఒకరు నిఘా. ఉభయులూ పాదుషా ఆదరాన్ని సంపాదించేందుకు ఆరాటపడేవారు. ఈ పదవులు ఏమీ వంశపారంపర్యా వచ్చేవి కావు.

మొగల్ పరిపాలనా యంత్రాంగంలో ప్రతి ఉద్యోగి మున్సబ్‌దారు ఐవుండాలి. అనగా సైనికదళంలో సభ్యుడన్నమాట. అతని హోదా ననుసరించి, ఒక అశ్వికదళానికో, ఒక పదాతిదళానికో నాయకుడు అని పేరు

నమోదై వుంటుంది. యుద్ధ సమయాలలో మున్సబుదారులు హెచ్చుమంది సైనికదళాలలో చేరేవారు. ఒకవేళ చేరకపోయినా అందుకు సమానమైన సేనను, సైనికులను సరఫరాలను చేరవేయటంవంటి పనులు చేసేవారు ఈ శక్తి సామర్థ్యాల ననుసరించే అతని హోదా, జీతము నిర్ణయించ బడేది. మొగల్ ఉద్యోగులందరికీ ఈ ప్రాతిపదికపై ఒక పెద్ద పట్టిక ఉండేది. నేటి ఐ.ఏ.ఎస్. ఆఫీసర్ల పట్టికతో దీనిని పోల్చవచ్చు.

ఉద్యోగుల జీతాలు సైనిక ఖాతాలోనే యిచ్చేవారు.

అరబ్ దేశాలలోని అమీర్, ఆమీల్ పదవులకు సమానమయినవి సుబేదార్, దివాన్ పదవులు. యూరోపియన్, ఫ్యూడల్ వ్యవస్థలోని ముఖ్య లక్షణమే ఇది. భూ సంబంధాలలో ఫ్యూడల్ వ్యవస్థ గుప్తరాజులనాడే మొదలయింది. మొగలుల కాలంలో సైన్య సహాయం షరతు అదనంగా చేరింది.

## ఉద్యోగులపట్ల కాఠిన్యం

భూమిపై విధించబడే పన్ను పూర్వంవలెనే ఆనాడూ ప్రధాన ఆదాయం. ఈ పన్నుల విధింపు, వసూళ్ళలో మొగలులు పెద్ద మార్పులు చేయలేదు. మొగలు చక్రవర్తులందరూ ఔరంగజేబుతో సహా రైతులపట్ల దయా దాక్షిణ్యాలతో వ్యవహరించినట్లు చరిత్రకారులందరూ పేర్కొంటు న్నారు. పంటలు పండకపోయినా, అతివృష్టి, అనావృష్టి బాధలకులోనైనా పన్నుల మినహాయింపు ఉదారంగా ఇచ్చేవారు. తమ ఉద్యోగులు రైతు లను బాధించి, ప్రజలలో తమపట్ల ఏవగింపు కలిగిస్తున్నారేమోననే అను మానం వీరికి ఎప్పుడూ వుండేది. కనుకనే, ఉద్యోగులపట్ల కఠినంగానూ, రైతులపట్ల ఉదారంగానూ వుండేవారు.

షాజహాన్ పరిపాలనా కాలంనాటి ఒక ఉదాహరణ చూద్దాం.

మొగల్ చక్రవర్తులందరివలె షాజహాన్ కూడా రోజూ కొన్ని గంటలు ప్రభుత్వ పత్రాలనూ, రెవిన్యూ లెక్కలనూ స్వయంగా చూసే వాడు. ఒక గ్రామంలో గత సంవత్సరంకంటె కొన్నివేల రూపాయల శిస్తు హెచ్చు వసూలైనట్లు కనుగొన్నాడు. విచారించగా ఆ గ్రామం పక్కనే ఉన్న నదిలో వరద నీరు తీసి, లంకలు బైటపడ్డాయని ఆ లంక

భూములకు పన్ను వసూలుచేసినందువల్ల ఆదాయం హెచ్చిందని తెలిసింది. ఆ లంకల పక్కనే వున్న భూమి పన్ను విధింపులేని ఈనాం భూమి అని తేలింది. వెంటనే షాజహాన్, ఈ పన్ను వసూలుకు బాధ్యుడైన అధికారిని బదిలీచేసి, వసూలుచేసిన డబ్బంతా తిరిగి రైతులకు ఇప్పించాడు. "అల్లా దయవల్ల నిరాధారులయిన ప్రజల ప్రార్థనవల్ల లంకభూములు బైట పడ్డాయి. వాటిపక్కనే ఈనాం భూములున్నందువలన అవి కూడా ఈనాం భూములే. వాటిపై పన్ను వసూలుచేసే హక్కు ప్రభుత్వానికి లేదు. ఇలా వసూలు చేసిన ఫౌజుదార్ నిజానికి మరణశిక్షకు పాత్రుడు. ఐతే ఈసారి దయదలచి వదలివేస్తున్నాను" షాజహాన్ ఆ సందర్భంలో ఇచ్చిన ఉత్తర్వులోని మాటలివి.

ఒక సుబేదారు మరణిస్తే వెంటనే అతని స్థిరచరాస్తులు యావత్తూ ప్రభుత్వానికి వశమౌతాయి. అతని సంతానానికి ఇందులో ఎంతభాగం ఇవ్వవలెనో పాదుషా నిర్ణయిస్తాడు.

## ఆస్తి అంతా పాదుషాది

ఆస్తి అంతా పాదుషాది. సుబేదారు ఉద్యోగి మాత్రమే. కనుక మరణానంతరం అతని ఆస్తి పాదుషాకు చెందాలి.

ఇస్లాం మతానుసారం, స్వంత ఆస్తి పవిత్రమయినదే కాని సుబే దారుకు పాదుషాకు ఉండే లావాదేవీలు ఎప్పుడూ పరిష్కారమయ్యేవికావు. తనకు కేటాయించిన జీతంకంటే, సుబేదారు ఎప్పుడూ ఎక్కువ వాడు కుంటూ వుండేవాడు. తన సూబాలో వసూలయిన రెవిన్యూ పూర్తిగా ఏనాడూ కేంద్రానికి పంపేవాడు కాదు. ఉద్యోగుల జీతభత్యాల లెక్కలూ ఎప్పుడూ సరిగ్గా వుండేవికావు.

ఈ చిక్కులన్నిటికీ పరిష్కారంగా మొగల్ చక్రవర్తులు ఈ పద్ధతి ప్రవేశపెట్టారు.

ఇందువలన ఒక గొప్ప ప్రయోజనం సిద్ధించింది. సుబేదార్లు బల వంతులై, పాదుషాను ధిక్కరించే స్థితి ఏర్పడదు. యూరప్‌లోని భూస్వామ్య వ్యవస్థవలె, సర్వస్వతంత్రులయిన భూస్వామ్య ప్రభువులు భారతదేశంలో ఏర్పడలేదు. ఔరంగజేబు పతనానంతరం బలహీనమయిన చక్రవర్తులు

ఢిల్లీ సింహాసనాన్ని అధిష్టించటం ఆరంభమయిన మీదటనే సుబేదార్లు స్వతంత్రులు కాసాగారు.

ఔరంగజేబు వ్రాసిన ఈ ఉత్తరం చూడండి :

"అఫ్ఘనిస్తాన్‌కు ఇరవయ్యేండ్లు గవర్నరుగా వున్న అమీర్‌ఖాన్ చనిపోయాడు. నేనూ ఎప్పటికైనా చనిపోవలసిన వాడనే. సరే ఏది ఏమ యినా, అమీర్‌ఖాన్ ఆస్తినంతా, ఒక గడ్డిపోచ కూడా వదలకుండా స్వాధీనం చేసుకోండి."

ఇంత ఆస్తిని సుబేదారు సంపాదించాడంటే, సహజంగా ప్రజలను పీడించేవుంటాడు. అలాంటి ఆస్తినంతా పాదుషా స్వాధీనం చేసుకున్నా డంటే పాదుషా ధనరాసులు అపారంగా పెరిగేవి.

ఔరంగజేబు కాలంలో భారతదేశం పర్యటించిన పెక్కుమంది బ్రిటిష్ చరిత్రకారులకు ఈ పద్ధతి చాలా దారుణంగా తోచింది. స్వంత ఆస్తికి పవిత్రత ఏది అని వారు గగ్గోలు పెట్టారు. కాని భారతదేశాన్ని జయించిన తరువాత స్వప్రయోజనాల దృష్ట్యా, బ్రిటిష్‌వారూ కొంత వరకు ఈ పనే చేశారు. వెల్లస్లీ సైన్య సహాయమైత్రి, డల్హౌసీ దత్తస్వీకార నిషేధాల ద్వారా పెక్కుమంది స్వదేశ సంస్థానాధీశుల రాజ్యాలను స్వాధీనం చేసుకున్నారు.

## పరిశ్రమలన్నీ ప్రభుత్వ నిర్వహణలో

పరిశ్రమలన్నీ మొగల్ చక్రవర్తులే నిర్వహించేవారు. పరిశ్రమ లనగా ఏవి? యుద్ధపరికరాలు, సైనికులకు అవసరమైన బట్టలు, కవచాలు, రాజ ప్రాసాదాల కవసరమయిన బుటేదారీపని, భవన నిర్మాణం, ఏనుగుల శాలలు, గుర్రాల శాలలు, బంగారం, కమ్మరం, వడ్రంగం, కుమ్మరి, తివా సీల నేత మొదలయినవి. ఈ వస్తువులన్నింటిని కొనుగోలు చేసేది ప్రభుత్వం కనుక వాటి ఉత్పత్తిపైన ఆధిపత్యం వ్యక్తుల కెందుకుండాలి. ప్రభుత్వమే పెద్ద పెద్ద కార్ఖానాలను నిర్మించి ఈ సరుకులను తయారు చేయించి, పనివారికి వేతనాలిచ్చేది. మొగల్‌లకు పూర్వమే ముస్లిం పాల నలో ఈ పద్ధతి కొద్దిగా ప్రారంభమయింది. మొగల్ పాదుషాలు దీనిని అభివృద్ధి చేశారు. కార్ఖానాలలో మేనేజర్లు దారోగాలు అనబడేవారు.

ప్రతి సంవత్సరం పండుగల సందర్భంలో పాదుషా తన ఆస్థానం లోని ఉద్యోగులకు, సుబేదారు, జాగీర్దారు లందరికీ, అంగరఖాలు బహుమతులుగా యిచ్చేవారు. రాజపుత్ర రాజులందరూ రాణాప్రతాప్ మినహా, ఈ విధంగా లభించిన దుస్తులనే ధరించేవారు. ఈ వస్త్రదానం వలన రెండు ప్రయోజనాలు లభించాయి.

తన అనుచర వర్గాన్నంతా పాదుషా సంవత్సరానికొకసారి తన కండ్లతో చూచి వారి విశ్వాసాన్ని పరీక్షించుకునేవాడు. దేశమంతటా రాజ కుటుంబాలలో, ఉద్యోగులలో ఒకేరకమయిన వేషధారణ అలవాటైంది.

మొగల్ సామ్రాజ్య విచ్ఛిన్నానికి జీవితమంతా వెచ్చించిన శివాజీ సైతం మొగల్‌లు ప్రవేశపెట్టిన, పైజామా అచ్‌కానా ధరించేవాడు.

న్యాయ పరిపాలనను పాదుషా స్వయంగా చూసేవాడు. ముస్లిం న్యాయవేత్తలయిన ఖాజీలు సాయపడేవారు.

## న్యాయ పరిపాలన

ప్రతి బుధవారం పాదుషా దివానెఖాస్‌లో న్యాయవిచారణ చేసి వెంట వెంటనే తీర్పులిచ్చేవాడు. హిందూ రాజుల కాలంలో వలెనే నేరస్థులకు శిక్షలు అతి కఠినంగా వుండేవి. కంటికి కన్ను, పంటికి పన్ను సిద్ధాంతం ప్రకారం దొంగతనంచేసిన వ్యక్తికి చెయ్యి లేక కాలు కోసేవారు. వ్యభిచార నేరానికి రాళ్ళతోకొట్టి చంపేవారు. మతగురువులను అవమానించినా, ప్రభుత్వ ఆస్తులు అపహరించినా మరణశిక్ష తప్పదు. ఈ శిక్షలు అమలు జరుగుతూండగా రాజ భవనంనుండి పాదుషా స్వయంగా చూసేవాడు.

పాదుషా వినోదాలలో అతి ముఖ్యమైనది, ఒక విధంగా అతి ఘోరమయినది ఏనుగుల పోరాటం.

ఆగ్రా కోటకు, యమునానదికి మధ్యగల ఖాళీ స్థలంలో వారానికొకసారో, లేక పాదుషాకు బుద్ధిపుట్టినప్పుడో ఈ పోరాటం జరిగేది. రెండు మదించిన యుద్ధపు టేనుగులను మావటీలతో సహా పోట్లాడించేవారు.

ఈ కొట్లాటలో గెలిచిన ఏనుగు, ఓడిపోయిన ఏనుగును పొడుస్తూంటే సైనికులు మంటలుచేసి, హుంకారాలుచేసి విడదీసేవారు. ఏను

సలు గెలిచినా, ఓడినా కొద్దిగాయాలతో బయటపడేవి. మావటీలు మాత్రం చావటమో, తీవ్రంగా గాయపడటమో తప్పనిసరి.

ఈ పోటీ జరుగుతుందనగానే మావటీలు ప్రాణాలపై ఆశ వదులుకొని ఇంట్లో అప్పగింతలుపెట్టి వచ్చేవారు. ప్రాణాలతో బయటపడితే పునర్జన్మ ఎత్తినంతగా సంతసించేవారు.

రోమన్ చక్రవర్తుల కాలంనాటి బానిస మల్లయోధుల ఆమరణాంత పోరాటం లాంటిదే ఈ ఏనుగుల పోరాటం.

భూమిపై సర్వాధికారం పాదుషాది అని ప్రకటించినా, రైతును భూమికి యజమానిగా పాదుషాలు గుర్తించారు. రైతులపట్ల అవలంబించవలసిన విధానాన్ని గురించి ఔరంగజేబు క్రీ॥శ॥ 1669లో ఒక సుదీర్ఘమైన ఫర్మానా జారీచేశాడు.

భూమిని సేద్యంచేసే రైతుకు వీలయినంత ఎక్కువ రక్షణ కల్పించాలనే మౌలిక లక్ష్యం ఈ ఫర్మానాలో కనిపిస్తున్నది. భూమి యజమాని ఎవరు అని చర్చించి, ఎవరిపేర పట్టా వుంటుందో అతను నామమాత్రపు యజమాని అని, సాగుచేసి పంటపండించే రైతు నిజమయిన యజమాని అని ఈ ఫర్మానాలో తెలియజేయబడ్డది.

ఈ విధమయిన సానుభూతిపూర్వక వైఖరిని మొగల్ పాదుషాలు ప్రదర్శించినందుననే నిరంతరం యుద్ధాలతో దేశం సతమతమయినా, ప్రజా జీవనం సాఫీగా సాగిపోయింది.

సంగీతం, నృత్యం, భవన నిర్మాణకళ, లలిత కళలు వృద్ధిచెందాయి. మతసామరస్యం పెంపొందింది. మిశ్రమ సంస్కృతి అభివృద్ధి చెందింది.

చిత్రకారులపట్ల మొగల్ పాదుషాలు ప్రత్యేక అభిమానం చూపారు. దండయాత్రలకు వెళుతూ కూడా అక్బర్, చిత్రకారులను వెంట తీసుకు వెళ్ళేవాడు. అక్బర్ నమూనా ననుసరించి, రాజపుత్ర రాజులందరూ తమ తమ ఆస్థానాలలో చిత్రకళను ఎంతో ప్రోత్సహించారు.

## లలితకళలు

మొగల్ చిత్రకళ ఒక ప్రత్యేకశాఖగా వృద్ధిచెందింది. ఒక్కొక్క

ఋతువును, ఒక్కొక్క రాగాన్ని, ఒక్కొక్క చిత్రపటంగా రూపొందించ సాగారు.

ఆ తర్వాత ప్రాధాన్యం వహించింది సంగీతం. పర్షియన్ వాయిద్యాలు, రాగాలు భారతీయ సంగీతాలు, వాయిద్యాలతో మేళవించాయి. షెహనాయిలేని వాయిద్యాంశాలను మనం ఊహించలేము. ఆ షెహనాయ్ పుట్టుక మొగల్ చక్రవర్తుల కాలంలో అనే విషయం మరచిపోరాదు.

భవన నిర్మాణం గురించి ప్రత్యేకంగా చెప్పవలసి వుంది. తాజ్ మహల్, ఫతేపూర్ సిక్రీ, బులంద్ దర్వాజా, ఢిల్లీ ఎర్రకోట-మొదలయిన ప్రపంచ ప్రసిద్ధిచెందిన భవనాలను పోలినవి ఆ యుగంలో ఏ ఇతర ముస్లిం దేశంలోనూ ఏర్పడలేదు. అక్బర్ మతసామరస్యం ఫలితంగా హిందూ దేవాలయాల నిర్మాణమూ పెద్దయెత్తున సాగింది. బృందావనంలోని మధురలో, అంతకుముందు ముస్లిం పాలకులు ధ్వంసంచేసిన పెక్కు దేవాలయాలను అక్బర్ నిర్మించాడు.

దక్షిణాదికి కూడా ఈ నిర్మాణ వైభవం వ్యాపించింది. బీజపూర్, అహమ్మద్‌నగరంలోని భవనాలన్నీ మొగల్ నమూనాలో నిర్మింపబడినవే.

వేషధారణలో వలెనే, భోజన పానీయాల విషయంలోనూ యెన్నో మార్పులు వచ్చాయి. చపాతీ అంతకుముందు లేదు. పలావ్, బిర్యానీవంటి వంటకాలు నాటినుండి నేటివరకు అన్నిమతాలవారిలో వ్యాపించాయి. హిందూ ముస్లిం అనే విభేదాలు లేకుండా ఉన్నతోద్యోగులందరూ భోజనం, పానీయం, వేషధారణలలో ఒకే అలవాట్లు అలవర్చుకున్నారు.

హిందూస్థానీ భాష రూపొందసాగింది.

ఈ మిశ్రమ సంస్కృతి కాశ్మీరులో కొట్టవచ్చినట్లు కనిపిస్తుంది. ఎవరు హిందువో, ఎవరు ముస్లిమో కనుక్కోవటమే కష్టం.

మొగల్ పరిపాలన ముగిసేసరికి కాశ్మీర్ జనాభాలో నూటికి 95 శాతం ముస్లింలైనారు. ఒక్కొక్క వృత్తికి సంబంధించినవారు మొత్తంగా మతాంతీకరణచెందడం మామూలయింది. దర్జీలు, నేతపనివారు, బుటేదారీ పనివారు, శిల్పులు, చిత్రకారులు పెద్ద సంఖ్యలో మతాంతీకరణ చెందటానికి ఒక కారణం వుంది. వీరందరూ ప్రభుత్వ పరిశ్రమలలో పనిచేయవలసిన వారు. నేటి కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల లాంటివారు. ఇస్లాం మతం స్వీక

న్నే సాంఘికంగా ఏర్పడే సమానత్వంతోపాటు ఉద్యోగరీత్యా భద్రత కూడా వుంది. కనుకనే ఈ వృత్తులవారిలో మతాంతీకరణ హెచ్చుగా జరిగింది.

కాశ్మీర్ పరిపాలించే హిందూ రాజొకసారి బెనారస్‌లోని హిందూ పండితులకు విన్నపం చేశాడు. రోగడ ముస్లింలయిన కాశ్మీర్ ప్రజలు అధిక సంఖ్యాకులు తిరిగి హిందూమతంలోకి వస్తామంటున్నారు. రావచ్చా అని.

వీలులేదు అని కాశీ పీఠాధిపతులనుండి ఆంక్ష రావటంతో ఆ పరిణామం ఆగిపోయింది.

# తులసీదాసు

మొగల్ పాదుషాలు సంస్కృత పండితులను పెక్కుమందిని ఆదరించారు. షాజహాన్ కాలంలో ఢిల్లీ ఆస్థానంలో జీవించి గౌరవం పొందిన జగన్నాథ పండితరాయలు వీరిలో ప్రముఖుడు. ప్రాచీన కవులు, అలంకారికుల స్థాయికి తగ్గని విధంగా, కవిత్వాన్ని చెప్పటమేగాక రసగంగాధరమనే గొప్ప అలంకార గ్రంథాన్ని రచించిన పండితరాయలు, ఆంధ్రదేశస్థుడు. తూర్పుగోదావరిజిల్లా ముంగండ అగ్రహారీకుడూను.

మొగల్ పరిపాలన సృష్టించిన మిశ్రమ సంస్కృతి అత్యుత్తమ రూపం తులసీదాసు. ఇతను అక్బరు సమకాలికుడు. తోడర్‌మల్ స్నేహితుడు, గొప్ప సంస్కృత పండితుడు.

తలచుకుంటే రాజాస్థానంలో చేరవచ్చు. ఐనా చేరలేదు. ఆంధ్ర మహాకవి బమ్మెరపోతనవలె తనకాళ్ళపై నిలబడి పొట్టపోసుకుంటూ రామచరితమానస్‌ను రచించి హిందీ కవులలో అగ్రశ్రేణి రచయిత ఐనాడు.

వాల్మీకి రామాయణాన్ని అనుసరించినా, ఈ గ్రంథంలో భక్తి సరణి, సాత్వికభావమూ, మానవత్వమూ, మతసహనమూ, తత్కాలానికి తగినట్టు అంతర్లీనంగా వ్యక్తమౌతూ ఉండడం విశేషం.

# సముద్ర మార్గాన దండయాత్ర

మొగల్ పాలన తర్వాత చారిత్రికంగా భారతదేశంలో పెట్టుబడి దారీ నాగరికత, యంత్రయుగం, శాస్త్రీయ విజ్ఞానం రూపొందవలసివుంది. యూరపులో జరిగిన ఆ పరిణామం భారతదేశంలో జరగలేదు. ఇందుకు కారణాలు అనేకం.

అట్టి పరిణామాని కవసరమైన బలీయమైన చోదకశక్తి, వ్యాపా వర్గం భారతదేశం ఆంతరంగిక పరిస్థితుల్లో లేకపోవటమే ఇందుకు ము కారణం.

ఈలోగా ఒక నూతన పరిణామం జరిగింది. భారత చరిత్ర సంపూర్ణంగా మార్చివేసిన ఘటన ఇది. మొదట పోర్చుగీసువారు, పిమ్మట డచ్చి, ఫ్రెంచి బ్రిటిషువారు సముద్రమార్గాన భారతదేశంలో అడుగు పెట్టారు.

మొగల్ చక్రవర్తులకు సముద్రమార్గాల ప్రాధాన్యం తెలియదు. అక్బరు తన జీవితంలో మొదట సముద్రాన్ని చూచింది గుజరాత్‌పై దా చేసిన 1573వ సంవత్సరంలో. అప్పటికే పోర్చుగీసులు గోవాలో కాలి నారు. అక్బరు దగ్గరకు ఒక దూతను పంపారు.

పోర్చుగీసులవల్ల మొగల్ చక్రవర్తులకు కొంత యిబ్బంది కల గుతూ వచ్చింది. మక్కా వెళ్ళే ముస్లిం యాత్రికులను మొగల్ రా కుటుంబీకులను పోర్చుగీసు నౌకా బందిపోట్లు దోచుకోసాగారు. అక్బరు చేయగలిగిందిలేదు. కొన్ని నౌకలు నిర్మించాలని ఒక దశలో అక్బరు ఊహించినట్లు తెలుస్తుంది. అయినా ఆంతరంగిక వ్యవహారాలతో సతమత మౌతున్న మొగల్ చక్రవర్తులకు ఈ సమస్య పట్టలేదు.

ప్రాచీన భారత చక్రవర్తులు సముద్రయాన ప్రాధాన్యం గుర్తిం

ారు. మౌర్య గుప్తరాజులకాలంలో సముద్రమార్గాన భారత వ్యాపారస్థులు పూర్వదేశాలకు వలస వెళ్ళిన విషయం తెలుసు. బంగాళాఖాతంలోనూ అరేబియా సముద్రంలోనూ భారతీయ నౌకలు తిరుగాడేవి.

ముస్లిం దండయాత్రలతో ఈ పరిస్థితి మారిపోయింది. రాజ్యస్థాపనకై జరిగిన కలహాలతో ఉత్తర హిందూస్థానమంతా శతాబ్దాల తరబడి నిమగ్నమైంది. దక్కన్‌లో ఏర్పడిన భామినీ రాజ్యం కేవలం భూరాజ్యం.

## సముద్ర మార్గ ప్రాధాన్యం

మహారాష్ట్రీలు కొంత సముద్ర ప్రాధాన్యం గుర్తించారు. పీష్వాల కాలంలో సువర్ణదుర్గం కేంద్రంగా కానోజీ ఆంగ్రే అను మహారాష్ట్రీ సేనాని ఒక నౌకాబలాన్ని నిర్మించి అరేబియా సముద్రంలో అడుగు పెట్టాడు. ఇది ప్రధానంగా రక్షణ కుద్దేశితమైన చర్య. అరబ్, పోర్చుగీస్ సముద్ర బందిపోటుల దాడినుండి తీరప్రాంతాన్ని రక్షించుకొనడమే పీష్వాల లక్ష్యం. బొంబాయికి 16 మైళ్ళవరకు సముద్ర ప్రాంతంలో ప్రవేశించే ప్రతి నౌకనుండి, కానోజీ ఆంగ్రే, నాలుగోవంతు పన్ను వసూలు చేశాడు. పోర్చుగీస్, బ్రిటిష్ నావికులకు ఇతడు కన్నెర్ర ఐనాడు.

విజయనగర రాజుల కాలంలో గోవా, పోర్చుగీసుల వశమయింది. పోర్చుగీసులు, సముద్రమార్గాన వచ్చే ఇతర పాశ్చాత్యులు, విజయనగర రాజులకు ప్రమాదకరంగా కనపడలేదు. అరబ్, పోర్చుగీస్ యాత్రికుల నుండి గుర్రాలను, ఆయుధాలను కొనుగోలు చేయటం విజయనగర రాజులు పనిగా పెట్టుకున్నారు.

ఇంకా వెనక్కు వెళితే చోళరాజులకు మాత్రమే సముద్ర బలగం ప్రాధాన్యం తెలుసునని చెప్పాలి. 12వ శతాబ్దివరకు చోళరాజులు, పెద్ద నౌకాబలాన్ని నిర్మించి, బంగాళాఖాత మంతటా తమ పెత్తనాన్ని స్థాపించుకొన్నారు. 13వ శతాబ్దిలో జావాలో, శైలేంద్ర రాజులు అధికారంలోకి వచ్చారు. నౌకా బలగ నిర్మాణంలో వారు చోళులను మించిపోయారు. ఒక శతాబ్దం శైలేంద్ర రాజులకు చోళరాజులకు సముద్రాధిపత్యం కొరకై పెనుగులాట జరిగింది. పశ్చిమ చాళుక్యులతో నిరంతరం యుద్ధాలు చేయవలసివచ్చి చోళరాజులు, సముద్రాధిపత్య

క్రైస్తవమతంలో లేనందున, ఒక తరం గడచినమీదట ఈ కక్ష అంతరిం చింది. గోవన్లు అను ఒక తెగ ఏర్పడ్డది.

పోర్చుగీసు పాలనవలన జరిగిన ఫలితాలు రెండు.

పోర్చుగల్‌కు చెందిన ఒక వైద్యుడు భారతీయ ఓషధులపై ఒక ఉద్గ్రంథాన్ని రచించాడు. పాశ్చాత్య వైద్య పద్ధతితో భారతదేశానికి పరిచయం ఏర్పడడానికిది ఆరంభం.

మత ప్రచారంలో పోర్చుగీసువారికి శ్రద్ధ హెచ్చు. ఫ్రాన్సిస్ జేవియర్ ఇట్టి ప్రచారకులలో ప్రముఖుడు. ఇతని సమాధి గోవాలో అతి ప్రసిద్ధిచెందిన భవనాలలో ఒకటి. పెక్కుమంది భారతీయులను ఇతడు క్రైస్తవ మతంలో చేర్చాడు. మరో మత ప్రచారకుడు డిమోజిని. ఇతడు గోవా ఆర్చ్‌బిషప్. మలబార్‌లో అప్పటికే విస్తారంగా ఉన్న సిరియన్ క్రైస్తవ మతస్తులనందరినీ కాథలిక్ చర్చిలో చేర్చడం ఇతని ప్రత్యేకత. ఫలితంగా భారతదేశంలో యితర అన్ని క్రైస్తవ శాఖల కంటే కాథలిక్ శాఖ సంఖ్యాబలం హెచ్చింది. తూర్పు దేశాలలో ఫిలిప్పైన్ దీవుల తరువాత కాథలిక్ మతస్తులు ఎక్కువగా ఉన్న దేశం భారతదేశం. బ్రిటిష ప్రభుత్వం ఆదరణ ఎంత వున్నా, భారతదేశంలో ప్రొటెస్టెంట్ శాఖ ఎక్కువగా వ్యాప్తి చెందలేదు.

మరో కారణం కూడా ఉండవచ్చు. ఆరాధన, పూజా, పునస్కారాల వంటి విషయాలలో హిందూ విగ్రహారాధనకు, కాథలిక్ మత పూజా పద్ధతులకు పోలిక హెచ్చు. మత మౌఢ్యంలో వుండే ఈ సామ్యం కాథలిక్ శాఖా వ్యాప్తికి ఒక కారణం కావచ్చు.

పోర్చుగీస్ పాలన ఎంత త్వరగా వృద్ధిచెందిందో, అంత త్వరగా నశించింది.

గోవాలో స్థావరాలేర్పరచుకున్న పోర్చుగీస్ పాలకుల భోగలాలసతకు అవధులు లేకపోయినవి. నైతిక పతనం, అవినీతి, మోసం, అధికార దర్పం వీరిలో మూర్తీభవించాయి. గోవాను దాటి ఇతర ప్రాంతాలు ఆక్రమించుకోవటానికి యత్నించకపోవటమే వీరిలో సుగుణం.

యూరపులో కొన్ని మార్పులు వచ్చాయి. స్పెయిన్ రాజు రెండవ ఫిలిప్ పోర్చుగల్‌కు కూడా రాజైనాడు. కాని స్పానిష్ మహానౌకా సైన్యం

ఇంగ్లీషువారి చేతులలో ఓడిపోవటంతో, స్పెయిన్ ఆధిపత్యానికి దెబ్బతగి
lంది.

# డచ్చి కంపెనీ

ఆ పిమ్మట డచ్చివారు, ఇంగ్లీమవారు భారతదేశంపై తమ దృష్టి సారించారు.

యూరపు రాజకీయ పరిణామాలతో భారత భవిష్యత్తు ముడిపడ సాగింది. అట్లాంటిక్ మహాసముద్రంలో ఎవరు అధిపతులో వారే హిందూ మహాసముద్రంలో అధిపతులు జీవనాడి అట్లాంటిక్. ఈ సూత్రాన్ననుస రించే మొదట పోర్చుగీస్, పిమ్మట డచ్చి, పిమ్మట ఫ్రెంచి, ఆ పిమ్మట బ్రిటిషువారు–భారతదేశంలో ఆధిపత్యం సాధించారు.

డచ్చి నౌకాబలం 1595లో భారతతీరంలో అడుగుపెట్టింది. డచ్చి ఈస్టు ఇండియా కంపెనీ ఏర్పడటానికి కారకుడయిన ఏన్‌లాటిన్ గోవా ఆర్చిబిషప్ ప్రైవేటు కార్యదర్శి. పోర్చుగీసుల ఆధిపత్యం ముగిసిందనీ, ఇక డచ్చివారి పక్కన చేరటం మంచిదని భావించిన ఈ అవకాశవాది, ఈ పరిణామానికి కారణం.

1641లో డచ్చివారు మలక్కా జయించారు. 1654లో కొలంబో వారి స్వాధీనమయింది. ఇండోనీషియాలో డచ్చివారు ప్రవేశించారు.

1608లో ఇంగ్లీషువారి ఈస్టు ఇండియా కంపెనీ ఏర్పడ్డది. ఆ పిమ్మట కొంత కాలానికి ఫ్రెంచివారి కంపెనీ ఏర్పడ్డది.

మొదట్లో ఇండోనీషియాపై ఆంగ్లేయులు కన్ను వేశారు. అక్కడ డచ్చి వారితో జరిగిన యుద్ధంలో ఓడిపోయి భారతదేశంవైపు మళ్ళారు.

భారతదేశంలో 1620 లో, తంజావూరు జిల్లాలోని ట్రాంక్విబార్‌లో డచ్చివారు ఒక టంకశాల తెరిచారు. పిమ్మట కలకత్తా సమీపంలోని సిరాం పూర్‌లో చేరారు. కాని 1845లో ఈ రెండు స్థావరాలను ఇంగ్లీషువారికి అమ్మివేశారు.

క్రీ॥శ॥ 1600లో ఇంగ్లీషువారు భారతదేశంలో అడుగుపెట్టడానికి తీవ్ర ప్రయత్నం చేశారు. కాని పోర్చుగీస్, డచ్చి కంపెనీల నుండి తీవ్ర

ప్రతిఘటన వచ్చింది. 1612లోనూ 1615లోనూ జరిగిన నౌకాయుద్ధాలలో ఇంగ్లీషువారు విజయం సాధించారు.

సూరత్‌లో ఆంగ్లేయుల ఫ్యాక్టరీ 1608లో ఏర్పడ్డది. 1612లో నౌకా యుద్ధంలో బ్రిటిషువారు గెలవడంతో, ఈ స్థావరం దృఢపడ్డది. ఆ పిమ్మట మూడేండ్లకు 1615లో నాటి బ్రిటిషు చక్రవర్తి మొదటి జేమ్సు తన రాయబారిగా థామస్‌రోను ఢిల్లీ పాదుషావద్దకు పంపి, ఫ్యాక్టరీ నిర్మాణానికి లాంఛనప్రాయంగా అనుమతి సంపాదించాడు.

# ఆంగ్లేయుల వ్యాపకం

1616లో బొంబాయిదీవిని పోర్చుగీస్ రాజు, బ్రిటిషు రాజు రెండవ ఛార్లెస్‌కు అరణంగా ఇచ్చాడు. తన కుమార్తె బ్రగంజా జాను ఛార్లెస్ కిచ్చి వివాహం చేసిన సందర్భంగా యిచ్చిన కట్నం ఇది! ఆ దీవిని రెండవ ఛార్లెస్ ఈస్టు ఇండియా కంపెనీకి కౌలుకిచ్చాడు.

1637లో మద్రాసును కంపెనీవారు సంపాదించారు. చంద్రగిరిని పరిపాలిస్తున్న విజయనగర వంశీయుడైన రాజు ఆధీనంలో చెన్నపట్నం ఉండేది. కూంనదీతీరంలో యిసుక తిన్నెపై ఒక కంపెనీ భవనాన్ని కట్టుకోవటానికి ఫ్రాన్సిస్‌డే అను ఆంగ్లేయుడు ఈ కౌలు సంపాదించాడు.

మచిలీపట్నం అంతకుముందే 1625లో ఇంగ్లీషువారి స్థావరం అయింది.1663లో ఒరిస్సా తీరంలోని బాలాసోర్, హరిహర్‌పూర్‌లలో ఆంగ్లేయులు కాలూనారు. 1651లో కలకత్తాలో కౌలు సంపాదించారు. అప్పుడు బెంగాల్‌ను పరిపాలిస్తున్న మహమ్మదీయ నవాబుకు, గేబ్రియల్ బౌటన్ అను ఆంగ్లేయ వైద్యుడు చేసిన శుశ్రూష ఫలితంగా ఈ కౌలు లభించింది. కాని 1690 వరకు కలకత్తాలో కోట కట్టుకునే అవకాశం ఆంగ్లేయులకు లభించలేదు. 1700లో మరి రెండు స్థావరాలను ఆంగ్లేయులు సంపాదించారు.

ఈ మూడు స్థావరాలను ఆధారంగా చేసుకుని నిర్మించబడిన మహానగరం కలకత్తా, 1912 వరకు భారతదేశంలో ఆంగ్లేయుల రాజధాని 1912లో ఢిల్లీ రాజధాని అయింది.

ఒక మహా నౌకారాజ్యం, పారిశ్రామిక విప్లవ ఫలితాలనుభవిస్తూ ఆధునిక రాజ్యంగా రూపొందుతూ, తమ తీర ప్రాంతమంతటా నొంచి కూర్చున్నదన్న వివేకం నాటి భారతీయ పాలకులకు ఎవరికీలేదు. తమ అంతఃకలహాలలో కంపెనీ సైనికులను వాడుకుందామనే సంకుచిత స్వార్థం మాత్రమే వారికి తెలుసు. తమ అంతఃకలహాలను పాశ్చాత్యులు వాడుకుం టున్నారనే గుర్తింపు వారికి కలగలేదు.

ఔరంగజేబు 1707లో మరణించాడు. సాంప్రదాయాన్ని ఉల్లం ఘించకుండా అతని కుమారులందరూ తమలో తాము రాజ్యాధికారానికై యుద్ధాలు చేశారు. ముగ్గురు కుమారులు చనిపోగా, మిగిలినవాడు మొదటి బహదూర్‌షా పేరుతో ఢిల్లీ సింహాసనం 1708లో అధిష్టించాడు.

## రాజ్య విచ్ఛిత్తి

మొగల్ రాజ్య పతనం ప్రారంభమైంది. ఢిల్లీ దర్బారులో మిగిలిన ఒకే ఒక సమర్థుడయిన సర్దార్ ఆసఫ్‌జా నిజాం ఉల్‌ముల్క్ ఢిల్లీ వదలి పెట్టి దక్కన్ చేరుకున్నాడు. గోల్కొండ కేంద్రంగా స్వతంత్ర రాజ్యం స్థాపించాడు.

1718లో బాలాజీ విశ్వనాథ్ పూనాలో పీష్వాల రాజ్యానికి శంకు స్థాపన చేశాడు. అంతవరకు మహారాష్ట్ర రాజు ఐన శివాజీ వంశస్తుడు సాహు తన అధికారం అంతా పీష్వాలకు దత్తం చేశాడు. పూనాను కేంద్రంగా చేసుకొని వీరు ఖాండేష్, గోండ్వానా, బీహార్ ఆక్రమించుకు న్నారు.

జయపూర్ రాజు జైసింగ్ స్వతంత్రుడై మిగతా రాజపుత్ర రాజ్యా లన్నీ వశం చేసుకున్నాడు. జైపూర్ నగరాన్ని మహా వైభవంగా నిర్మించ టంతోపాటు, జైపూర్, ఢిల్లీ తదితర ప్రాంతాలలో నక్షత్ర పరిశోధనశాలలు నెలకొల్పిన ఘనత జైసింగ్‌ది.

పంజాబ్‌లో సిక్కు రాజ్యం ఏర్పడ్డది. గురుగోవిందసింగు సిక్కు లందరినీ ఖాల్సాగా ఏర్పరిచాడు. ఖాల్సా అనగా సైనిక శిబిరం. ప్రతి సిక్కూ ఆయుధ ధారణ చేయవలసిందే. ఆత్మరక్షణ, శత్రు సంహారం చేయవలసిందే.

సిక్కులకు, ఢిల్లీ పాదుషాలకు జరిగిన యుద్ధాలలో మొదట సిక్కులు ఓడిపోయినా తరువాత వారు విజృంభించారు.

ఔధ్‌లో సాదత్ ఖాన్ అను నవాబు స్వతంత్రం ప్రకటించుకొన్నాడు. మిగతా ముస్లిం రాజ్యాలన్నీ అంతరించిన తర్వాత కూడా చాలా కాలం మిగిలిపోయిన ముస్లిం సంస్థానం ఇది.

బెంగాల్‌ను సుబేదారు అలవర్థిఖాన్ ఢిల్లీని ధిక్కరించి, స్వతంత్రుడయినాడు.

గంగానదికి ఉత్తరాన రొహిలాలు అను ఆఫ్ఘన్ కాందిశీకులు సర్వస్వతంత్రులై స్వేచ్ఛా విహారాలు చేయసాగారు.

ఢిల్లీ సింహాసనం ఆక్రమించాలనే కోర్కె మహారాష్ట్ర పీష్వాలకు కలిగింది. ఆనాటికున్న రాజ్యాలలో వారిదే సుస్థిరమైనది. శివాజీ సాంప్రదాయాలను కాపాడి భారతదేశంలో తిరిగి హిందూ రాజ్యాన్ని స్థాపించాలనే ఉద్దేశమూ వారికి ఉంది.

## పీష్వాల విస్తరణ

1723లో బాజీరావు పీష్వా ఉత్తర దిగ్విజయం ప్రారంభించాడు. ఇండోర్, గ్వాలియర్, నాగపూర్, బరోడా పట్టణాలు జయించాడు. ప్రతీ చోట ఒక మహారాష్ట్ర సేనాని అధికారిగా ఏర్పడ్డాడు. కాలక్రమేణ వీరు పేరుకు మాత్రం పీష్వా అధికారాన్ని ఆమోదిస్తూ ఆచరణలో స్వతంత్రులైనారు. ఇండోర్‌లో, హోల్కార్, గ్వాలియర్‌లో సింధియా, నాగపూరులో భాన్స్లే, బరోడాలో గైక్వాడ్‌లు రాజ్యం చేయసాగారు.

భారతదేశ అనైక్యత చూసి పర్షియా రాజులకు కన్నుకుట్టింది. పర్షియా నియంత నాదిర్‌షా 1736లో ఢిల్లీపై దాడిచేసి మహమ్మద్‌షాను ఓడించాడు. నెమలి సింహాసనాన్ని, కోహినూర్ వజ్రాన్ని, అపార ధనరాసులను అపహరించాడు. 30 వేల మంది పౌరులను చిత్రవధ చేశాడు,

1747లో నాదిర్‌షాను హత్యచేసి అహమ్మద్ షా దురానీ పర్షియా రాజైనాజు. ఇతడు 1761లో ఢిల్లీపై దాడి వెడలాడు.

అప్పటికే మహారాష్ట్రులు ఢిల్లీ నగరాన్ని ఆక్రమించుకున్నారు. పానిపట్టు రణరంగంలో, దురానీకి, మహారాష్ట్రులకు యుద్ధం జరిగింది.

మహారాష్ట్రులు ఓడిపోయారు. మహారాష్ట్ర సేనానుల అనైక్యత ఈ ఓటమికి కారణం.

పానిపట్టు యుద్ధంలో గెలిచినప్పటికి అహమ్మద్‌షా దురానీ ఢిల్లీ నగరం ప్రవేశించలేదు. స్వదేశంలో తిరుగుబాటు ఫలితంగా పర్షియా వెళ్ళిపోయాడు.

నాటి భారతదేశ పరిస్థితిని ఒక ఇటాలియన్ రచయిత యిలా వర్ణించాడు:

"మొగల్ వైభవం అంతరించింది. చెత్తమాత్రం మిగిలిపోయింది. 30 వేల మంది సమర్థులయిన యూరోపియన్ సైనికులున్నట్లయితే ఢిల్లీ సింహాసనాన్ని తేలికగా ఆక్రమించవచ్చు." ఈ సలహాను ఆచరణలో పెట్టి ఆంగ్లేయులు భారతదేశాన్ని ఆక్రమించుకోగలిగారు.

ఔరంగజేబు మరణానంతరం అర్థశతాబ్దం తర్వాత పరిస్థితి ఏలా వుందో ఒక ఫ్రెంచి రచయిత బెర్నియర్ ఇలా వ్రాస్తున్నాడు :

"నియంతృత్వానికి హద్దుపద్దు లేకుండా పోయింది. రైతులు, చేతి వృత్తులవారు తినటానికి తిండిలేక, మల మల మాడి చస్తున్నారు. తనకు తానై ఏ రైతు వ్యవసాయం చేయటానికి ఇష్టపడటంలేదు. పొలాలు అన్నీ బీడుపడ్డాయి."

ఔరంగజేబు వారసులలో ఏ ఒక్కరికీ కనీస రాజ్యార్హతలు లేవు. పెళ్ళికి వెళ్ళినట్లు పల్లకీలలో వేశ్యాజనంతో కలిసి యుద్ధరంగానికి వెళ్ళేవారు వ్యక్తిగతంగా ప్రతి ఒక్కడూ పరమ బీరువు.

ఇట్టి మొగల్ రాజ్యం అంతం ఐంది. దేశమంతా అరాచకం వ్యాపించింది. అధికార శూన్యత ఏర్పడ్డది. ఈ శూన్యతలో బ్రిటిషువారు ప్రవేశించారు.

# ఫ్రెంచి-బ్రిటిష్ పోరాటాలు

మన దేశంలో ఈస్టిండియా కంపెనీ విస్తరణ నాలుగు ఘట్టాలలో జరిగింది. వీటన్నిటిలోనూ సామాన్య లక్షణం ఒకటే. స్వదేశ సంస్థానాల ఆంతరంగిక వ్యవహారాలలో కంపెనీ వారొకవైపున, ఫ్రెంచివారు మరొక వైపున జోక్యం కల్పించుకోవడం.

కంపెనీ మన దేశానికి వచ్చింది వ్యాపారం కోసం. మనదేశంలోని సరకులను బ్రిటన్‌కు దిగుమతి చేసుకొని లాభాలు సంపాదించుకునేందుకు. సుగంధ ద్రవ్యాలు, వస్త్రాలు తదితర సామగ్రి మనదేశం నుండి దిగుమతి చేయడం వారి ఉద్దేశం.

ఇందుకోసం అడుగుపెట్టిన కంపెనీ అధికారులకు నాటి భారతదేశం పెద్ద ఆకర్షణ ఐంది.

ఈ పోటీలో మొదట ప్రవేశించింది ఫ్రెంచివారు.

పాండిచేరిలో ఫ్రెంచి స్థావరం 1674లో యేర్పడ్డది. ఫ్రెంచి గవర్నర్ డ్యూమాస్ మహారాష్ట్రులను ఓడించాడు. ఇతని తర్వాత గవర్నరు డూప్లే. అంతకుముందే చంద్రనాగూరులోని ఫ్రెంచి స్థావరాన్ని సమర్థవంతంగా నిర్వహించినవాడు డూప్లే.

యూరపులో ఆంగ్లో-ఫ్రెంచి యుద్ధం 1744లో ప్రారంభమయింది.

మారిషస్ దీవుల నుండి బయలుదేరిన ఒక ఫ్రెంచి నౌకాదళం హిందూ మహా సముద్రాన్ని చుట్టి వచ్చి మద్రాసును స్వాధీనం చేసుకొంది. 1749 వరకు మద్రాసు ఫ్రెంచివారి అధీనంలో వుంది. యూరపులో 1749లో యుద్ధం ముగిసిన మీదట మద్రాసు తిరిగి ఇంగ్లీషు వారికి దక్కింది.

# నైజాం వారసత్వం

దక్కనులో నైజాం వారసత్వానికి తగాదా వచ్చింది. 1748 లో నైజాం అసఫ్జా మరణించాడు. అతని రెండవ కుమారుడు నాజర్ జంగ్, మనుమడు ముజఫర్ జంగ్ యిద్దరూ రాజ్యం. తమకే రావాలని ఘర్షణ పడ్డారు.

ముజఫర్ జంగ్‌ను ఫ్రెంచివారు బలపరిచారు. ఇంగ్లీషు వారు నాజర్ జంగ్‌ను బలపరిచారు.

మాయోపాయాల ద్వారా రాజులను హత్య చేయించే యుగం అది.

నాజర్ జంగ్ గోల్కొండ ఆధిపత్యం సంపాదించి, ఫ్రెంచివారిపై దాడికి దక్షిణాదికి సైన్యాలు నడిపించాడు.

ఫ్రెంచివారు మాయోపాయంతో నాజర్ జంగ్‌ను హత్యచేయడానికి పథకం వేశారు. జింజికోట ఫ్రెంచివారిది. నాజర్ జంగ్ సేనలు ఆ కోటను ముట్టడించాయి. తాము ముజఫర్ జంగ్‌ను బలపరచటం మానుకున్నామని కోటలోనుండి ఫ్రెంచివారు నాజర్ జంగ్‌కు కబురు పెట్టారు. అది నిజమే ననుకొన్న నాజర్ జంగ్ యుద్ధం ఆపివేసి కోటలోకి అడుగు పెట్టగానే ఫ్రెంచివారి మిత్రులయిన కడప, కర్నూలు నవాబులు నిరాయుధుడయిన నాజర్ జంగ్‌పై తుపాకులు పేల్చి చంపివేశారు.

ముజఫర్ జంగ్‌ది పైచేయి అయింది. ఆ వైభవం ఎక్కువరోజులు సాగలేదు. ముజఫర్ జంగ్ గోల్కొండ వస్తుండగా, రాయచోటి తాలూకా లోని లక్కిరెడ్డిపల్లి వద్ద కడప, కర్నూలు నవాబులు చాటుగా అతనిని హత్య చేశారు.

ఈ హత్య వెనుక పన్నాగం అంతా ఫ్రెంచివారు పన్నారు.

ఫ్రెంచి వారి మోసం, కడప, కర్నూలు నవాబుల ద్రోహం ఫలితంగా నాజర్ జంగ్, ముజఫర్ జంగ్‌లు ఇద్దరూ మరణించారు.

పిమ్మట నాజర్ జంగ్ తమ్ముడయిన సలాబత్ జంగ్ నవాబయినాడు. గుంటూరు మినహా సర్కారు జిల్లాలో పన్ను వసూలు చేసుకునే అధికారం ఫ్రెంచివారికి దఖలు పడ్డది. ఇది 1753లో జరిగింది.

ఫ్రెంచివారి అడుగుజాడలలో ఇంగ్లీషు వారు కర్ణాటక నవాబు వారసత్వ తగాదాలో జోక్యం చేసుకొన్నారు. మహమ్మదాలీని ఇంగ్లీషు

వారు, చందాసాహెబును ఫ్రెంచివారు బలపరిచారు. 1740లో ఈ ఘర్షణ ప్రారంభమయింది.

## కర్ణాటక యుద్ధాలు

1751 తిరుచునాపల్లి కోటలో మహమ్మదాలీ, అతని ఇంగ్లీషు సేనలు ఉండగా ఫ్రెంచివారు కోటను ముట్టడించారు. ఫ్రెంచివారు గెలిచే సూచనలు కనిపించాయి.

మద్రాసులోని ఇంగ్లీషు కంపెనీలో రాబర్టు క్లయివ్ ఒక మామూలు సైనికుడు. ఎలాగయినా ఫ్రెంచివారిని ఓడించాలని క్లయివ్ 200 మంది బ్రిటిషు సైనికులు, 300 మంది సిపాయిలు, మూడు ఫిరంగులతో ఆర్కాటు కోటను స్వాధీనం చేసుకున్నాడు. తిరుచునాపల్లి కోట ముట్టడిని మరలించటమే ఈ చర్య ఉద్దేశం. అనుకున్నట్లే ఫ్రెంచివారు తిరుచునాపల్లి కోట ముట్టడిని వదలి వెళ్ళారు. ఆర్కాటుపై దాడిచేశారు.

54 రోజులు జరిగిన ఈ యుద్ధంలో ఇంగ్లీషు సేనలు గెలిచాయి. ఫ్రెంచివారు ఓడిపోయారు. ఆ తర్వాత మరికొన్ని యుద్ధాలలో కూడా ఫ్రెంచివారు ఓడిపోయారు.

కర్ణాటక నవాబుల యుద్ధాలలో ఫ్రెంచివారు ఓడిపోవటంతో వారి పతనం ప్రారంభమయింది. సర్కారు జిల్లాలోని ఫ్రెంచి సేనలు కూడా దక్షిణాదికే వచ్చేశాయి.

1756లో యూరప్‌లో ఏడేండ్ల యుద్ధం ప్రారంభమైంది. ఫ్రెంచి, ఇంగ్లీషు కంపెనీలు భారతదేశంలో అధికారపూర్వకంగా యుద్ధం ప్రారంభించారు. అప్పటికే ఫ్రెంచివారి అధికారం తగ్గిపోయింది. 1760లో 61లో మద్రాసువద్ద పాండిచ్చేరి వద్ద జరిగిన యుద్ధాలలో ఫ్రెంచివారు ఓడిపోయారు. ఫ్రెంచి గవర్నరు డిలారి ఖైదీ అయి స్వదేశం పంపివేయబడ్డాడు. తమ ఓటమికి ఇతనే కారకుడని ఫ్రెంచి రాజు అతనిని ఉరి తీశాడు.

1763లో యూరపు యుద్ధం అంతమయింది. ఫ్రెంచివారు ఓడిపోయారు. భారతదేశంలోని ఫ్రెంచి స్థావరాలన్నీ శాశ్వతంగా నాశనమైనాయి.

సర్కారు జిల్లాలపై ఫ్రెంచివారి ఆధిపత్యం కొనసాగుతుండగా 1757లో బొబ్బిలి యుద్ధం జరిగింది. ఫ్రెంచి సేనాని బుస్సీ, విజయరామరాజు తరపున బొబ్బిలిపై దాడిచేశాడు. బొబ్బిలి ఓడిపోయింది. ఐతే ఫ్రెంచివారి గెలుపు నిలవలేదు. విజయరామరాజు మరణానంతరం గద్దె ఎక్కిన ఆనంద గజపతి కలకత్తాలోని ఇంగ్లీషు సేనలకు కబురుపెట్టాడు. ఆ సేనలు వచ్చి 1758 డిశంబరు 9న పిఠాపురం వద్ద వున్న కాండూరు వద్ద ఫ్రెంచి సేనలను ఓడించాయి. 1776లో సర్కారు జిల్లాలన్నీ హైదరాబాదును పరిపాలిస్తున్న నిజాం ఆలీఖాన్ ఇంగ్లీషువారి కిచ్చి వేశాడు.

ఫ్రెంచి పరిపాలన ఆంధ్రదేశంలోనూ, దక్షిణాదినా అంతమైంది.

ఫ్రెంచివారి పతనానికి, ఇంగ్లీషువారి విజయానికి ప్రధాన కారణం, యూరపులో వారి బలాబలాల పరీక్ష. అందులో ఆంగ్లేయులు గెలిచారు. ఫ్రాన్సు కంటే బ్రిటన్ పారిశ్రామికంగా బలపడసాగింది. ఈ బలమే ఫ్రెంచివారిపై గెలుపుకు కారణం.

కర్ణాటక యుద్ధాలలోనూ నైజాం వారసత్వంలోనూ బ్రిటిష్‌వారిదే పైచేయి ఐన మీదట అటు మైసూరు మీద, ఉత్తరాన బెంగాల్‌మీద ఆంగ్లేయుల కన్నుపడ్డది.

## హైదరలీ

తళ్ళికోట యుద్ధం (1500)లో విజయనగర రాజ్యం పతనమైన మీదట మైసూరు స్వతంత్ర రాజ్యమయింది. ఒడయర్ వంశస్తులు పరిపాలించసాగారు.

వారి సేనలో హైదర్ ఆలీ ముస్లిం సేనాని. ఇతని ధైర్యసాహసాలకు మెచ్చి మైసూరు రాజు దిండిగల్ ఫౌజుదారుగా నియమించాడు. ఆ తర్వాత 1761కి హైదర్ ఆలీ తానే మైసూరు నవాబైనాడు.

పూనాలో అప్పుడు మహారాష్ట్రుల రాజ్యం వుంది. మైసూరులో హైదరలీ అధికారంలోకి రావడం వారికిష్టంలేదు. 1764 లో జరిగిన యుద్ధంలో హైదరలీ ఓడిపోయి, మహారాష్ట్రులకు కప్పం చెల్లించాడు. ఒకవైపున మహారాష్ట్రుల దాడిని తట్టుకుంటూ, హైదరలీ ఇంగ్లీషువారిపె

1769లో మద్రాసు సమీపంలో దాడిచేసి ఓడించి, తన కనుకూలమయిన సంధి చేసుకున్నాడు. ఇది మొదటి మైసూరు యుద్ధం.

తర్వాత పదేండ్లపాటు ఇంగ్లీషువారికి, హైదరలీకి యుద్ధాలు జరగ లేదు. 1778లో యూరపులో ఫ్రెంచివారికి, ఇంగ్లీషువారికి యుద్ధాలు ప్రారంభమయినాయి. హైదరలీ ఫ్రెంచివారిపట్ల సానుభూతితో వున్నాడు.

1778లో అప్పటి గవర్నర్ జనరల్ వారన్ హేస్టింగ్సు తనకు తానై ముందుకు సాగి, మలబారుతీరంలోని మాహెను స్వాధీనం చేసుకు న్నాడు. ఇది ఫ్రెంచివారిది. ఇది స్వాధీనం కావడంతో హైదరలీకి విదేశాల నుండి వచ్చే దిగుమతులు ఆగిపోయాయి. దాంతో క్రుద్ధుడైన హైదరలీ 1780లో కంజీవరంలో బ్రిటిష్‌వారిపై దాడిచేసి వారిని ఓడించాడు.

తిరిగి వారన్ హేస్టింగ్సు ఒక పెద్ద సైన్యాన్ని కలకత్తానుండి పంపి 1781లో పోర్టినోవోవద్ద హైదరలీని ఓడించాడు. పదివేలమంది మైసూరు సైనికులు మరణించారు.

ఇక బ్రిటిష్‌వారిని తాను గెలవలేనని హైదరలీ గ్రహించాడు. తన డైరీలో యిలా వ్రాసుకున్నాడు: "భూమిపై జరిగే యుద్ధంలో బ్రిటిషువారిని నేను ఓడించవచ్చుగాక, వారి నౌకాబలాన్ని జయించటం నా తరంకాదు. వీరితో అనవసరంగా తగాదా పెట్టుకున్నాను".

ఫ్రెంచి నౌకాదళం తనకు సాయంవస్తుందని హైదరలీ ఆశించాడు. 1782లో ఒక నౌకాదళం వచ్చింది కూడా. కాని ఆంగ్లేయుల నౌకాదళం చేతిలో ఓడిపోయింది. దాంతో హతాశుడయిన హైదరలీ మరణించాడు. 1783లో వర్సైలిస్ సంధి జరిగింది. ఫ్రెంచి నౌకాదళం తిరిగి భారతదేశం వైపు కన్నెత్తి చూడలేదు.

హైదరలీ మరణించినా, మైసూరు బ్రిటిష్‌వారి వశంకాలేదు. ఇతని కుమారుడు టిప్పుసుల్తాన్ రాజయినాడు. 1790లో నెపోలియన్ యూర పులో ఓడిపోయేవరకు టిప్పు అధికారంలో వున్నాడు.

సంతకం మాత్రం పెట్టటం చేతనయిన హైదరలీ గొప్ప సేనానిగా, పరిపాలకుడుగా పేరుగాంచాడు.

మైసూరుతో యుద్ధాలు చేస్తూనే, బ్రిటిష్‌వారు తమ దృష్టిని ప్రధా నంగా బెంగాలుపై కేంద్రీకరించారు.

1651లో ఇంగ్లీషువారు  గీవద్ద ఒక కంపెనీ ఏర్పాటుచేసి కోట కట్టుకున్నారు.

# బెంగాల్ ఆక్రమణ

1735 వరకు శాంతంగా వ్యాపారం సాగింది. ఆనాటి బెంగాల్ సుబేదారుతో ఘర్షణపడి, కంపెనీవారు ఒక పటాలాన్ని కలకత్తాకు నడిపించారు. అప్పటికింకా ఔరంగజేబు బ్రతికివున్నాడు. మొగల్ పాదుషాకు ఆగ్రహం వచ్చి ఇంగ్లీష్ సేనలను ఓడించటమేగాక, వ్యాపారం చేసుకునే హక్కు కూడా కొంతకాలం తొలగించాడు. తిరిగి అతికష్టంమీద ఇంగ్లీష్ వారు ఆ హక్కు సంపాదించారు.

ఔరంగజేబు మరణానంతరం ఆలివర్ధిఖాన్ సుబేదారయి, బెంగాల్ దాపు స్వతంత్రరాజుగా పరిపాలించాడు. 1756లో ఆలివర్ధిఖాన్ మరణిస్తూ తన మనుమడయిన సిరాజుద్దౌలాను సుబేదారుగా నియమించాడు.

ఇతనికి, కంపెనీ వారికి తగాదా వచ్చింది. సిరాజుద్దౌలా కృష్ణదాసు ను గొప్ప ధనిక వ్యాపారస్తుని ఆస్తి కాజేయటానికి పథకం వేశాడు. కృష్ణదాసు కంపెనీవారి శరణుజొచ్చాడు.

సిరాజుద్దౌలా తన సైన్యాన్ని కలకత్తాలోని పోర్టువిలియం పైకి నడిపించాడు. ఇంగ్లీష్ గవర్నర్ డ్రేక్ ఓడిపోయాడు.

క్లైవ్ నాయకత్వాన మద్రాసు నుండి 900 మంది యూరపియన్ సైనికులు, 1500 మంది దేశీయ సైనికులతో ఒక సేన కలకత్తా చేరింది.

1757లో దండంలో జరిగిన యుద్ధంలో సిరాజుద్దౌలా ఓడిపోయాడు. సిరాజుద్దౌలాకు పోటీగా అతని బంధువయిన మీర్ జాఫర్‌ను ఇంగ్లీషువారు నిలదీశారు. యుద్ధం సాగాలంటే డబ్బు కావాలి. అందుకని ఓమిచంద్ అను ఒక సిక్కు వ్యాపారస్తుని క్లైవ్ మోసం చేశాడు. తాను నవాబు కాగానే ఓమిచంద్‌కు 1 కోటి 75 లక్షల రూపాయలు ఇవ్వటానికి మీర్ జాఫర్ అంగీకరించినట్లు ఒక ఫోర్జరీ పత్రం సృష్టించాడు. ఇది నమ్మి ఓమిచంద్ ఆ డబ్బును క్లైవ్‌కు ఇచ్చివేశాడు. ఆ ధనసహాయంతో క్లైవ్ గెలిచాడు. తీరా యుద్ధం అయిన తర్వాత ఓమిచంద్‌కు దమ్మిడీ ఇవ్వక పోగా, తాను కావలెనని ఫోర్జరీ చేసినట్లు క్లైవ్ స్వయంగా అంగీకరించాడు.

ఓమిచంద్ మతిభ్రష్టుడయినాడు.

క్లైవ్ రాజకీయ జీవితంలోని మోసకృత్యాలలో ఇది ఒకటి.

1757 జూన్ 23న, నాడియా జిల్లాలోని కాసింబజార్ సమీపం లోని ప్లాసీవద్ద యుద్ధం జరిగింది.

## ప్లాసీ యుద్ధం

బ్రిటిష సేనలో 3 వేల మంది ఉన్నారు. సిరాజుద్దౌలాకు 50 వేల సేన, 18 వేల గుర్రాలున్నాయి. ఐనా ఓడిపోయాడు. నిజానికి అసలు యుద్ధమే జరగలేదు. మిత్రద్రోహం ఫలితంగా నవాబు సేనలన్నీ లొంగి పోయాయి. సిరాజుద్దౌలా ఖైదీ అయినాడు. మీర్‌జాఫర్ అతనిని హత్య చేసి తానే నవాబయినాడు.

ఈ సహాయం చేసినందుకు మీర్‌జాఫర్ కంపెనీకి విపరీతంగా ధనం ఇచ్చాడు.

నాటినుండి కంపెనీవారు బెంగాల్ అధికారులయినారు. వారి చేతిలో మీర్‌జాఫర్ కీలుబొమ్మ ఐనాడు. తన దుస్థితి గ్రహించిన మీర్‌జాఫర్ కంపెనీపై 1757లో ఎదురుతిరిగాడు. కాని ఓడిపోయాడు. కంపెనీ దురాగతాలకు తిరుగులేకపోయింది.

బెంగాల్‌లో 1757 నుండి 1772 వరకు కంపెనీ అధికారులు జమీందారులవలె వ్యవహరించారు.

920 చ॥ మైళ్ళుగల ప్రాంతంపై కంపెనీ జమీందారీ హక్కులు సంపాదించింది. ఈ కాలంలో కంపెనీలోని పై ఉద్యోగులు మొదలుకొని క్రింది గుమాస్తా వరకు విచ్చలవిడిగా ప్రజలను దోపిడీ చేశారు. రక రకాల పన్నులు వసూలు చేశారు. ప్రతి ఒక్కరూ లక్షలు ఆర్జించారు. కోట్ల ధనం ఇంగ్లాండుకు తరలించారు. ఉప్పుమీద పన్ను మొదటిసారిగా విధించారు.

ఆనాటి స్థితిగతులను గురించి బెంగాల్ జమీందారులు కొందరు పార్లమెంటుకు ఈ విజ్ఞప్తి పంపారు :

"ఆంగ్లేయుల ఫ్యాక్టరీలు అసంఖ్యాకంగా ఉన్నాయి. బెంగాల్‌లో ప్రతి గ్రామంలోను ఒక ఫ్యాక్టరీ ఉన్నదంటే ఆశ్చర్యంలేదు. అన్ని రకాల

రుకులను కంపెనీవారు కొనుగోలుచేసి వ్యాపారం చేస్తున్నారు. అతి
క్కువ ధరలకు రైతులనుండి బలవంతంగా సరుకులను కొంటున్నారు.
ిరిగి అతి యెక్కువ ధరలకు వ్యాపారస్తులకు అమ్ముతున్నారు. వారు
క దమ్మిడీ పన్ను కూడా చెల్లించరు. అటు రైతులు ఇటు వినిమయ
ారులు, వ్యాపారస్తులు అందరూ నష్టపడుతున్నారు. కంపెనీ గుమస్తాలు
ాత్రం కోటీశ్వరులౌతున్నారు.

నవాబులను అధికారంలో వుంచటం, తీసివేయటం కంపెనీకి ఆట
ోయింది.

మీర్జాఫర్‌ను తొలగించి అతని అల్లుడయిన మీర్‌ఖాసింను కంపెనీ
ారు నవాబుగా చేశారు. ఇందుకు ప్రతిఫలంగా బర్ద్వాన్, మిద్నపూర్,
ిట్టగాంగ్ జిల్లాలు కంపెనీకి దక్కాయి. కొంతకాలానికి మీర్ ఖాసిం
ోనూ కంపెనీకి తగాదా వచ్చింది.

మీర్‌ఖాసిం, అయోధ్య నవాబులు కలిసి 1764లో బక్సార్ వద్ద
ంపెనీ సేనలపై యుద్ధం చేశారు. ఇందులోను ఇంగ్లీషువారు పూర్తిగా
ిజయం పొందారు. ఇంగ్లీషువారి మాటకు తిరుగులేకుండా పోయింది.
ెంగాల్, బీహార్‌లు శాశ్వతంగా కంపెనీ అధీనంలోకి వచ్చాయి.

1765లో క్లైవ్ మూడవసారి ఇండియాకు గవర్నరుగా వచ్చాడు.
ాటి భారతదేశ పరిస్థితి గురించి క్లైవ్ ఇలా వ్రాస్తున్నాడు :

"మనం ఒక దశకు చేరుకున్నాము. యావద్దేశాన్ని స్వాధీనం చేసు
ోవడమా-లేదా అని ఇప్పుడు నిర్ణయించుకోవాలి. ఈ రోజు వస్తుందని
ను చాలా కాలంగా ఎదురు చూస్తున్నాను. కొద్ది రోజులలో మొగల్
ామ్రాజ్య అవశేషాలు పేకమేడలుగా కూలిపోతాయి.

అంతటిశక్తి తమకు లేదుగనుక యావత్‌దేశాన్ని వెంటనే ఆక్రమిం
ుకో కూడదని క్లైవ్ భావించాడు. బెంగాల్, బీహార్, ఒరిస్సాలో పన్ను
సూలు చేసుకొనే దివానీ హక్కును పొందాడు.

## ద్వంద్వ పాలన

బెంగాల్‌లో ద్వంద్వ పరిపాలన ప్రారంభమయింది. రెవిన్యూ
సూలు హక్కులను స్వదేశ ఏజంట్లద్వారా కంపెనీ నిర్వహించేది.

పోలీసు, న్యాయశాఖలను మాత్రం సుబేదారు నిర్వహించేవాడు. ప్రజలు రెండందాలా బాధపడేవారు. పన్నులు వసూలు చేసేవారికి న్యాయ పరిపాలనా బాధ్యతలేదు. ఆ బాధ్యత ఉన్నవారికి తమ జీతాలు యిచ్చుకొనే శక్తికూడా లేదు. అందుకని వారు ప్రజలనుంచి మామూళ్ళు వసూలుచేసుకునేవారు. ఈ రెండు బాధలతో ప్రజలు నలిగిపోయారు.

1765లో బ్రిటీషు సైనికాధికారులు కంపెనీపై తిరుగుబాటు చేశారు. తమ జీతాలను కంపెనీ తగ్గించినందుకు, ప్రజలనుండి అన్యాయంగా తాము వసూలు చేస్తున్న పన్నులపై డైరెక్టర్లు కొంత అదుపు పెట్టినందుకు వారీ తిరుగుబాటు చేశారు. ఆ తిరుగుబాటును అణచివేశాడు.

1767లో క్లైవ్ ఇంగ్లాండు వెళ్ళిపోయాడు. 1774 లో ఆత్మహత్య చేసుకొని మరణించాడు. లండన్‌లో ఇండియా ఆఫీసుకు ఎదురుగా రాబర్టు క్లైవ్ శిలావిగ్రహం ఒకటి ఇప్పటికీ వుంది.

1772లో వారన్ హేస్టింగ్స్ గవర్నర్ జనరల్‌గా వచ్చాడు. ఈ మధ్యకాలంలో కంపెనీవారి అరాచక పరిపాలనకు హద్దూపద్దూ లేకపోయింది. 1769లోనూ, 1770లోనూ బెంగాల్‌లో తీవ్ర క్షామం వచ్చింది. 1770 కరువులో బెంగాల్ జనాభాలో మూడోవంతు ఆకలితో మరణించినట్లు అంచనా.

## ధన ప్రవాహం

భారతదేశం నుండి బ్రిటన్‌కు సంపద ప్రవహించసాగింది. 1770 సంవత్సరాన్ని బ్రిటన్‌లో పారిశ్రామిక విప్లవం ప్రారంభమయిన సంవత్సరంగా చరిత్రకారులు పేర్కొంటున్నారు. ఇక్కడ క్షామం, అక్కడ పారిశ్రామిక విప్లవం. ఈ రెంటికీగల సంబంధాన్ని గురించి అమెరికన్ రచయిత బ్రూక్ ఆడమ్స్ ఇలా వ్రాస్తున్నాడు :

"భారత ఖజానా బ్రిటన్‌కు తరలింది. అపారంగా ధనరాసులు పోగుపడ్డాయి. ఈ డబ్బుతోనే పారిశ్రామిక విప్లవం సాధ్యమయింది.

1757లో ప్లాసీ యుద్ధం, 1760లో బ్రిటన్‌లో ఫ్లయిం టిల్‌షగ్

ప్రయోగంలోకి వచ్చింది. 1797లో స్పిన్నింగ్ జెన్నీ, 1776 మ్యూల్, 1785లో మరమగ్గం, 1795లో స్టీం ఇంజన్."

భారతదేశం వస్త్ర పరిశ్రమ ధ్వంసం అయింది. బ్రిటిషు వస్త్ర పరిశ్రమతో పారిశ్రామిక విప్లవం సాధ్యమయింది.

ఎంత దారుణమయిన దోపిడీ విధానం ద్వారా మొదట్లో పెట్టుబడి సేకరణ జరిగిందీ వ్రాస్తూ మార్క్స్ కాపిటల్ మొదటిభాగంలో, భారత దేశంలో ఆంగ్లేయుల దోపిడీని ప్రస్తావించాడు.

# కంపెనీ పరిపాలన

అనుకోకుండా పెద్ద భూభాగాన్ని పరిపాలించే బాధ్యత ఈస్టు ఇండియా కంపెనీకి యేర్పడ్డది. ఇందుకు సమర్థులెవ్వరా అని కంపెనీ డైరెక్టర్లు ఆలోచించారు. కేవలం సాహసికులు, సైనికాధికారులు పనికిరారు. పరిపాలన విషయం వారికి తెలియదు. ప్రజలందరినీ శత్రువులుగా చేసుకుంటారు. ఒక వర్గాన్ని ఆకర్షించి, మరొక వర్గాన్ని అణచివేసి, విభజించి పరిపాలించే పద్ధతిలో నేర్పరి అయిన వ్యక్తి అవసరం.

వారన్ హేస్టింగ్స్ అట్టి వ్యక్తి. ఇతడు వ్యక్తిగతంగా మంచివాడని, రాజ్యవిస్తరణకు మాత్రం యెన్ని అకృత్యాలైనా చేయగలవాడని, చరిత్రకారులు వ్రాశారు. కంపెనీ సామ్రాజ్యాన్ని విస్తరించటానికి ఇతడు అవలంబించని మాయోపాయం లేదు. ధన సంపాదనకు చేపట్టని క్రౌర్యం లేదు. ఈ సంపాదన కేవలం కంపెనీకేనా, స్వార్థానికా అనికూడా డైరెక్టర్లకు సందేహం వచ్చి యితని పదవీ విరమణానంతరము బహిరంగ విచారణ జరిపారు.

ఇతడు బెంగాల్ గవర్నర్ కాగానే ఒక పరిపాలనా యంత్రాంగ నమూనాను యేర్పరిచాడు. కలకత్తాలోను, రాష్ట్ర రాజధానులలోను సివిల్ క్రిమినల్ కోర్టులు ఏర్పరిచాడు. జిల్లా కలెక్టర్లుగా ఆంగ్లేయులు నియమితులైనారు. కంపెనీ పరిపాలిత ప్రాంతాలకంతా కలకత్తా రాజధాని ఐంది. రెవిన్యూబోర్డు ఏర్పడింది.

వారన్ హేస్టింగ్సు ప్రత్యేకత ఈ స్వల్ప పరిపాలనా సంస్కరణలు ప్రవేశపెట్టటంతో ముగియలేదు. రాజ్య విస్తరణకై నియమ రహిత చర్యలను అవలంబించడం, చేసుకున్న ఒప్పందాలను ఉల్లంఘించడం, వ్యతి

రేకులపై ఫోర్జరీ కేసులు పెట్టి ఉరిశిక్షలు వేయించడం మొదలయినవి ఇతని ప్రత్యేకతలు.

అప్పటికి మొగల్ వంశస్థుడైన షా ఆలం ఢిల్లీలో నామమాత్రపు పాదుషాగా వుంటూనే వున్నాడు. క్లైవ్ అలహాబాద్ జిల్లాను అతనికి ఇచ్చి అక్కడికి నివాసం మార్పించాడు. అలా అంగీకరించిన మీదట కప్పం చెల్లించసాగాడు.

వారన్ హేస్టింగ్సు గవర్నర్ అయ్యేవేళకు మహారాష్ట్రులు తిరిగి విజృంభించారు. షా ఆలంను బలవంతంగా ఢిల్లీ మార్చారు. దాంతో వారన్ హేస్టింగ్సు అతడికి కప్పం యివ్వటం మానివేసి, అలహాబాద్ జిల్లాను అయోధ్య నవాబుకు అప్పగించాడు. ఈ మార్పుకు ప్రతిఫలంగా 50 లక్షల రూపాయలు వసూలు చేశాడు.

## రోహిలా యుద్ధం

1733–34లో రోహిల్‌ఖండ్‌పైకి కంపెనీ సేనలు నడిచాయి. రోహిలాలు అను పేరుగల ఆఫ్ఘన్ సైనిక సాహసికులు గంగానది ఉత్తరాన ఉన్న ప్రాంతమంతటా యదేచ్ఛగా విహరించేవారు. అయోధ్య నవాబుకు వీరు బద్ధ విరోధులు. వారిని నాశనం చేస్తేగాని అయోధ్య నవాబు పరిపాలన సుస్థిరం కాదు. నవాబు కంపెనీకి కావలసినవాడు. కనుక ఒక సైనికదళాన్ని నవాబుకు సాయంగా పంపాడు. రోహిలాలను ఈ సైన్యం అణచివేసింది.

వారన్ హేస్టింగ్సు విస్తరణ కార్యక్రమం చేపట్టడం కంపెనీ డైరెక్టర్లకు ఇష్టంలేదు. ఇందువలన శత్రువుల సంఖ్య ఎక్కువవుతుందని వారి భయం. వారన్ హేస్టింగ్సును అదుపులో పెట్టేందుకు 1773లో బ్రిటిషు పార్లమెంటు రెగ్యులేటింగు చట్టం చేసింది. గవర్నర్ జనరల్ పదవిని ఏర్పరిచి, ఒక సలహాదారుల కమిటీని సృష్టించింది. మెజారిటీ ఓటుతో ఈ కమిటీ ఆమోదిస్తేనే గవర్నర్ జనరల్ ఏ పనైనా చేయాలి.

వారన్ హేస్టింగ్సునే 1774లో మొదటి గవర్నర్ జనరల్‌గా నియమించారు. రెండేళ్ళపాటు హేస్టింగ్సు చర్యలకు కొంచెం కళ్ళెం పడ్డది.

తర్వాత తిరిగి కమిటీలో మెజారిటీని సంపాదించి హేస్టింగ్సు యధేచ్ఛగా విస్తరణ కార్యక్రమం చేపట్టాడు.

నందకుమార్ అనే ధనిక వ్యక్తికి హేస్టింగ్సుకు తగాదా ఏర్పడ్డది. తగాదా కారణం తెలియదు. అతడిపై హేస్టింగ్సు కుట్ర నేరం ఆరోపించాడు. దొంగపత్రాన్ని సృష్టించాడని మరొక నేరాన్ని చేర్చి నామమాత్రపు విచారణ జరిపి ఉరితీశాడు.

ఇది పెద్ద కలకలం కలిగించింది. ఇట్టి అధికార దుర్వినియోగాన్ని అరికట్టేందుకని కంపెనీ మొదటిసారిగా కలకత్తాలో సుప్రీంకోర్టు ఏర్పరిచింది.

బెనారస్‌లో చైత్‌సింగ్ అను రాజుండేవాడు. కంపెనీ ఖర్చులకై 50 లక్షలు కావాలని హేస్టింగ్సు కబురుపెట్టగా ఆ కోర్కెను అతడు త్రోసిపుచ్చాడు. హేస్టింగ్సు అతనిపై దాడిచేసి అతనిని పదవీచ్యుతుని చేశాడు.

## అయోధ్య బేగంల ఆస్తి దోపిడి

అయోధ్య నవాబుకు డబ్బు అవసరం వచ్చింది. కంపెనీకి అతడు చెల్లించవలసిన బాకీలు తీరలేదు. బాకీ చెల్లించవలసిందిగా హేస్టింగ్సు కోరగా తనవద్ద డబ్బులేదని, తన తల్లి, నాయనమ్మలవద్ద కోట్లకొద్ది బంగారం మూలుగుతున్నదని కబురుపెట్టాడు. వెంటనే హేస్టింగ్సు సైన్యాన్ని పంపాడు. ఆ సాయంతో బేగంల ఆస్తి అంతా నవాబు బలవంతంగా స్వాధీనం చేసుకుని కొంత కంపెనీకి ఇచ్చాడు.

ఇట్టి దారిదోపిడీ పద్ధతులతోపాటు, మహారాష్ట్రులతో మొదటిసారిగా హేస్టింగ్సు యుద్ధానికి దిగాడు.

పీష్వాల వారసత్వ తగాదాలో కంపెనీ జోక్యం చేసుకున్నది. దాంతో క్రుద్ధులైన స్వదేశీరాజులు చాలామంది బ్రిటిష్‌వారికి వ్యతిరేకంగా ఏకమైనారు. హైదరలి, నానాఫడ్నవీస్, నైజాం అంతా కలిశారు. అయినా బ్రిటిష్ వారు మోసాలద్వారా గ్వాలియర్ పాలకుడైన దాజీ సింధియాను లోబరచుకున్నారు. యుద్ధంలో కంపెనీ గెలిచింది. 1779లో పాల్బాయ్

ఒప్పందం జరిగింది. మహారాష్ట్రుల ప్రాబల్యం సన్నగిల్లింది. కంపెనీ వారిని కాదనగల స్వదేశీ సంస్థానం ఏదీలేదు అని తేలిపోయింది.

1785లో హేస్టింగ్సు స్వదేశానికి వెళ్ళాడు. ఇతని అకృత్యాలపై పార్లమెంటు బహిరంగ విచారణను పదేండ్లు జరిపింది. చివరికి నిర్దోషి అని తీర్పు ఇచ్చింది.

తర్వాత గవర్నర్ జనరల్ కారన్ వాలీస్. విస్తరణ కార్యక్రమం చేపట్టవద్దని, ఆక్రమిత ప్రాంతాలలో పునాదులను దృఢతరం చేసే పరిపాలనా పద్ధతులను అనుసరించమనీ మరీ మరీ చెప్పి, కంపెనీ డైరెక్టర్లు కారన్ వాలీస్‌ను ఇండియాకు పంపారు. 1784లో ఇండియా చట్టాన్ని పార్లమెంటు ఆమోదించింది. కంపెనీ ఆక్రమిత ప్రాంతంపై అజమాయిషీ ఆనాటినుండి పార్లమెంటుకు సంక్రమించింది. పార్లమెంటు ఒక డైరెక్టర్ల బోర్డును ఏర్పరిచింది.

1786లో కారన్ వాలీస్ అధికారం స్వీకరించాడు. బెంగాల్, బీహార్, ఒరిస్సాలలో పర్మనెంటు సెటిల్‌మెంటు పద్ధతిని ఇతడు ప్రవేశ పెట్టాడు. దీనికి మరోపేరు జమీందారీ పద్ధతి.

## పర్మనెంటు సెటిల్‌మెంట్

భూముల విస్తీర్ణం, ఐవేజు, శిస్తు యెంత వుండటం న్యాయం, మొదలైన పరిశీలన ఏదీ జరగలేదు. అక్బర్ కాలంలో తోడర్‌మల్ అనుసరించిన పద్ధతి అది. ఉజ్జాయింపుగా, గత పదేండ్లలో ఎంత శిస్తు వసూలయిందో చూసి, అదే శాశ్వత శిస్తుగా కారన్ వాలీస్ నిర్ణయించాడు. ఈ శాశ్వతశిస్తును చెల్లించేది రైతు కాదు. గ్రామాలపై కొత్తగా పెత్తనం పొందిన రెవిన్యూ వసూలుచేసే జమీందారులు. రైతువద్ద జమీందారు వసూలుచేసే శిస్తు యెప్పుడూ మారుతూనే వుంది.

ఈ పద్ధతివలన కంపెనీకి విశ్వాసపాత్రంగా వుండే ఒక జమీందారీ వర్గం ఏర్పడ్డది. ప్రజలను అదుపులో వుంచే బాధ్యత వారే నిర్వహించి, అందుకు సంబంధించిన అప్రతిష్ఠ పొందుతారు. అవసరమయినప్పుడు తాము న్యాయనిర్ణేతలుగా జోక్యం కలిగించుకోవచ్చునని కంపెనీ డైరెక్టర్లు వూహించారు. ఆ వూహ నిజమయింది.

కారన్ వాలీస్ మరొక ఉపాయం కూడా అవలంబించాడు.

బెంగాల్‌లో కంపెనీవారు ముస్లిం నవాబుల ప్రతిఘటనను ఎదుర్కోవలసి వచ్చింది. హిందువులు ఏనాడో అధికారం కోల్పోయినారు. కనుక జమీందారులను సృష్టించే సందర్భంలో ముస్లింలకుకాక, హిందువులకు ప్రాధాన్యం యిస్తే, వారు తమకు విశ్వాసపాత్రులుగా వుంటారని కంపెనీ అంచనా వేసింది. హిందూ-ముస్లిం విభేదాలను స్వప్రయోజనాలకు వాడుకునే పద్ధతికి యిది నాంది.

బెంగాల్, బీహార్, ఒరిస్సాలలోని జమీందారులలో అధిక సంఖ్యాకులు హిందువులు. అందునా బ్రాహ్మణులు. కంపెనీ క్రింద గుమస్తాలుగా పనిచేసిన పెక్కుమంది ఒక్కరోజులో జమీందారులయినారు.

కప్పం చెల్లించలేని జమీందారులను తొలగించి, కొత్త జమీందార్లను కంపెనీ నియమించేది. జమీందారులు అతి క్రూరంగా రైతులనుండి పన్నులు వసూలు చేసేవారు.

ఈ పద్ధతిలో ఒక లోపం వుంది. అదనపు పన్నుల లాభం జమీందారులకు దక్కేది. కంపెనీకి నిర్ణీతమైన మొత్తం మాత్రమే లభించేది. అందుకని మద్రాసు, మహారాష్ట్ర తదితర ప్రాంతాలలో కంపెనీవారు మరొక పద్ధతి అవలంబించారు. రైతులతో సరాసరి ఒప్పందాలు చేసుకునే రైత్వారీ పద్ధతి ప్రవేశపెట్టారు. మద్రాసులోనూ జమీందారులు లేకపోలేదు. కాని బెంగాల్, బీహార్‌లతో పోల్చి చూస్తే వీరి సంఖ్య తక్కువ.

పర్మనెంటు సెటిల్‌మెంటు చేయటంలో బ్రిటిషువారి ఉద్దేశాన్ని 1879లో గవర్నర్ జనరల్ విలియం బెంటింక్ ఇలా తెలియజేశాడు :

"ప్రజలు ఎప్పుడు తిరుగుబాటు చేస్తారో అనే భయం కంపెనీవారికి ఏర్పడ్డది. కనుకనే పర్మనెంటు సెటిల్‌మెంటు పద్ధతిని ఏర్పరచాడు. ఇందులో కొన్ని అనర్థాలున్నా ఒక లాభం వుంది. ఒక పెద్ద ధనిక భూస్వాముల వర్గం ఏర్పడ్డది. బ్రిటిషువారి పరిపాలన కొనసాగడంలో వీరికి స్వార్థ ప్రయోజనం ఏర్పడ్డది. కనుక వీరు ప్రజలను అదుపులో పెట్టి బ్రిటిషు పాలనకు ఎట్టి భంగం లేకుండా చూస్తారు.

## గ్రామీణ వ్యవస్థ విధ్వంసం

ఈ పద్ధతి ఏర్పడటంతో అనాదిగా వస్తున్న గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పునాదులు ధ్వంసమయినాయి. భూమిపై అనాదిగా స్వంత వ్యక్తుల యాజమాన్యం ఉన్నది. ఐనా గ్రామంలోని ప్రతి ఒక్కరికీ ఫలసాయంలో భాగం లభించాలనే కట్టడి వుండేది. కమ్మరి, కుమ్మరి, చాకలి, మంగలి, వడ్రంగి, నేత, చర్మకారులు, పురోహితుల వంటి వారందరికీ పంటలో వాటాలిచ్చేవారు. వారంతా గ్రామాన్ని నమ్ముకుని వృత్తులు చేసుకుంటూ ఉండేవారు.

చేతి పరిశ్రమలు ధ్వంసమై బ్రిటిషు వస్త్రాలు భారతదేశంలోకి దిగుమతి కావడంతో గ్రామీణ వృత్తి కార్మికులు దిక్కులేని పక్షులైనారు. పర్మనెంటు సెటిల్‌మెంటు పద్ధతి యేర్పడి అసంఖ్యాకంగా జమీందార్లు ఏర్పడారు. పంటలో భాగాలు పెట్టే పద్ధతి పోయింది; బాధ్యత నశించింది. శిస్తులు కట్టలేనివారు భూమిని జమీందారుకు వదలివేసేవారు. జమీందారు మరొకరికి ఆ భూమిని దఖలుపరిచేవాడు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ నాశనం కావటం మొదలైంది.

న్యాయ విచారణలో మార్పు జరిగింది. క్రిమినల్ కోర్టులలో మహమ్మదీయ న్యాయశాస్త్రం అమలు జరిగేది. చేతులు, కాళ్ళు నరకడం వంటి క్రూర శిక్షలు మాత్రం రద్దయినవి. సివిల్ కోర్టులలో ఇంగ్లీషు న్యాయశాస్త్రం అమలుజరిగేది. హిందూ పండితులు సలహాదారులుగా ఉండేవారు. న్యాయాధిపతులందరూ ఆంగ్లేయులే.

సైనిక చర్యలు కూడదని కంపెనీ డైరెక్టర్లు ఎన్ని ఆంక్షలు విధించినా ప్రతి గవర్నర్ జనరల్ ఎంతో కొంత ఆక్రమణ యుద్ధాలు చేసినవాడే.

కారన్‌వాలీస్ కాలంలో మూడవ మైసూరు యుద్ధం జరిగింది. తిరువాన్కూర్‌పై టిప్పుసుల్తాన్ దాడిచేశాడు.కారన్‌వాలీస్ మహారాష్ట్రులతోనూ, నైజాంతోనూ ఒప్పందం చేసుకుని మైసూర్‌పై దాడిచేశాడు. 1792లో జరిగిన యుద్ధంలో టిప్పు ఓడిపోయాడు. మైసూరు రాజ్యం సగభాగం పోగొట్టుకున్నాడు. మలబార్, కూర్గు, సేలం, మధుర జిల్లాలు కంపెనీకి లభించాయి.

ఉత్తరాదిన గ్వాలియర్, హోల్కార్ రాజులు తమలో తాము ఘర్షణ పడ్డారు. సింధియా మహారాజ్ చనిపోయాడు.

మహారాష్ట్రులు బలహీనపడ్డారు. మరొక్క ఊపులో మహారాష్ట్ర యావత్తూ కంపెనీ వశమయ్యే అవకాశం ఏర్పడ్డది. ఈ అవకాశాన్ని తర్వాత గవర్నర్ జనరల్ వెలస్లీ ఉపయోగించుకున్నాడు.

## వెలస్లీ సైన్య సహాయ మైత్రి

1798లో అధికారం స్వీకరించిన వెంటనే వెలస్లీ మైసూరుతో యుద్ధం ప్రారంభించాడు. ఫ్రాన్సులో నెపోలియన్ అధికారంలో వున్న రోజులవి.ఈజిప్టు మీదుగా భారతదేశం ఆక్రమించాలని నెపోలియన్ కలలు కనసాగాడు. టిప్పుతో ఉత్తర ప్రత్యుత్తరాలు కొనసాగించాడు.

ముందుగా టిప్పుసుల్తాన్‌ను సర్వనాశనం చేయాలని వెలస్లీ సంకల్పించాడు. 1799లో మైసూరుపై ఆకస్మికంగా దాడిచేసి టిప్పుసుల్తాన్‌ను ఓడించాడు. కోటలోనే టిప్పు మరణించాడు. రాయలసీమ జిల్లాలన్నీ నైజాంకు దఖలుపడ్డాయి. పశ్చిమకోస్తా కంపెనీ అధీనమైంది. మైసూరులో టిప్పు వంశస్తులను పదవీచ్యుతులనుచేసి, వెనుకటి ఒడయార్ రాజులను గద్దెనెక్కించారు.

సైన్య సహాయ మైత్రి అనే పద్ధతి వెలస్లీ ప్రవేశపెట్టాడు.

స్వదేశరాజులు వైదేశిక వ్యవహారాలన్నీ కంపెనీకి వదలివేయాలి. తమ ఆస్థానాలలో ఇతర పాశ్చాత్య రాజ్యాలవారి కెవరికీ స్థానం యివ్వరాదు. బ్రిటిషు సేనలను తమ రాజధానిలో ఉంచుకొని పోషణ ఖర్చులు భరించాలి. ఇందుకు అంగీకరించే సంస్థానాల ఆంతరంగిక వ్యవహారాలలో కంపెనీ జోక్యం కలిగించుకోదు.

1795 కర్ణాటకలో నవాబు మహమ్మదలీ చనిపోవటంతో రాజవంశాన్ని మొత్తం రద్దుచేసి,యావత్తు సంస్థానాన్ని కంపెనీ స్వాధీనం చేసుకున్నది.

30 సంవత్సరాలపాటు ఇండోర్‌ను ఆదర్శప్రాయంగా పరిపాలించిన అహల్యాబాయి 1796లో చనిపోయింది. మహారాష్ట్ర రాజుల మధ్య

అంతఃకలహాలు మొదలయినవి. అహల్యాబాయి తర్వాత గద్దెనెక్కిన జస్వంతరావు హోల్కార్ దారి దోపిడీగాండ్ర సాయంతో పీష్వా బాజీ రావును 1802లో ఓడించాడు. పీష్వా, కంపెనీ సాయం కోరాడు. దీన్ని బేసిన్ ఒప్పందం అన్నారు.

1803లో వెలస్లీ అసాయే యుద్ధంలో సింధియాను ఓడించాడు. ఆ పిమ్మట అరగాం యుద్ధంలో నాగపూర్ రాజైన భాన్సలే ఓడిపోయాడు. యుద్ధాలు ఇలా సాగితే మహారాష్ట్ర యావత్తు ఓడిపోయేది.

వెలస్లీ విస్తరణ పద్ధతులను కంపెనీవారు ఆపుచేసి, అతనిని స్వదేశానికి పిలిపించారు.

వెలస్లీ వదిలివేసిన పనిని 1813లో గవర్నర్ జనరల్ హేస్టింగ్స్ పూర్తిచేశాడు.

వెలస్లీ హేస్టింగ్సుల మధ్యకాలంలో మింటో గవర్నర్ జనరల్ ఐనాడు. ఇతని కాలంలో సిక్కులతో యుద్ధం జరిగి ఒప్పందం కుదిరింది.

1799 ప్రాంతంలో పంజాబులో రంజిత్‌సింగ్ సిక్కు రాజ్యాన్ని స్థాపించాడు. చాలాకాలం బ్రిటిషు వారికీ, రంజిత్‌సింగ్‌కూ యుద్ధాలు జరగ లేదు. కాని 1808లో మింటో ఒక సేనను పంపి సట్లెజ్ నదిని దాటాడు. రంజిత్‌సింగ్ బ్రిటిషు వారితో ఒప్పందం చేసుకున్నాడు. లూధియా నాకు పశ్చిమాన సిక్కు రాజ్యం, తూర్పున కంపెనీ రాజ్యం అని ఒప్పందం.

మింటో తర్వాత అధికారంలోకి వచ్చిన హేస్టింగ్సు మహారాష్ట్రులను పూర్తిగా ఓడించాలని సంకల్పించాడు.

## మహారాష్ట్ర రాజుల ఓటమి

పిండారీలనే బందిపోటు దొంగలు నాడు విస్తారంగా ఉండేవారు. వీరంతా మాజీ మహారాష్ట్ర సైనికులు. పౌరజీవితాన్ని ధ్వంసం చేయటం, గృహదహనాలు, లూటీలు వారి నిత్యకృత్యాలు.

1817 నవంబరులో కిర్కివద్ద జరిగిన యుద్ధంలో రెండవ బాజీ రావు పీష్వా ఓడిపోయాడు. 1818లో కోరిగాం యుద్ధంలో పీష్వా రెండో

సారి ఓడిపోయాడు. మూడోసారి అష్టివద్ద ఓడిపోవటంతో రాజ్యాన్ని వదలి వేసి ఏటా 8 లక్షలు పింఛను పుచ్చుకుని కాన్పూర్ సమీపంలోని బిఠూర్ వెళ్ళిపోయినాడు. మహారాష్ట్ర రాజ్యమంతా కంపెనీ వశమైంది.

ఆ పిమ్మట పిండారీలను అణచివేయడం మిగిలిపోయింది. అరాచకం కల్పించటమే ఈ దోపిడీమూకల పని. వీరి కేంద్రం నాగపూర్. 1875లో వీరు మొదటిసారిగా నాగపూర్ నుంచి దిగి కృష్ణాజిల్లాను దోచుకున్నారు. ఆ మరుసటి సంవత్సరం సర్కారు జిల్లాలన్నీ వీరి దోపిడీకి గురైనాయి. వీరు వస్తున్నారని వినగానే "గ్రామస్తులు భార్య పిల్లలతో మంటలలో దూకేవారు. బావులలో, చెరువులలో మునిగి చనిపోయేవారు. ఎవరైనా మిగిలితే ఆ స్త్రీలను ముగ్గురిని, నలుగురిని తమ గుర్రాలకు కట్టి పిండారీలు తమదేశం తీసుకుపోయి లేగదూడలను అమ్మినట్లు అమ్మివేసేవారు."

పిండారీలను సర్వనాశనం చేయాలనే ఉద్దేశంతో హేస్టింగ్స్ ఒక పథకం రూపొందించాడు. ముందు సింధియాను ఓడించి, అతని ఆస్థానం లోని పిండారీలందరిని వెళ్ళగొట్టించాడు. కొందరు పిండారీ నాయకులను చంపివేశాడు. కరీంఖాన్ అను పిండారీకి గోరఖ్‌పూర్ వద్ద జమీందారీ ఇచ్చాడు. చిట్టూ అని అందరికంటే క్రూరుడైన పిండారీ నాయకుని అడవుల లోకి తోలివేశాడు. అతడొక పెద్దపులి వాతపడి మరణించాడు.

పిండారీలను అణచి మహారాష్ట్రులను ఓడించటంలో దక్షిణ హిందూ దేశం అంతా కంపెనీ వశమైంది. ఇతని కాలంలోనే థామస్ మన్రో మద రాసు రాష్ట్రంలో రైత్వారీ సెటిల్‌మెంటు చేశాడు.

1833లో విలియం బెంటింక్ గవర్నర్ జనరల్ ఐనాడు. ఇతని కాలంలో యుద్ధాలు పెద్దగాలేవు. రాజా రామమోహన్‌రాయ్ సాయంతో సహగమన పద్ధతి చట్టవిరుద్ధమని శాసించినవాడు బెంటింక్. ఇతని కాలం లోనే మెకాలే, భారత ప్రభుత్వంలో న్యాయశాఖా సభ్యుడుగా ఉండేవాడు.

ఆంగ్ల భాషను, తద్వారా ఆంగ్ల సంస్కృతిని భారతదేశంలో వ్యాపింప చేయాలని మొదట ప్రతిపాదించింది బెంటింక్. కలకత్తాలో కళా శాలలను స్థాపించినవాడు మెకాలే.

1813లో ఆంగ్లభాష భారతదేశంలో అధికార భాష అయింది.

ంతవరకూ వున్న పర్షియన్ భాష పదవీచ్యుతి పొందింది. ఉద్యోగాపేక్ష గిన ప్రతివాడు ఆంగ్లభాషను నేర్చుకోవలసి వచ్చింది.

భారతదేశంలో బ్రిటిష్‌వారు రెండు బాధ్యతలు నిర్వర్తించారు.

## పునరుజ్జీవన పాత్ర

గ్రామీణ ఆర్థిక వ్యవస్థను ధ్వంసంచేసి, నిరుద్యోగాన్ని పెంచి, రువు, కాటకాలను సృష్టించి, పరిశ్రమలను నిర్మూలించి, విదేశీ సరుకులకై దురుచూసే వలస దేశంగా భారతదేశాన్ని తయారు చేయడం విధ్వంసం పాత్ర.

ఆంగ్లభాషను, పాశ్చాత్య సంస్కృతిని ప్రవేశపెట్టి భూస్వామ్య యుగంలో మగ్గుతున్న భారతదేశానికి, పెట్టుబడిదారీ నాగరికతలో ముందుకు పోతున్న యూరపుకు వారధి కట్టడం పునరుజ్జీవన పాత్ర.

ఈ రెండో పాత్ర నిర్వర్తించిన వారిలో బెంటింక్ మొదటివాడు.

ఈ కృషికి తోడ్పడిన ముగ్గురు పాశ్చాత్యులను పేర్కొనాలి.

ఒకరు ఎడ్మండ్ బర్క్. ఇతడు భారతదేశం ఎన్నడూ రాలేదు. కాని సంస్కారం కలిగిన బ్రిటిష్ మేధావి వర్గానికి ప్రతినిధి.

కంపెనీవారు భారతదేశంలో జరిపే దోపిడీని తీవ్రంగా విమర్శించ డంతోపాటు, భారత ప్రజలకు న్యాయం చేకూర్చి వారికి స్వయం పరిపా లన అర్హతను కల్పించవలసిన బాధ్యత వున్నదని బ్రిటిష్ ప్రజల అంత రాత్మను మేల్కొలిపినవాడు బర్క్.

రెండవవాడు విలియం జోన్స్. ఇతడు 1783లో కలకత్తా వచ్చాడు. 1784 బెంగాల్ ఏషియాటిక్ సొసైటీ యేర్పరచాడు. కాళిదాసు శాకుంత లాన్ని ఇంగ్లీషులోకి తర్జుమా చేశాడు. ఇతని స్నేహితుడు చార్లెస్ విలియమ్స్ భగవద్గీతను తర్జుమా చేశాడు. ఈ రెండు గ్రంథాలద్వారా మొట్టమొదటి సారిగా భారతదేశం సంస్కృతిని గురించి పాశ్చాత్యులు గ్రహించగలిగారు.

మూడవవాడు మెకాలే భారతదేశంలో బ్రిటిషు న్యాయశాస్త్రాన్ని ప్రవేశపెట్టింది మెకాలే. కుల, మత ప్రాతిపదికపైన గాక చట్టం ముందు నేరం రుజువు కానంతవరకు ప్రతి ఒక్కరూ నిజాయితీపరుడేనని, అందరూ సమానులేనని సూత్రాలు ప్రవచించినవాడు. అశోకుని కాలంలోని ఈ

సూత్రాలు కాలగర్భంలో కలిసిపోగా తిరిగి ఆధునిక యుగంలో మెకాలె పునరుద్ధరించాడు. ఇంగ్లీషు విద్యను దేశంలో ప్రోత్సహించటం మెకాలె చేసిన మరో సేవ. ఐతే బ్రిటిషువారికి నమ్మకస్తులైన ఉద్యోగ బృందాన్ని తయారుచేసే విధంగా ఈ విద్యా విధానం రూపొందించబడింది.

వీటన్నిటి ఫలితంగా భారతదేశంలో పునరుజ్జీవనం ప్రారంభమైంది.

మహమ్మదీయ రాజుల ఆస్థానంలో కైఫీయతుల రచన వుండేది. చరిత్ర కది సామగ్రి. అయితే మహమ్మదీయులకు, పూర్వపు భారతదేశ చరిత్ర సంగతి పట్టలేదు. బ్రిటిషువారు ఆ పరిశోధన ప్రారంభించారు. శాసనాలను పరిశోధించటం, వ్రాత ప్రతులను అచ్చువేయటం, స్థానిక కైఫీయతులను సేకరించటం, చారిత్రక త్రవ్వకాలు సాగించటం మొదలయిన కార్యక్రమాలద్వారా భారతదేశం తిరిగి తన ఆత్మను తెలుసుకొన్నది. బుద్ధుడు బైటకొచ్చాడు. ఉపనిషత్తులు పునర్దర్శనం ఇచ్చాయి. హరప్పా, మొహంజోదారో బయల్పడ్డాయి.

క్రమబద్ధమైన, శాస్త్రీయమైన చరిత్ర లేకపోవటం భారతదేశం దురదృష్టాలలో మొట్టమొదటిది.

చరిత్ర తెలియని జాతి చీకట్లో తడుముకొనే అందునితో సాటి. ఈ దుర్దశనుండి భారతదేశం బైటపడటం సాంస్కృతిక పునరుజ్జీవనానికి ప్రథమ సోపానం.

ఆంగ్ల విద్య లేనిదే ఇది సాధ్యమయ్యేది కాదు.

# రాజారామ్ మోహనరాయ్

భారత పునరుజ్జీవనానికి మూలపురుషుడు రాజారామ్‌మోహనరాయ్.
బెంగాలీ బ్రాహ్మణ కుటుంబంలో 1772లో జన్మించిన రామ్మోహన్
ందూ సమాజంలోని కుళ్ళునంతా స్వయంగా తన కుటుంబంలోనే అను
ించినవాడు.

అతని అన్న చనిపోయినప్పుడు అన్న భార్యను బలవంతంగా సహ
నం చేయించిన దారుణం కళ్ళారా చూశాడు. ఈ అన్యాయాన్ని అరి
ానికి ఆనాడే దీక్ష వహించాడు. అరబిక్, పర్షియన్, సంస్కృత
లతో పాటు ఇంగ్లీషు, గ్రీక్, లాటిన్ భాషలను అభ్యసించిన భాషా
దుడు. ప్రాచీన గ్రంథాలన్నీ తిరగవేసి సహగమన దురాచారం పూర్వ
ంలో లేదనీ సకృత్తుగా వున్నా ఐచ్ఛికమనీ మధ్య యుగాలలో ఇది
తలలు వేసిందనీ నిరూపించాడు.

మౌర్య గుప్తరాజుల కాలంలో యిదిలేదు. ముస్లిం దండయాత్ర
్వత మాన సంరక్షణార్థం తమకుతామే ఆత్మాహుతి అయ్యే పద్ధతిని
పుత్రస్త్రీలు అనుకరించారు. మొదట్లో ఇది ఆదర్శం, తర్వాత ఆల
, ఆ పిమ్మట నిర్బంధం ఐంది. ఆస్తికై ఎదురుచూసే దాయాదుల
ర్థం కలిసి యీ ఆచారం పెరిగి పెద్దదైంది. విజయనగర రాజు కృష్ణ
రాయలు మరణించినపుడు ఆయన పరిచారికలు, దాసీలు, ఉంపుడు
త్తెలు సామూహిక సహగమనం చేశారు. రాణులు మాత్రం చేయలేదు.

## సహగమన దురాచారం

అక్బరు ఈ దురాచారాన్ని నిరోధించటానికి యత్నించాడు. కాని
సాహసించలేకపోయినాడు. బెంటింక్‌కి ముందు గవర్నర్ జనరల్ కారన్

వాలీస్ ఈ ఆచారాన్ని చూసి దిగ్భ్రాంతి చెందాడు. "ఇప్పటికే మన పట్ల వ్యతిరేకత చాలావుంది. మత విషయాలలో మనకెందుకు జోక్యం?" అని కంపెనీ డైరెక్టర్లు ఆతన్ని నివారించాడు. విలియం బెంటింక్ మాత్రం సాహసం చేసి ఈ దురాచారాన్ని నేరంగా ప్రకటించాడు. అందుకు ప్రధానంగా తోడ్పడిన వ్యక్తి రామమోహన్‌రాయ్.

రామమోహన్‌కువ్యతిరేకంగా రాజారాధాకాంతదేవ్ అను ఒక పండితుడు బయలుదేరి సహగమనం దురాచారం కాదని దానిని నిషేధించరాదని ప్రివీ కౌన్సిల్‌కు అపీలు చేశాడు. ఈ అపీలుతో ఈ నిషేధం కాస్తా రద్దవుతుందేమోననే ఆదుర్దాతో,రామమోహన్‌రాయ్ స్వయంగా బ్రిటన్ బయలుదేరాడు. కొందరు చందాలు వేసుకొని ఆయనకు సహాయం చేశారు. ప్రివీ కౌన్సిల్ ముందు వాదించి నెగ్గాడు. ఆ పిమ్మట భారతదేశం తిరిగి రాకముందే బ్రిస్టల్ నగరంలో 1833లో రామమోహన్ మరణించాడు. ఆయన సమాధి అక్కడ వుంది.

సమగ్రమయిన ఆధునికతను జీర్ణించుకున్న మొదటి భారతీయుడు రామమోహన్. ఆయన పనిచేయని రంగం లేదు. చేపట్టని సమస్య లేదు. కులభేదాలు నిర్మూలన, అస్పృశ్యతా నివారణ, వితంతు వివాహాలు, ఆంగ్లభాషా వ్యాప్తి మొదలైన అన్ని సమస్యలపైన ప్రచారం చేశాడు విగ్రహారాధన, మూఢనమ్మకాలతో దూషితమైన హిందూమతాన్ని సంస్కరించేందుకై బ్రహ్మసమాజాన్ని స్థాపించాడు. బెంగాల్ విద్యాధికులలో ఈ మతం విస్తారంగా వ్యాపించింది. ఇప్పుడది దాదాపు అంతరించినా హిందూమతాన్ని సంస్కరించే కర్తవ్యాన్ని కొంతవరకు బెంగాల్లో నిర్వర్తించింది.

భారతీయులకు స్వపరిపాలన కావలెనని మొట్టమొదటగా వాదించిన వ్యక్తి రామమోహన్.

పార్లమెంటుకు ఎన్నో విజ్ఞప్తులు పంపాడు. భావప్రకటనా స్వేచ్ఛ ప్రజాస్వామ్యానికి అత్యవసరమని గుర్తించి మొదటిసారిగా వార్తాపత్రికలను స్థాపించినవాడు రామమోహన్. పర్మనెంట్ సెటిల్‌మెంటు విధానం వలన జమీందారులు మాత్రమే లాభపడ్డారని రైతులనుండి విపరీతంగా పన్నులు వసూలు చేస్తున్నారని అధికారులతో వాదించినవాడు రామమోహన్. సర్వతోముఖమయిన, శాస్త్రీయమయిన ఆధునిక విద్య ఆవశ్యకతను

ర్రించి "గణిత, భౌతిక, రసాయన శాస్త్రాలు, తత్వశాస్త్రం భారతీయు
కు విరివిగా బోధించవలసిందిగా" గవర్నర్ జనరల్‌కు పదే పదే విజ్ఞప్తి
గాడు.

రామమోహన్ ప్రారంభించిన సాంఘిక పునరుజ్జీవనోద్యమాన్ని
శ్వరచంద్ర విద్యాసాగర్, దేవేంద్రనాథ్ ఠాగూర్‌లు బెంగాల్‌లోను;
దుకూరి వీరేశలింగం ఆంధ్రలోనూ, మహదేవ గోవిందరనడే మహా
ష్ట్రలోనూ కొనసాగించారు.

ఆర్యసమాజాన్ని ప్రారంభించిన దయానంద సరస్వతి, రామకృష్ణ
మహంస శిష్యుడై ఆధునిక మానవతా దృష్టితో అద్వైతాన్ని వ్యాఖ్యా
చిన వివేకానంద, తదితర సంస్కర్తలందరికీ రామమోహన్‌రాయ్
ర్యుడు.

## డల్హౌసీ రాజ్య విస్తరణ

ఇది పునరుజ్జీవనానికి ప్రాతిపదిక డల్హౌసీ కాలంలో ఏర్పడ్డది.
కు 1848-56 మధ్య కాలంలో గవర్నర్ జనరల్‌గా ఉన్నాడు.
సులు లేకుండా చనిపోయిన స్వదేశ సంస్థానాలను కంపెనీ స్వాధీనం
కుంటుందని, విదేశీయ పాలకులకు దత్తస్వీకార హక్కు లేదని ప్రకటిం
వాడు డల్హౌసీ. ఈ పథకం మేరకు నాగపూర్, సతారా, ఝాన్సీ, ఉదయ
్, సంబల్‌పూర్ మొదలయినవి స్వాధీనం చేసుకున్నాడు. వీనిలో
యపూర్‌ను కంపెనీవారు తిరిగి రాణాకు ఇచ్చివేశారు. దుష్పరిపాలనకు
పడిన అయోధ్య రాజ్యాన్ని 1847లో నవాబునుండి కంపెనీ స్వాధీనం
కున్నది.

ఈ విస్తరణ విధానానికి బోర్డు ఆఫ్ డైరెక్టర్ల ఆమోదం ఉంది.
రతదేశంలోని కీలక రహదారులు, రవాణా మార్గాలు తమ ఆధీనంలో
నిదే దేశాన్ని పరిపాలించడం అసాధ్యమని వారు గుర్తించారు. కనుకనే
ల్లీ, మద్రాసు, కలకత్తా, బొంబాయిలకు మధ్య కూడలిగా వున్న నాగ
పూర్, ఝాన్సీ మొదలయిన సంస్థానాల విలీనీకరణ అవసరమైంది. మారు
మూల ఉన్న ఉదయపూర్‌ను రాణాకు తిరిగి ఇచ్చివేయడానికి కూడా
కారణం, అది కీలక స్థానంలో లేకపోవటమే!

సంస్థానాల విలీనీకరణతోపాటు డల్హౌసీ కాలంలో మొట్టమొదటి రైల్వేలైను, టెలిగ్రాఫ్‌లైన్‌లు నిర్మించబడ్డాయి. గంగానదికి పెద్దకాలువ తవ్వారు, అనేక ఆంగ్ల కళాశాలలను డల్హౌసీ స్థాపించాడు.

భరతవర్షే, భరతఖండే అని సంధ్యావందనం చెప్పుకొన్నామేగాని ఒక్క బ్రిటిషు పరిపాలనా కాలంలో మినహా భారతదేశం రాజకీయంగా ఒకే పరిపాలనలో ఏనాడూ లేదు. అశోకుని రాజ్యం కృష్ణానది దక్షిణ తీరంతో ఆగిపోయింది. అక్బర్ సామ్రాజ్యానికి గోల్కొండ సరిహద్దు. భారతీయుల చైతన్యంలో శతాబ్దాలుగా మెదులుతున్న భారతజాతి ఐక్యతా భావనకు రూపకల్పన జరిగింది బ్రిటిషు కాలంలో.

సాంస్కృతిక పునరుజ్జీవనానికి ఇది భౌతిక ప్రాతిపదిక. ఆంగ్లవిద్య నభ్యసించి, ఆధునిక నాగరికతను అలవర్చుకుని మన దేశాన్ని కూడా ఇతర పాశ్చాత్య దేశాలవలె అభివృద్ధి చేయాలని ఆశించే మధ్యతరగతి ఆవిర్భవించసాగింది. కలకత్తా, మద్రాసు, బొంబాయి, అలహాబాద్, ఢిల్లీ నగరాలు ఇట్టి నూతన వర్గ ఆవిర్భావానికి కేంద్రాలు. ఈ నూతన వర్గానికి వేగుచుక్క రామమోహన్‌రాయ్.

## మధ్యతరగతి ఆవిర్భావం

బ్రిటిషువారు ఈ సంస్కరణ లన్నిటినీ ప్రజాశ్రేయస్సు దృష్టితో చేయలేదు. తమ ప్రయోజనాల దృష్టితో మాత్రమే చేశారు. వారి ప్రయోజనాలు, దేశ ప్రయోజనాలు అప్పటికి ఒకటయినాయి. సైన్యాలను ఆమూల నుండి ఈ మూలకు వెన్వెంటనే రవాణా చేయవలసిన అవసరం, ముడి సరుకులను రేవుపట్టణాలకు చేరవేసే లక్ష్యం, దిగుమతి సరుకులను నలు మూలలను సాధ్యమయినంత త్వరలో పంపిణీచేసే ఉద్దేశం—ఇవే బ్రిటిషు వారి పై చర్యలకు కారణం.

ఈ చర్యల ఫలితంగా పట్టణాలలో నూతన మధ్యతరగతి ఆవిర్భవించసాగింది. గ్రామసీమలు దారిద్ర్యానికి నిలయాలయినవి.

బెంగాల్లో తయారైన నేతవస్త్రాలను అతి తక్కువ ధరకు కంపెనీ అధికారులు, గుమాస్తాలు నిర్బంధంగా కొనుగోలు చేసేవారు. అతిహెచ్చు ధరకు బ్రిటన్‌కు ఎగుమతి చేసేవారు. ఈ బాధలు పడలేక బెంగాల్‌లో

ఎక్కువమంది నేతపనివారు తమ చేతివేళ్ళను తామే కోసివేసుకున్న సంఘటనలు కూడా ఉన్నాయి.

మరొక పరిణామం జరిగింది. బ్రిటన్‌లో పారిశ్రామిక విప్లవం ప్రారంభమై వస్త్రాలు తయారుచేయడం ప్రారంభమైంది. భారతదేశం నుండి వస్త్రాలు దిగుమతి అయితే, వారి పరిశ్రమ దెబ్బతింటుంది. భారతదేశంనుండి దిగుమతి అయిన వస్త్రాలను బ్రిటన్ వాడరాదు అని 1700లో ఒకటి; 1720లో మరొకటి రెండు చట్టాలను బ్రిటిషు పార్లమెంటు చేసింది. కంపెనీ దిగుమతిచేసే వస్త్రాలు ఫ్రాన్స్‌కు, ఇతర యూరపు దేశాలకు తిరిగి పంపేవారు. కొద్దిరోజులలో యీ అవకాశమూ సన్నగిల్లింది. నెపోలియన్, ఫ్రాన్స్‌లో తలయెత్తి బ్రిటన్‌పై యుద్ధం ప్రకటించడం, అమెరికాలో స్వాతంత్ర్య యుద్ధం—ఈ రెండింటితో — భారతదేశ వస్త్ర ఎగుమతులు పూర్తిగా అడుగంటాయి.

ఆనాటినుండి కంపెనీ అధికారులు బ్రిటిషు వస్త్రాలను భారతదేశానికి దిగుమతిచేయ నారంభించారు. ఢాకాలోని చేనేత మగ్గాలను ధ్వంసం చేశారు. నేత కార్మికుల వేళ్ళు నరికివేశారు. భారతీయ పరిశ్రమలు ధ్వంసమైనాయి. వ్యవసాయంపై వత్తిడి ఎక్కువైంది. చెరువులు, కాల్వలు మరమ్మత్తు చేయించే బాధ్యతను కంపెనీ అధికారులు చేపట్టలేదు.

పంటలు పండక, కరువు కాటకాలు విజృంభించాయి. స్వదేశ సంస్థానాధీశుల ప్రాంతాలలోకంటె కంపెనీ పాలిత ప్రాంతాలలో కరువు కాటకాలెక్కువయ్యాయని బ్రిటిషు చరిత్రకారులే వ్రాశారు.

వీటన్నిటి వలన బ్రిటిషు పరిపాలనపై ప్రజానీకానికి అసంతృప్తి హెచ్చింది.

ప్రథమ భారత స్వాతంత్ర్య సంగ్రామానికి ఇది పూర్వరంగం.

## ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామం

సిపాయిల తిరుగుబాటుగా పేర్కొనబడుతున్న ఈ పోరాటానికి తక్షణ కారణం పదవులు పోగొట్టుకున్న స్వదేశ సంస్థానాధీశుల అసంతృప్తి. అయోధ్య నవాబు సలహాదారు అస్మాన్ ఉల్లా, మహారాష్ట్ర నాయ

కులు నానాసాహేబ్, తాంతియాతోపీలు, ఝాన్సీరాణి, లక్ష్మీబాయి వీరంతా తిరుగుబాటు నాయకులు.

సైనికులలోనూ అసంతృప్తి వుంది. భారతీయ సిపాయిలకు తక్కువ వేతనాలు, యూరపియన్ సైనికులకు హెచ్చు వేతనాలు ఇందుకు కారణం. ఎల్లెన్‌బరో, ఆక్లాండు, డల్‌హౌసీల కాలంలో బర్మా, ఆఫ్ఘనిస్తాన్ వంటి దూరదేశాలతో, దీర్ఘకాలం యుద్ధాలతో భారతీయ సిపాయిలు విసిగి పోయారు.

భారతీయ సైన్యంలో 1857 నాటికి రెండు లక్షలమంది సిపాయిలుండగా, 45 వేలమంది బ్రిటిషు సైనికులుండేవారు. ఈ సంఖ్యాబలం సిపాయిలకొక ఆత్మవిశ్వాసం కలిగించింది. ఆవు, పందికొవ్వుతో తయారయిన తూటాలను సైన్యంలో ప్రవేశపెట్టడంతో, ఆ అసంతృప్తి భగ్గుమన్నది. హిందూ ముస్లిం సైనికుల ఆగ్రహం ఒక్కసారి పైకుబికింది.

1857లో మొదట బారక్‌పూర్‌లో సైన్యం తిరుగుబాటు చేసింది. త్వరలోనే అణగిపోయింది. పిమ్మట మీరట్‌లో మే 10న సిపాయిలు తిరుగుబాటుచేసి జైలులోని ఖైదీలను విడిపించి యూరపియన్లందరినీ చంపివేశారు. కాన్పూరు, లక్నో, ఢిల్లీలకు తిరుగుబాటు వ్యాపించింది. మొగల్ వంశస్థుడైన బహదూర్‌షాను తిరుగుబాటుదారులు భారత చక్రవర్తిగా ప్రకటించారు.

తిరుగుబాటును ఎలా ఎదుర్కొనవలెనో బ్రిటిషు వారికి నాలుగు నెలలు బోధపడలేదు. ఆ కాలంలో తిరుగుబాటుదారులు ఒక కేంద్ర నాయకత్వాన్ని, సైనిక అధ్యక్ష వర్గాన్ని ఏర్పాటు చేసుకొని ఉంటే పరిస్థితి మరొక విధంగా వుండేది. అట్టి సమన్వయం వారికి లేదు.

సిక్కులు, గూర్ఖాలు తిరుగుబాటులో చేరలేదు. దక్షిణదేశమంతా దాదాపు దూరంగా వుంది. మహారాష్ట్రులైన తాంతియాతోపే, లక్ష్మీబాయిలకు, అయోధ్య నవాబు సేనలకు సమన్వయం లేదు. ఈ కారణం వలన తిరుగుబాటు వైఫల్యం మొట్టమొదటనే ధ్రువపడిపోయింది.

## బ్రిటిష్‌వారి ఎదురుదాడి

బ్రిటిషు సేనలు ఎదురుదాడి ప్రారంభించాయి. తిరుగుబాటు పంజా

బకు వ్యాపించకుండా సర్ జాన్‌లారెన్సు జాగ్రత్తపడ్డాడు. బీహార్‌లో కున్వర్‌సింగ్ సేనలను విలియం టేలర్ ఓడించాడు. బెనారస్‌ను ఆక్రమించుకున్న బ్రిటిషు సేనాని తిరుగుబాటుదారులను, అనుమానితులను, బాలురను సైతం నిర్దాక్షిణ్యంగా చంపివేశాడు.

కాన్పూరు తిరుగుబాటుకు నానాసాహెబ్ నాయకుడు. స్త్రీలను పిల్లలతోసహా 211 మంది బ్రిటిషువారిని తిరుగుబాటుదార్లు చంపివేసి, శవాలను ఒక బావిలో పారేశారు. ఇది జులై 15న జరిగింది. డిశంబర్ 6న కాన్పూర్ తిరిగి బ్రిటిషువారి అధీనమైంది.

ఢిల్లీపైకి నడిచిన బ్రిటిషు సేనలు, సెప్టెంబర్ 14 కాశ్మీర్ దర్వాజాను ధ్వంసం చేశాయి. నగరంలోని పౌరులందరినీ తుపాకి సన్నీలతో పొడిచి చంపివేశారు. బహదూర్‌షాను నిర్బంధించి బర్మా ప్రవాసం పంపగా అతడక్కడ చనిపోయాడు. కొందరు తిరుగుబాటుదారులను ఫిరంగులకు కట్టి పేల్చివేశారు.

ఢిల్లీ తిరిగి బ్రిటిషువారి స్వాధీనం కావటంతో తిరుగుబాటు అంతమైనట్లే. చెప్పుకోతగ్గ వీరులు తాంతియాతోపే, రాణిలక్ష్మీబాయిలు, బ్రిటిషు సేనలతో తీవ్రంగా పోరాడారు. 1857 ఏప్రిల్‌లో తాంతియాతోపేను బ్రిటిషువారు వెంటాడి అరెస్టుచేసి ఉరితీశారు. 1858 జూన్ 17న జరిగిన యుద్ధంలో లక్ష్మీబాయి పురుషవేషంతో పోరాడుతూ చనిపోయింది. నానాసాహెబ్ నేపాల్ పారిపోయి మరణించాడు.

భారతదేశ చరిత్రలో ఒక ప్రధాన ఘట్టం దీంతో ముగిసింది. ఇంత పెద్ద దేశాన్ని కేవలం కంపెనీ అధికారులే పరిపాలించటం అసాధ్యమని బ్రిటిషు ప్రభుత్వం గుర్తించింది. కంపెనీని రద్దుచేసి విక్టోరియారాణి స్వయంగా భారతదేశ పరిపాలన బాధ్యత స్వీకరించింది.

1858 ఆగస్టు రెండవతేదీ బ్రిటిషు పార్లమెంటు ఈ ప్రకటనను ఆమోదించింది. 1858 నవంబరు 1న వైస్రాయి కానింగ్ ఈ ప్రకటనను అలహాబాద్‌లో జారీచేశారు.

తిరుగుబాటు తర్వాత బ్రిటిషు విధానంలో కొన్ని మార్పులు వచ్చాయి.

స్వదేశ సంస్థానాలను స్వాధీనం చేసుకొనే పద్ధతికి స్వస్తి చెప్పారు. వీరిని పెంచి, పోషించడమే మంచిదని తమకు వీరు విశ్వాసపాత్రులుగా ఉండగలరని గుర్తించారు.

రాజ్యాధికారాన్ని తిరిగి పొందాలని సంస్థానాధీశులు చేసిన ఆఖరు ప్రయత్నమిది. ఇది ధ్వంసం కావటంతో వారు శాశ్వతంగా ఓడిపోయారు. భారతదేశంలో తిరిగి రాజుల పరిపాలన రాదు. వస్తే నూతనంగా తలెత్తిన పారిశ్రామిక, మధ్యతరగతి వర్గాల పాలనే రావాలి. 1947కు అనగా దాదాపు మరొక శతాబ్దానికి అనేక సుదీర్ఘ పోరాటాల ఫలితంగా అది లభించింది.

ఇది ప్రథమ భారత స్వాతంత్ర్య సంగ్రామం అనటమే సరైనది. నాయకత్వం ఎవరిదైనా జాతీయ స్వాతంత్ర్య పునస్సంపాదన కాంక్ష అన్ని వర్గాలలోనూ ఆనాటికే యెంతోకొంత ఉంది. అది తిరుగుబాటు రూపంలో వ్యక్తమైంది.

## అనేక దురాచారాలు

మొదటి శిశువును గంగానదిలో పారవేసే ఆచారం బెంగాల్‌లో ఉండేది. ఆడపిల్లలకు పెండ్లిండ్లు చేయటం కష్టం కనుక, పుట్టిన వెంటనే వారికి విషమిచ్చి చంపే ఆచారం రాజస్థాన్‌లోను, జాట్ తెగలోనూ వుండేది. 1795, 1807 సంవత్సరాలలో చేసిన చట్టాలద్వారా పై ఆచారాలన్నీ శిక్షార్హాలైనాయి.

కాళికాదేవిని ఆరాధిస్తూ, దారిదోపిడీలుచేసే థగ్గులు అను ఒక నేరస్తుల తెగ బెంగాలులో బయలుదేరింది. ప్రయాణీకులను దారికాచి, గుడ్డ పీలికలతో గొంతుపిసికి వీరు చంపేవారు; ఎందరో అమాయకులు ఈ సంఘవ్యతిరేక శక్తుల దాడికి గురిఐనారు. 1831–37లో బెంటింక్ కాలంలో వీరిని అణచివేయుట జరిగింది.

బ్రిటిషు చరిత్రకారులు భారతీయ పునరుజ్జీవనానికి చేసిన సహాయాన్ని తిరిగి చెప్పవలసివుంది.

అశోకుని బ్రాహ్మీ లిపి శాసనాలను చదవటం నేర్చుకున్నది జేమ్సు ప్రిన్సిప్ అను బ్రిటిషు చరిత్రకారుడు. డాక్టర్ హాల్టు భారత ప్రభుత్వ పురాతత్వ పరిశోధకుడుగా నియమితుడై ప్రాచీన చరిత్రను త్రవ్వి పైకి

త్రీయదంలో ఎంతో సేవచేశారు. దక్షిణ-భారతీయ చరిత్రకు, భాషలకు మెకంజీ, బ్రౌన్ తదితరులు చేసిన సేవలు విస్మరించరాదు.

1868-1912 సంవత్సరాలమధ్య జీవించిన వివేకానంద భారతీయ సాంస్కృతిక పునరుజ్జీవనానికి చేసిన కృషిని ప్రత్యేకించి పేర్కొనాలి.

బ్రహ్మసమాజం, ఆర్యసమాజం, దివ్యజ్ఞాన సమాజాలలాటివి ఎన్నో కృషిచేసినా, అధిక సంఖ్యాకులైన హిందువులు, ఇంకా ప్రాచీన సాంప్రదాయంలోనే వున్నారు. ఉపనిషత్తులు, అద్వైతం, గీత వారికి శిరోధార్యం. ఆ గ్రంథాలను ఆమోదిస్తూనే ఆధునిక వ్యాఖ్యానం చెప్పే సంస్కర్తలు కలిగించగల మార్పు విశేషం. అట్టి మార్పును కలిగించిన వారిలో ప్రథములు స్వామి వివేకానంద. రెండవవాడు బాలగంగాధర తిలక్.

# కాంగ్రెసు ఆవిర్భావం

1857 దేశ చరిత్రలోనే ఒక మలుపు. అంతవరకూ బ్రిటిష్ వారిది పైచేయి. భారత ప్రజ ఆత్మజ్ఞానం పొందని నిద్రాణమైన జాతి.

1857 తర్వాత పరిస్థితి మారి భారత జాతి మేల్కొనసాగింది. చరిత్ర నిర్మాణంలో క్రియాశీలపాత్ర వహించసాగింది. స్వాతంత్ర్యం పొందటానికి మరో 90 ఏండ్లు పట్టినమాట నిజమే. అయినా ఈ 90 ఏండ్ల చరిత్రలో భారత ప్రజల ఆందోళనలు, పోరాటాలు, ఆకాంక్షలు, చైతన్యమూ, ఐక్యత, అనైక్యత ఇవే నిర్ణాయక శక్తులు. అంతవరకూ కర్మగా ఉన్నది కర్త ఐంది.

1860లో భారత ప్రభుత్వం ఒక చట్టం చేసింది. బ్రిటన్ నుండి యంత్రాలు దిగుమతి చేసుకోరాదని. అంతకు ముందున్న నిషేధాన్ని ఈ చట్టం తొలగించింది. భారతదేశంలో ముడిసరుకు అపారంగా వుంది. కార్మికులు చౌకగా లభిస్తారు. బొంబాయి, అహమ్మదాబాద్, కలకత్తాలలో పరిశ్రమలు స్థాపించటం లాభకరమని బ్రిటిష్ పెట్టుబడిదారులు గుర్తించారు. అంతకుముందు భారతదేశంలో పరిశ్రమలు నిర్మించటం వారికి నష్టం. ఇప్పుడు లాభకరంగా తయారైంది.

ఈ మార్పు ఫలితంగా భారతదేశంలో మొట్టమొదట యంత్రాలు యేర్పడ్డాయి. ప్రారంభంలో ఈ ఫ్యాక్టరీల యజమానులు అందరూ బ్రిటిష్ వారే. కాని అతి త్వరలో గుజరాత్, సింధు, బొంబాయి వర్తకులు రంగంలోకి ప్రవేశించారు.

బెంగాల్‌లో జనపనార పరిశ్రమ యేర్పడ్డది. ఇది అంతా బ్రిటిష్ పెట్టుబడిదారుల చేతులలో ఉంది. అహమ్మదాబాద్, బొంబాయిలలో జౌళి మిల్లులు యేర్పడ్డాయి. ఇవి ఎక్కువగా భారతీయులవి.

తేయాకు, నీలిమందు, రబ్బరు, కాఫీతోటల పెంపకానికై బ్రిటిష్ పెట్టుబడిదారులు పెద్దఎత్తున భారతదేశం వలస వచ్చాడు. ఈ తోటలలో కార్మికుల వేతనాలు అతి స్వల్పం. పనిగంటలు హెచ్చు. దోపిడీకి అంతు లేదు. అస్సాం, నీలగిరివంటి మారుమూల ప్రాంతాలలో ఇవి ఉన్నందున బ్రిటిష్ పెట్టుబడిదారుల దోపిడి నిరాఘాటంగా సాగిపోయింది. 1860లో తోట కార్మికుల పరిస్థితుల విచారణకై ఒక కమీషన్ నియామకం జరిగింది. కార్మికులను యజమానులు ఎంత దోపిడి చేస్తున్నదీ ఆ కమీషన్ నివేదిక వర్ణించింది.

## పరిశ్రమల ప్రారంభం

అంతకుముందు పారిశ్రామిక నగరాలుగా పేరుపడిన ఢాకా, ముర్షీదాబాద్, సూరత్ నగరాలు, చేతి పరిశ్రమలు ధ్వంసం కావడంతో నిర్మానుష్యం కాసాగాయి.

1 లక్ష 50 వేల జనాభాగల ఢాకానగర జనాభా 1840లో నలభై వేలకు పడిపోయింది. ఢాకానుండి విదేశాలకు కోటి రూపాయల విలువైన సరుకులు ఎగుమతి అయ్యేవి. ఇది 1787కు 30 లక్షలై, 1867 కల్లా మొత్తం పడిపోయింది.

ఈ జనాభా అంతా గ్రామసీమలకు చేరారు. ఇంతమందిని పోషించ గల స్తోమత వ్యవసాయానికి లేదు. కరువుకాటకాలు, బ్రిటిష్ పరిపాలనలో శాశ్వత సంఘటనగా మారిపోయాయి. దేశంలో ఏదో ఒకమూల ఎప్పుడూ కరువే. 19వ శతాబ్దం మొదటి అర్ధభాగంలో యేడుసార్లు కరువులువచ్చి 10 లక్షలమంది మరణించారు. 19వ శతాబ్దం రెండో అర్ధభాగంలో 24 సార్లు కాటకాలు యేర్పడ్డాయి. 20 లక్షల మంది చనిపోయారు.

పేద ప్రజలనుండి పట్టణాలలోని ధనికవర్గాల వరకు అందరినీ బ్రిటిషు సామ్రాజ్యవాదుల దోపిడీ, వేధించసాగింది. చదువుకొన్న మధ్య తరగతి వారికి తెల్లవారితోపాటు సమాన వేతనాలు లేవు. కొన్ని ఉద్యోగాలు బ్రిటిష్ వారికే పరిమితం. కలకత్తా, బొంబాయిలలో కొన్ని హోటళ్ళు విందులు, క్లబ్బులు తెల్లవారికే పరిమితం. భారతదేశంలోనే భారతీయులు అస్పృశ్యులైనారు.

ఈ జాతీయ అవమానం అన్నివర్గాల వారిని అంకుశాలతో పొడిచి నట్లయింది.

1857-1885 సంవత్సరాల మధ్య అనేకమంది గవర్నర్ జనరల్సు వచ్చారు. చట్టాలు చేశారు పరిపాలించారు. వెళ్ళిపోయారు. చరిత్రలో వారినీ గురించి తెలుసుకోవలసిందిగాని, జ్ఞాపకం ఉంచుకోవలసింది గానీ లేదు.

1877లో దేశంలో ఘోరమైన కాటకం వచ్చింది. అదే సంవత్సరం లండన్‌లో విక్టోరియారాణి దర్బార్ లక్షల ఖర్చుతో జరిగింది. భారత ప్రభ్వీణి అను బిరుదు ఆమె దరించింది. ఇందుకైన ఖర్చు అంతా భారత ప్రభుత్వమే భరించింది.

రెండవ ఆఫ్ఘన్ యుద్ధం ఆ సంవత్సరంలో జరిగింది. ఆఫ్ఘన్ యుద్ధం ఆవసరం ఏమొచ్చింది?

యూరపియన్ రాజకీయాలలో జార్, బ్రిటన్ ప్రత్యర్థి. భారత దేశాన్ని బ్రిటిషు వారెందుకు జయించాలి? మనం మాత్రం ఎందుకు ప్రవేశించరాదు అని జారిస్టు పాలకులు కలలుగనేవారు. వారలా కలలుగంటున్నారని బ్రిటిషు పాలకులు భయపడేవారు. అందుకు నిరోధకచర్యగా ఆఫ్ఘనిస్తాన్‌లో తమకు అనుకూలమైన ప్రభుత్వాన్ని యేర్పరచటానికి ఆఫ్ఘన్ యుద్ధాలు జరిగాయి. సామ్రాజ్య విస్తరణకై జరిగిన ఈ యుద్ధాల ఖర్చులన్నీ భారత ప్రజలే భరించవలసి వచ్చింది.

## హ్యూం : డఫ్రిన్

ఈ పరిస్థితులను విలియం వెదర్ బరన్ ఇలా వర్ణించాడు:

"ఈ కారణాలన్నిటి వలన భారతదేశం ఒక అగ్ని పర్వతంగా ఉంది. సమీప భవిష్యత్తులో విప్లవం రావచ్చు. ఈ పరిస్థితులలో సర్ అక్టేవియన్ హ్యూం జోక్యం కలిగించుకున్నాడు."

దేశంలోని రాజకీయవేత్తలను, మేధావులను, అప్పుడప్పుడు సమావేశం జరుపుతూ, పరిపాలనా సంబంధమయిన సలహాలు వారినుండి తీసుకుంటూ వుంటే మంచిదని హ్యూం సూచించాడు. అలాకాక శాశ్వత

సంస్థలను యేర్పరిస్తేనే మంచిదని గవర్నర్ జనరల్ డఫ్రిన్ అభిప్రాయ పడ్డాడు. డఫ్రిన్ అభిప్రాయమే నెగ్గింది.

ఈ వాతావరణంలో 1885లో జాతీయ కాంగ్రెసు ఏర్పడ్డది. ఒక బ్రిటిషు అధికారి హ్యూం, నాటి గవర్నర్ జనరల్ డఫ్రిన్‌ల ప్రోత్సాహంతో ఇది ఏర్పడ్డది.

"ఈ విషయంలో తన ప్రమేయం ఉన్నట్లు తాను భారతదేశంలో గవర్నర్ జనరల్‌గా ఉన్నంతవరకు బైటికి పొక్కనీయ వద్దని డఫ్రిన్ కోరాడు." (ఉమేష్‌చంద్ర బెనర్జీ 1895)

జాతీయ కాంగ్రెసు మొదటి మహాసభ అధ్యక్షులు ఉమేష్‌చంద్ర బెనర్జి, కార్యదర్శి హ్యూం.

కాంగ్రెసు నాలుగో మహాసభకు మరొక బ్రిటిషు వ్యక్తి వెడర్ బరన్ అధ్యక్షత వహించారు. హ్యూం చాలా కాలం కార్యదర్శిగా ఉన్నారు.

ఈ ఘటనను అవకాశంగా తీసుకుని భారత రాజకీయ పరిణామాల పైన రెండు రకాల పొరపాటు అవగాహనలు ఏర్పడ్డాయి.

కాంగ్రెసు సంస్థకు ప్రోత్సాహమివ్వడం ద్వారా బ్రిటిషు వారు తమ ఔదార్యాన్ని నిరూపించుకున్నారని సామ్రాజ్యవాద స్తోత్ర పాఠకులు చెప్పేమాట.

భారతదేశాన్ని శాశ్వతంగా ఎలాగూ మన చేతిలో ఉంచుకోలేము. ఎప్పటికైనా ఈ వలస దేశానికి స్వాతంత్ర్యం ఇవ్వక తప్పదు. ఇది గుర్తించి ఆ పరిణామానికి దోహదకారిగా ఒక సంస్థను 1875లోనే వారు ఏర్పరచారని, యం.యన్. రాయ్ తన డీకాలనైజేషన్ సిద్ధాంతానికి పునాదిగా చేసిన వాదం.

మరొక అంచనా వుంది. కాంగ్రెసు పుట్టుక బ్రిటిషు వారి ఆశీర్వచనంలో జరిగింది. కనుక మితవాద రాజీ ధోరణులు, ఈ సంస్థ పుట్టుకతోనే రాసిపెట్టి వున్నాయి. సామ్రాజ్య వ్యతిరేక సంస్థగా దీనిని గుర్తించటమే సరికాదు. ఈ ఆలోచన ఫలితంగా 1920 తర్వాత గాంధీజీ నిర్వహించిన జాతీయోద్యమాల పాత్రను సరిగా అర్థం చేసుకోలేని బలహీనత వామపక్షాలలో ఏర్పడ్డది.

సరైన అవగాహన ఏది ?

హ్యూం, డఫ్రిన్, వెదర్ బరన్ లాంటి బ్రిటిష వారి ప్రోత్సాహం కాంగ్రెసు సంస్థ పుట్టుకకు ఒక కారణం కాదా? ఔను. భారత జాతీయోద్యమాన్ని మితవాద పంథాకు పరిమితం చేసేందుకే వారీ యత్నాలు చేయ లేదా? అవును. ఆదే వారి ఉద్దేశం.

ఐతే ఉద్దేశాలకు, ఫలితాలకు తరచు పొంతన వుండదు. ఇది గ్రహించటమే చరిత్ర గతితర్కాన్ని గ్రహించటం. పతనోన్ముఖమైన వర్గం ఏదో విధంగా తన ప్రయోజనాలను కాపాడుకోవటానికి ఆఖరుక్షణం వరకు ప్రయత్నాలు చేస్తూనే వుంటుంది. అది సహజం. అయితే అది నిర్ణాయక శక్తిగా వున్నదా? అంతకంటె బలీయమైన శక్తులు ఆ సంస్థలో ఉద్భవించలేదా? ఈ శక్తుల ప్రభావంవల్ల సంస్థ స్వభావమే మారిపోలేదా? అవి ఆలోచించాలి.

## ఉద్దేశాలు : ఫలితాలు

కాంగ్రెసు విషయంలోనూ ఇదే జరిగింది. కాంగ్రెసు సంస్థ తమ చెప్పుచేతల్లో ఉండేదికాదని 1905 కల్లా బ్రిటిష పాలకులు గుర్తించారు. భారతీయ పెట్టుబడిదారీ వర్గానికి తమకుగల వైరుధ్యం, భారతజాతికి తమ దోపిడీకిగల వైర్యుధం, తాము ఊహించినదానికంటే చాలా రోతైనదని గుర్తించారు. ఆనాటినుండి కాంగ్రెసు సంస్థను అణచివేయడానికి, చీలికలు కల్పించడానికి, కాంగ్రెసుకు పోటీగా ముస్లింలీగ్‌ను ప్రోత్సహించటానికి బ్రిటిష పాలకులు యత్నించారు.

మార్క్స్ ఒకచోట అన్నాడు :

"బూర్జువా వర్గం కార్మికవర్గాన్ని సృష్టించడం ద్వారా తన సమాధిని తానే తవ్వుకొంటుంది" అని.

తెలిసి తెలిసి ఏ వర్గమైనా తన సమాధిని తానే తవ్వుకుంటుందా? అలా జరగదుగదా. మరి పై మాటకు అర్థమేమిటి?

పెట్టుబడిదారి వర్గం ఏర్పడటంతో కార్మికవర్గమూ ఏర్పడుతుంది. పెట్టుబడిదారీ వర్గం, తన పరిశ్రమలు నడిపేందుకై కార్మిక వర్గాన్ని సృష్టించక గత్యంతరంలేదు. కాగా ఈ రెంటికీ వైరుధ్యమూ, శత్రు

త్వమూ ఏర్పడతాయి. ఇది అనివార్యమయిన చారిత్రక పరిణామ లక్షణం. చరిత్ర గమనంలో అంతర్గతమయిన గతితర్కం ఇది.

అలాగే బ్రిటిషు వారి ప్రోత్సాహంతో కాంగ్రెసు సంస్థ ఏర్పడిన చారిత్రక ఘటన కూడా గ్రహించాలి.

1885 నుండి 1900 వరకు మొదటి 15 సంవత్సరాలు కాంగ్రెస్ మితవాద సంస్థగా ఉంది. బ్రిటిషు వారికి విజ్ఞప్తులు పంపటం మాత్రమే ఆ సంస్థ పని.

1890లో కాంగ్రెసుకు అధ్యక్షత వహించిన రమేశ్‌చంద్రదత్త తన పుస్తకంలో యిలా వ్రాశాడు :

"ఆకస్మిక మార్పులు, విప్లవాలు కావాలని భారతీయులు కోరడం లేదు. వైస్రాయి కార్యవర్గంలో భారతీయులకు స్థానం వుండాలి. రాష్ట్రాలలోని లెజిస్లేటివ్ కౌన్సిళ్ళను విస్తరించాలి. రాష్ట్ర పరిపాలనలో తమకు భాగమున్నదని ప్రతి జిల్లా భావించాలి" (బ్రిటిషు పరిపాలన తొలి దశలో భారతదేశం-1901).

ఈ ఆశలు నెరవేరలేదు. బ్రిటిషువారు తమకుతామై ఔదార్యంతో యేవో సౌకర్యాలు కలిగిస్తారనే భ్రమలు బద్దలయినాయి.

ప్రభుత్వోద్యోగులెవరూ కాంగ్రెసు మహాసభలకు హాజరుకారాదని 1894లో ప్రభుత్వం ఒక సర్క్యులరు జారీ చేసింది. పై అధికారి మాట కాదని కాంగ్రెసు మహాసభకు హాజరైన ఒక ఉద్యోగి 20 వేల జామీను చెల్లించవలసి వచ్చింది. (1887 అనీబిసెంటు వ్రాసిన గ్రంథం- భారత దేశం యెలా స్వాతంత్ర్యం సంపాదించింది?)

1900లో నాటి వైస్రాయి కర్జన్, సెక్రటరీ ఆఫ్ స్టేటుకు ఒక లేఖలో ఇలా వ్రాశాడు :

"కాంగ్రెసు కూలిపోయే స్థితిలో వుంది. నేను భారతదేశం నుండి వెళ్ళిపోయేలోగా ఈ సంస్థ ఊరూ పేరూ లేకుండా నశించేటట్లు చేయాలనేది నా ఆశయాలలో ఒకటి."

పదిహేనేండ్ల క్రితం కాంగ్రెసును ఆశీర్వదించింది నాటి వైస్రాయి డఫ్రిన్. పదిహేనేండ్ల తర్వాత ఆ సంస్థ సర్వనాశనాన్ని ఆకాంక్షించింది, మరొక వైస్రాయి కర్జన్.

# బాలగంగాధర తిలక్

1900 కల్లా కాంగ్రెసులో నూతన నాయకత్వం తలఎత్తింది. మహా రాష్ట్రలో బాలగంగాధర తిలక్, బెంగాల్‌లో బిపిన్ చంద్రపాల్, పంజా బులో లాలాలజపతిరాయ్, బాల్, పాల్, లాల్ మూర్తిత్రయంగా సుప్ర సిద్ధులయినారు.

జాతీయవాదులము అని వీరు మొట్టమొదటగా తమ్ము తాము పిలుచుకున్నారు. అంతవరకూ కాంగ్రెసుకు అధ్యక్షులయిన వారెవ్వరూ ఈ పేరు వాడుకోలేదు.

పై ముగ్గురిలో బాలగంగాధరతిలక్ సుప్రసిద్ధుడు; మహా పండి తుడు. భారతజాతి ప్రాచీన ఔన్నత్యాన్ని గురించి విస్తారమైన అభిమానం గలవాడు. హిందూ మత ఆచారాలయిన వినాయక పూజవంటి వాటిని పెద్ద ఎత్తున మహారాష్ట్రలో జరపడం ద్వారా, జాతీయ చైతన్యాన్ని రగు ల్కొల్పినవాడు.

తిలక్ అనుసరించిన పద్ధతి అప్పటికి సత్ఫలితాల నిచ్చినా మత విశ్వాసాల పునరుద్ధరణకు ప్రాతిపదిక కల్పించింది. ఆ తర్వాత కాలంలో మత దురభిమానాన్ని పెంచింది.

1890లో బ్రిటిషు ప్రభుత్వం ఒక చట్టం చేసింది. వివాహానికి ముందు భారతీయ కన్యలకు ఒక నిర్ణీత వయస్సు ఉండాలి అని ఈ బిల్లు విధిస్తుంది. బాల్యవివాహాలను అరికట్టడం ఈ బిల్లు ఉద్దేశ్యం. మహాదేవ గోవింద రనడే వంటి సంస్కర్తలీ బిల్లును బలపరిచారు. తిలక్ వ్యతిరేకిం చాడు, హిందూమత వ్యవహారాలలో బ్రిటిషు ప్రభుత్వం జోక్యం కూడదు అనే పేరుతో—

తిలక్ బోధనలలో మరో విశేషం వుంది. కేవలం పిటీషన్లతో బ్రిటిషు ప్రభుత్వం స్వరాజ్యం ఇవ్వదు. కార్యాచరణ అవసరం, త్యాగం అవసరం. అందుకు భారతీయులు సిద్ధం కావాలి.

1905లో జపాన్‌కు, జారిస్టు రష్యాకు జరిగిన యుద్ధంలో రష్యా ఓడిపోయింది. చిన్నదేశం, ప్రాచ్య దేశం ఐన జపాన్ గెలిచింది. ఈ ఘటన భారతీయులను ఎంతగానో ఉత్సాహపరిచింది.

# బెంగాల్ విభజన

1905లోనే కర్జన్ బెంగాల్‌ను విభజించాడు. అతివాద రాజకీయాలకు బెంగాల్ అప్పటికే కేంద్రం; రాష్ట్రాన్ని రెండుగా చేయటం ద్వారా, ఈ ఉద్యమాన్ని దెబ్బకొట్టవచ్చునని కర్జన్ పథకం. హిందూ ముస్లిం విభేదాల ప్రాతిపదికగా రెండు రాష్ట్రాలు యేర్పరచాలనే పన్నాగం కూడా వుంది.

ఈ పథకానికి వ్యతిరేకంగా బెంగాల్ ప్రజ గొప్ప ఆందోళన ప్రారంభించింది. వందేమాతరం ఉద్యమం ప్రారంభమైంది. స్వదేశీ చైతన్యం ఆవిర్భవించింది. మహోపన్యాసకుడైన బిపిన్ చంద్రపాల్ యావద్భారతాన్ని పర్యటించాడు. ఆంధ్రప్రదేశ్‌లో పాల్ ఉపన్యాసాలు గొప్ప ప్రభావాన్ని కలిగించాయి.

ప్రజా ఉద్యమాల ఫలితంగా 1911లో బెంగాల్ విభజన రద్దయింది. ప్రజోద్యమం విజయం సాధించింది.

1906లో కలకత్తా కాంగ్రెసు జరిగింది. దాదాబాయి నౌరోజీ అధ్యక్షత వహించారు.

స్వరాజ్యం కాంగ్రెసు లక్ష్యమని మహాసభ ప్రకటించింది. స్వదేశ వస్తువుల ప్రోత్సాహం ఉద్యమరూపం ధరించింది.

1907లో సూరత్ కాంగ్రెసులో అతివాదులకు, మితవాదులకు ఘర్షణ తీవ్రరూపంలో సాగింది. అప్పటికి మితవాదులదే పైచేయి అయింది. మితవాదుల నాయకుడు గోఖ్లే, అతివాదుల నాయకుడు తిలక్.

ఈలోగా బ్రిటిషు ప్రభుత్వం నిర్బంధకాండను తీవ్రం చేసింది.

1907లో రాజద్రోహ సమావేశాల చట్టం 1910లో ప్రెస్ అణచివేత చట్టం జారీ అయినాయి. 1908లో తిలక్‌ను రాజద్రోహ నేరం క్రింద బంధించి ఆరేండ్లు మాండలే జైలులో నిర్బంధించారు. మాండలే జైలులో వుండగానే కార్యాచరణను బోధించే గీతా రహస్యాన్ని తిలక్ రచించారు. ఈ గ్రంథం భారతీయులపై కలిగించిన ప్రభావం అపారం.

1908లో తిలక్ అరెస్టు అయినప్పుడు బొంబాయి కార్మికవర్గం మొట్టమొదటిసారిగా నిరసన సమ్మె జరిపింది. భారత కార్మికవర్గ రాజ

కీయ కార్యాచరణకు ఇది నాంది. ఈ సమ్మె భవిష్యత్ పరిణామాలకు శుభ సూచన అని, ఆనాడే లెనిన్ ప్రస్తుతించాడు.

1906-1909 సంవత్సరాల మధ్య, వ్యక్తిగత దౌర్జన్య కార్యకలాపాలు బెంగాల్లో హెచ్చుగా సాగాయి. ఒక్క బెంగాల్‌లోనే 550 రాజకీయ కేసులు నడిచి, కార్యకర్తలు శిక్షలకు గురయ్యారు.

ఈ నిర్బంధ విధానాన్ని ఒకవైపున కొనసాగిస్తూ, బ్రిటిషు ప్రభుత్వం మింటో-మార్లే సంస్కరణలను 1910లో ప్రవేశపెట్టింది.

గవర్నరుకు సలహాదారుగా ఉండే కౌన్సిళ్ళల్లో భారతీయ సభ్యుల సంఖ్యను పెంచారు. ఇవి సలహా సంఘాలు మాత్రమే. కార్యనిర్వాహక అధికారాలు లేవు. కాంగ్రెసులోని మితవాదులు ఈ సంస్కరణలతో తృప్తి పడ్డారు. ప్రభుత్వంతో సహకరించారు.

కాంగ్రెసు సంస్థలో అతివాదుల ప్రాబల్యం హెచ్చింది. 1916లో లక్నో కాంగ్రెసులో అనీబిసెంటు నాయకత్వాన అతివాదులు కాంగ్రెసులో పైచేయి సంపాదించారు. అప్పటికి అనీబిసెంటు అతివాదిగా వ్యవహరించినా 1920 కల్లా ఆమె గాంధీజీతో విభేదించి కాంగ్రెసు నుండి నిష్క్రమించారు. మితవాదులయిన శ్రీనివాసశాస్త్రి కుంజ్రూ తదితరులు 1918లో కాంగ్రెసునుండి నిష్క్రమించి లిబరల్ ఫెడరేషన్ ఏర్పరచారు.

గోఖలే 1914లో మరణించారు. తిలక్ 1920లో మరణించాడు. 1920 నుండి కాంగ్రెస్ రాజకీయాలలో గాంధీ యుగం ప్రారంభమైంది

# బ్రిటిష్ తంత్రం

హిందూ-ముస్లిం సమస్య లోతుపాతులను గ్రహించనిదే భారతదేశ చరిత్ర గ్రహించలేము. స్వాతంత్ర్య సంపాదనా కాలంలోనూ, ఆ తర్వాత ఈనాటివరకూ దేశ భవిష్యత్తుకు ఇదొక కీలక సమస్య.

భారతదేశ చరిత్రను నిర్ణయిస్తూ వచ్చింది ఉత్తర హిందూదేశ రాజకీయాలు. ఢిల్లీలో యెవరు రాజ్యం చేస్తే యావద్భారతదేశంలో వారే రాజ్యం చేస్తారనే మాట గత చరిత్ర అంతా రుజువు చేస్తూనే వచ్చింది.

క్రీ॥ శ॥ 700లో మొదట మహమ్మదీయులు గుజరాత్‌లో కాలు పెట్టారు. క్రీ॥శ॥ 1200లో ఢిల్లీలో మహమ్మదీయ రాజ్యం ఏర్పడ్డది.

మహమ్మదీయులకు పూర్వం భారతదేశానికి అనేక తెగలు వచ్చాయి. ర్యుల సంగతి వదిలివేసినా, శక, యవన, హూణ తదితర తెగలవారు చ్చారు. వీరంతా కాలక్రమేణా హిందూమతంలో లీనమయిపోయినారు. హమ్మదీయులు మాత్రం అలా కాలేదు. పైగా హిందువులనుండి అనేక ందిని తమ మతంలోకి చేర్చుకున్నారు.

ఇందుకు రెండు కారణాలున్నాయి.

క్రీ॥శ॥ 1000 నాటికి భారత సమాజంలో కులవ్యవస్థ దృఢపడ్డది.. గ్రవర్ణాధిక్యత వెర్రితలలు వేయసాగింది. కొత్త తెగలవారిని, జాతుల రిని హిందూమతంలో చేర్చుకుంటే, కులం అపవిత్రమైపోతుందనే సంకు త ధోరణి యేర్పడ్డది. వ్యవసాయ నాగరికత, పని విభజన, రాచరిక వ్యవస్థ ఫలితంగా ఏర్పడిన భూస్వామ్య నిరంకుశ వ్యవస్థ హిందూ సమా జాన్ని సంకుచితపరచింది.

క్రీస్తుశకం మొదట్లో బౌద్ధ, జైన మతాల ప్రభావంవలన, హిందూ మతంలో ఉదారభావం వ్యాపించింది. బౌద్ధంతో పోటీపడి తమ మతాన్ని పెంపుచేసుకోవాలనే ధోరణి హిందువులలో వుండేది.

రాజపుత్రులు, అభీరులు, ప్రతీహారులు, చందేలారాజులు, పాలవంశస్థులు, పెక్కుమంది ఈ విధంగా మతాంతీకరణ చెందిన పరాయి తెగలవారే. తమ పునాది ఏమిటో తమకే తెలియనంతగా వీరు హిందూమతంలో లీనమైపోయారు.

## ముస్లింల రాక

ముస్లింలు అలాకాదు. భారతదేశం రాకముందే వీరికి ఒక నిర్దిష్ట మతం, ప్రవక్త, మత గ్రంథం, ఆచార వ్యవహారాలున్నాయి. ఎక్కడికి వెళ్ళినా తమ మతాన్ని విస్తరింపచేసేసి తద్వారా రాజ్యాన్ని సంపాదించా అనే ఆకాంక్ష వుంది. తమలో తాము విభేదాలను పాటించని ముస్లింలు హిందూ మతంలో లీనంకాలేదు సరికదా, హిందూ సమాజం నుండి అనేక కులాలవారిని తమలోకి ఆకర్షించగలిగారు. మతం వేరయినా ముస్లింలు భారతదేశంలో స్థిరపడ్డారు. వారి మాతృదేశమూ ఇదే.

ఈ సమస్య ఎలా పరిష్కారం కావాలి? నిరంతర సంఘర్షణా లేక మత సామరస్యమా?

ఇంకా వెనక్కు వెళ్ళితే, ఆర్య, ద్రావిడ సమస్య యిలాంటిదే.ఒక్క తమిళదేశంలో మినహా, ప్రత్యేకంగా ఇది ద్రావిడ ఆచారం, ఇది ఆర్య ఆచారం అని చెప్పగలిగిన స్థితి భారతదేశంలో ఎక్కడాలేదు. వేల సంవత్సరాల పరిణామంలో రెండు సంస్కృతులూ పూర్తిగా లీనమైనాయి. ఉత్తరాదిన ముస్లిం సమస్య ప్రధానం కావడంతో ఆర్య, ద్రావిడ సమస్య అక్కడ లేదు. కాని తమిళదేశంలో ఉంది. ఆ సమస్యను ఆధారం చేసుకుని వేర్పాటువాదము, ధోరణులు పెరగటం ఇటీవల కాలంలో చూశాం కూడా.

హిందూ ముస్లిం సమస్యకు ఒక పరిష్కారం మత సామరస్యం, సహనం.

ప్రాచీన చక్రవర్తులలో అక్బర్ ఈ వాస్తవాన్ని గుర్తించినవాడు. రెండు మతాలను కలిపి కొత్త మతాన్ని ఏర్పరచాలనే ప్రయత్నం చేశాడు. అది నెరవేరలేదు.

మతాల సృష్టి రాజుల ప్రోత్సాహంతో సాధ్యంకాదు. సమాజం, రాజ్యమూ, ప్రభుత్వమూ మతసామరస్య ప్రాతిపదికపైన, లౌకిక ప్రజా స్వామిక ప్రాతిపదికపైన నడిస్తే అదే చాలు.

ఆంగ్లేయులు మనదేశాన్ని జయించగలగటానికి ఒక ముఖ్యకారణం. హిందూ, ముస్లిం విభేదాలను వారు తెలివితేటలుగా వినియోగించుకుని, ఒకరిపై ఒకరిని పురిగొల్పి వీలైనంతకాలం అందరిపైన పెత్తనం చేయ గలగటం.

బెంగాల్లో, హైదరాబాదులో, కర్ణాటకాలలో, ఢిల్లీలో దాదాపు ప్రతి చోటా ఆంగ్లేయులు ముస్లిం నవాబులతోనే పోరాడవలసి వచ్చింది. లేక వ్యవహరించవలసి వచ్చింది.

కనుకనే కంపెనీవారు మొదట్లో హిందువులను ప్రోత్సహించారు.

## హిందూ జమీందార్లు

ఈస్టు ఇండియా కంపెనీలో ఉద్యోగులందరూ హిందువులే.కారన్ వాలీస్ బెంగాల్లో పర్మినెంటు సెటిల్మెంటు ఏర్పరచి జమీందార్లను ఏర్పర చినప్పుడు నూటికి 90 మంది జమీందార్లు హిందువులు. అందులోనూ బ్రాహ్మణులు హెచ్చు. ఏమంటే కంపెనీ గుమాస్తాలుగా, దుబాసీలుగా, ఉద్యోగులుగా, బ్రిటిషువారి ప్రాపకాన్ని మొదట సంపాదించింది వీరే. బర్ద్వాన్, కాశీ, మాంఘీర్ తదితర బీహార్, ఉత్తరప్రదేశ్‌లోని జమీందార్లు మొన్న మొన్నటివరకు బ్రాహ్మణులు, సంస్కృత భాషను ప్రత్యేకశ్రద్ధతో ప్రోత్సహించారు.

1857 ప్రథమ సంగ్రామంలో హెచ్చు నష్టపోయింది మహారా ష్ట్రీలు, మహమ్మదీయులు. అయోధ్య నవాబులు చాలాకాలంవరకు ప్రాచీన ముస్లిం రాజ్యాధిపతుల ఘనతకు చిహ్నంగా వుండేవారు. 1857 తిరుగు బాటు తర్వాత అయోధ్య నవాబుల వంశం రద్దయింది. నామమాత్రంగా ఉన్న మొగల్ పాదుషా బహదూర్‌షాను ప్రవాసం పంపారు.

హిందూ ప్రజ అధిక సంఖ్యలో పాశ్చాత్య నాగరికతపట్ల సుముఖ త్వాన్ని ప్రదర్శించారు. అందుకు విరుద్ధంగా ముస్లింలు ఆంగ్ల భాషపట్ల వైముఖ్యాన్ని ప్రదర్శించసాగారు.

రాజారాం మోహనరాయ్–భారతీయ పునరుజ్జీవనానికి మూల పురుషుడు. ఈ పునరుజ్జీవన ప్రభావం ముస్లింలలో అప్పటికి పడలేదు.

ఈ మార్పును కొంతవరకైనా ముస్లింలలో కలిగించినవాడు సర్ సయ్యద్ అహ్మద్‌ఖాన్.

ఆంగ్ల విద్యను అభ్యసించి ఉద్యోగాలలో ప్రవేశిస్తేగాని ముస్లింలకు భవిష్యత్తు లేదని సయ్యద్ అహ్మద్ గుర్తించాడు.

1857 తిరుగుబాటు కాలంలో అతడు బ్రిటిషువారికి సాయపడ్డాడు. ఇతని తండ్రి మొగల్ ఆస్థానంలో పెద్ద ఉద్యోగి. బ్రిటిషువారి సహకారంతో ఆంగ్ల విద్యను అభ్యసించి పురోగమనం పొందవలసిందే తప్ప బ్రిటిష్‌వారి ముస్లిం సామ్రాజ్యాన్ని నాశనం చేసిన శత్రువులు, పాత కక్షలతో జీవిస్తే ప్రయోజనం లేదు అని గుర్తించిన ముస్లిం, ఉన్నత తరగతి మితవాద వర్గానికి సయ్యద్ అహ్మద్ ప్రతినిధి.

## సయ్యద్ అహ్మద్

సర్ సయ్యద్ అహ్మద్ మత ఛాందసం గల వ్యక్తికాదు. భారతదేశమే ముస్లింల మాతృదేశమని, టర్కీ, మక్కాల వైపు ముస్లింలు సంస్కృతీ వారసత్వానికి అర్రులు చాచకూడదని అతని వాదన. ఐతే, "భారతదేశంలో హిందువులు, ముస్లింలు అను ప్రజలు ఇద్దరూ వున్నారు. వీరిద్దరూ రెండు నేత్రాలు." వీరిలో హిందువులు మేల్కొన్నారు, ముందుకు సాగుతున్నారు. ముస్లింలు కూడా మేల్కొనాలి. బ్రిటిషువారి సహకారంతో ఇది జరగాలి. హిందువులు ప్రారంభించిన కాంగ్రెస్‌తో ఎట్టి సంబంధమూ వుండరాదు.

ఈ విధంగా రెండు జాతుల సిద్ధాంతానికి సయ్యద్ అహ్మద్ పునాది వేశాడు. బ్రిటిషువారు ఇతనిని ప్రోత్సహించారు. 1875లో ఆలీఘర్‌లో మొదట ముస్లిం కళాశాల ఏర్పడ్డది. క్రమేణా ఇది ఒక విశ్వవిద్యాలయంగా ఏర్పడ్డది.

1885లో ఏర్పడిన భారత జాతీయ కాంగ్రెసును ఇంగ్లీషువారు ప్రోత్సహించి, ఆశీర్వదించినట్లే ఆలీఘర్ విశ్వవిద్యాలయాన్ని ప్రోత్సహించారు. 1814లో సర్ విలియం హంటర్ అను ఆంగ్లేయుడు ఒక పుస్త

కాన్సి వ్రాశాడు. "భారతీయ ముస్లింలపట్ల సానుభూతి ప్రదర్శించాలి. వారిలో ఉన్నత వర్గాలవారు రాను రాను బ్రిటిషువారికి విశ్వాసపాత్రంగా ఉండగలరు" అని.

ముస్లింలలో మరొక ఉద్యమం కూడా ప్రారంభమైంది. అది ఖిలాఫత్ ఉద్యమం.

ఖలీఫా ముస్లింల మత సంస్థ. ఇది టర్కీలో వుంది. మొదటి ప్రపంచ యుద్ధంలో టర్కీ జర్మనీవైపు చేరింది. బ్రిటన్ ఎదిరి పక్షంలో వుంది. యుద్ధానంతరం జర్మనీ ఓడిపోవటంతో టర్కీలోని ఖలీఫా అంతమైంది. ముస్లింల మత సంస్థకు ఆంగ్లేయులు అన్యాయం చేసినట్లు భారత దేశంలోని ముస్లింలు భావించసాగారు. యుద్ధానంతరం టర్కీలో కమల్ పాషా అధికారంలోకి వచ్చి, టర్కీని ఆధునిక మార్గంలో ప్రవేశపెట్టారు. ఖలీఫాను, సామ్రాజ్యవాదులను ఇద్దరినీ పాషా వ్యతిరేకించాడు. మతాతీత రాజ్య స్థాపనకు కృషి చేశాడు.

కాని ఆశ్చర్యమేమంటే భారతదేశంలోని ముస్లింలలో కొందరు ఖలీఫా సంరక్షణ పేరుతో బ్రిటిషు వ్యతిరేకత ప్రదర్శించారు.

వీరికి నాయకుడు మౌలానా మహమ్మదలి.

## ఖిలాఫత్ ఉద్యమం

ఇతడు మొదట అలీఘర్ విద్యాలయంలో తరిఫీదు పొంది, బ్రిటిష్ వారిపట్ల భక్తి ప్రపత్తులను పెంపొందించుకున్నవాడే. కాని మతాభిమానం హెచ్చు.

1911లో కర్జన్ బెంగాల్ విభజనను రద్దుచేయడంతో మహమ్మదలీ దిగ్భ్రాంతి చెందాడు. ముస్లింలకు యిచ్చిన వాగ్దానాన్ని బ్రిటిషు వారు భగ్నం చేశారని, భవిష్యత్తులో ఎప్పటికైనా వీరు హిందువులకే రాజ్యాధికారం అప్పగిస్తారని భయపడ్డాడు. 1914 ప్రపంచయుద్ధం ప్రారంభం కాగానే టర్కీకి అనుకూలంగా, బ్రిటన్‌కు వ్యతిరేకంగా తన పత్రిక "కామ్రేడ్"లో సుదీర్ఘ వ్యాసం వ్రాశాడు.

ఇంగ్లీషువారు ఆ పత్రికను మూసివేశారు. మహమ్మదలీని, అతని సోదరుడు షౌకతలీని యుద్ధం ముగిసేంతవరకూ నిర్బంధించారు. 1921లో కాకినాడ కాంగ్రెసుకు మహమ్మదలీ అధ్యక్షత వహించాడు. బ్రిటిష్ ప్రభుత్వంతో పోరాడేందుకు గాంధీజీతో చేతులు కలిపాడు.

ఖిలాఫత్ ఉద్యమం ప్రధానంగా ప్యూడల్ మత అవశేషాల రక్షణ కుద్దేశించిన ఉద్యమం. ఏ ఖలీఫా కొరకు వీరు పోరాడుకున్నారో దానిని టర్కీ ప్రజలే నిరాకరించారు. వారికి లేని మత భక్తి వీరికెందుకు ?

సయ్యద్ అహ్మద్, జిన్నాలాంటి ఆధునికులైన ముస్లిం నాయకులు ఖిలాఫత్ ఉద్యమంలో చేరలేదు. వారు దానిని వ్యతిరేకించారు. బ్రిటిషు వారిపట్ల విశ్వాసంతో వుంటే యుద్ధానంతర భారతదేశంలో ముస్లింల పరిస్థితి బాగుపడుతుందని వారి విశ్వాసం.

ఒకటి ప్రభు భక్తి, మరొకటి మత భక్తి. ఈ రెండూ కాక మరొక జాతీయవాద ధోరణికూడా ముస్లింలలో ప్రారంభమైంది. దీనికి మూల పురుషుడు మౌలానా అబుల్ కలాం ఆజాద్.

1912లో కలకత్తాలో ఆజాద్ అల్ హిలాల్ అను పత్రికను ప్రారంభించాడు. ముస్లిం మతానికి ఖురాన్ బోధనలకు ఆధునికమయిన వ్యాఖ్యానాలు చేశాడు. హిందూ సంస్కృతికి రామ్మోహనరాయ్ చేసిన సేవ, ముస్లిం సంస్కృతికి ఆజాద్ చేశాడు.

## మౌలానా ఆజాద్

అరబిక్, పర్షియన్ భాషలలో ఆజాద్ గొప్ప పండితుడు. కైరోలోని అల్ అజార్ విశ్వవిద్యాలయంలో విద్యాభ్యాసం చేసినవాడు. హేతువాదాన్ని స్వీకరించినవాడు. సయ్యద్ అహ్మద్ లాగా బ్రిటిష్ వారిపట్ల భక్తిగాని, మహ్మదలీలాగా మత ఛాందసంగాని ఈ రెండూ, భారతీయ ముస్లింలను ఉద్ధరించలేవని, జాతీయ కాంగ్రెసులో భాగస్వామ్యం పొంది హిందువులతో పాటు, బ్రిటిష్ వ్యతిరేక పోరాటాలలో ముస్లింలు కూడా ముందుకు సాగాలని బోధించిన సమైక్యతావాది.

ఆలీఘర్ విశ్వవిద్యాలయం బోధించిన మితవాదాన్ని ఆజాద్ వ్యతి

రేకించాడు. డాక్టర్ అన్సారీ, ఉమర్ సోభాని తదితర అనేకులైన జాతీయ వాద ముస్లిం నాయకులకు మార్గదర్శి అయినాడు. 1942, ఆగస్టు పోరాట సమయంలోనూ, 1947 స్వాతంత్ర్య సంపాదనా సమయంలోనూ కాంగ్రెసుకు అధ్యక్షులు. స్వతంత్ర భారత ప్రభుత్వంలో ప్రథమ విద్యామంత్రి.

## ముస్లింలీగ్ : మహ్మదాలి జిన్నా

మహ్మదాలి జిన్నా మరొక ముస్లిం నాయకుడు. అలీఘర్ విద్యా సంస్థ వారసుడు. 1914 వరకూ కాంగ్రెస్‌లో భాగస్వామి. యుద్ధ కాలంలో బ్రిటిషు ప్రభుత్వానికి అనుకూలంగా వున్నాడు. గాంధీజీకూడా యుద్ధకాలంలో బ్రిటన్‌కు అనుకూలుడే. యుద్ధంలో బ్రిటన్‌కు సాయపడితే యుద్ధానంతరం భారతదేశానికి అడిగిన సౌకర్యాలు బ్రిటిష్‌వారు కలిగిస్తారనే భ్రమలకు గాంధీజీ లోనైన కాలమది.

యుద్ధం ముగిసింది. స్వయంపాలన రాలేదు. పంజాబ్‌లో రౌలట్ చట్టం, జలియన్ వాలాబాగ్ హత్యాకాండ వచ్చాయి. గాంధీజీ సహాయ నిరాకరణోద్యమం ప్రారంభించాడు. ఖిలాఫత్ వుద్యమాన్ని బలపరిచాడు. మహమ్మదాలీ, షౌకతలీంతో ఆప్యాయత పెంచుకున్నాడు.

జిన్నాకు ఇదంతా ఇష్టంలేదు. రాజకీయాలతో మతాన్ని ముడి పెట్టరాదని జిన్నా వాదన. పోరాట కార్యక్రమానికి విముఖుడు. ఆ కారణంతో గాంధీజీతోనూ కాంగ్రెస్‌తోనూ విభేదించాడు. కాని ఆశ్చర్యమేమంటే ఏ మతాన్ని కూడదన్నాడో, ఆ మత ప్రాతిపదికపైననే రెండు జాతుల సిద్ధాంతాన్ని తర్వాత చేపట్టాడు.

ముస్లింలీగ్ 1906లోనే ఏర్పడ్డది. ఆగాఖాన్ దాని ప్రారంభకుడు. 1907లో ఆగాఖాన్ నాయకత్వాన ఒక ప్రతినిధివర్గం బ్రిటిష్ పాలకులను కలుసుకుని, ముస్లింలకు ప్రత్యేక నియోజక వర్గాలు కావలెనని కోరింది. అందుకు వారు అంగీకరించారు. హిందూ ముస్లిం విభేదాలకు ఇది నాంది. మింటో మార్లే సంస్కరణలలో ప్రత్యేక నియోజక వర్గాలు సమోదైనవి.

జిన్నా అప్పటికి ముస్లింలీగ్ నాయకుడు కాదు. 1921 ప్రాంతంలో జిన్నా ముస్లింలీగ్ నాయకుడైనాడు.

1906 నుండి ముస్లింల మైనారిటీ హక్కులను కాపాడుతూనే భారత జాతీయ పోరాటంలో వారిని భాగస్వాములుగా చేయాలనే యత్నం నిరంతరం జరుగుతూవచ్చింది. 1916 లక్నో కాంగ్రెసులో ఒక ఒప్పందం జరిగింది. 1928లో మరొక ఒప్పందం జరిగింది. వీటి ఫలితంగా ముస్లిముల్లో జాతీయవాద భావాలుగల వారు కాంగ్రెసులో చేరారు. కాని అధిక సంఖ్యాకులైన ముస్లింలు, పంజాబ్, సింధు, తూర్పు బెంగాల్‌లలో ముస్లింలీగ్‌నే ఆదరించసాగారు.

ముస్లింలీగ్ నాయకులు మొదటినుండి సాగించిన మత విద్వేష ప్రచారమూ, జాతిద్వయ సిద్ధాంతమూ యిందుకు కారణం.

జాతిద్వయ సిద్ధాంతానికి మూలపురుషుడు జిన్నాకాదు. మహ్మద్ ఇక్బాల్.

ఇక్బాల్ పంజాబీ ఉర్దూ కవి. సోవియట్ సోషలిస్టు విప్లవంతో ప్రభావితుడైనవాడు. కాని ఆశ్చర్యమేమంటే భారతదేశంలోని ముస్లింలు ప్రత్యేకజాతి అని, వారికి ప్రత్యేక రాజ్యం పాకిస్తాన్ అవసరమనీ ఒక నూతన సిద్ధాంతాన్ని ప్రతిపాదించినవాడు.

ఏ దుర్ముహూర్తాన ఈ సిద్ధాంతం తల ఎత్తిందో కాలక్రమేణా విష బీజం పెరిగింది. బ్రిటిషు పాలకులు దీనిని పెంచి పోషించారు.

1937లో కాంగ్రెసు మంత్రివర్గాలు పెక్కు రాష్ట్రాలల్లో ఏర్పడినప్పుడు ముస్లింలీగ్, జిన్నా ఆధ్వార్యాన శోకదినాన్ని పాటించింది. 1939లో రెండో ప్రపంచ యుద్ధం ప్రారంభం కాగానే కాంగ్రెసు మంత్రి వర్గాలు రాజీనామా ఇచ్చాయి. ముస్లింలీగ్ "విముక్తి దినాన్ని" జరిపింది.

ఏనాటికైనా కాంగ్రెసుకు బ్రిటిషువారు అధికారం ఇచ్చివేయడం ఖాయం. అందులో తమ వాటా కొరకు ముందునుంచే బేరం చేయాలనే ధోరణి ముస్లిం లీగ్ చేపట్టింది. ఈ యజ్ఞం 1930, 34, 42- అన్ని జాతీయోద్యమాలను వ్యతిరేకించింది.

1947లో దేశ స్వాతంత్ర్యం పొందే సమయానికి పాకిస్తాన్ ఏర్పాటుకు అంగీకరిస్తే తప్ప, భారతదేశానికి స్వాతంత్ర్యం ఇచ్చేదిలేదు అని బ్రిటిషువారు పేచీ పెట్టగల స్థితి ఏర్పడ్డది. పేచీ నెగ్గింది. పాకిస్తాన్ ఏర్పడ్డది. దేశ విభజన జరిగింది. హిందూ ముస్లిం సోదరుల రక్తం ప్రవాహంగా పారింది.

విభజించి పాలించు అనే బ్రిటిషువారి దుష్ట సిద్ధాంతానికి బలియై భారత జాతి చెల్లించిన మూల్యం యిది.

# 1920-47 స్వాతంత్ర్య పోరాటం

1920 నుండి భారత రాజకీయాలలో గాంధీయుగం ప్రారంభ మైంది. దక్షిణాఫ్రికాలో భారతీయుల హక్కులకై పోరాటం సాగించి గాంధీజీ పాక్షిక విజయాలు పొందారు. ఆ ప్రయోగాన్ని మరింత పెద్ద స్థాయిలో భారతదేశంలో అమలు జరపాలని స్వదేశం వచ్చారు.

1914-18 సంవత్సరాల మధ్య మొదటి ప్రపంచయుద్ధం సాగింది. యుద్ధంలో బ్రిటన్‌కు సాయపడరాదనేది తిలక్ వైఖరి. బ్రిటన్ చిక్కులను అవకాశంగా తీసుకుని గట్టిగా బేరమాడితే ఫలితం లభించవచ్చునని ఆయన భావం. 1918లో బ్రిటీషు వారిచ్చిన మాంటేగు చెమ్స్‌ఫర్డు సంస్కరణలను ఆమోదించి అమలు జరపవలెనని కాంగ్రెసులోని మిత వాదులు వాదించసాగారు.

పరిమిత ఓటింగ్ ప్రాతిపదికపై శాసన సభలు, వానికి ప్రాతినిధ్యం వహించే మంత్రిమండలులకు ఈ సంస్కరణంలో ఏర్పాటున్నది. మంత్రి మండలులకు గల అధికారాలు పరిమితం. గవర్నరుకే విశేషాధికారాలు న్నవి.

గాంధీజీ వైఖరి ఈ రెంటికంటె భిన్నమైనది. మాంటేగు చెమ్సుఫర్డు సంస్కరణలు నిరర్థకాలని గాంధీజీ త్రోసిపుచ్చారు. అయితే యుద్ధ కాలంలో బ్రిటన్‌కు సాయపడితే, యుద్ధానంతరం బ్రిటన్ భారతదేశానికి స్వరాజ్యం ఇవ్వవచ్చుననే ఆశ ఆయనకున్నది.

1919 నాటికి యుద్ధం ముగిసింది. జర్మనీ ఓడిపోయింది, బ్రిటన్ గెలిచింది. కాని భారతదేశానికి ఎట్టి సౌకర్యం కలిగించలేదు. పైపెచ్చు రౌలట్ చట్టాలను పంజాబులో ప్రయోగించింది.

యుద్ధానంతరం ప్రజా సంచలనాన్ని అరికట్టడానికి, ముందుగానే ప్రభుత్వం ప్రయోగించిన ఆయుధం ఇది. అనుమానితుడైన వ్యక్తినుండి పూచికత్తులు కోరవచ్చు. ఫలానా స్థలంలో మాత్రమే నివసించవలెనని నిషేధించవచ్చు. పోలీసుస్టేషను చుట్టూ తిప్పవచ్చు. నిర్బంధించవచ్చు.

ఈ పోలీసు రాజ్యానికి వ్యతిరేకంగా దేశమంతటా అసంతృప్తి బయలుదేరింది.

## జలియన్ వాలాబాగ్ దురంతాలు

1919 ఏప్రిల్ 13న అమృతసర్‌లోని జలియన్ వాలాభాగ్ మైదానంలో 20 వేలమంది ప్రజలతో సభజరుగుతుండగా డయ్యర్ సేనాని అకస్మాత్తుగా సేనలతోవచ్చి కాల్పులకు ఉత్తర్వులిచ్చాడు. దారుణమైన ఈ కాల్పులలో అక్కడికక్కడే 400మంది మరణించారు. 2 వేలమంది గాయపడ్డారు.

దాంతో ప్రజా ప్రతిఘటన ప్రారంభించవలెననే భావం కాంగ్రెసు నాయకత్వానికి కలిగింది.

1920లో గాంధీజీ సహాయ నిరాకరణోద్యమం ప్రారంభించాడు.

పాఠశాలలు, కోర్టులు, బ్రిటిషు వస్తువుల బహిష్కరణ, ప్రభుత్వ ఉద్యోగాలకు రాజీనామా, మద్యపాన నిషేధం, అస్పృశ్యతా నివారణ, హిందూ ముస్లిం సఖ్యత మొదలైన కార్యక్రమాలతో దేశమంతా పెద్ద ప్రచారం జరిగింది.

ప్రత్యక్షంగా శాసనోల్లంఘన కార్యక్రమం లేదు. కానీ ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శిస్తూ ఉపన్యాసాలు చేయడం వుంది. ప్రభుత్వ వ్యతిరేక ప్రచారం గ్రామ గ్రామాన జరిగింది.

దేశ వ్యాపితంగా సామ్రాజ్య వ్యతిరేక ప్రచారం జరిపిన మొదటి ఉద్యమం ఇది.

వేలాది యువకులను ప్రభుత్వం నిర్బంధించింది. ప్రభుత్వానికి ప్రజలకు తీవ్ర ఘర్షణ ఏర్పడ్డది.

1921 ఫిబ్రవరి 5న ఉత్తరప్రదేశ్‌లోని గోరఖ్‌పూర్ సమీపంలోని

చౌరీచౌరాలో ప్రజలు పోలీసుస్టేషనుపై దాడిచేసి నిప్పంటించటంతో 22 మంది పోలీసులు మంటల్లో మరణించారు.

సహాయ నిరాకరణోద్యమం అహింసా పద్ధతులలోనే సాగవలెనని గాంధీజీ షరతు. అందుకు ప్రజలు కట్టుబడి ఉండరని చౌరీచౌరా ఉదంతం తెలియజేసింది. దాంతో గాంధీజీ సహాయ నిరాకరణోద్యమాన్ని నిలుపు చేశారు. కాంగ్రెసు నాయకులలోనే ఇది తీవ్ర వాగ్వివాదాలకు, విభేదాలకు కారణమైంది.

ఏదో ఒకచోట ప్రజలు దౌర్జన్యానికి పాల్పడినంత మాత్రాన, మొత్తం ఉద్యమాన్ని ఎందుకు ఆపివేయాలనో కాంగ్రెసు నాయకులెవరికీ అర్థంకాలేదు. మితవాదులయిన సి.ఆర్.దాసు, మోతీలాల్ నెహ్రూ, అతి వాదులైన జవహర్‌లాల్ నెహ్రూ తదితరులు ఈ చర్యలను వ్యతిరేకించారు.

గాంధీజీ నిర్మాణ కార్యక్రమంపట్ల భక్తి విశ్వాసాలు గలిగిన పటేల్, రాజేంద్రబాబు, రాజాజీ లాంటివారు మాత్రమే ఈ చర్యను సమర్థించారు.

1922 నుండి కాంగ్రెసులో ఒక తగాదా ప్రారంభమయింది.

మాంటేగ్ చెమ్స్‌ఫర్డ్ సంస్కరణల ప్రాతిపదికపై జరిగే కేంద్ర శాసనసభ ఎన్నికలలో పాల్గొని ఆ వేదికపై నుండి కూడా కాంగ్రెసు సందేశాన్ని వినిపించాలని దాసు, మోతీలాల్ తదితరులు, అది కూడదు నిర్మాణ కార్యక్రమంపై మాత్రమే కేంద్రీకరించాలని పటేల్, రాజాజీ తదితరులు వాదించారు. చివరకు స్వరాజ్య పార్టీ పేరుతో కాంగ్రెసువాదులు కేంద్ర శాసనసభలో ప్రవేశించటానికి అనుమతివ్వబడ్డది. మోతీలాల్ కేంద్ర శాసనసభకు ఎన్నికైనారు.

1922లో గాంధీజీని ప్రభుత్వం నిర్బంధించి ఆరేండ్లు శిక్ష విధించింది. కాని శిక్షాకాలం పూర్తికాకముందే విడుదలచేసింది.

## సైమన్ కమిషన్

1928 ప్రారంభంలో సైమన్ కమిషన్ భారతదేశం వచ్చింది. భారతదేశానికి తగువైన రాజ్యాంగ సంస్కరణలను తయారుచేయడం ఈ

కమిషన్ పని. కాంగ్రెసు ఈ కమిషన్‌ను బహిష్కరించింది. ఆ సందర్భంలో మద్రాసు, అలహాబాదు, పంజాబ్ తదితర అనేక నగరాలలో కాంగ్రెసు వాలంటీర్లపై పోలీసులు దారుణ దమనకాండ అమలు జరిపారు. మద్రాసులో ప్రకాశంగారు పోలీసు తుపాకులకు ఎదురు నిలిచారు. లాహోర్‌లో పోలీసు లాఠీదెబ్బలకు గురై లాలాలజపతిరాయ్ కొద్దిరోజులలో మరణించారు. అలహాబాద్‌లో గోవిందవల్లభపంత్ తీవ్రమైన గాయాలకు గురి అయ్యారు.

లజపతిరాయ్‌పై లాఠీలు ప్రయోగించిన బ్రిటిషు అధికారిని సర్దార్ భగత్‌సింగ్ హత్య చేశారు. కేంద్ర శాసన సభలో ప్రేక్షకుల గ్యాలరీ నుండి బాంబును విసిరి సంచలనం కలిగించారు. లాహోర్ కుట్రకేసులో భగత్‌సింగ్, రాజగురు, సుఖదేవ్, అజయ్‌ఘోష్ తదితరులు నిందితులు.

గాంధీజీ 1930లో దండి ఉప్పు సత్యాగ్రహం ప్రారంభించారు. దేశమంతటా వేలాది కాంగ్రెసు కార్యకర్తలు నిర్బంధితులైనారు.

1931 జనవరి 25న నిర్బంధంలోని కాంగ్రెసు నాయకులందరినీ వైస్రాయి ఇర్విన్ విడుదలచేశాడు. గాంధీ ఇర్విన్ ఒడంబడిక కుదిరింది. సత్యాగ్రహం వాయిదాపడ్డది. రౌండ్‌టేబుల్ సమావేశానికి గాంధీజీ వెళ్ళారు.

భగత్‌సింగ్ ఉరిశిక్షను తప్పించవలెనని గాంధీజీ ఇర్విన్‌తో ఎంతో వాదించారు. కాని ప్రయోజనం లేకపోయింది. ఈ వైఫల్యంపట్ల గాంధీజీపై కాంగ్రెసులోనే తీవ్ర వ్యతిరేకత వచ్చింది.

రౌండ్‌టేబుల్ సమావేశం జయప్రదం కాలేదు. 1932లో గాంధీజీ తిరిగి బొంబాయి వచ్చారు. అప్పటికే వైస్రాయి వెల్లింగ్‌టన్ అనేకమంది కాంగ్రెసు నాయకులను నిర్బంధించాడు. గాంధీజీ కూడా అరెస్టయినారు. దేశమంతటా రెండేండ్లపాటు తీవ్ర నిర్బంధకాండ సాగింది.

1932లో నాటి బ్రిటిషు ప్రధాని మాక్డొనాల్డు కమ్యూనల్ అవార్డు జారీ చేశాడు. షెడ్యూల్డు కులాలవారికి ప్రత్యేక నియోజకవర్గాలు ఏర్పాటు చేశాడు. ఇందుకు నిరసనగా గాంధీజీ ఆమరణ నిరాహారదీక్ష ప్రారంభించారు.

షెడ్యూల్డు కులాల నాయకులు హిందూనాయకులు ఏకమై, ప్రత్యేక నియోజకవర్గాలు అక్కరలేదని, శాసనసభలో స్థానాలు కేటాయిస్తే చాలు

నని అంగీకరించారు. ఆ మేరకు పూనా ఒడంబడిక జరిగింది. గాంధీజీ ఉపవాసం విరమించారు.

## పూనా ఒడంబడిక

పిమ్మట రెండేండ్లు 1937 వరకు హరిజనోద్ధరణ సందేశంతో గాంధీజీ దేశమంతటా సంచారం చేశారు.

1937 ఎన్నికలలో కాంగ్రెసుపార్టీ పాల్గొని 8 రాష్ట్రాలలో గెలిచి మంత్రివర్గాలను ఏర్పరచింది. కొన్ని సంస్కరణలను అమలుపరచింది. స్వరాజ్యం దిశగా పురోగమిస్తున్నామనే భావం ప్రజలకు కలిగింది.

1939 సెప్టెంబరు 3న రెండో ప్రపంచయుద్ధం ప్రారంభించి హిట్లర్ పోలెండ్‌పై దాడి చేశాడు. బ్రిటన్ జర్మనీపై యుద్ధ ప్రకటన చేసింది. భారత ప్రభుత్వం కూడా దీటో అన్నది.

తమను సంప్రదించకుండా భారతదేశాన్ని యుద్ధంలో ప్రవేశపెట్టి నందుకు నిరసనగా కాంగ్రెసు మంత్రివర్గాలు రాజీనామా ఇచ్చాయి.

1942 వరకు కాంగ్రెసు ఎట్టి ప్రతిఘటనా కార్యక్రమం చేపట్టలేదు. వ్యక్తిగత సత్యాగ్రహం పేరుతో కొన్ని వేలమంది జైళ్ళకు వెళ్ళారు.

1941 జూన్ 22న హిట్లర్ రష్యాపై దాడిచేశాడు. యుద్ధ స్వభావంలో మార్పు వచ్చింది. సోవియట్ రష్యాపట్ల యావత్ భారత ప్రజలలోనూ, కాంగ్రెసు నాయకుల్లో పెక్కుమందికి సానుభూతి ఉన్నది. ఫాసిస్టు వ్యతిరేక యుద్ధ కృషిలో భారతదేశం పాల్గొనాలనే ఆసక్తి ఉంది. కానీ పరాధీన స్థితిలో అది సాధ్యం కాదు. స్వతంత్రం ఇచ్చి, జాతీయ ప్రభుత్వం ఏర్పరిస్తే, భారతదేశం ఫాసిస్టు వ్యతిరేక యుద్ధ కృషిలో పాల్గొనగలదు. కాంగ్రెసు వాదన యిది.

బ్రిటిష్ ప్రభుత్వం యిందుకు అంగీకరించలేదు.

1941 డిసెంబరు 7న జపాన్ పెరల్ హార్బరుపై దాడి చేసింది. యుద్ధం తూర్పుకు విస్తరించింది. సింగపూర్, మలయా, బర్మాలు జపాన్ వశమయ్యాయి. విశాఖపట్నంపై బాంబులు పడ్డాయి.

1942 ప్రారంభంలో స్టాఫర్డ్ క్రిప్స్ కొన్ని ప్రతిపాదనలతో భారతదేశం వచ్చాడు. యుద్ధానంతరం భారతదేశం స్వాతంత్ర్యం పొందు

తుంది. అయితే స్వదేశ సంస్థానాలూ, రాష్ట్రాలు కేంద్రప్రభుత్వంలో చేర వచ్చు, చేరకపోవచ్చు.

కాంగ్రెసు ఈ ప్రతిపాదనలను నిరాకరించింది.

1942 ఆగస్టు 7న అఖిలభారత కాంగ్రెసు కమిటీ బొంబాయిలో సమావేశమై క్విట్ ఇండియా తీర్మానం చేసింది. భారతదేశంనుండి బ్రిటిష్ వారు వెంటనే వైదొలగాలి-భారత ప్రజలు ఏదో ఒకటి చేయాలి లేక చావాలి (డూ ఆర్ డై).

## క్విట్ ఇండియా ఉద్యమం

ఈ సందేశం బొంబాయినుండి వెలువడిన మరుక్షణమే కాంగ్రెసు నాయకత్వమంతా అరెస్టయింది. రెండేండ్లపాటు క్విట్ ఇండియా ఉద్యమం సాగింది. ప్రజలు అనేకానేక రూపాలలో బ్రిటిషు ప్రభుత్వాన్ని ప్రతిఘటించసాగారు. సతారాంలో ఒక ప్రాంతంలో స్వతంత్ర ప్రభుత్వం కొద్ది రోజులపాటు ఏర్పడ్డది.

1945లో యుద్ధం ముగిసింది. జర్మనీ ఓడిపోయి మిత్రమండలి గెలిచింది.

1946లో భారతదేశంలో పెద్ద ఎత్తున బ్రిటిషు వ్యతిరేక పోరాట వెల్లువ ప్రారంభమైంది.

బోస్ నాయకత్వాన సింగపూర్‌లో ఏర్పడిన ఆజాద్ హింద్‌ఫౌజ్ నాయకులను కొందరిని బ్రిటిషు ప్రభుత్వం అరెస్టు చేసి వారిపై కుట్ర కేసు పెట్టింది. ఆ కేసులో కాంగ్రెసు నాయకులు పెక్కుమంది వారి తరఫున వాదించారు. ఆజాద్ హింద్‌ఫౌజ్ నాయకులందరినీ ప్రభుత్వం విడుదల చేసింది.

బొంబాయిలో రాయల్ ఇండియన్ నేవీ తిరుగుబాటు చేసింది. కాంగ్రెసు, లీగ్, కమ్యూనిస్టు పార్టీ పతకాలను మూడింటినీ ధరించి వీరు ప్రదర్శనలు చేశారు.

1947 ఎన్నికలలో కాంగ్రెసుపార్టీ దేశవ్యాపితంగా గెలిచింది. పెక్కు రాష్ట్రాలలో కాంగ్రెసు మంత్రివర్గాలు ఏర్పడ్డాయి.

కేంద్రంలో మధ్యంతర ప్రభుత్వం ఏర్పడ్డది. నెహూ్రు ప్రధాని, లియాఖత్ అలీఖాన్ ఉప ప్రధానిగా ఉన్నారు.

మౌంట్‌బాటెన్ గవర్నర్ జనరల్‌గా వచ్చారు. అంతకు పూర్వమున్న వేవెల్ చేసిన ప్రతిపాదనలు కాంగ్రెసు తిరస్కరించింది.

మౌంట్‌బాటెన్ కొత్త ప్రతిపాదనలు చేశాడు.

భారతదేశం, పాకిస్థాన్ రెండూ వేర్వేరు రాజ్యాలుగా ఏర్పడాలి. స్వదేశ సంస్థానాధీశులతో స్వతంత్ర భారత ప్రభుత్వం ప్రత్యేకంగా ఒప్పందాలు చేసుకుని దేశంలో ఆయా సంస్థానాలు విలీనం చేసుకోవచ్చు. ఇందుకు అంగీకరిస్తే 1947 ఆగస్టు 15న భారత పాకిస్తాన్‌లు రెండూ స్వతంత్రం పొందుతాయి.

కాంగ్రెస్సు, లీగ్ నాయకత్వాలు రెండూ ఇందుకు అంగీకరించాయి. విభజనకు గాంధీజీ సమ్మతించలేదు. కాని అడ్డు చెప్పినా ప్రయోజనం లేదు. పాకిస్తాను ఇచ్చివేసి, మిగతా భారతదేశానికి స్వాతంత్ర్యం పొందటం తప్ప గత్యంతరం లేదన్న స్థితికి కాంగ్రెసు నాయకత్వం వచ్చింది.

## దేశ విభజన

1947 ఆగస్టు 15న భారతదేశం స్వాతంత్ర్యం పొందింది. అదేష్టు 14న కరాచీ రాజధానిగా పాకిస్తాను యేర్పడ్డది. పశ్చిమాన పంజాబ్, సింధ్ సరిహద్దు రాష్ట్రాలు, తూర్పున తూర్పు బెంగాల్, పాకిస్తాన్‌తో చేరాయి. బెంగాల్, పంజాబ్ రాష్ట్రాల విభజన అత్యంత బాధాకరమైన విషయం.

దేశ విభజన వార్త వినగానే, తండోపతండాలుగా కాందిశీకులు కదలసాగారు. పశ్చిమ పంజాబ్‌లోని సిక్కులు తూర్పుకు, తూర్పు పంజాబ్‌లోని మహమ్మదీయులు పాకిస్తాన్‌కు బయలుదేరారు. మత కలహాలు తీవ్రరూపంలో సాగాయి. పంజాబులో రక్తపుటేర్లు ప్రవహించాయి.

తూర్పు పాకిస్తాన్‌లో మత కలహాల నివారణకై నౌఖాళీ, ఖుల్నా జిల్లాలలో గాంధీజీ పాదయాత్ర చేశారు.

1947 ఆగస్టు 15న అర్ధరాత్రివేళ భారతదేశం స్వాతంత్ర్యం పొందింది. ఎర్రకోటమీద బ్రిటిషువారి యూనియన్ జెండా అవనతమైంది. జాతీయ పతాకం పెగురసాగింది.

అప్పుడు నెహ్రూ ఇలా అన్నారు. "యావత్ప్రపంచమూ దీర్ఘ నిద్రలో మునిగివున్న ఈ సమయంలో భారతదేశం మేల్కొన్నది. స్వతంత్ర భారతం అవతరించింది."

300 సంవత్సరాల బ్రిటిషు దాస్యం అంతమైంది.

స్వాతంత్ర్య పోరాటం ప్రధానంగా కాంగ్రెసు నాయకత్వాన బూర్జువా వర్గ నాయకత్వాన జరిగింది. కాని స్వతంత్ర సాధనకు ఇతర బలీయమైన శక్తులెన్నో తోడ్పడ్డాయి.

బ్రిటిషు వ్యతిరేక వ్యక్తిగత దౌర్జన్యవాదం లక్ష్యసాధనలో కృతకృత్యం కాకపోయినా ప్రజలలో ధైర్య సాహసాలను పురిగొల్పింది.

1917 సోవియట్ విప్లవంతో మార్క్స్, ఏంగెల్స్, లెనిన్ భావనలతో ఉత్తేజితమై 1925లో కమ్యూనిస్టుపార్టీ యేర్పడ్డది. కార్మిక, కర్షక, విద్యార్థి, మధ్యతరగతి ప్రజాసీకాన్ని సంఘటితపరుస్తూ, కాంగ్రెసులోని అతివాద శక్తులకు ప్రోత్సాహమిస్తూ కాంగ్రెసు మితవాద నాయకత్వం రాజీ పంథాను ఎప్పటికప్పుడు వ్యతిరేకిస్తూ గణనీయమైన పాత్ర వహించింది. భారత కార్మిక వర్గం అనేక సమ్మెలద్వారా, పోరాటాలద్వారా జాతియోద్యమాన్ని బలపరుస్తూ వచ్చింది.

స్వదేశ సంస్థానాలు ఆదినుండి సామ్రాజ్యవాదానికి అండ. స్వదేశ సంస్థానాల రద్దుకై ఆ ప్రజలు 1940 నుండే వీరోచిత పోరాటాలు ప్రారంభించారు. ఆంధ్రలో నైజాం వ్యతిరేక పోరాటం, కేరళలో వున్న ట్రావాయలార్, ఒరిస్సాలోని అసంఖ్యాక సంస్థానాలలో ప్రజా పోరాటాలు -ఇవన్నీ స్వాతంత్ర్య పోరాటంలో గణనీయమైనపాత్ర వహించాయి.

వీనిలో ఆంధ్ర మహాసభ ఆధ్వర్యాన మొదలై, కమ్యూనిస్టుపార్టీ నాయకత్వాన నిర్వహించబడిన తెలంగాణా సాయుధ పోరాటం ప్రత్యేక ప్రాముఖ్యతను కలిగివుంది. దుర్భరమైన జాగీర్దారీ వ్యవస్థకు వ్యతిరేకంగా దున్నేవానికే భూమి అనే ప్రజాతంత్ర నినాదంతో సాగిన ఈ పోరాటం 4 వేల గ్రామాలలో భూసంస్కరణలు అమలు జరిపింది. 4 వేలమంది యోధులు నేలకొరిగారు. చివరకు 1948 జూలైలో కేంద్రప్రభుత్వ పోలీసు చర్యతో నైజాం భూస్వామిక వ్యవస్థ అంతమైంది.

# భారత్ పురోగతి - సమస్యలు

1947 ఆగస్టు 15 భారత చరిత్రలోమాత్రమే ప్రధాన ఘట్టంకాదు, యావదాసియా పునరుజ్జీవనానికి నాంది. బ్రిటిష సామ్రాజ్యవాదమే కాదు, అన్ని సామ్రాజ్యవాద దేశాలు రెండో ప్రపంచయుద్ధం తర్వాత తిరోగమించక తప్పలేదు. వలస, అర్థవలస రాజ్యాల స్వాతంత్ర్య పోరాటాలు జయప్రదమయ్యే యుగంలో ప్రపంచం అడుగు పెట్టింది.

1949 లో ఇండోనీషియా డచ్చి సామ్రాజ్యం నుండి విముక్తి చెందింది. 1948 లో బర్మా సింహళ దేశాలు స్వాతంత్ర్యం పొందాయి. 1949 లో చైనా విప్లవం జయప్రదమైంది. చైనా విప్లవం, సోషలిస్టు విప్లవం. అటు జపాన్ సామ్రాజ్యవాదులనూ, చాంగ్ కై షేక్‌ను ఉభయులనూ ఓడించి చైనా అంతటా కమ్యూనిస్టు ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది.

విప్లవం నీడలో, విప్లవం వ్యతిరేకత కూడా ఉద్భవిస్తుందని మార్క్స్ ఒకచోట అన్నాడు. భారతదేశంలోనూ అదే జరిగింది. స్వాతంత్ర్యము రావడంతోనే దేశవిభజన జరిగింది. పంజాబ్, బెంగాల్‌లలో మత కలహాలు ప్రజ్వరిల్లాయి.

## కాశ్మీర్‌పై దాడి

1948 లో కాశ్మీర్‌పై పాక్ దుండగుల దురాక్రమణ ప్రారంభమైంది. పాక్ దురాక్రమణ అనటంకంటే సామ్రాజ్యవాదుల దురాక్రమణ అనటం సమంజసం. కాశ్మీర్‌పై దాడిమూకలు బ్రిటిష ఆయుధాలతో, బ్రిటిష సలహాదారుల మద్దతుతో దాడి ప్రారంభించాయి.

ఈ దాడిని ఎలా ఎదిరించాలి అనే సమస్య యేర్పడ్డది. కాశ్మీర్ రాజు ఆ రాష్ట్రాన్ని భారతదేశంలో లీనం చేశాడు. కాశ్మీర్ ప్రధాని షేక్ అబ్దుల్లా భారత సైనిక సహాయం కోరాడు. భారతదేశం సైన్యాలను పంపింది. ఈ చర్యను గాంధీజీ కూడా సమర్థించాడు. దేశ సమగ్రతను సంరక్షించుకునేందుకు సాయుధ చర్యలు తప్పవని అంగీకరించాడు. కాశ్మీర్‌పై దురాక్రమణ నిరోధించబడ్డది. గవర్నర్ జనరల్ మౌంట్ బాటన్ సలహాపై భారత ప్రభుత్వం ఈ వివాదాన్ని ఐ. రా. స. కి నివే దించింది. ఐ. రా. స. పర్యవేక్షకులు వచ్చి కాల్పుల విరమణ అమలు జరిపారు. కాశ్మీర్ విభజన ఐంది. ఆ విభజన నేటికీ పరిష్కారం కాలేదు. ఐ. రా. స. కి వివాదాన్ని నివేదించాలని సూచించిన బ్రిటన్ ఆ తర్వాత ప్రతి సందర్భంలోనూ కాశ్మీర్‌పై పాక్ వాదననే బలపరచసాగింది. అమెరికా కూడా అదే ధోరణిని అవలంబించింది.

## గాంధీజీ హత్య

1948 జనవరి 30 న మరొక దారుణం జరిగింది. ఒక హిందూ మతోన్మాది, ఆర్. యస్. యస్.కి చెందిన గాడ్సే ప్రార్థనా సమావేశానికి వెళుతుండగా పిస్తోలుతో గాంధీని కాల్చివేశాడు. హిందూ ముస్లిం ఐక్యతకై యావజ్జీవితమూ కృషిచేసిన మహాత్ముడు ఆ కృషిలోనే బలి అయినాడు.

1950 నాటికి స్వదేశ సంస్థానాలన్నీ భారతదేశంలో లీనమయి నాయి. రక్తపాతం లేకుండా 500 పైచిలుకు సంస్థానాలు విలీనం కావటం కొందరు విదేశస్తులకు ఆశ్చర్యం కలిగించింది. కాని అతి హెచ్చు మూల్యాన్ని ఈ మహారాజులకు నాటి కాంగ్రెసు ప్రభుత్వం, ముఖ్యంగా ఉపప్రధాని సర్దార్ పటేల్ చెల్లించిన విషయం మరచిపోరాదు. రాజభర ణాల చెల్లింపులు ప్రత్యేక ఒప్పందాలయినట్టు రాజ్యాంగంలో నమోదు చేశారు.

స్వదేశ సంస్థానాలలోని ప్రజా ఉద్యమాల ప్రాతిపదికపై సంస్థా నాలన్నింటినీ ప్రభుత్వం రద్దుచేసి ఉండవలసింది. దేశ స్వాతంత్ర్యానికి

ముందు కాంగ్రెసు ఇచ్చిన వాగ్దానమే ఆది. వాగ్దాన భంగంచేసి, మహా రాజులతో కాంగ్రెసు నాయకత్వం రాజీపడ్డది.

ఈ రాజీ ధోరణి అన్ని రంగాలలోనూ వ్యక్తమయింది.

## ఉపసంహారం

5 వేల సంవత్సరాల పైబడిన భారత చరిత్ర గమనాన్ని స్థూలంగా పరిశీలించినమీదట కొన్ని ప్రశ్నలు సహజంగానే ఎదురవుతాయి.

ఈ సుదీర్ఘ చరిత్రలో ఏవైనా అంతర్గత సూత్రాలున్నాయా? ఉంటే అవి భారతదేశానికి మాత్రమే ప్రత్యేకమైనవా? ప్రపంచ పరిణామానికి సంబంధించిన సాధారణ ధర్మాలా?

మన చరిత్ర ఇది అని చెప్పుకుని అర్థంచేసుకోవటమే మనకు కొత్త. పూర్వకాలంలో వేదాలున్నాయి. శాస్త్రాలున్నాయి. పురాణాలున్నాయి. మహా కావ్యాలున్నాయి. కాని చరిత్ర లేదు.

ఈ గ్రంథాలు ఏనాటివి? ఈ కవి ఏ దేశస్థుడు? ఈ ఆచారం ఏ ప్రాంతానిది? అనే ప్రశ్నలువేసే అలవాటు లేదు. దేశ, కాలాలకు అతీతమైన ధర్మాలుండగా, వాటిని అనుసరించటం మాత్రమే కర్తవ్యమై యుండగా, ఈ ప్రశ్న లెందుకు?

ఒకవేళ కాలనిర్ణయం చేసినా, పీఠైనంత ప్రాచీనతను ఆపాదించుకుందే గొప్ప. ప్రతిదీ అనాది, సనాతనం.

కాలనిర్ణయం పురాణాలతో ప్రారంభమైంది. అందులోనూ అంతా అతిశయోక్తులే.

బౌద్ధ రచయితలూ ఇందులో తక్కువ తినలేదు. వారి బౌద్ధ జాతక కథలన్నీ బ్రహ్మదత్తుడు వారణాశిలో రాజ్యం చేస్తుండగానే జరుగుతాయి. జన్మలు, జన్మాంతరాలు, అర్బుదాలు—ఇలా కవి ఊహకు అంతులేదు.

చారిత్రక దృష్టికంటే, ఈ రచయితలకు మత ప్రచారదృష్టి ఎక్కువ.

## చరిత్ర రచనకు ఆరంభం

ముస్లింల ప్రవేశంతో మార్పు వచ్చింది. నిశ్చితమైన చరిత్ర రచన ముస్లిం ఆస్థానాలలో వికసించింది. తమ భారత దండయాత్రలను

పూర్వం యిక్కడ సుదీర్ఘ చరిత్ర ఉన్నదనే సంగతిని మాత్రం వారు అణచివేశారు.

బ్రిటిషువారి ప్రవేశంతో యీ లోపం తొలగింది. బౌద్ధ యుగాన్ని గురించి మొదటగా ప్రపంచానికి తెలియజెప్పినవారు బ్రిటిషు చరిత్రకారులు.

ఐహిక దృష్టికంటే, ఆధ్యాత్మిక దృష్టి భారతీయులకు హెచ్చు. స్వాధీనత కంటే పరాధీనతే వారికి ఆనవాయితీ అన్నట్లు బ్రిటిషు చరిత్రకారులు వ్రాశారు.

ఇందుకు పోటీగా మన ప్రాచీనతను త్రవ్వి తలకెత్తే చరిత్రకారులు ఆవిర్భవించారు. ప్రపంచ చరిత్ర గమనానికి భారత చరిత్రకు సంబంధమే లేదని యిదొక ప్రత్యేక తరహా అనే వాదన ప్రచారంలోకి వచ్చింది.

ఇతర దేశాల చరిత్రకు ఏ సూత్రాలు వర్తిస్తాయో, ఆవే సూత్రాలు భారతదేశానికి మక్కికి మక్కి వర్తిస్తాయనుకోవటమూ సరికాదు.

సామాన్య ధర్మాలు, ప్రత్యేక ధర్మాలూ రెండూ భారత చరిత్రలో వున్నాయి. నిర్దిష్టంగా వాటిని గ్రహించినపుడే, చారిత్రక పరిజ్ఞానం భవిష్యత్పరిణామానికి దోహదకారి అవుతుంది.

మనది ఒక విధంగా దేశం— మరొక విధంగా ఉపఖండం. వివిధ భాషలు, ఆచారాలు, సుదూర ప్రాంతాలు ఉన్నందున ఉపఖండమూ అని పిస్తుంది. కాని ఏ ఉపఖండంలోనూ లేని సాంస్కృతిక ఐక్యత భారత దేశంలో చాలాకాలం క్రితమే ఏర్పడ్డది. రాజకీయ ఐక్యత బ్రిటిష్ యుగంలో ఏర్పడ్డది.

## వర్గపోరాటం స్వరూపం : తీవ్రత

ఉత్పత్తి శక్తులకు, ఉత్పత్తి సంబంధాలకు ఘర్షణ ఏర్పడి, వర్గ పోరాట రూపం ధరించి, చరిత్ర గమనానికి చోదకశక్తి ఔతుంది. భారత దేశ చరిత్రలోనూ ఇది వాస్తవం. అయితే ఒక ప్రత్యేకత వుంది.

ఉత్పత్తి శక్తుల పెరుగుదల అతి నెమ్మదిగా, ఒక్కొక్కసారి దాదాపు లేనేలేదా అన్నంతగా, శతాబ్దాలపాటు కొనసాగటం, భారత చరి

త్రిలో ప్రత్యేకత. స్థాణురూపంలో ఉన్న గ్రామీణ స్వయంసంపూర్ణ ఆర్థిక వ్యవస్థ అని మార్క్స్ పేర్కొన్న వ్యవస్థ ఇదే! రాజకీయమైన మార్పులు ఎన్ని జరిగినా, రాజవంశా లెన్ని మారినా ఆర్థిక వ్యవస్థలో మార్పు రానంత వరకూ నిజమైన మార్పు రాదు. మన చరిత్రలో అనేక తిరుగుబాట్లు, మతకలహాలు, రాజవంశ కుటిలు కనిపిస్తాయి. రాజకీయ, సాంఘిక, సాంస్కృతిక వ్యవస్థలలో మార్పులు కనిపిస్తాయి. కాని ఆర్థిక వ్యవస్థలో మౌలికమైన మార్పులేదు.

హరప్ప నాగరికత కాలంలో బానిస వ్యవస్థ ఉంది. వర్ణవ్యవస్థ లేదు. ఆర్యుల రాకతో వర్ణవ్యవస్థ ఏర్పడ్డది. బానిస వ్యవస్థకు ఇదొక మారు రూపం. నగ్నమైన బానిస వ్యవస్థకూడా కొనసాగింది. గణతంత్ర ప్రజాస్వామ్యాలలో పరాయిగణం వారిని బానిసలుగా పనిచేయించేవారు.

బౌద్ధయుగం వరకు ఇలా సాగింది. అప్పటికి వరకం, వ్యవసాయం, వృత్తులు పెరిగాయి. పని విభజన హెచ్చింది. ఉత్పత్తి శక్తులలో మార్పు వచ్చింది. వర్ణ వ్యవస్థపై తిరుగుబాటు అవసరమైంది. బౌద్ధం, జైనం, చార్వాకం ఆ తిరుగుబాటుకు చిహ్నం.

వర్ణవ్యవస్థ నశించలేదు. అగ్రవర్ణాల కాఠిన్యం తగ్గింది. వర్ణ వ్యవస్థ స్థానే కుల వ్యవస్థ ఏర్పడ్డది. నాలుగువర్ణాలు, నలభై కులాలైనవి. కులానికి వృత్తి ప్రాతిపదిక. సంఖ్య పెరగటంతోపాటు గుణంలోనూ మార్పువచ్చింది. వర్ణరీత్యా పైస్థాయిలో ఉన్నవారు, కొన్ని సందర్భాలలో ఆర్థికంగా క్రిందిస్థాయికి వచ్చారు. బ్రాహ్మణులు వర్ణరీత్యా పై స్థాయి కాని ఆర్థిక వ్యవస్థలో వారి స్థానం పతనమైంది. అంతకుముందు కుల పతులుండేవారు. ఆస్తికంతా వారే యజమానులు. స్వయం సంపూర్ణ గ్రామీణ వ్యవస్థలో అది మారిపోయింది. గ్రామానికి ఏదో సేవ చేస్తున్నారు. కనుక కొంత ప్రతిఫలం ఇవ్వాలి. అది బ్రాహ్మణులకివ్వాలి, చెప్పులు కుట్టుకు జీవించే ఆదిమజాతులకూ ఇవ్వాలి.

బౌద్ధం ఫలితంగా భారత ఆర్థిక జీవితంలో, గ్రామీణ వ్యవస్థలో వచ్చిన మార్పు ఇది.

ఈ వ్యవస్థలో వర్గ సంఘర్షణ లేదా? ఉన్నది; కాని ప్రాథమిక రూపంలో ఉంది. ఉత్పత్తి శక్తులు నూతన స్థాయికి చేరుకుంటే గదా?